RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా విజన్

17 వ వసంతంలోకి దిగ్విజయంగా

అడ్వర్టైజ్మెంట్ ఇన్చార్జిలు కావలెను..
తెలంగాణ వ్యాప్తంగా వెలువడుతున్న "తెలంగాణపత్రిక" కు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలకు అడ్వర్టైజ్మెంట్ ఇన్చార్జిలు కావలెను. ఎలాంటి టార్గెట్స్ ఉండవు.ఆసక్తిగల వారి నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నాం... వివరాలకు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 8919586239

కరీంనగర్ | సంపుటి : 17 | సంచిక : 41 | ఎడిటర్ : బి. వెంకటేశం | మంగళవారం, మే, 27, 2025 | పేజీలు : 12 | వెల : రూ. 5 /-

## ప్రోటో కాల్ వివాదం...

### క్యాంపు కార్యాలయంలో సీఎం ఫోటో పెట్టేందుకు కాంగ్రెస్ నాయకుల యత్నం...



12లో..

అడ్డుకునేందుకు యత్నించిన బిఆర్ఎస్ శ్రేణులు...
పోలీసుల లాఠీచార్జి.. పరిస్థితి ఉద్రిక్తం...

# జలదిగ్బంధంలో ముంబై...

- 107 ఏళ్లలో ఇదే అత్యధిక వర్షపాతం
- ముంబయిలో కుండపోతగా కురుస్తున్న భారీ వర్షాలు - పలు ప్రాంతాలకు
- ఐఎండీ రెడ్ అలర్ట్ జారీ - బీఎంసీ పరిధిలో 200 మి.మీ. - దాటిన వర్షపాతం
- 107 ఏళ్లలో మే నెలలో ఇదే అత్యధిక వాన
- పది రోజుల ముందే నైరుతి రుతుపవనాలు

**ముంబై,మే,26: దేశ ఆర్థిక రాజధాని ముంబయి మహానగరం చరిత్రలో ఓ కొత్త అధ్యాయం లిఖించబడింది. గత 107 సంవత్సరాలలో ఎన్నడూ లేనంతగా మే నెలలో అత్యధిక వర్షపాతం నమోదై, సరికొత్త రికార్డు సృష్టించింది. ఆదివారం అర్ధరాత్రి నుంచి కురుస్తున్న కుండపోత వానలతో నగరం అక్షరాలా జలదిగ్బంధంలో చిక్కుకుంది. జనజీవనం స్తంభించిపోగా, భారత వాతావరణ శాఖ (ఐఎండీ) ముంబయి సహా పలు జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ చేసి, పరిస్థితి తీవ్రతను స్పష్టం చేసింది.. వివరాల్లోకి వెళితే..**



సోమవారం ఉదయం 11గంటల సమయానికే బృహన్ ముంబయి మున్సిపల్ కార్పొరేషన్ (బీఎంసీ) పరిధిలోని అనేక ప్రాంతాలు 200 మిల్లీమీటర్లకు పైగా వర్షపాతంతో తడిసిముద్దయ్యాయి. ముఖ్యంగా దక్షిణ ముంబయిపై వరుణుడు ప్రతాపం చూపించాడు. నారిమన్‌పాయింట్ స్టేషన్‌లో అత్యధికంగా 252 మి.మీ., బైకుల్లా ఈ-వార్డులో 213 మి.మీ.,చారిత్రక కొలాబా ప్రాంతంలో 207 మి.మీ.,డుటకి స్టేషన్‌లో 202 మి.మీ. చొప్పున రికార్డు స్థాయి వర్షపాతం నమోదైంది.

**శతాబ్దపు రికార్డు బద్దలు**


కొలాబా అబ్జర్వేటరీ గణాంకాల ప్రకారం, ఈ మే నెలలో ఇప్పటివరకు నమోదైన మొత్తం వర్షపాతం 295 మిల్లీమీటర్లు. ఇదిగడిచిన 107 సంవత్సరాలలో మే నెలలో నమోదైన అత్యధిక వర్షపాతం కావడం గమనార్హం.

**ముందే వచ్చిన నైరుతి**

ఈసారి నైరుతి రుతుపవనాలు మహారాష్ట్రను పది రోజులు ముందుగానే పలకరించడం ఈ భారీవర్షాలకు ఒక కారణంగా వాతావరణ నిపుణులు విశ్లేషిస్తున్నారు. సాధారణంగా జూన్ 5వ తేదీ తర్వాత ప్రవేశించే రుతుపవనాలు, ఈసారి మే చివరి వారంలోనే తమ ప్రభావాన్ని చూపించడం మొదలుపెట్టాయి. 1990తర్వాత ఇంత త్వరగా ముంబయిని రుతుపవనాలు తాకడం ఇదే తొలిసారని నిపుణులు పేర్కొంటున్నారు.

## దేశంలో 1000 దాటిన కరోనా కేసులు...

- ఐసీఎంఆర్ డైరెక్టర్ జనరల్ కీలక సూచనలు
- దేశంలో మళ్ళీ పెరుగుతున్న కరోనా కేసులు
- కొత్త వేరియంట్లపై భయం వద్దన్న ఐసీఎంఆర్ డీజీ



**న్యూఢిల్లీ,మే,26:** భారతదేశంలో కరోనా వైరస్ కేసులు మళ్లీ పెరుగుతుండటంతో ప్రజల్లో కొంత ఆందోళన నెలకొంది. గత వారం రోజులుగా కేరళ, మహారాష్ట్ర, ఢిల్లీ, గుజరాత్, తమిళనాడు, కర్ణాటక వంటి పలు రాష్ట్రాల్లో కొత్త కేసులు నమోదవుతున్నాయి. దేశంలో పాజిటివ్ కేసుల సంఖ్య వెయ్యి దాటింది. ఈ నేపథ్యంలో, ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ (ఐసీఎంఆర్) డైరెక్టర్ జనరల్ డాక్టర్ రాజీవ్ బహల్ కీలకమైన సూచనలు చేశారు. కరోనా కొత్త వేరియంట్ల గురించి ఎక్కువగా భయపడాల్సిన అవసరం లేదని, అయితే ప్రజలందరూ అప్రమత్తంగా ఉండటం చాలా ముఖ్యమని ఆయన నొక్కి చెప్పారు. ప్రస్తుత పరిస్థితిని ప్రభుత్వం మరియు ఇతర సంబంధిత ఏజెన్సీలు నిశితంగా గమనిస్తున్నాయని డాక్టర్ బహల్ తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య జాగ్రత్తలు తీసుకోవడం చాలా అవసరమని ఆయన అభిప్రాయపడ్డారు.ముఖ్యంగా, క్యాన్సర్ రోగులు లేదా రోగనిరోధక శక్తి తక్కువగా ఉన్నవారు ఎలాంటి ఇన్ఫెక్షన్ బారిన పడకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

## చల్లబడిన వాతావరణం

- తెలంగాణలో ప్రవేశించిన రుతుపవనాలు
- హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో వర్షం, వాహనదారులకు ఇబ్బందులు
- ఉపరితల ద్రోణి ప్రభావంతో కురుస్తున్న వానలు



**హైదరాబాద్, మే,26, తెలంగాణ పత్రిక :** నైరుతి రుతుపవనాల రాకతో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వాతావరణం ఒక్కసారిగా చల్లబడింది. గత కొన్ని రోజులుగా ఎండ వేడిమితో అల్లాడిన ప్రజలకు ఈ వర్షాలు కాస్త ఉపశమనం కలిగించాయి. రాష్ట్రంలోని తాజా వాతావరణ పరిస్థితులపై భారత వాతావరణ శాఖ (ఐఎండీ) ప్రకటన విడుదల చేసింది. తెలంగాణలోని ఆదిలాబాద్, నిర్మల్, నిజామాబాద్, కామారెడ్డి, మెదక్, సంగారెడ్డి, వికారాబాద్, మహబూబ్‌నగర్, నారాయణపేట, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి, సిద్దిపేట, రాజన్న సిరిసిల్ల, జగిత్యాల, కుమరం భీమ్ ఆసిఫాబాద్, మంచిర్యాల, పెద్దపల్లి, కరీంనగర్ జిల్లాల్లో ఈ రోజు రాత్రి ఏడు గంటల వరకు వర్షం కురిసే అవకాశం ఉందని ఐఎండీ తన ప్రకటనలో తెలిపింది. ఈ మేరకు ప్రజలు, రైతులు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. మరోవైపు, ఉపరితల ద్రోణి ప్రభావంతో హైదరాబాద్ నగరంలోని పలు ప్రాంతాల్లో వర్షం కురిసింది. జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, ఎస్ఆర్ నగర్, లింగంపల్లి, గచ్చిబౌలి, రాయదుర్గం వంటి అనేక చోట్ల వాన పడింది. దీంతో పలు లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. ఆకస్మిక వర్షం కారణంగా నగరంలోని ప్రధాన రహదారులపై వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది.

## ఒకట్రెండు రోజుల్లో టీపీసీసీ కార్యవర్గ ప్రకటన..!

### రాహుల్ గాంధీతో మహేశ్ కుమార్ గౌడ్ భేటీ..



- కీలక అంశాలపై సమాలోచనలు
- రాష్ట్ర కేబినెట్‌లో బీసీలకు తగిన స్థానం కల్పించాలని విజ్ఞప్తి
- కేబినెట్ కూర్పుపై త్వరలో నిర్ణయమన్న రాహుల్...

**న్యూఢిల్లీ,మే,26:** టీపీసీసీ నూతన కార్యవర్గాన్ని రాబోయే ఒకటి రెండు రోజుల్లో ప్రకటించనున్నట్లు టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్‌స్పష్టం చేశారు. ప్రస్తుతం ఢిల్లీ పర్యటనలో ఉన్న ఆయన,కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీని కలిశారు. ఈభేటీ అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ పలు విషయాలను పంచుకున్నారు. మహేశ్‌కుమార్ గౌడ్ తనఅర్ధాంగితో కలిసి రాహుల్ గాంధీతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర కేబినెట్‌లో బీసీలకు తగిన ప్రాతినిధ్యం కల్పించాలని తాను రాహుల్ గాంధీని కోరినట్లు తెలిపారు. రాహుల్ గాంధీ సానుకూలంగా స్పందించారని, కేబినెట్ కూర్పు విషయంలో త్వరలోనే సరైన నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారని పేర్కొన్నారు.రాష్ట్రానికి సంబంధించినఅనేక రాజకీయ,అభివృద్ధి అంశాలపై తాము చర్చించినట్లు మహేశ్‌కుమార్ గౌడ్ వివరించారు. పార్టీసంస్థాగత నిర్మాణం, భవిష్యత్ కార్యాచరణ ప్రణాళికలు, అలాగే రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న 'జై బాపు-జై భీమ్' వంటి కార్యక్రమాల గురించి కూడా రాహుల్ గాంధీకి వివరించినట్లు ఆయన తెలియజేశారు.

### కాంగ్రెస్ అభయహస్తం మేనిఫెస్టో

## ఘోరమైన మోసం...

- బీఆర్ఎస్‌ను వీడిన పది మంది ఎమ్మెల్యేలపై కేటీఆర్ తీవ్ర ఆగ్రహం
- సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వ విధానం నిందలు, దండాలు, చందాలని విమర్శ
- కేటీఆర్ సమక్షంలో చేరిన గద్వాల బీజేపీ, కాంగ్రెస్ కార్యకర్తలు



**హైదరాబాద్, మే,26, తెలంగాణ పత్రిక :** కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ప్రకటించిన అభయహస్తం మేనిఫెస్టో ఈ శతాబ్దంలోనే అతిపెద్ద మోసమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రంగా విమర్శించారు. పార్టీని వీడి వెళ్ళిన పది మంది శాసన సభ్యులకు కర్రు కాల్చి వాత పెట్టాలని ఆయన ఘాటుగా వ్యాఖ్యానించారు. గద్వాల నియోజకవర్గానికి చెందిన కొందరు బీజేపీ, కాంగ్రెస్ పార్టీల కార్యకర్తలు నేడు హైదరాబాద్‌లో కేటీఆర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కేటీఆర్ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వ విధానం "నిందలు, దండాలు, చందాలు" అన్నట్లుగా ఉందని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలను ఎదుర్కోవడానికి భయపడుతోందని ఆయన అన్నారు. రానున్న రోజుల్లో పార్టీని క్షేత్రస్థాయి నుంచి బలోపేతం చేసే దిశగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. జూన్ నెలలో పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్నిపెద్ద ఎత్తున చేపడతామని, బూత్ స్థాయి నుంచి కమిటీలను ఏర్పాటు చేస్తామని ఆయన వివరించారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలపై ప్రజల్లో తీవ్ర అసంతృప్తి ఉందని, భవిష్యత్తులో బీఆర్ఎస్‌కు ప్రజల మద్దతు లభిస్తుందని కేటీఆర్ ధీమా వ్యక్తం చేశారు. పార్టీ మారిన ఎమ్మెల్యేల తీరును ఆయన తప్పుబట్టారు.

## భారత్‌తో శత్రుత్వమే పాక్ ఏకైక లక్ష్యం

- పేదరిక నిర్మూలన, వికసిత భారత్ నిర్మాణమే తమ ధ్యేయం: ప్రధాని మోదీ
- పహల్గామ్ దాడి తర్వాత 'ఆపరేషన్ సింధూర్' విజయవంతమైందని వెల్లడి
- దహోద్‌లో రూ.24,000 కోట్ల విలువైన అభివృద్ధి ప్రాజెక్టుల ప్రారంభం
- కొత్త లోకోమోటివ్ ప్లాంట్, రైళ్లను జాతికి అంకితం చేసిన మోదీ

**న్యూఢిల్లీ,మే,26: దేశ విభజన సమయం నుంచి పాకిస్థాన్ ఏకైక లక్ష్యం భారత్‌తో శత్రుత్వమేనని, అయితే భారతదేశం మాత్రం పేదరిక నిర్మూలన, దేశాభివృద్ధికే ప్రాధాన్యత ఇస్తోందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్పష్టం చేశారు. గుజరాత్‌లోని దహోద్‌లో సోమవారం జరిగిన ఓ సభలో ఆయన మాట్లాడుతూ, పహల్గామ్ దాడి అనంతరం భారత సాయుధ బలగాలు చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్' విజయాన్ని గుర్తుచేస్తూ ఉగ్రవాదంపై తమ ప్రభుత్వ కఠిన వైఖరిని మరోసారి నొక్కిచెప్పారు. ఇదే పర్యటనలో భాగంగా రూ.24,000 కోట్ల విలువైన పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఆయన శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. "విభజన తర్వాత, కొత్తగా ఏర్పడిన దేశానికి (పాకిస్థాన్) ఒకే ఒక లక్ష్యం ఉంది.. భారతదేశాన్ని ద్వేషించడం, మన పురోగతిని ఆపడానికి ప్రయత్నించడం. కానీ మనకు ఒకే ఒక లక్ష్యం ఉంది... ముందుకు సాగడం, పేదరికాన్ని నిర్మూలించడం, వికసిత భారత్‌ను నిర్మించడం" అని ప్రధాని మోదీ అన్నారు.**



"మన సాయుధ బలగాలు బలంగా ఉన్నప్పుడే నిజమైన అభివృద్ధి చెందిన భారతదేశం సాధ్యమవుతుంది. ఆర్థిక వ్యవస్థ కూడా పటిష్టంగా ఉండాలి. ఆ దిశగా మేం పూర్తి అంకితభావంతో, దృఢ నిశ్చయంతో నిరంతరం పనిచేస్తున్నాం" అని ఆయన తెలిపారు. పహల్గామ్ ఘటనను ప్రస్తావిస్తూ, "మన సోదరీమణుల సిందూరాన్ని ఎవరైనా తుడిచివేయాలని చూస్తే, వారి అంతు చూస్తాం. అందుకే ఆపరేషన్ సిందూర్ కేవలం సైనిక చర్య మాత్రమే కాదు. ఇది మన భారతీయుల సంస్కృతి, మనోభావాలకు నిదర్శనం" అని మోదీ భావోద్వేగంతో ప్రసంగించారు.

## నారాయణ్‌పూర్ ఎన్‌కౌంటర్‌లో 28 మంది మావోయిస్టుల మృతి

- మృతుల్లో కీలక నేత బసవరాజు అలియాస్ కేశవరావు
- మరణాలను ధృవీకరిస్తూ మావోయిస్టుల లేఖ విడుదల
- ప్రభుత్వం చెప్పినదానికంటే ఒకరు అదనంగా మృతిచెందారని వెల్లడి...



ఛత్తీస్‌గఢ్ రాష్ట్ర సరిహద్దుల్లోని నారాయణ్‌పూర్ సమీపంలో ఇటీవల జరిగిన ఎన్‌కౌంటర్‌లో తమకు చెందిన 28 మంది సభ్యులు మరణించారని మావోయిస్టు వర్గాలు ప్రకటించాయి. మరణించిన వారిలో కీలక నేత బసవరాజు అలియాస్ కేశవరావు కూడా ఉన్నట్లు తెలిపింది. ఈ ఘటనకు సంబంధించి దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ అధికార ప్రతినిధి వికల్ప పేరుతో మావోయిస్టులు ఒక లేఖను విడుదల చేశారు. ఈ లేఖలో, ఎన్‌కౌంటర్‌లో ప్రభుత్వం ప్రకటించిన దానికంటే ఒకరు ఎక్కువగా మరణించారని పేర్కొన్నారు. భద్రతా బలగాలతో జరిగిన ఈ ఎదురుకాల్పుల్లో 27మంది మావోయిస్టులు మృతి చెందినట్లు ప్రభుత్వం వెల్లడించిందని, అయితే మరో మృతదేహాన్ని తాము స్వాధీనం చేసుకున్నామని మావోయిస్టులు తెలిపారు.

## తెలంగాణలో త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలు..?




12లో..

జూన్ మొదటి వారంలో కీలక ప్రకటన వెలువడే అవకాశం..!

# మావోయిస్టు అధినేతను చంపితే నక్సలిజం పోతాదనేది భ్రమే

- మూలాలను గుర్తించి పరిష్కరించకుండా హత్య చేయడం దురదృష్టకరం
- దేశ, రాష్ట్ర ప్రభుత్వ వ్యతిరేక విధానాలపై సమరశీల పోరాటమే- సిపిఐ 23వ జిల్లా మహాసభలను జయప్రదం చేయండి - సిపిఐ జిల్లా కార్యదర్శి మర్రి వెంకటస్వామి పిలుపు..




**కరీంనగర్ తెలంగాణ పత్రిక మే 26**:మావోయిస్టు పార్టీ అగ్రనేత సెంట్రల్ కమిటీ కార్యదర్శి నంబాల కేశవరావును తుద ముట్టించడం ద్వారా బిజెపి ప్రభుత్వం నక్సలిజం పోతుందని భ్రమ పడడం దురదృష్టకరమని సిపిఐ జిల్లా కార్యదర్శి మరియు వెంకటస్వామి అన్నారు ఒక వీరుడు మరణిస్తే వేల మంది పుట్టుక వస్తారన్నారు భూమికోసం భుక్తి కోసం వ్యక్తి చాకిరి విముక్తి కోసం దోపిడీకి వ్యతిరేకంగా పుట్టుకొచ్చిందే నక్సల్బర్ ఉద్యమం అని అన్నారు అవి కొనసాగినంత కాలం ఉద్యమం కొనసాగుతుందన్నారు ఈరోజు కరీంనగర్ లోని బద్దం ఎల్లారెడ్డి భవన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బిజెపి అధికారంలోకి వచ్చినప్పటి నుంచి పెట్టుబడిదారుల కొమ్ముకాస్తుంది అన్నారు ఆక్రమంలోనే అటవీ ఖనిజ సంపద కోసం నక్సలిజాన్ని మార్చి 2026నాటికి అంతం చేస్తామని భీష్మించడం సిగ్గుచేటు అన్నారు ఇతర దేశాలు రాష్ట్రాల మధ్య శాంతి చర్చలు పరిష్కార మార్గాలు దొరికాయి అన్నారు ఒక వ్యవస్థ కోసం ఉద్యమిస్తున్న మావోయిస్టు పార్టీ శాంతి ఆపరేషన్ కగారి పేరుతో నక్సల్స్ ఎన్కౌంటర్ పేరుతో హత్య చేస్తున్నారని మండిపడ్డారు నక్సలిజం మూలాలను చర్చించి పరిష్కరించకుండా ఎన్కౌంటర్ పేరుతో హత్యలు చేయడం సరికాదన్నారు అనారోగ్యంతో హాస్పిటల్ వెళ్ళిన మావోయి శాఖ నంబాల కేశవరావు కాల్చి చంపడం దురదృష్టకరమన్నారు చట్టరీత్యా కోర్టులు జైలుకు పంపించకుండా ఎదురు కాల్పుల పేరుతో కేంద్ర ప్రభుత్వం హత్య చేయడానికి తీవ్రంగా ఖండిస్తున్నాం అన్నారు వెంటనే న్యాయవించాను జరిపించాలని డిమాండ్ చేశారు కులాల మతాల మధ్య చిచ్చుపెట్టి దేశ సంపదను కార్పొరేట్ శక్తులకు దారతత్వం చేస్తున్న బిజెపి ప్రభుత్వాన్ని వ్యతిరేకంగా సిపిఐ ఉద్యమాల సిద్ధంగా ఉందన్నారు రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీల అమల్లో వైఫల్యంతో అతిపెద్ద కాలంలోనే ప్రజా వ్యతిరేకత మూటకటుకుందన్నారు దేశంలో బిజెపి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజా వ్యతిరేక విధానాలపై సమస్యల పోరాటాలకు సిద్ధమైనందుకు జిల్లా మహాసభల్లో భవిష్యత్తు కారు చిన్న రూపొందించుకోవడం జరుగుతుందని సిపిఐ ఆధ్వర్యంలో ఈ ఏడాది గల్లి నుంచి ఢిల్లీ వరకు మహాసభల సంవత్సరంగా మారిందన్నారు కరీంనగర్ జిల్లాలో 300 గ్రామాల్లో 149 గ్రామ శాఖలు 16 మండల సభలు నిర్వహించడం జరిగిందన్నారు ఈనెల 27 20వ తేదీల్లో కరీంనగర్ నగరంలోని మధు గార్డెన్ లో జరిగే సిపిఐ జిల్లా 23వ మహాసభలో విజయవంతం చేయాలని మర్రి వెంకటస్వామి పిలుపునిచ్చారు ఈ మహాసభలకు ముఖ్య అతిథులుగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్ రెడ్డి, సిపిఐ రాష్ట కార్యదర్శివర్గ సభ్యుడు కలవేన శంకర్ హాజరవుతున్నారు ఈ ప్రెస్ మీట్ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కసిరెడ్డి సురేందర్ రెడ్డి, కొయ్యడ సృజన్ కుమార్, బోయినీ అశోక్ టేకుమల్ల సమ్మయ్య, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కసిరెడ్డి మణికంఠ రెడ్డి సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు పైడిపల్లి రాజు న్యాలపట్ల రాజు, కిన్నెర మల్లమ్మ బ్రాహ్మణపల్లి యుగేందర్, మచ్చ రమేష్, తదితరులు పాల్గొన్నారు

## రాజన్న దర్శనానికి పోటెత్తిన భక్తులు



**వేములవాడ, మే,26, తెలంగాణ పత్రిక.** వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి సన్నిధిలో సోమవారం రోజున పోటెత్తిన భక్తులు. ముందుగా భక్తులు తలనీలాలు సమర్పించి, కోనేరులో స్నానం ఆచరించి, స్వామివారికి ఇష్టమైన కోడె మొక్కులు చెల్లించుకొని, స్వామి వారిని దర్శించుకున్నారు. భక్తులు రాజన్న అందరూ చల్లగా చూడు అని వేడుకున్నారు. భక్తులకు క్యూ లైన్ లో ఇబ్బంది లేకుండా ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. ఎండాకాలం స్కూలు సెలవులు కారణంగా రోజురోజుకు భక్తులు దర్శనానికి అధికమవుతున్నారు.

## నర్సంపేట పట్టణ కార్యదర్శి మోటం రవికుమార్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించిన టీపీసీసీ సభ్యులు పెండెం రామానంద్



**నర్సంపేట మే 26 (తెలంగాణ పత్రిక)** నర్సంపేట శాసన సభ్యులు నియోజకవర్గ అభివృద్ధి ప్రధాత పేదల పెన్నిధి పెద్దలు దొంతి మాధవరెడ్డి వీర అభిమాని నర్సంపేట పట్టణ కాంగ్రెస్ కార్యదర్శి 10వ వార్డు అధ్యక్షులు ఈరోజు జన్మదిన వేడుకలను జరుపుకుంటున్న మోటం రవికుమార్ కేక్ కటింగ్ చేయించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసిన టీపీసీసీ సభ్యులు పెండెం రామానంద్ ..ఈ కార్యక్రమంలో ఓబీసీ వరంగల్ జిల్లా అధ్యక్షులు ఓర్సు తిరుపతి, నర్సంపేట నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపెల్లి సందీప్, వరంగల్ జిల్లా సహాయ కార్యదర్శి కాంపెల్లి విజేందర్ రెడ్డి, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మాదాసి రవికుమార్, బీరం భరత్ రెడ్డి, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ ప్రచార కార్యదర్శులు బిట్ల మనోహర్, జన్ను మురళీ, నర్సంపేట పట్టణ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మేడబోయిన కుమార్, 10వ వార్డు ప్రధాన కార్యదర్శి దేవండ్ల రాంబాబు, ధోని చేరాలు, నర్సంపేట పట్టణ యూత్ కాంగ్రెస్ ప్రచార కార్యదర్శి గద్ద అఖిల్, దుసరి కర్ణాకర్, వరంగంటి విక్రమ్ సాయి, తదితరులు పాల్గొన్నారు..

# సీఐటీయూతోనే ఎంఆర్ఎఫ్ కార్మికుల జీవితాల్లో మార్పు

- మరో చరిత్రాత్మక వేతన ఒప్పందం సీఐటీయూ తోనే సాధ్యం



**సదాశివపేట, మే 26,(తెలంగాణ పత్రిక)**హక్కుల రక్షణ,ఉద్యోగ భద్రత కోసం సీఐటీయూ చుక్కగుర్తుపై ఓటెయ్యండి సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు చుక్క రాములుఎంఆర్ఎఫ్ పరిశ్రమ ముందు సీఐటీయూ ఎన్నికల గేట్ మీటింగ్ సభసీఐటీయూ తోనే ఎంఆర్ఎఫ్ పరిశ్రమ కార్మికుల జీవితాల్లో మార్పు వస్తుందని, మరో చరిత్రాత్మక వేతన ఒప్పందం కూడా సీఐటీయూ సాధిస్తుందనీ సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు చుక్క రాములు అన్నారు. మే 28న ఎంఆర్ఎఫ్ పరిశ్రమలో జరగనున్న యూనియన్ గుర్తింపు ఎన్నికల సందర్భంగా ఈరోజు పరిశ్రమ వద్ద గేట్ మీటింగ్ జరిగింది. ఈ సందర్భంగా చుక్క రాములు మాట్లాడుతూ కార్మికుల హక్కుల రక్షణ, ఉద్యోగ భద్రత కోసం సీఐటీయూ చుక్కగుర్తుపై ఓటెయ్యండని పిలుపునిచ్చారు. పరిశ్రమలో ఇప్పటి వరకు వివిధ జెండాలు, అనేక రకాల వ్యక్తులు గెలిచినా కార్మికుల జీవితాలు ఇప్పటికీ ఎందుకు ఇలా ఉన్నాయో పరిశీలించుకోవాలన్నారు. మన పక్కనే ఉన్న పరిశ్రమల్లో సిఐటియుతో అనేక సౌకర్యాలు కార్మికులకు కల్పించామన్నారు. పరిశ్రమలో ఇప్పటి వరకు వివిధ జెండాలు, అనేక రకాల వ్యక్తులు గెలిచినా కార్మికుల జీవితాలు ఇప్పటికీ ఎందుకు ఇలా ఉన్నాయో పరిశీలించుకోవాలన్నారు. మన పక్కనే ఉన్న పరిశ్రమల్లో సిఐటియుతో అనేక సౌకర్యాలు కార్మికులకు కల్పించామన్నారు. ఈ ఎన్నికలు కార్మికుల జీవితాలను మార్చే ఎన్నికలని ఆలోచించి ఓటేయాలని కోరారు. కార్మికుల ఓట్లతో గెలిచిన నాయకులు కార్మికుల పక్షాన నిలబడకుండా యాజమాన్యం పక్షాన చేరి కార్మికులను మోసం చేశారని అన్నారు. సిఐటియు వస్తేనే యాజమాన్యం మెడలు వంచి కార్మికుల హక్కులు సౌకర్యాలు సాధించబడతాయని తెలిపారు. రాష్ట్రంలో ఇప్పటికే అనేక పరిశ్రమలలో కార్మికులకు మంచి వేతన ఉత్పందాలు చేసిన చరిత్ర సిఐటియు సంఘాన్ని అన్నారు. ఇతర కార్మిక సంఘాలు చెప్పే మాటలు




ఎంఆర్ఎఫ్ కార్మికులు ఈసారి నమ్మే పరిస్థితి లేరు అని ఆయన అన్నారు ఈనెల 28న జరిగే ఎన్నికల్లో చుక్క గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన కార్మికులకు పిలుపునిచ్చారుఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షులు బి మల్లేశం సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వి ప్రవీణ్ కుమార్ ఎంఆర్ఎఫ్ యూనియన్ నాయకులు నర్సింలు రాజు రమేష్ రెడ్డి, కృష్ణమూర్తి శ్రీనివాస్ శివకుమార్ బాగా రెడ్డి రేవనప్ప వెంకటేశం హాజీ పరశు రాం మల్లేశం సిఐటి జిల్లా నాయకులు సాయిలు యాదగిరి మాణిక్యం జయరాజ్ తదితరులు పాల్గొన్నారు

# భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో రాజ్యాంగ రక్షణ కొరకు మాలల మహా జాతర కరపత్ర ఆవిష్కరణ చేసిన

- మాల మహానాడు జిల్లా అధ్యక్షులు: పూల రవీందర్





**కొత్తగూడెం ఆర్ సి మే 26 (తెలంగాణ పత్రిక )**భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ఆర్టీసీ బస్టాండ్ వద్ద గల కొత్తగూడెం క్లబ్బులో జూన్ 8 ఆదివారం ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు జరుగు జిల్లా వ్యాప్త మాలల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమానికి రాజ్యాంగ రక్షణ కొరకు మాలల మహా జాతర పేరిట నామకరణం చేసి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో ఉన్నటువంటి సింగరేణి హెడ్ ఆఫీస్ ఎదురుగా ఎస్సీ ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ హాల్ నందు మాల మహానాడు జిల్లా అధ్యక్షులు పూల. రవీందర్ ముఖ్యఅతిథిగా పాల్గొని కరపత్ర ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా మాల మహానాడు జిల్లా అధ్యక్షులు పూల.రవీందర్ మాట్లాడుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఉన్న ఐదు నియోజకవర్గాలు కొత్తగూడెం, భద్రాచలం, పినపాక,ఇల్లందు, అశ్వరావుపేట నియోజకవర్గాల్లో ఉన్నటువంటి మాల కుటుంబాలన్నీ రాజకీయాలకు అతీతంగా జూన్ 8న జరగబోయే మాలల ఆత్మీయ సమ్మేళనంలో సాంస్కృతిక కార్యక్రమాల తో, ఆటపాటలతో, పిల్లలు, పెద్దలు అందరూ కలిసి సంతోషంగా పాల్గొనాలని,రాజ్యాంగాన్ని రక్షించుకొనుటకు, మాలల హక్కులను కాపాడుకొనుటకు భవిష్యత్తులో ముందుకు ఏ విధంగా పయనిద్దామని, భవిష్యత్తు కార్యాచరణ కూడా అందరూ కలిసి నిర్దేశించుకోవాలని, దాని కొరకు మాల లు అందరూ ఐక్యం కావాల్సిన అవసరం ఉందని, ఈ జిల్లా వ్యాప్త ఆత్మీయ సమ్మేళనం మనందరికీ ఒక వేదిక అని, సమ్మక్క సారక్క జాతర, మహా కుంభమేళాలను తలపించేలా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో మాలల మహా జాతర జరగాలని, ఈరోజు ఆవిష్కరించిన కరపత్రం ప్రతి ఇంటి తలుపు తట్టాలని, జిల్లాలో ఉన్న మాల కుటుంబాలు ప్రతి ఒక్కరూ జూన్ 8న జరగబోయే ఆత్మీయ సమ్మేళనంలో పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి అల్లాడి. పాల్రాజ్, జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు గంధం. కల్పన, జిల్లా విద్యార్థి విభాగం అధ్యక్షులు వాసు మల్ల.గౌతమ్, కొత్తగూడెం నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు బెజ్జం. స్వర్ణలత, కొత్తగూడెం నియోజకవర్గం అధ్యక్షులు పగిడిపల్లి.శ్రీకాంత్, పినపాక నియోజకవర్గం ఇన్చార్జ్ పిల్లి. రవివర్మ, పిఎన్ మూర్తి, భద్రాచలం డివిజన్ అధ్యక్షులు దేగల. శివ, బడికల.శ్రవణ్, పొక్కిలి. నారాయణ, రాజు తదితర మాల మహానాడు నాయకులు పాల్గొన్నారు.

# సర్పంచ్ పెండింగ్ బిల్లుల విడుదలపై అబద్ధపు ప్రచారం

- సర్పంచుల జె.ఏ.సి.జిల్లా అధ్యక్షుడు జోగు లక్ష్మిరాజం(సాగర్)



**గంగాధర మే 26 (తెలంగాణ పత్రిక) :** గంగాధర మండల కేంద్రంలో సోమవారం సర్పంచుల జె.ఏ.సి.జిల్లా అధ్యక్షుడు జోగు లక్ష్మిరాజం(సాగర్) విలేకరుల సమావేశం నిర్వహించాడు . ఈ సందర్భంగా తనూ మాట్లాడుతూ సర్పంచుల పెండింగ్ బిల్లులు విడుదల చేశామని ఈ రాష్ట్ర ప్రభుత్వం అబద్ధపు ప్రచార%శీ% చేస్తుందని అన్నారు. గ్రామ పంచాయితీలలో సర్పంచులు చేసిన అభివృద్ధి పనులను ఎంబి రికార్డ్ చేసి గ్రామ పంచాయతీ ఫండ్ ఎస్.ఎఫ్.సి.మరియు సాధారణ ఫండు ద్వారా మాత్రమే బిల్లులు తీసుకోవాల్సి ఉంటుంది కానీ ఎస్.డి.ఎఫ్.ద్వారా సర్పంచుల పెండింగ్ బిల్లులు విడుదల చేశామని అబద్ధపు ప్రచారాన్ని ఈ రాష్ట్ర ప్రభుత్వం చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్.డి.ఎఫ్.ద్వారా అగ్రిమెంట్ చేసుకున్న కాంట్రాక్టర్లు మాత్రమే వారు చేసిన పనులకు బిల్లులు తీసుకోవాల్సి ఉంటుందని జిల్లాలో రెండు వేల ఎస్.డి.ఎఫ్ చెక్కులు పెండింగ్ లో ఉంటే కేవలం తొమ్మిది చెక్కులు మాత్రమే విడుదల చేసిందనీ మిగిలిన చెక్కులు పెండింగ్ లో ఉన్నాయని అన్నారు.అబద్ధపు ప్రచారాన్ని ఖండిస్తూ త్వరలోనే చీఫ్ సెకరేటర్.మరియు పంచాయితీ రాజ్ కమిషనర్ ను సమాచార హక్కు చట్టం ద్వారా సర్పంచులకు రావల్సిన పెండింగ్ బిల్లులు మరియు చెల్లించిన బిల్లుల సమాచారాన్ని కోరుతామని అన్నారు. బిల్లుల విడుదల అబద్ధపు ప్రచారం వలన అప్పులవారు ఇంటికి వచ్చి బిల్లులు వచ్చాయి అప్పులు కట్టాలని ఒత్తిడి చేస్తున్నారు దీంతో తీవ్ర మనోవేదనకు గురైన సర్పంచులు ఆత్మ హత్యలు చేసుకునే విధంగా ఈ ప్రభుత్వం ప్రేరేపిస్తుంది ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటికైన సర్పంచులకు ఇవ్వాల్సిన పెండింగ్ బిల్లులను ప్రభుత్వం విడుదల చేయాలని లేకుంటే పోరాటాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సర్పంచుల జె.ఏ.సి.రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేచినేని నవీన్ రావు.వేముల దామోదర్.ఎండి నజీర్ హుస్సేన్.శ్రీమల్ల మెగరాజ్.జిల్లా నాయకులు మడ్లపెల్లి గంగాధర్.రామిడి సురేందర్.ముక్కెర మల్లేశం. వడ్లూరి ఆదిమల్లు.పంజాల అంజన్న.పొట్టాల కనకయ్య.తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన వేసవి శిక్షణా తరగతులు

**కరీంనగర్ తెలంగాణ పత్రిక మే 26**:స్థానిక హనుమాన్ నగర్ బ్లూ బెల్స్ పాఠశాలలో గత నెల 24న ప్రారంభమైన వేసవి శిక్షణ తరగతులలో భాగంగా కరాటే ,అబాకస్ ,హ్యాండ్ రైటింగ్ డాన్స్ ,భగవద్గీత శ్లోకాలు, ట్రెడిషనల్ గేమ్స్ నిర్వహించబడినవి. ఈ శిబిరంలో 120 మంది పిల్లలు పాల్గొనడం జరిగింది. శిక్షణ శిబిరం నేటితో ముగిసిన సందర్భంగా బ్లూబెల్స్ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జంగ సునీత మనోహర్ రెడ్డి పిల్లలకు సర్టిఫికెట్ ప్రధానం చేసి అభినందించారు .ఈ వేసవి శిబిరంతో పిల్లలు మొబైల్ ,టీవీకి అంకితం కాకుండా వారి యొక్క సమయాన్ని మేధాశక్తిని పెంపొందించడానికి ఉపయోగించడం జరిగింది .పమేలా సత్పతి ఐఏఎస్ జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ కరీంనగర్ సారధ్యంలో నిర్వహిస్తున్నటువంటి




వేసవి శిక్షణ శిబిరం విద్య వినోదాత్మక కార్యక్రమాలలో విద్యార్థులు సద్వినియోగం చేసుకున్నారని, వాటిలో విజయాల పట్ల ఏకాగ్రత పెంచుకోవడం ద్వారా సమాజంలో ఉన్నత స్థాయికి ఎదుగుతారని జంగ సునీత మనోహర్ రెడ్డి అన్నారు.

# త్వరలో జరగనున్న మంత్రివర్గ విస్తరణ లో. లంబాడ సామాజిక వర్గ ఎమ్మెల్యేలకు మంత్రివర్గంలో స్థానం కల్పించాలి

- ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన. సేవాలాల్ బంజారా సంఘం. జిల్లా అధ్యక్షులు నువ్వు నావత్. రాంబాబు నాయక్



**కొత్తగూడెం ఆర్ సి మే 26 (తెలంగాణ పత్రిక )**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి లంబాడా సామాజిక వర్గ ఓట్లు అధిక సంఖ్యలో కాంగ్రెస్ పార్టీకి వేయడం వల్ల అధికారంలోకి వచ్చిందని అని అన్నారు అలాంటి లంబాడ సామాజిక వర్గానికి ఇప్పటివరకు మంత్రివర్గంలోకి స్థానం కల్పించకుండా కాంగ్రెస్ పార్టీ కాలయాపన చేస్తుందని చెప్పారు ఇప్పటికైనా త్వరలో జరగనున్న మంత్రివర్గ విస్తరణలో లంబాడ సామాజిక వర్గానికి ఎమ్మెల్యేలకు కల్పించాలని కోరారు త్వరలో జరగనున్న మంత్రివర్గ విస్తరణ లంబాడ సామాజిక వర్గానికి మంత్రివర్గంలో తీసుకోకుంటే లంబాడ సామాజిక వర్గం నుండి తీవ్ర వ్యతిరేకత చవిచూడాల్సి వస్తుందని రానున్న స్థానిక సంస్థ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని లంబాడ సామాజిక వర్గం బహిష్కరిస్తుందని రాష్ట్రవ్యాప్తంగా లంబాడ సామాజిక వర్గం ఒక్కతాటిపై వచ్చి కాంగ్రెస్ పార్టీని వ్యతిరేకిస్తుందని ఇప్పటికైనా లంబాడ ఎమ్మెల్యేలకు మంత్రివర్గంలో స్థానం కల్పించాలి లేకుంటే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమం ఉధృతం చేస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సేవాలాల్ బంజారా సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు హరీష్ నాయక్ జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య కుమార్ నాయక్ రాష్ట్ర విద్యార్థి విభాగం ప్రధాన కార్యదర్శి బోడ శ్రీనివాస్ నాయక్ జిల్లా కార్యదర్శి ధారావత్ నాగరాజు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# సంపాదకీయం

## లక్ష్మణరేఖ దాటేస్తున్నారా..?

దేశానికి రాష్ట్రపతి ఎంత కీలకమో రాష్ట్రాలకు గవర్నర్ పదవి అంతే కీలకం. వీళ్లిద్దరూ భారత రాజ్యాంగ బద్ధంగా ప్రభుత్వాలు నడుస్తున్నాయో లేదో చూడాలి తప్ప రాజకీయ పార్టీల్లా పాలిటిక్స్ చేస్తే పనిచేయదని క్లారిటీ ఇచ్చింది. గవర్నర్ల విచక్షణాధికారానికి కత్తెర వేసింది. రాజ్యాంగం ఇచ్చిన స్వేచ్ఛను దుర్వినియోగం చేస్తున్న గవర్నర్ల వల్ల అత్యున్నతమైన ఆ ఉన్నత వ్యవస్థకు ఇలాంటి నిబంధనలు విధించాల్సి వచ్చింది. అయితే, ఇకపై ఇలాంటి పరిస్థితిలో మార్పు వస్తుందని అంతా ఆశీస్తున్నారు. గవర్నర్ల నియామకంలో మార్పులు వచ్చినా రాకపోయినా.. ఇప్పుడు, సుప్రీం తీర్పుతో.. గవర్నర్లు దారిలోకి వస్తారనడంలో సందేహం లేదు. ఇక, ఎలాగూ కేంద్రంలో ఉన్న అధికార పార్టీకి కూడా దాదాపు హెచ్చరికలు వెళ్లినట్లే భావించాలి గనుక.. సుప్రీం కోర్టుకు వ్యతిరేకంగా, రాజ్యాంగానికి విరుద్ధంగా నడుచుకునే సాహసం అయితే చేయరనే అభిప్రాయాలు ఉన్నాయి.ఇండియాలో పాలిటిక్స్ ఎంత పీక్స్‌లో ఉంటాయో ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. అయితే, పాలనలో మాత్రం స్వార్థపూరిత రాజకీయాలు ఉండకూడదనే ఉద్దేశంతోనే రాజ్‌భవన్‌కు కూడా రాజ్యాంగం అధికారాలు ఇచ్చింది భారత రాజ్యాంగం. ఒకవేళ, ప్రజా ప్రతినిధులు రాజకీయాలు చేస్తున్నా.. రాజ్యాంగం ప్రకారం ప్రభుత్వాలకు సక్రమమైన సలహాలు ఇవ్వడానికి రాజ్‌భవన్‌లో ఉండే రాష్ట్రపతికి, గవర్నర్లకు విచక్షణాధికారాలు కూడా కట్టబెట్టింది. అయితే, ఇక్కడ కూడా పొలిటికల్ వ్యవహారాలకే పెద్దపీట వేస్తున్న పరిస్థితి. “నా ప్రభుత్వం ఫలానా పని చేసిందని గర్వగా చెబుతున్నాను” అనాల్సిన గవర్నర్లు ఆ ప్రభుత్వాలతోనే ఫైట్ చేస్తున్నారు.వివాదాస్పద బిల్లులైతే ఓకే గానీ.. పాలనా పరమైన కీలక బిల్లుల్ని కూడా పక్కనపెట్టేస్తోంది రాజ్‌భవన్. కొన్ని సందర్భాల్లో పాలనకు కూడా అడ్డొస్తున్నారు. అసెంబ్లీ ఆమోదించిన బిల్లుల్ని రాజ్‌భవన్‌లోనే తొక్కి పెట్టి, కక్ష్యపూరింతంగా వ్యవహరిస్తున్నారు. గవర్నర్‌లను రాజకీయంగా ఉపయోగించుకునే దుస్థితి ఇప్పటిది కాకపోయినప్పటికీ? ఇటీవల కాలంలో ఇది మరింత దిగజారింది. అందుకే, సుప్రీం కోర్టు ఫైనల్ రూల్ ఇచ్చేసింది. ఇకపై బిల్లులను ఇష్టం వచ్చినట్లు ఆపేస్తామంటే కదరదనీ.. గవర్నర్ల విచక్షణాధికారానికి సుప్రీం కోర్టు కత్తెర వేసింది. ప్రజాస్వామ్యాన్ని దాటి గవర్నర్లకైనా? రాష్ట్రపతికైనా సూపర్ అధికారాలు లేవంటూ కుండబద్దలు కొట్టింది.దశాబ్ధంగా దేశంలోని పలు రాష్ట్రాల గవర్నర్ల తీరుపై సుప్రీం కోర్టుకు ఫిర్యాదులు వెళ్తున్నాయి. అసెంబ్లీలో ఆమోదించి, రాజ్‌భవన్‌కు పంపుతున్న బిల్లులను సంవత్సరాల తరబడి ఆపేస్తున్నారంటూ ఆందోళనలు వచ్చాయి. దేశ రాజధాని ఢిల్లీ నుండి కేరళ, తమిళనాడు, తెలంగాణా, పశ్చిమ బెంగాల్, పంజాబ్, జార్ఖండ్ వరకు తమ గవర్నర్లపై ఆ రాష్ట్ర ప్రభుత్వాలు ఆరోపణలు గుప్పించాయి. కొందరైతే ఇంకాస్త ముందుకెళ్లి గవర్నర్‌ను తొలగించమని వినతులు కూడా పెట్టారు. ఆయా రాష్ట్రాలు..’తమ గవర్నర్లు కేంద్రంలో అధికారంలో ఉన్న పార్టీల కొమ్ముకాస్తున్నారని’ చెబితే? ‘గవర్నర్ ఎందులోనైనా కలుగచేసుకుంటారు’ అనే స్థాయిలో గవర్నర్లు మాట్లాడారు.అయితే, ఈ పరిస్థితి నాన్ బిజెపి ప్రభుత్వం ఉన్న దాదాపు అన్ని రాష్ట్రాల్లోనూ కనిపించింది. కొన్ని రాష్ట్రాల్లో అయితే ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వం కంటే కేంద్రం నామినేట్ చేసిన గవర్నర్‌దే రూలింగ్ అనే లెవల్‌కు వెళ్లింది. దేశంలోని మాజీ న్యాయమూర్తులు కూడా ఈ ధోరణిని రాజ్యాంగానికి, ప్రజాస్వామ్యానికి ప్రమాదకరమని పేర్కొన్నారు. వామపక్ష పార్టీలైతే? గవర్నర్ పదవిని “అసంబద్ధం”గా పేర్కొంటూ రద్దు చేయాలని కూడా డిమాండ్ చేశాయి. ఇక, ఈ యుద్ధానికి ఇప్పుడు ముగింపు వచ్చింది. ఇటీవల, తమిళనాడు గవర్నర్ ఆర్ఎన్ రవి తీరుపై తమిళనాడు ప్రభుత్వం సుప్రీమ్ కోర్టుకు వెళ్లగా.. అత్యున్నత న్యాయస్థానం సంచలన తీర్పు ఇచ్చింది. ఏప్రిల్ 11న ఈ తీర్పు కాపీని బహిరంగపరిచింది కోర్టు.తమిళనాడు గవర్నర్ ఆర్ఎన్ రవి వర్సెస్ తమిళనాడు ప్రభుత్వం కేసులో దేశ అత్యున్నత న్యాయస్థానం ఈ సంచలన తీర్పు ఇచ్చింది. రాష్ట్ర శాసనసభ పంపించిన బిల్లులను ఆమోదించకుండా పక్కన పెట్టే అధికారం గవర్నర్‌కు లేదని తేల్చి చెప్పింది. అలాంటి వీటో అధికారాలు గవర్నర్‌కు ఉండబోవని స్పష్టం చేసింది. సుప్రీంకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ జేబీ పార్దివాలా, జస్టిస్ ఆర్ మహాదేవన్‌తో కూడిన ఇద్దరు సభ్యుల ధర్మాసనం ఈ మేరకు కీలక తీర్పును వెలువరించింది. తమిళనాడు అసెంబ్లీ తీర్మానించి రాజ్‌భవన్‌కు పంపించిన 10 బిల్లులకు సంబంధించి నుండీ గవర్నర్ ఆర్ఎన్ రవి ఎలాంటి నిర్ణయం తీసుకోకుండా ఉండటం చట్టవిరుద్ధమని ప్రకటించింది.సాధారణంగా రాష్ట్ర అసెంబ్లీ ఆమోదించిన బిల్లులను గవర్నర్ తన అంగీకారాన్ని తెలియజేయాల్సి ఉంటుంది. రాజ్యాంగానికి వ్యతిరేకంగా ఆ బిల్లులు ఉంటేనే గానీ వాటిని పునఃపరిశీలనకు పంపించే అవకాశం దాదాపుగా ఉండదు. అయితే, తమిళనాడు అసెంబ్లీ ఆమోదించిన అనేక బిల్లులను గవర్నర్ రవి ఆమోదించకుండా ఉద్దేశపూరకంగా అడ్డుకుంటున్నారనేది ప్రభుత్వం వాదన. దీన్ని తమిళనాడు ప్రభుత్వం సుప్రీం కోర్టులో సవాలు చేయగా? రాజ్యాంగంలోని ఆర్టికల్ 0 ప్రకారం, గవర్నర్ తన విధులను నిర్వర్తించడానికి స్పష్టంగా కాలపరిమితి లేదని, ఎలాంటి సమయ పరిమితులు లేనప్పటికీ, తనకు అందిన బిల్లులను ఆమోదించకపోవడం, దీనివల్ల రాష్ట్రంలో చట్టాల రూపకల్పన ప్రక్రియను ఆలస్యం చేయడానికి అంగీకరించినట్టయిందని ధర్మాసనం వ్యాఖ్యానించింది. శాసనసభ ఆమోదించిన బిల్లులపై గవర్నర్ చర్యలు తీసుకోవడానికి గడువును నిర్దేశిస్తూ.. కోర్టు ఆదేశాలు జారీ చేయడం ఇదే ప్రథమం. ‘బిల్లులపై ఎలాంటి చర్యలూ తీసుకోకుండా ఆలస్యం చేయడం ద్వారా రాష్ట్రంలో శాసన నిర్మాణ వ్యవస్థకు గవర్నర్ అవరోధం కలిగించవచ్చన్న అర్థం వచ్చేలా రాజ్యాంగంలోని 0వ అధికరణాన్ని చదువుకోకూడదు’ అని అత్యున్నత న్యాయస్థానం పేర్కొంది. ఆర్టికల్ 0ని ఆర్టికల్ 163తో పాటు చదవాలని కోర్టు వెల్లడించింది. దీని ప్రకారం.. క్యాబినెట్ సలహా మేరకు గవర్నర్ చర్య తీసుకోడానికి కట్టుబడి ఉండాలని” పేర్కొంది.నిజానికి, గవర్నర్ స్థాయిలో ఉన్నవారికి కోర్టుల నుండి మొట్టికాయలు పడటం.. రాజ్యాంగాన్ని పరిరక్షించాల్సిన పదవిలో ఉన్న వ్యక్తిని రాజ్యాంగబద్ధంగా నడుచుకోమని పదేపదే చెప్పాల్సిరావడం ఆ పదవికి, మొత్తంగా రాజ్‌భవన్‌కే అవమానంగా మారుతున్న పరిస్థితి. ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వాలకు, రాష్ట్రాల అధికారాలకు తాము అతీతులమన్న తరహాలో వ్యవహరిస్తున్న గవర్నర్లకు ఈ తీర్పు స్పష్టమైన హెచ్చరికే అనుకోవాలి. కాలపరిమితులను దాటితే గవర్నర్ల నిర్ణయాలు కూడా న్యాయసమీక్ష ముందు నిలవాల్సివస్తుందన్న సూచన చాలా మార్పులను తీసుకొస్తుందనడంలో సందేహం లేదు. ఇది, ఇకపై రాష్ట్ర ప్రభుత్వాలకు, గవర్నర్లకు మధ్య సఖ్యతను కుదురుస్తుందని రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి.

# వనపర్తి జిల్లాలో రౌడీ షీటర్లకు, సస్పెక్ట్ షీటర్లకు అవగాహన కార్యక్రమం నిర్వహించిన ఎస్పీ

### - రౌడీయిజాన్ని ఉక్కు పాదంతో అణచివేస్తాం- నేరచరిత్ర కలిగిన వారిపై పోలీసుల ప్రత్యేక నిఘా

**వనపర్తి జిల్లా ప్రతినిధి మే 26 తెలంగాణ పత్రిక:** వనపర్తి జిల్లా పోలీసు కార్యాలయంలోని సమావేశ భవనంలో జిల్లాలోని అన్ని పోలీస్టేషన్లలోని నేర చరిత్ర కలిగిన 85 మంది రౌడీషీటర్లు 75 మంది సస్పెక్ట్ షీటర్లతో జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేసి తమ ప్రవర్తనలో మార్పు తెచ్చుకొని మంచి నడవడికతో బ్రతకాలని పలు సూచనలు చేశారు. ఈ అవగాహన కార్యక్రమంలో ఎస్పీ మాట్లాడుతూ శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తూ సాధారణ ప్రజా జీవనానికి ఇబ్బంది సృష్టిస్తే అలాంటి వారిపై రౌడీ షీట్లు సస్పెక్ట్ షీట్లు పోలీస్టేషన్లో రికార్డుల్లో నేరచరిత్రను తెరుస్తామని, అలాంటి వారిపై పోలీసుల నిఘా కొనసాగుతుందని ఎస్పీ పేర్కొన్నారు. వనపర్తి జిల్లా పరిధిలో సత్రువర్తన కలిగి ప్రశాంవంతమైన జీవితంతో పాటు ఎలాంటి చట్టవ్యతిరేక కార్యకలపాలలో పాల్గొనకుండా సాధారణ జీవితాన్ని గడుపుతున్న వివిధ పోలీస్టేషన్లలో నేరచరిత కలిగిన రౌడీ షీటర్లను, సస్పెక్ట్ షీటర్లను గుర్తించి వారిపై పోలీసు అధికారులు కసరత్తు చేసి పోలీసు రికార్డులలో నేరచరిత్రను తొలగించడం జరుగుతుందని ఎస్పీ అన్నారు. సులువుగా డబ్బులు సంపాదించాలనే ఉద్దసంతో రౌడీయిజం చేస్తూ డబ్బులు వసూలు చేయడం, పదే పదే దొంగతనాలకు పాల్పడుతూ ప్రజలను భయభ్రాంతులను గురి చేస్తున్న రౌడీలను, దొంగలలు, అటువంటి వారిపై కఠిన చర్య తప్పదు. భవిష్యత్తులో నేర చరిత్ర ఉన్నా వ్యక్తులు ఎలాంటి నేరాలకు పాల్పడకుండా తమ కుటుంబ సభ్యులతో ప్రశాంతవంతమైన జీవితాన్ని గడపాలని సూచించారు. అలాగే ఏదైనా, ఎక్కడైనా నేరం జరిగితే పోలీసులకు సమాచారాన్ని అందించే భాధ్యాతయుతమైన పౌరులుగా వుంటూ పోలీసులకు సమాచారం అందించి సహకరించాలని అన్నారు ముఖ్యంగా హింసతో ఏది సాధించలేమని, ప్రతికార చర్యలతో కాకుండా పరస్పరం చర్చించుకోని సమస్యను పరిష్కరించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీసీఎస్ సీఐ, రవిపాల్, సీసీఎస్ ఎస్సై, జయన్న, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





# బోయిన్ పల్లి మార్కెట్ యార్డ్ లో పర్యటించిన చైర్మన్,అధికారులు బృందం

### - కమిటీ చైర్మన్ ఆనంద్ బాబు,వైస్ చైర్మన్ దేవేందర్- మార్కెట్ ఆధునీకరణ ప్రత్యేక నిధులు






**సికింద్రాబాద్/కంటోన్మెంట్ మే26 తెలంగాణ పత్రిక :** బోయిన్ పల్లి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కూరగాయల మార్కెట్ యార్డు అభివృద్ధి కోసం, సమస్యలు తెలుసుకునుటకు చైర్మన్ ఆనంద్ బాబు ఆధ్వర్యంలో సోమవారం ఉదయం మార్కెటింగ్ శాఖ గ్రేడు టు అధికారి జె.సత్యనారాయణ, వైస్ చైర్మన్ దుద్దు దేవేందర్, కమిటీ సభ్యులు తో కలిసి మార్కెట్ యార్డ్ లో పర్యటించారు.ఈ సందర్భంగా చైర్మన్ ఆనంద్ బాబు మాట్లాడుతూ మార్కెట్ యార్డ్ అభివృద్ధి కోసం,కమిషన్ ఏజెంట్లు, రైతులు అందరూ సహకరించాలని,ముఖ్యంగా కమిషన్ ఏజెంట్లు కమిటీకి సహకరించాలని కోరారు.మార్కెట్ అభివృద్ధి చెందాలంటే అందరూ కలిసి కట్టుగా పనిచేయాలని, కమిషన్ ఏజెంట్లుకు,రైతులుకు అలాంటి సమస్యలు ఉన్న అవి మా దృష్టికి తీసుకురావాలని వాటిని మేము పరిష్కరిస్తామని చైర్మన్ ఆనంద్ బాబు సూచించారు.అంతకు ముందు వైస్ చైర్మన్ దేవేందర్ మాట్లాడుతూ మార్కెట్ అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అదేశాలతో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రత్యేక చోరవ తీసుకొని మార్కెట్ యార్డ్ ఆధునీకరణ పనులు కొరకు కోటి రూపాయలు ప్రత్యేక నిధులను కేటాయించినట్లు తెలిపారు. ఈ మార్కెట్ యార్డ్ లో కమిషన్ ఏజెంట్లు అక్రమంగా కాంటాలను ఏర్పాటు చేసి ట్రాఫిక్ జామ్ చేస్తూ,ప్రజలకు తీవ్ర ఇబ్బంది గురి చేస్తున్నారని,వెంటనే అక్రమంగా ఏర్పాటు చేసిన కాంటాలను తొలగించే విధంగా చూడాలని,లేనిచో మార్కెటింగ్ శాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్లి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని చెప్పారు.ఒక దుకాణానికి ఒక కాంటా మాత్రమే ఉపయోగించాలని కమిషన్ ఏజెంట్లకు తెలియజేస్తూ మార్కెట్ అభివృద్ధి కొరకు అందరూ సహకరించాలని వైస్ చైర్మన్ దుద్దు దేవేందర్ విజ్ఞప్తిచేశారు.ఈకార్యక్రమం లో బోయిన్ పల్లి మార్కెట్ కమిటీ సభ్యులు నల్లోల రాజేందర్,అస్లాం,శరత్,ప్రభాకర్ ఇతర కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు..

# లైంగిక వేధింపులకు గురవుతున్నట్లు అనిపిస్తే సంఘటన జరిగిన మూడు నెలలలోపు కమిటీకి ఫిర్యాదు చేయాలి

### - శిశు సంక్షేమ శాఖ జిల్లా మిషన్ సమన్వయకర్త సంతోషి



**నార్సింగి మే 26 తెలంగాణ పత్రిక** మెదక్ జిల్లా నార్సింగి మండల కేంద్రంలో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ నిర్దేశానుసారం మహిళ అభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ జిల్లా మిషన్ సమన్వయకర్త సంతోషి ఆధ్వర్యంలో స్థానిక తహశీల్దార్ షేక్ కరీం అధ్యక్షతన తహశీల్దార్ కార్యాలయంలో అంతర్గత ఫిర్యాదుల కమిటీ (ఇంటర్నల్ కంప్లెయింట్ కమిటీ) ఏర్పాటు చేశారు.కమిటీ కార్యాచరణ గురించి సంతోషి వివరిస్తూ పని ప్రదేశాలలో మహిళల భద్రత లక్ష్యంగా, లైంగిక వేధింపుల(నిరోధక, నివారణ, నిషేధం)పరిహారం చట్టం 2013 ప్రకారం కమిటీల ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు.ఫిర్యాదుల కమిటీలో పది మంది కన్నా తక్కువ పనిచేస్తున్న సంస్థల మహిళల నుంచి యజమాని లేదా అధికారి లైంగిక వేధింపులకు పాల్పడినా,ఇండ్లలో పని చేస్తున్న మహిళల పై లైంగిక వేధింపులు జరిగినా బాధితురాలి నుంచి కమిటీ ఫిర్యాదులను స్వీకరిస్తుందని ,లైంగిక వేధింపులకు గురవుతున్నట్లు అనిపిస్తే సంఘటన జరిగిన మూడు నెలల లోపు కమిటీకి ఫిర్యాదు చేయాలని వివరించారు.లైంగిక వేధింపులకు గురి అవుతున్న మహిళలు మండల స్థాయి అంతర్గత ఫిర్యాదుల కమిటీ కు ఫిర్యాదు చేయాలని,ఇక్కడ న్యాయం జరగదని అనిపిస్తే జిల్లా కార్యాలయం లో గల లోకల్ కంప్లెయింట్ కమిటీ లో లిఖిత పూర్వకంగా లేదా ఫోన్ నెంబరు 181 పై సంప్రదించ వచ్చని తెలిపారు. తహశీల్దార్ షేక్ కరీం మాట్లాడుతూ ప్రభుత్వ,ప్రైవేట్ సెక్టార్ లలో విధులు నిర్వహిస్తున్న మహిళల భద్రత కోసం పై అధికారుల ఆదేశానుసారం కమిటీ ఏర్పాటు చేశామని తెలిపారు.కమిటీకి స్థానిక తహశీల్దార్ నోడల్ అధికారిగా వ్యవహరిస్తారని, కమిటీలో స్థానిక ఎంపిడిఓ ఆనంద్,వ్యవసాయ విస్తరణ అధికారిని విజృంభణ,ఐకేపీ ఏపీఎం అశోక్, మండల వెటర్నరీ వైద్యుడు సుధాకర్ లు ఉన్నారని తెలిపారు.పని చేస్తున్న మహిళలు లైంగిక వేధింపులకు గురి అయినట్లు అనిపిస్తే నిర్భయంగా కమిటీకి ఫిర్యాదు చేయాలని,ఫిర్యాదు దారుల వివరాలు గోప్యంగా ఉంచుతామని పేర్కొన్నారు.తమ వద్ద పరిష్కారం లభించనప్పుడు ఫిర్యాదును జిల్లా కమిటీకి బదిలీ చేస్తామని అన్నారు.

# గోవులను అక్రమంగా తరలించే వారిపై దృష్టి సారించండి...

### ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన బిజెపి ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు సోమిడీ వేణు ప్రసాద్...



**కరీంనగర్ తెలంగాణ పత్రిక మే 26:**కరీంనగర్ జిల్లాలో బక్రీద్ సందర్భంగా అక్రమంగా గోవులను తరలించే అవకాశం ఉందని, విచ్చలవిడిగ గోవులను వధించే వారిపై , క్రయవిక్రయాలు జరిపే వారిపై తగిన నిఘా ఉంచాలని బిజెపి దళిత మోర్చా జిల్లా అధ్యక్షులు సోమిడి వేణు ప్రసాద్ సోమవారం రోజున జిల్లా కలెక్టర్ కు, మున్సిపల్ కమిషనర్ కు ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. రాబోయే బక్రీద్ సందర్భంగా గోవులు, దూడలను పశు వైద్యుల , మున్సిపల్ అధికారుల పర్యవేక్షణ లేకుండా, గోవుల ఆరోగ్య పరిస్థితి సమీక్షించకుండానే అక్రమంగా పశువులను వధించే అవకాశం ఉందని తెలిపారు. ముఖ్యంగా గో దళారులు, గోమాంసవ్యాపారులు నియమ నిబంధనలు పాటించకుండా అక్రమంగా పశువులను బలిస్తున్నారని పేర్కొన్నారు. గోవదపై కఠిన చట్టాలు ఉన్నప్పటికీ అమలు కావడంలేదని, దీంతో ఈ వ్యాపారం చేసేవారు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ విషయంపై దృష్టి సారించి, అక్రమంగా గోవులను తరలించే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని సోమిడి వేణు ప్రసాద్ జిల్లా అధికారులను కోరారు.

# ప్రజావాణి ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలి

### -వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



**వనపర్తి జిల్లా ప్రతినిధి మే 26 తెలంగాణ పత్రిక:** ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదులను నిర్లక్ష్యం చేయకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. వనపర్తి జిల్లా కలెక్టర్ సమావేశ హాలో నిర్వహించిన ప్రజావాణిలో అర్జిదారులతో దరఖాస్తు స్వీకరించారు. వనపర్తిజిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ప్రసంగిస్తూ ప్రజా వాణిలో సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ ఫిర్యాదులకు తగిన సమాచారం అందించాల్సిన బాధ్యత అధికారులపై ఉందని అన్నరు. హైదరాబాద్ భాగ్యనగరం బేగంపేట్ ప్రజా దర్బార్’లో జిల్లాకు సంబంధించిన ఫిర్యాదులు. జిల్లాలో వచ్చే ఫిర్యాదును సత్వరమే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజావాణి ఫిర్యాదులు మొత్తం 55 వచ్చినట్లు కరెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి. వనపర్తి జిల్లా అదునపు(రెవెన్యూ) కలెక్టర్ జి.వెంకటేశ్వర్లు. వనపర్తి జిల్లా డి ఆర్ డి ఏ పి ఓ పి. ఉమాదేవి. వనపర్తి జిల్లా మీడియా పౌర సమాచార అధికారి సీతారాం నాయక్. వనపర్తి జిల్లా కలెక్టర్ సిసి కిరణ్ కుమార్ రెడ్డి. వనపర్తి ఆర్టీవో సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

# సాయిరాం, మేడా మోహన్ రావు కుటుంబాలకు మాజీ ఎంపీ నామ పరామర్శ



**(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా మే 26):** ఖమ్మం కార్పొరేషన్ మామిళ్లగూడెం వెంకటేశ్వరనగర్ వాస్తవ్యులు, ఓ ప్రముఖ దిన పత్రిక లో టౌన్ రిపోర్టర్ గా పని చేస్తున్న సాయిరాం సతీమణి ఆదివారం రాత్రి అనారోగ్యం కారణంగా మృతి చెందారు. ఇట్టి విషయం తెలిసిన బీఆర్ఎస్ పార్టీ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు ఒక ప్రకటనలో సంతాపం తెలిపారు. సాయి సతీమణి మృతి పట్ల విచారం వ్యక్తం చేసిన నామ వారి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అలాగే భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, చంద్రుగొండ మండలం బిఆర్ఎస్ నాయకులు మేడ మోహన్ రావు మేనల్లుడు, గుర్రంగూడెం గ్రామ పంచాయతీ వాస్తవ్యులు గోదా చక్రధర్ భార్య ఊహ మృతి చెందిన విషయం తెలిసిన నామ, మోహన్ రావు తో ఫోన్లో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకొని పరామర్శించారు. ఊహ ఆత్మకి శాంతి కలగాలని కోరుతూ ఆమె మృతి పట్ల నామ సంతాపం తెలిపారు

# ఖమ్మం రూరల్ సబ్ రిజిస్టార్ ఎసిబి ట్రాప్



**(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా మే 26):** ఓ వ్యక్తి వద్ద నుంచి లంచం తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్న ఏసీబీ అధికారులు సబ్ రిజిస్టర్ కార్యాలయంలో కొనసాగుతున్న సోదాలు ఖమ్మం రూరల్ సబ్ రిజిస్టార్ కార్యాలయం లో డాకుమెంట్స్ రైటర్ పుచ్చాకాయల వెంకటేశ్వర రావుద్వారా గిఫ్ట్ డీడ్ రిజిస్ట్రేషన్ కు రూ 30 వేలు లంచం స్వీకరిస్తూ ఏసీబీ కి పట్టు బడ్డ సబ్ రిజిస్టార్ అరుణ..,ఏసీబీ డి ఎస్పీ వై. రమేష్ ఆధ్వర్యంలో ఏసీబీ దాడిమొత్తం రూ 50 వేలు డిమాండ్ చేసి 30 వేల రూపాయలకు అంగీకారం

# రైతులకు నకిలీ విత్తనాలు అమ్మితే చర్యలు తప్పవు

**-జిల్లా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో టాస్క్ స్పోర్ట్స్ కమిటీతో జిల్లా స్థాయి సమావేశం**
**-వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**



**వనపర్తి జిల్లా ప్రతినిధి మే 26 తెలంగాణ పత్రిక:** వనపర్తి జిల్లాలో రైతుకు నకిలీ విత్తనాలు అమ్మకుండా పక్కడ బందిగా చర్యలు తీసుకోవాలని వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి టాస్క్ ఫోర్స్ కమిటీలను ఆదేశించారు. వనపర్తి జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన టాస్క్ స్పోర్ట్స్ కమిటీ జిల్లా స్థాయి సమావేశానికి వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి ప్రసంగిస్తూ వర్షాకాలం ప్రారంభం అవుతున్నందున రైతులు విత్తనాలు నాటే ఎందుకు సమాయతం అవుతుంటారని పొరపాటున నకిలీ విత్తనాల కొనుగోలు చేసే రైతులు తీవ్ర నష్టపోయే ప్రమాదం ఉంటుందన్నారు. అందువల్ల జిల్లాలో ఎక్కడ నకిలీ విత్తనాలు ప్యాకింగ్ చేయని లేబుల్ లేని విత్తనాలు అమ్మడానికి వీలు లేదు అని హెచ్చరించారు. టాస్క్ ఫోర్స్ అధికారులు జిల్లాలో అన్ని విత్తనాలు అమ్మే షాపులు డీలర్ షాపులను తనిఖీ చేసి ఎక్కడైనా నకిలీ విత్తనాలు ఉంటే కేసు నమోదు చేసి కఠినమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. విత్తనాలు అమ్మిన. నకిలీ విత్తనాలు అమ్మిన సీడ్ యాక్ట్1966 సీడ్ కంట్రోల్ ఆర్డర్1983 ఈ.పీ యాక్ట్ 1986 కేసులు నమోదు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి. వనపర్తి జిల్లా వ్యవసాయ శాఖ అధికారి గోవిందు నాయక్. డిఎస్పీ వెంకటేశ్వరరావు, ఎడిఏ చంద్రశేఖర్, వనపర్తి జిల్లా మీడియా పౌర సమాచార అధికారి సీతారాం నాయక్, మున్నా, సిఐలు స్టేషన్ హౌజ్ ఆఫీసర్లు, మండల వ్యవసాయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వీణవంక అంబరాన్నంటిన సంబరాలతో బీరన్న లగ్న బోనాలు...

**- బోనాలతో తరలివచ్చిన గొల్ల,కురుమ కులస్తులు..- అలరించిన బీరన్న పూజారుల సన్నివేశాలు...- జాతర వలే కదిలిన గొల్ల, కురుమలు..**



**వీణవంక ప్రతినిధి, మే 26( తెలంగాణ పత్రిక)**వీణవంక మండల కేంద్రంలో సోమవారం ఉదయం బీరన్న సామూహిక లగ్న బోనాలు అంబరాన్ని అంటిన సంబరాలతో గొల్ల, కురుమలు ఘనంగా జరుపుకున్నారు. బీ రన్న ఉత్సవాలలో భాగంగా సోమవారం తెల్లవారుజామున మరోమారు సరుగువేయడం జరిగింది. అనంతరం బీరప్ప పూజారులు లగ్న బోనాలను అలంకరించి, గొల్ల, కురుమల ఇంటి నుండి అలంకరించిన బోనాలను సామూహికంగా వాడవాడ నుండి బయలుదేరి, బస్టాండ్ సమీపంలో భారీ సమూహంగా ఏర్పడి, బీరన్న పూజారుల ఒగ్గుడోల్ల విన్యాసాలతో, గొర్రెను గావు పట్టడం రసవత్తంగా సాగింది. గొల్ల,కురుమ కులస్తులు ఆనంద ఉత్సవాల నడుమ డాన్సులు చేస్తూ, టపాసులు పేలుస్తూ, సంతోష సంబరాలతో బీరన్న దేవాలయ ప్రాంగణానికి యాదవ సాంప్రదాయం ఉట్టిపడేలా,బీరన్న పూజారుల విన్యాసాలతో శివశక్తుల పూనకాల మధ్య చిన్న పెద్ద తేడా లేకుండా డాన్సులతో ఆలయ ప్రాంగణానికి చేరుకొని, బోనాలను వరుసలో అమర్చారు. అనంతరం బీరన్న దేవాలయ ప్రాంగణంలో బీరన్న– కామరతి ల కళ్యాణ మహోత్సవ కథను ఒగ్గు పూజారులు, పాత్రకు తగిన వేషధారణ వేసి, పల్లె జనాలకు పసందైన జానపద రుచులను అందజేశారు. 11 సంవత్సరాల తర్వాత బీరన్న ఉత్సవాలు జరగడంతో గొల్ల,కురుమలు కుటుంబ సమేతంగా సంతోష సంబరాలతో కథను శ్రద్ధగా విన్నారు. ఈ కార్యక్రమంలో బీరన్న పూజారులు, గొల్ల, కురుమ కుల పెద్దలు, మాజీ సర్పంచులు, బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు, గ్రామస్తులు తదితరులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్లు త్వరితగతిన పూర్తి చేయాలి...

**- రాజన్న సిరిసిల్ల హౌసింగ్ డి.ఈ ముజాఫరుద్దీన్...**





**కొనరావుపేట మే 26 (తెలంగాణ పత్రిక):** రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలంలో ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను అందుకున్న లబ్ధిదారులు ఇండ్ల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలని హౌసింగ్ డి.ఈ ముజాఫరుద్దీన్ అన్నారు. మండలంలోని నిమ్మపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో లబ్ధిదారులకు ఉన్న సందేహాలను ఆయన నివృత్తి చేశారు. ఈ సందర్భంగా ముజాఫరుద్దీన్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకునే వారు 400 చదరపు అడుగుల నుండి 600 చదరపు అడుగుల లోపు ఇంటిని నిర్మించుకోవాలని సూచించారు. ప్రభుత్వం నుండి నాలుగు దఫాలుగా 5 లక్షల రూపాయలు మంజూరు చేయబడతాయని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ప్రభుత్వమే ఉచితంగా ఇసుకను అందిస్తుందని పేర్కొన్నారు. మంజూరు పత్రాలను అందుకున్న లబ్ధిదారులు నెల రోజుల లోపు బేస్మెంట్ నిర్మించాలని లేనియెడల వారి ప్రొసీడింగ్ ను రద్దు చేస్తామని అన్నారు. అనంతరం నిమ్మపల్లి గ్రామంలోని మానుక లావణ్య రాజు నూతన గృహానికి ముగ్గు పోశారు. ఈకార్యక్రమంలో ఎంపీడీవో శంకర్ రెడ్డి,హౌసింగ్ ఏఈ సాయిప్రసన్న, ఏపీవో శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి అనిల్ కుమార్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు షేక్ ఫిరోజ్ పాషా మార్కెట్ కమిటీ డైరెక్టర్లు అజీమ్ పాషా,బషెట్టి నాగరాజు, వాల్యా నాయక్, ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులు మల్యాల మనోజ్ కుమార్ కర్ల రాజేశం, ధర్ర రవి,గ్రామ శాఖ అధ్యక్షుడు పెంతల శ్రీనివాస్,జిల్లా ఉపాధ్యక్షుడు చేపూరి గంగాధర్, యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు నాగండ్ల భూమేష్, నాయకులు అవధూత శ్రీధర్, వెంగలి రాజశేఖర్, కదిరే మహేందర్, నరేష్,దేవయ్య తదితరులు పాల్గొన్నారు.

# కొత్త సర్వేలు లైసెన్స్ శిక్షణ సద్వినియోగం చేసుకోవాలి జిల్లా కలెక్టర్



**సంగారెడ్డి మీ 26 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి.....** సంగారెడ్డి జిల్లాలో నూతనంగా ఎంపికైన లైసెన్సు సర్వేయర్లు 50 రోజుల శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి అన్నారు. సంగారెడ్డి లోని బీసీ స్టడీ సర్కిల్లో సర్వేల శిక్షణ కార్యక్రమాన్ని సోమవారం ప్రారంభించారు. మొదటి విడతగా 156 మందికి శిక్షణ ఇవ్వడం జరుగుతుంది. రెండవ విడతలు 137 మందికి శిక్షణ ఇస్తామని తెలిపారు. భూభారతి చట్టాన్ని ప్రవేశపెట్టిన అప్పటినుంచి ప్రతి భూమిని కూడా భూతద్దంలా చూసుకొని ఒక మ్యాపు తయారుచేసి పొందుపరచడం జరిగినది. క్షేత్రస్థాయిలో కొన్ని సమస్యలు వస్తున్నాయి కాబట్టి సర్వేనెంబర్ పైన అలాగే పాసుబుక్ పైన బౌండరీలు ఆ సర్వే యొక్క డీటెయిల్స్ మొత్తం రాసి ఉంచాలని ఆమె తెలిపారు. సరిహద్దుల మధ్య కొంతమందికి తెల్వక అద్దులు పొరపాటు జరిగిన వాటిని సరి చేసే విధంగా ఉండాలని ఆమె తెలిపారు. ఈ సమస్యకు పూర్తి పరిష్కారం చూపించడానికి ల్యాండ్ సర్వే మ్యాప్ వేసుకొని పోయి వారికి సరైన రీతిలో చూయించి ఆయన పట్టాదారు పాసుబుక్ పై ఆ యొక్క నక్షవేసి సంబంధించిన హద్దులు కూడా రాయాలని ఆమె సూచించారు. కొత్తగా రిజిస్ట్రేషన్లు జరుగుతుంటే కాబట్టి వెన్నటికి సర్వేలు కంపల్సరీ ఉండాలని ఆమె తెలిపారు. జిల్లాలో మొత్తం 2907 మంది ఉన్నారని వారందరికీ శిక్షణ పూర్తి చేసి ఇస్తామని ఆమె తెలిపారు. మీరు చేసినటువంటి సర్వే మ్యాప్ లను మండల స్థాయి అధికారులకు చూయించి వారు కరెక్ట్ గా ఉందా లేదా అనేది చూసి రైతులకు అందజేస్తారని ఆమె తెలపడం జరిగినది. అందుకని అవగాహన సదస్సులో అందరు పూర్తిగా సద్వినియోగం చేసుకొని సర్వేర్లుగా ఉండాలని ఆమె సూచించడం జరిగినది.

# ఆపరేషన్ కగారును నిలిపివేయాలి

**- ఆదివాసులపై జరుగుతున్న అత్యాకాండను ఆపాలి మావోయిస్టుల తో కేంద్ర ప్రభుత్వం చర్చలు జరపాలి- రైతు కూలి సంఘం ఏఐకేఎంఎస్ ఆధ్వర్యంలో ములుగు జిల్లా కేంద్రంలో నిరసన ర్యాలీ**




**ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో మే 26 (తెలంగాణపత్రిక)**ములుగు జిల్లా కేంద్రంలో ఆపరేషన్ కాగారూను నిలిపివేయాలని, ఆదివాసులపై జరుగుతున్న అత్యాకాండను ఆపాలని, మావోయిస్టులతో కేంద్ర ప్రభుత్వం చర్చలు జరపాలనీ కోరుతూ ములుగు జిల్లా కేంద్రంలో తెలంగాణ రైతుకూలీ సంఘం, రైతు కూలీ సంఘం, ఏఐకేఎంఎస్ ఆధ్వర్యంలో సదస్సు నిర్వహించి అనంతరం ర్యాలీ నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఏఐకేఎం కేఎస్ నాయకులు కామ్రేడ్ ప్రసాదన్న, అరుణోదయ చైర్మన్ కామ్రేడ్ విమలక్క, ఏఐకే ఎంఎస్ రాష్ట్ర అధ్యక్షులు మొగిలి ప్రతాపరెడ్డి, ఏఐఎఫ్టియు (న్యూ) రాష్ట్ర అధ్యక్షులు మోడేమ్ మల్లేశం, తెలంగాణ రైతు కూలీ సంఘం రాష్ట్ర కార్యదర్శి కేమిడి ఉప్పలయ్య, రైతు కూలీ సంఘం రాష్ట్ర నాయకులు పల్లెబోయిన స్వామి, ఐఎఫ్టియు రాష్ట్ర కార్యదర్శి నున్న అప్పారావు, ఏఐఎఫ్టియు రాష్ట్ర అధ్యక్షులు వై మల్లేష్, రైతు కూలి సంఘం రాష్ట్ర కార్యదర్శి వెల్తూరి సదానందం, మండల యుగంధర్ రైతు కూలి సంఘం రాష్ట్ర నాయకులు, కర్ణాటక సమ్మయ్య హెచ్ఆర్ఎఫ్ భూపాల్ పల్లి జిల్లా కన్వీనర్, రాదండి దేవేందర్ విద్యావంతుల వేదిక రాష్ట్ర నాయకులు, ముంజల బిక్షపతి ప్రజాసంఘాల జేఏసీ ములుగు జిల్లా అధ్యక్షులు, ఆ బర్ల రాజన్న ఏ ఐ కె ఎమ్ ఎస్ రాష్ట్ర నాయకులు, పోతుల రమేష్ ఏసిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు, కామ్రేడ్ బుల్లెట్ వెంకన్న ఏసి ఎఫ్ నాయకులు,కామ్రేడ్ పాల్, ఏ సి ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు,తెలంగాణ రైతు కూలీ సంఘం ములుగు జిల్లా నాయకులు నాంపల్లి స్వామి తదితరులు పాల్గొన్నారు.

# 12 కోట్ల రూపాయల బ్యాంకు రుణాలను మహిళలకు అందజేసిన ఎమ్మెల్యే దొంతి

**- తీసుకున్న రుణాలతో స్వయం ఉపాధికి ఉపయోగించుకొని ఆర్థికంగా మహిళలు ఎదిగాలి ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి**



**నర్సంపేట మే 26 (తెలంగాణ పత్రిక)**దుగ్గొండి మండల సమాఖ్య మహాజన సమావేశం...ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి రూ. 12 కోట్ల బ్యాంక్ రుణాల చెక్కును మహిళలకు అందించిన ఎమ్మెల్యే .నర్సంపేట నియోజకవర్గం దుగ్గొండి మండల మహిళా సమాఖ్య సమావేశం మండల కేంద్రంలోని మహిళా సమాఖ్య భవనంలో నిర్వహించగా ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అదే విధంగా మహిళలకు రూ. 12 కోట్ల రూపాయల బ్యాంకు రుణాల చెక్కును మహిళా సంఘాల బాధ్యులకు అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ మహిళల ఆర్థికాభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం మొదటి ప్రాధ్యమతగా భావించి అనేక కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. గత కాంగ్రెస్ ప్రభుత్వంతో పావలా వడ్డీతో రుణాలు అందించడం ప్రారంభించి మహిళల ఆర్థికాభివృద్ధికి నాంది పలికిన చరిత్ర కాంగ్రెస్ ప్రభుత్వానిదన్నారు. త్వరలో మహిళా సంఘాలచే పెట్రోల్ బంక్ కూడా ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. మహిళలు తీసుకున్న రుణాలతో స్వయం ఉపాధికి ఉపయోగించుకొని ఆర్థికంగా మరింత ఎదగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో నర్సంపేట మార్కెట్ ఛైర్మెన్ పాలాయి శ్రీనివాస్, అడిషనల్ పీడీ రేణుకాదేవి, ఎంపీడీవో అరుంధతి, ఏపీఎం గుజ్జుల రాజకుమార్, ఎంపీ ఓ శ్రీధర్ గౌడ్, మండల సమైక్య సీసీలు సిఏలు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# పంచాయితీకి నిధులు లేవు కార్మికులకు జీతాలు లేవు

**- ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన. ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్షులు**
**- బానోత్ దుర్గాప్రసాద్**



**కొత్తగూడెం ఆర్ సి మే 26 (తెలంగాణ పత్రిక.)**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు, మండల హెడ్ క్వార్టర్ లో ఒక సమావేశంలో భారతీయ గోర్ బంజారా పోరాట సమితి ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్షులు బానోత్ దుర్గాప్రసాద్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఉన్న గ్రామపంచాయతీలకు మరీ ముఖ్యంగా ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పంచాయతీలకు నిధులు రాక ప్రతి పంచాయతీ అభివృద్ధి జరగక ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఉన్న గ్రామపంచాయతీల ప్రజలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కోవలసి వస్తుందని ఆయన అన్నారు అదే కాకుండా ఉమ్మడి జిల్లాలో ఉన్న ప్రతి పంచాయతీకి ట్రాక్టర్ ఇచ్చింది ప్రభుత్వం ఆ ట్రాక్టర్కు డిజిల్ పోయించడానికి కూడా నిధులు లేక పంచాయతీ కార్యదర్శులు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటూ వస్తున్నారు అదే కాకుండా కార్మికులకు అత్యధిక పని చెబుతూనే ఉన్నారు వారు చేస్తూనే ఉన్నారు కానీ వారికి జీతాలు రాక ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు గ్రామపంచాయతీ కార్మికులు అదేవిధంగా ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఉన్న ప్రతి పంచాయతీలో సైడ్ డ్రైనేజీలు ప్రైవేటు వ్యక్తులను పెట్టించి తీసే పరిస్థితి లేదు పంచాయతీ నిధులు లేక మొక్కలను నాటే పరిస్థితి లేదు వచ్చేది వర్షాకాలం వర్షాలు పడుతూనే ఉన్నాయి ప్రతి పంచాయతీలో బ్లీచింగ్ చల్లించేటటువంటి పరిస్థితి కూడా లేదు నిధులు లేక అని ఆయన అన్నారు కావున ఇప్పటికైనా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గ్రామపంచాయతీ సెక్రటరీల పరిస్థితులను గ్రామపంచాయతీ కార్మికుల దీన పరిస్థితిని ఆలోచించి తక్షణమే ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఉన్న ప్రతి పంచాయతీకి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిధులు విడుదల చేయాలని ఆయన అన్నారు, ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి నాగరాజ్ చౌహాన్ వైరా ఇంచార్జ్ రాంబాబు నాయక్ సేవియా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి ద్వార భాదితులకు బరోసా కల్పిస్తున్న జిల్లా ఎస్పీ రావుల గిరిధర్

**-ప్రజావాణిలో 12 ఫిర్యాదులు**



**వనపర్తి జిల్లా ప్రతినిధి మే 26 తెలంగాణ పత్రిక:** వనపర్తి జిల్లా పోలీసు కార్యాలయములో నిర్వహించే ప్రజావాణిలో భాగంగా జిల్లాలో ఈ రోజు వివిధ ప్రాంతాల నుండి 12 మంది పిర్యాదుదారులు వివిధ సమస్యలపై నేరుగా జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్ ఫిర్యాదులు అందించారు. ఫిర్యాదు చేసిన ప్రతి ఫిర్యాదుపై వనపర్తి ఎస్పీ స్పందించి స్వయంగా ఫిర్యాదును పరిశీలించి సంబంధిత పోలీస్టేషన్ అధికారులకు తక్షణమే సదరు ఫిర్యాదులపై చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని అదేశాలు జారీ చేశారు. దీనితో ఫిర్యాదుదారులకు న్యాయం జరుగుతుందనే బరోసాను కలిగించే విధంగా జిల్లా ఎస్పీ చర్యలు తీసుకోవడంపై వచ్చిన ఫిర్యాదుదారులు తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు.

ప్రజావాణిలో మొత్తం 12 ఫిర్యాదుల్లో 2. భూతగాదాల ఫిర్యాదులు, 5. కుటుంబ తగదాల ఫిర్యాదులు, 5. పరస్పర గొడవలకు సంబంధించిన ఫిర్యాదులు వచ్చాయి.

# గ్రీవెన్స్ డే" లో జిల్లా ఎస్పీ కి తమ సమస్యలను తెలుపుకున్న భాదితులు

**- భాధితుల సమస్యల పట్ల విచారణ చేపట్టి త్వరితగతిన పరిష్కారించాలి- అధికారులను ఆదేశించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్**

**కొత్తగూడెం ఆర్ సి మే 26 (తెలంగాణ పత్రిక )**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా.గ్రీవెన్స్ డే కార్యక్రమంలో భాగంగా ఈ రోజు జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ ఎస్పీ కార్యాలయానికి వివిధ రకాల సమస్యలతో వచ్చిన భాదితుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. భాధితుల సమస్యల సత్వర పరిష్కారానికి సంబంధిత అధికారులు తక్షణమే విచారణ చేపట్టి బాధితులకు న్యాయం చేకూర్చాలని ఆదేశించారు. జిల్లాలోని పలు పోలీస్ స్టేషన్లలో నమోదైన కేసుల విచారణలో జాప్యం జరగకుండా వీలైనంత త్వరగా పరిష్కరించి బాధితులకు న్యాయం చేకూర్చాలని అధికారులకు ఆదేశించారు.

# భూ భారతి చట్టంలో లైసెన్స్ సర్వేయర్ల పాత్ర కీలకం

### -లైసెన్సు సర్వేయర్ల శిక్షణ ప్రారంభోత్సవ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు



**సంగారెడ్డి కాంసెన్సీ తెలంగాణ పత్రిక మే 26**ప్రభుత్వ ప్రతిష్టాత్మక నూతన చట్టం భూభారతిలో లైసెన్స్ సర్వేయర్ల పాత్ర చాలా కీలకమని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అన్నారు. సంగారెడ్డి జిల్లా కేంద్రంలోనీ జిల్లా మహిళా సమైక్య భవన్లో లైసెన్సు సర్వేర్లు శిక్షణ కార్యక్రమాన్ని సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు మాట్లాడుతూ వ్యక్తికి ఆధార లాగా భూమికి భూదార్ ఉ ందని, భూమిలోని ప్రతి కమతానికి మ్యాప్ కీలకం కావడంతో సర్వేయర్లు చాలా అవసరం అన్నారు. క్షేత్రస్థాయిలో సర్వేయర్ పని కీలకమని, భూమి క్రయ విక్రయాల్లో,భూ బదిలాయింపుల్లో, రిజిస్ట్రేషన్, మ్యూటేషన్, సరిహద్దుల నిర్ణయం లో, మ్యాపుల తయారీలో, సర్వేయర్ల కీలక భూమిక అన్నారు.జిల్లావ్యాప్తంగా 298 మంది లైసెన్సు సర్వేర్ల కోసం దరఖాస్తు చేసుకోగా, అందులో 166 మందిని మొదటి దశలో శిక్షణ కార్యక్రమం అందిస్తున్నామన్నారు. మిగతా 132 మందిని రెండవ దశలో వారికి శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. సర్వేయర్లు ఈ 50 రోజుల శిక్షణ కార్యక్రమంలో సాంప్రదాయ, నూతన, టెక్నాలజీ సర్వేలను నేర్చుకోవాలన్నారు. సర్వేలలో టెక్నాలజీని జోడించాలన్నారు. సర్వేయర్లు సర్వేలపై మంచి జ్ఞానాన్ని సంపాదించుకావాలన్నారు. రైతుల సమస్యలపై మీకు ముఖ్యమైన బాధ్యతలు నిర్వర్తించబోతున్నారని వాటిపై స్పష్టమైన అవగాహన కలిగి ఉండాలన్నారు. అనంతరం శిక్షణ పొందుతున్న సర్వేయర్లకు స్టేషనరీ ఫైల్ లని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎ డి సర్వే ల్యాండ్ రికార్డు ఐనేష్, సంబంధిత అధికారులు,లైసెన్స్ సర్వేయర్లు , తదితరులు పాల్గొన్నారు.

# రాజీవ్ యువ వికాస పథకంలో అర్హులైన లబిదారులను ఎంపిక చేయాలి

### - టీఎస్ ఎమ్మార్పీఎస్- యా సం. రాజు





**వెంకటాపురం( తెలంగాణ పత్రిక)** మే 26ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రంలో మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో రాజీవ్ యువ వికాస పథకం ద్వారా తెలంగాణ గ్రామీణ వికాస బ్యాంకు కీ లోన్స్ అప్లై చేసుకున్న ఎస్సి ఎస్టీ బీసీ మైనార్టీ లబ్ది దారులకి సోమవారం 10 గంటల కి ఇంటర్వ్యూ జరుగుతుందని ఎంపీడీవో ప్రకటన ద్వారా తెలియజేయడం జరిగింది. మండల ప్రజా పరిషత్ కార్యాలయానికి లబ్ధిదారులు అందరూ భారీగా ఇంటర్వ్యూకి తరలి రావటంతో గందరగోల పరిస్థితి ఏర్పడడం జరిగింది ఇంతలో కొందరు రాజకీయ నాయకులు వచ్చి ఎంపీడీవో తో సీక్రెట్ గా చర్చించి వెళ్లిపోవడంతో ములుగు ఈడి ఆఫీస్ నుంచి స్పెషల్ అధికారి రాకుండానే తెలంగాణ గ్రామీణ వికాస బ్యాంకు మేనేజర్ ఫీల్డ్ ఆఫీసర్ మరియు ఎంపీడీవో కొంతమంది లబ్ధిదారులను మాత్రమే ఇంటర్వ్యూ చేసి బ్యాంక్ మేనేజర్ ఫీల్డ్ ఆఫీసర్ వెళ్లిపోవడంతో లబ్ధిదారులు ఇది సరైన పద్ధతి కాదు సరైన ఇంటర్వ్యూ కాదు ఇంటర్వ్యూ అంటే లబ్ధిదారుల సమక్షంలోనే ఇంటర్వ్యూ జరగాలి అలా కాకుండా కొందరిని మాత్రమే ఇంటర్వ్యూ చేసి వెళ్లిపోవడం కరెక్ట్ కాదు రాజకీయ నాయకులకు అతీతంగా అధికారులు ప్రవర్తిస్తున్నారని లబ్ధిదారులు ఆందోళనలకు దిగారు. ఇంతలో వెంకటాపురం మండల టీఎస్ ఎంఆర్పీఎస్ సీనియర్ నాయకులు యాసం రాజు చేరుకొని ఎంపీడీవో తో పూర్తి సమాచారం తెలుసుకుందామని వెళ్లగా ఎంపీడీవో దగ్గరికి వెళ్లి సార్ మీరు ఒక్కరే ఇంటర్ ఎలా చేస్తారు సార్ ఎస్సీ కార్పొరేషన్ స్పెషల్ ఆఫీసర్ వెలుగు ఆఫీస్ నుంచి ఏపీ ఓ ఈజీఎస్ నుండి ఏపిఎం పంచాయతీ సెక్రెటరీ మరియు ఎంపీడీవో సూపర్డెంట్ అధికారి సమక్షంలో ఇంటర్వ్యూ జరగాలి అలాగే అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేయాలని అడుగుతుండగా జూనియర్ అసిస్టెంట్ ఇర్పా సత్యనారాయణ అను వ్యక్తి యాసం రాజు మాదిగను బయటికి నెట్టటం జరిగింది. గర్వంతో ప్రవర్తించిన ఇర్పా సత్యనారాయణ ని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు.

# రిజిస్ట్రేషన్ ప్రక్రియలో ఆధార్-ఈ సంతకం

### - నేటి నుండి ఆర్మూర్, కూసుమంచి ఎస్ ఆర్ వో కార్యాలయాల్లో ప్రారంభం
### - త్వరలో రాష్ట్ర వ్యాప్తంగా అమలు!!



**(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా మే 26):**–అవినీతి రహితంగా, పారదర్శకంగా, సమయాన్ని ఆదా చేయాలనే ఉద్దేశంతో రాష్ట్ర వ్యాప్తంగా వచ్చే నెల 2వ తేదీ నుంచి స్లాట్ బుకింగ్ విధానాన్ని తీసుకువస్తున్న నేపథ్యంలో ఆధార్ –ఈ సంతకం కూడా వీలైనంత త్వరగా అమలులోకి తీసుకువరావాలని అధికారులను ఆదేశించడం జరిగింది. సోమవారం సచివాలయంలో స్టాంప్స్ %డ% రిజిస్ట్రేషన్ ఐజీ తో కలిసి స్లాట్ బుకింగ్ విధానం, పని భారం అధికంగా ఉన్న సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో అదనపు రిజిస్ట్రార్ల పోస్టింగ్, పదోన్నతి పొందిన ఉ ద్యోగులకు పోస్టింగ్లపై సమీక్షించడం జరిగింది.స్లాట్ బుకింగ్తో పాటురిజిస్ట్రేషన్ ప్రక్రియను మరింత వేగవంతంచేయడంలో భాగంగా ఆధార్–ఈ సంతకం ప్రవేశపెడుతున్నాం. ముందుగా నిజామాబాద్ జిల్లా ఆర్మూర్, ఖమ్మం జిల్లా కూసుమంచి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో తక్షణమే అమల్లోకి తీసుకువస్తున్నాం. రాష్ట్ర వ్యాప్తంగా స్లాట్ బుకింగ్ తీసుకువస్తున్న నేపథ్యంలో ఎలాంటి సాంక

# రామంతపూర్ తండాలో త్రాగునీరు లేక తండావాసులకు తీవ్ర ఇబ్బందులు





**వెల్దుర్తి, మే 26, (తెలంగాణ పత్రిక):**మెదక్ జిల్లా మాసాయిపేట మండలం రామంతపూర్ తండాలో త్రాగునీరు లేక తండావాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గత వారం రోజులుగా తాగునీరు సరఫరా కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కిలోమీటర్ దూరంలో ఉన్న వ్యవసాయ బోర్ల వద్దకు వెళ్లి నిరు తెచ్చుకుంటున్నామని, అధికారులకు చెప్పిన పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. వ్యవసాయ పొలాల వద్ద కూడా విద్యుత్ సరఫరా సరింగా లేకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తమకు మిషన్ భగీరథ త్రాగునీరు సరఫరా చేయాలని తండావాసులు కోరుతున్నారు

# మండల స్థాయి అధికారులతో సమీక్ష సమావేశం





**గుండాల, తెలంగాణ పత్రిక:**విధుల పట్ల అలసత్వం వహిస్తే ఉపేక్షించే లేదని శాఖపరమైన చర్యలు తప్పవని మండల ప్రత్యేక అధికారిణీ డి. పద్మావతి అన్నారు. సోమవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాల్లో అధికారులు అందుబాటులో ఉంటూ తమ దృష్టికి వచ్చిన ప్రతి విషయాన్ని క్షుణ్ణంగా క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కార దిశగా కృషి చేయాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్లు, రాజీవ్ యువ వికాస్ యోజన, వన నర్సరీ, ఆసరా పెన్షన్లు తదితర అంశాలపై పలు సూచనలు సలహాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ డి. దేవేందర్ రావు, ఎంపీఓ సలీం, ఏపీఓ ఇమ్మానియేల్ , మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస్ పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులను పర్యవేక్షించిన కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్

### - లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే







**సికింద్రాబాద్/కంటోన్మెంట్ మే26 తెలంగాణ పత్రిక :** కూకట్ పల్లి నియోజకవర్గ పరిధిలోని ఓల్డ్ బోయిన్ పల్లి 119 డివిజన్ లో హస్మత్ పేట్ బోయిన చెరువు కట్టపై జరుగుతున్న సుందరీ కరణ పనులను కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్, జిహెచ్ఎంసిఇంజనీరింగ్ డిపార్ట్మెంట్ ఏఈ ఆశ,వర్క్ఇన్స్పెక్టర్ శ్రీకాంత్ తో కలిసి పరివేక్షించారు.ఈ కార్యక్రమంలో హరినాథ్,కర్రె జంగయ్య,శ్రీనివాస్ రెడ్డి, మైపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.–చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే,కార్పొరేటర్ ముద్దం కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీకార్యక్రమాన్ని బాలానగర్ మండలంలో తహశీల్దార్ కార్యాలయంలోకూకట్ పల్లి నియోజకవర్గం చెందిన (50 చెక్కులు ) ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు చేతుల మీదుగా లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేసినారు.అదేవిధంగాఓల్డ్ బోయిన్ పల్లి 119 డివిజన్ కు చెందిన 19 మందికి చెక్కులు ను ఎమ్మెల్యే మాధవరం,కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్.తహశీల్దార్ శ్రీనివాస్,ఆర్ఐ నాగమణి బాలనగర్ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి చేతుల మీదుగా లబ్ధిదారులకు పంపిణీ చేశారు. నాలా వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని ఓల్డ్ బోయిన్ పల్లి 119 డివిజన్ లో హస్మత్ పేట్ అంజయ్య నగర్ మట్టి గోపాల్ గల్లి లోనాలాల్లో పూడికతీత (డీసిల్టింగ్) జెసిపి తో చేపట్టి క్లీనింగ్ పనులును కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్, జిహెచ్ఎంసి అధికారులకు తో కలిసి పరివేక్షించారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ నరసింహ యాదవ్ మాట్లాడుతూ కాలనీ వాసులను కలిసి సమస్యలు అడిగి తెలుసుకుని డ్రైనేజీ క్లీనింగ్,డైలీ సీపింగ్,వీధి దీపాలు మరమ్మతు చేయాలని అధికారులకు కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్ ఏఈ ఆశ, వర్క్ ఇన్స్పెక్టర్ శ్రీకాంత్,హరినాథ్, కర్రె జంగయ్య,కోమటి బాలరాజ్, మక్కల సత్యనారాయణ,నాగేష్,శ్రీనివాస్ రెడ్డి,మైపాల్ రెడ్డి,బస్తీ వాసులు,తదితరులు పాల్గొన్నారు.

# నర్సరీలను మరియు పారిశుద్ధ్య పనులను పరిశీలించిన ఎంపీడీవో



**ఊరుకొండ మే 26 (తెలంగాణ పత్రిక)** నాగర్ కర్నూలు జిల్లా ఊరుకొండ మండలంలో సోమవారం రోజు జకినాలపల్లి, ఇప్పపహాడ్ గ్రామాలను ఎంపీడీవో కృష్ణయ్య సందర్శించడం జరిగింది. జకినాలపల్లి నర్సరీని సందర్శించి నర్సరీలో ఈత మొక్కలు పెంచుటకు సూచనలు చేయగా, ఇదివరకే ఈత పండ్లు సేకరించినవాటిని ప్రాసెస్ చేస్తున్నామని పంచాయతీ కార్యదర్శి తెలియజేయడం జరిగింది. గ్రామంలో త్రాగునీటి సరఫరా, పారిశుధ్య నిర్వహణ గురించి, ఈజీయస్ పనుల గురించి పంచాయతీ కార్యదర్శిని అడిగి తెలుసుకోవడం జరిగింది. తదుపరి ఇప్పపహాడ్ గ్రామ నర్సరీని, గ్రామంలో జరుగుచున్న పారిశు ధ్య పనులను పరిశీలించడం జరిగింది. వర్షాలు కురుస్తున్నందున పారిశుధ్యం విషయంలో జాగ్రత్తగా వ్యవహారించాలని తెలియజేయడం జరిగింది. అలాగే అన్ని గ్రామాల్లో పారిశుధ్య పనులు, విధ్యుత్ సరఫరా, త్రాగునీటి సరఫరా పట్ల అప్రమత్తంగా వుండాలని అందరు కార్యదర్శులకు సూచనలు చేయడమైనది.ఈ గ్రామాల సందర్శనలో ఎంపీడీవో కృష్ణయ్య తో పాటు లక్ష్మణ్ ఎంపీఓ,నర్సింహా ఏపీఓ, ముస్తఫా, పద్మ పంచాయతీ కార్యదర్శులు, నరసింహులు ఫీల్డ్ అసిస్టెంట్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రంథాలయాల్లో విస్తృత సేవలకు కృషి

### - వనపర్తి జిల్లా గ్రంథాలయ కార్యదర్శి వెంకటయ్య



**పెబ్బేరు మే 26 తెలంగాణ పత్రిక:** వనపర్తి జిల్లాలోని గ్రంథాలయాల్లో విస్తృత సేవలకు ప్రభుత్వం కృషి చేస్తుందని వనపర్తి జిల్లా గ్రంథాలయ శాఖ కార్యదర్శి వెంకటయ్య అన్నారు. పెబ్బేరు పురపాలక పరిధిలోని గ్రంథాలయాన్ని ఆయన సందర్శించి రికార్డులను పరిశీలించారు. ప్రధానంగా పాఠకులకు బాత్రూం సౌకర్యాన్ని ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు . అదేవిధంగా ఇంటర్నెట్, వైఫై సేవలు అందించడానికి ప్రభుత్వం ఆలోచిస్తుందని అన్నారు. పాఠకులు గ్రంథాలయాన్ని సద్వినియోగం చేసుకొవాలి కోరారు. ప్రభుత్వ ఉద్యోగాల కోసం నిరుద్యోగులు గ్రంథాలయాన్ని సద్వినియోగం చేసుకోవాలని, వారికి కావాల్సిన స్టడీ మెటీరియల్ అందించడానికి అవకాశం ఉందన్నారు. జిల్లాలని అన్ని గ్రంథాలయాలను పరిశీలిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక గ్రంథాలయ నిర్వాహకులు జ్యోతి, గాంధీ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ స్థాయి బాక్సింగ్ పోటీలకు ఎంపికైన అభినయను అభినందించిన జిల్లా కలెక్టర్





**నిర్మల్ జిల్లా:- ప్రతినిధిమే 26 తెలంగాణ పత్రిక**జాతీయ స్థాయి బాక్సింగ్ పోటీలకు ఎంపికైన విద్యార్థిని పి. అభినయను జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ సోమవారం తన ఛాంబర్లో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్తో కలిసి అభినందించారు. ఈ నెల 24 నుంచి 26 వరకు మంచిర్యాల ఎఫ్ఏసి ఫంక్షన్ హాల్లో నిర్వహించిన రాష్ట్ర స్థాయి జూనియర్, సబ్ జూనియర్ యూత్ బాక్సింగ్ పోటీల్లో నిర్మల్ జిల్లాకు చెందిన ఏడుగురు బాక్సర్లు పాల్గొన్నారు. ఇందులో పి. అభినయ (54–57 వెయిట్ కేటగిరీ), ఎ. కీర్తన (46–48 కేటగిరీ), శ్రావణి (64–67 కేటగిరీ) బంగారు పతకాలు, సిహెచ్. నక్షత్ర (80ం వెయిట్ కేటగిరీ) కాంస్య పతకం సాధించారు. పతకాలు గెలుచుకున్న అభినయ, కీర్తన జూన్ 4 నుంచి 7 వరకు గోవా రాష్ట్రం మపుసలో జరగనున్న జాతీయ స్థాయి జూనియర్ అండర్–17 బాలికల బాక్సింగ్ పోటీల్లో ప్రాతినిధ్యం వహించనున్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జాతీయ స్థాయిలో కూడా మంచి ప్రతిభ కనబరిచి జిల్లాకు గర్వకారణంగా నిలవాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడల అధికారి శ్రీకాంత్ రెడ్డి, బాక్సింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ నాలను రద్దు చేయాలి అంటూ నిరసన




**ఊరుకొండ మే 26 (తెలంగాణ పత్రిక)** నాగర్ కర్నూలు జిల్లా ఊరుకొండ మండలంలో నాలను రద్దు చేయాలని సోమవారం తహశీల్దార్ కార్యాలయంతో పాటు ఎంపిడివో కార్యాలయం వద్ద నిరసన తెలియజేశారు. మండల కేంద్రంలోని జాతీయ రహదారి పక్కన ఉన్న భూమి సర్వే నంబర్లు 221, 308 గతంలో నాలా చేశారని అదే సర్వే నెంబర్లో గల పట్టేదారులు ఆరోపిస్తు కుటుంబ సభ్యులతో కలిసి నిరసన తెలియజేశారు. ఈ నిరసన తెలుపుతున్న నిరసన కారులకు మద్దతుగా జిల్లా బీజేపీ ఓబీసీ మోర్చా అధ్యక్షులు నిరంజన్ గౌడ్ మద్దతూ తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతు మండలంలో అక్రమ నాలాను రద్దుచేయాలనీ, మండలంలో ప్రభుత్వ భూములు సైతం కబ్జాలకు గురైతున్నాయని వాటిని కాపాడవలసిన బాధ్యత మండల తహసిల్దార్ కు ఉందని ఈ సందర్భంగా తహసీల్దార్ సిబ్బందికి వినతిపత్రం సమర్పించారు. నిరసన తెలియజేసిన వారిలో వెంకట్ నర్స్, శివకుమార్ కుటుంబ సభ్యులు తదితరులు ఉన్నారు.

# ప్రజలు అపరమతంగా ఉండాలి...

**- మామడ ఎస్సై అశోక్**



మామడ మండల్ రిపోర్టర్ అనిల్ మే 26( తెలంగాణ పత్రిక)నిర్మల్ జిల్లా మామడ మండల ప్రజలకు పోలీస్ వారి విజ్ఞప్తి ఏమనగా గత రెండు రోజుల నుండి నిర్మల్, సోన్ మండలాల్లో రాత్రిపూట ఇండ్ల బయట పార్కింగ్ చేసిన వెహికల్ లను గుర్తు తెలియని దొంగలు ఎత్తుకెళ్లుచున్నారు. కావున మీరు మీ యొక్క వాహనాలను భద్రంగా గేట్ లోపల పార్క్ చేసుకొని హ్యాండిల్ లాక్ వేసుకొని జాగ్రత్త వహించగలరని కొరుచున్నాము. రాత్రిపూట కానీ పగలు గానీ మీ గ్రామాలలో ఎవరైనా అనుమానాస్పదంగా తిరిగినచో పోలీస్ స్టేషన్ కి సమాచారం ఇవ్వగలరు. ఎవరైనా దొంగలను పట్టుకున్నచో వెంటనే పోలీస్ స్టేషన్ కి సమాచారం ఇవ్వగలరు, వాళ్లను కొట్టడం లాంటివి చేయరాదు. అలాగే సైబర్ మోసగాళ్ల పట్ల జాగ్రత్తగా ఉండగలరు. అపరిచిత వ్యక్తులు మీకు ఫోన్ చేసినచో వారికి మీ సమాచారం, ఓటిపి లాంటివి చెప్పకుండా ఉండండి ప్రజలు అపరామత్తంగా ఉండాలని మామడ ఎస్సై అశోక్ తెలిపారు

# రాజ్యాంగం ఇచ్చిన స్వేచ్ఛను కాలరాస్తున్న బిజెపి ప్రభుత్వం

**- కోదాడ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుమాటి వరప్రసాద్ రెడ్డి -**



కోదాడ : మే 26 (తెలంగాణ పత్రిక )కోదాడ మండలం గణపవరం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో భారతరత్న డా, బిఆర్, అంబేద్కర్ విగ్రహం వద్ద జై బాపు జై భీమ్ జై సం విధాన్ కార్యక్రమానికి ముఖ్యఅతిథి కాంగ్రెస్ పార్టీ కోదాడ మండల అధ్యక్షులు తూమాటి వరప్రసాద్ రెడ్డి పాల్గొని దేశ ప్రజలకు సమాన హక్కులు సమాన న్యాయం కల్పించాల్సిన పాలకులు రాజ్యాంగం ఇచ్చిన స్వేచ్ఛను కాలరాస్తున్న నేటి బిజెపి పాలకులు తీరు తీవ్ర ఆపేక్షనీయంగా ఉంది. రాజ్యాంగం ఇచ్చిన మత స్వేచ్ఛను కాల రాస్తూ కట్టు బొట్టు తిండి పూజ అన్నిటి పైన ఆంక్షలు పెడుతూ ప్రజా హక్కులను భంగం కలిగిస్తున్నారు. ఇలాంటి తరుణంలో రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి భారతీయుడు పై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఇర్ల సీతా రామిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ కోదాడ మండల ఉపాధ్యక్షులు జాబి శెట్టి నాగ ప్రసాద్, గ్రామ అధ్యక్షుడు బండి చినకోటయ్య, గ్రామ ఉపాధ్యక్షులు పాపి శెట్టి సత్యం, కె. సుభాష్ రెడ్డి. సయ్యద్ మౌలానా, బండి సైదులు, ముడియాల నాగిరెడ్డి, పుప్పాల రంజిత్, ఎస్.కె బి ఖాన్, కత్తి సత్యం, బండి సత్యం, డాక్టర్ ఖదీర్, ఎస్కే వజీర్ తదితరులు పాల్గొన్నారు.

# కాళేశ్వర ముక్తేశ్వర స్వామిని దర్శించుకున్న మంత్రి సీతక్క, ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



జయ శంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి,మే,26 (తెలంగాణ పత్రిక):జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలంలోని కాళేశ్వరం గ్రామంలోని కాళేశ్వర ముక్తేశ్వర స్వామి వారిని ఆదివారం రాత్రి రాష్ట్ర పంచాయితీ రాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క, వరంగల్ మహా నగర మేయర్ గుండు సుధారాణి లతో కలిసి భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు దర్శించుకుని, మొక్కులు చెల్లించుకున్నారు. ముందుగా అతిథులకు ఆలయ అధికారులు, కమిటీ సభ్యులు, పూజారులు మేళ తాళాలు, పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. ఆలయంలో ప్రత్యేక పూజల అనంతరం అతిథులకు స్వామి వారి తీర్థ ప్రసాదాలను అర్చకులు అందజేశారు. కాగా, అంతకుముందు మంత్రి, ఎమ్మెల్యే, మేయర్ ఇతర నేతలు సరస్వతీ ఘాట్ లో పుష్కర స్నానం చేశారు. కాశీ నుండి వచ్చిన పండితుల ఆధ్వర్యంలో రాత్రి సరస్వతీ ఘాట్ ఒడ్డున కాళేశ్వర ముక్తీశ్వర స్వామి వారికి భక్తిశ్రద్ధలతో నిర్వహించిన హారతి కార్యక్రమంలో అతిథులు పాల్గొన్నారు.

# యువత భవితకు ప్రభుత్వ పథకాలతో ధీమా






**- సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి**

కరీంనగర్ టౌన్,మే26(తెలంగాణ పత్రిక)ఉజ్వల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ సన్మార్గంలో పయనించాలని శాతవాహన అర్బన్ అభివృద్ధి సంస్థ సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు. సోమవారం తిమ్మాపూర్ మండలం ఎల్ఎండీ కాలనీలోని క్రీడా మైదానంలో యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మానకొండూర్ నియోజకవర్గస్థాయి క్రికెట్ టోర్నమెంట్ ను ఆయన టాస్ వేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ స్మార్ట్ ఫోన్లు, బెట్టింగులు, డ్రగ్స్ కు అలవాటుపడి యువకులు భవిష్యత్తును విచ్ఛిన్నం చేసుకోవద్దని కోరారు.యువత పెడదారి పట్టకుండా ప్రభుత్వం ప్రవేశపెట్టిన వివిధ సంక్షేమ పథకాల ద్వారా యువకులు తమ భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలన్నారు. ప్రభుత్వ పథకాలు యువత భవితకు ధీమా కల్పిస్తాయని ఆయన పేర్కొన్నారు. క్రీడల వల్ల మానసికోల్లాసం కలుగుతుందని,అందుకే యువజన కాంగ్రెస్ తరపున క్రీడలను ప్రోత్సహిస్తున్నామని కోమటిరెడ్డి పేర్కొన్నారు. యువకుల్లో మార్పు కోసం యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడంసంతోషకరమని ఆయన పేర్కొన్నారు. అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత, కాంగ్రెస్ పార్టీ నాయకుడు నరేందర్ రెడ్డి మాట్లాడుతూ మత్తు పదార్థాలకు యువకులు దూరంగా ఉండాలనే మంచి ఉద్దేశంతో యువకుల్లో మార్పును ఆశిస్తూ యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్మమెంట్ నిర్వహించడం ముదావహమన్నారు. మాదర ద్రవ్యాలకు దూరంగా ఉంటూ యువత దేహదారుఢ్యంతో ఆరోగ్యంగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. ఐపీఎల్ ద్వారా ఎంతో మంది గ్రామీణ క్రికెటర్లు వెలికిలోకి వచ్చి ప్రతిభను చాటుకుంటున్నారని, వైభవ్ సూర్యవంశీ,యశస్వి జైస్వాల్ ఇందుకు నిదర్శమని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నాయకులు అల్లూరి శ్రీనాథ్ రెడ్డి, కొమ్మెర రవీందర్ రెడ్డి, మామిడి అనిల్ కుమార్, ద్యావ శ్రీనివాస్ రెడ్డి,క్రికెట్ టోర్నమెంట్ నిర్వాహకులు గుర్రం వాసు, తాళ్లపల్లి శ్రీకాంత్, తుర్తి అరవింద్, ఎల్కపల్లి సిద్దార్థ్, ముక్కెర సతీష్ కుమార్, మహేశ్ చంద్ తదితరులు పాల్గొన్నారు.

# సై అంటే సై అంటూ పద్మశాలి కుల నగర సంఘం ఎన్నికలు

**- నిజామాబాద్ నగర పద్మశాలి సంఘం అధ్యక్షుడిగా పెంట దత్తాద్రి**



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక ) మే 26పోటాపోటీగా జోరు ప్రచారాలతో సాగిన పద్మశాలి నగర సంఘం ఎన్నికలు పూర్తయ్యాయి. ఆదివారం నగరంలోని పద్మశాలి ఉన్నత పాఠశాలలో సంఘం ఎన్నికల పోలింగ్ నిర్వహించారు.నిజామాబాద్ నగర పద్మశాలి సంఘం అధ్యక్షుడిగా పెంట దత్తాద్రి విజయం సాధించారు.ఉదయం నుంచి సాయంత్రం వరకు హోరాహోరీగా ఎన్నికలు జరిగాయి.అర్ధరాత్రి తర్వాత ఫలితాలు వెలువడ్డాయి.ఎన్నికల్లో మూడు ప్యానెళ్లు పోటీ పడ్డాయి.కొండా లక్ష్మణ్ బాపూజీ ప్యానెల్ నుంచి అధ్యక్షుడిగా పెంట దత్తాద్రి, ప్రధాన కార్యదర్శిగా చౌకి భూమేశ్వర్,కోశాధికారిగా మోర సాయిలు విజయం సాధించారు. ఉపాధ్యక్షులుగా మురళి, దుబ్బరాజం బాగుల శ్రీనివాస్,సహాయ కార్యదర్శులుగా అవధూత రాములు,సుభాష్,బూస రవి,ప్రచార కార్యదర్శిగా శ్రీనివాస్,ఆర్గనైజింగ్ సెక్రెటరీగా కస్తూరి గంగరాజు గెలిచారు. విజయం సాధించిన అభ్యర్థులకు ఎన్నికల అధికారి గంగా ప్రసాద్ ధ్రువపత్రాలు అందజేశారు.

# సంగారెడ్డి ప్రచార రతాలు ప్రారంభించిన :డిఇఓ:.




సంగారెడ్డి మే 26 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి...... టీఎస్ యుటిఎఫ్ ఆధ్వర్యంలో చేపట్టిన బడిబాట ప్రచార రథాలను సంగారెడ్డి పట్టణం పోతిరెడ్డిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు జెండా ఊపి ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయ సంఘం పాఠశాలలో ఎన్రోల్మెంట్ ఎందుకు అనే ప్రచార కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమని తెలిపారు. బడిబాట కార్యక్రమం తో విద్యార్థులను గవర్నమెంట్ స్కూల్లో చేర్పించాలని ప్రతి ఉపాధ్యాయుడు ప్రతి ఇంటికి తిరిగి ప్రచారం చేయాలని ఆయన తెలిపారు. ప్రైవేట్ స్కూళ్లకు అనుగుణంగా రిజల్ట్ వచ్చిన సందర్భంగా మనము బడిబాట కార్యక్రమంలో మన స్కూళ్లలో గవర్నమెంట్ స్కూల్లో మంచిగా చెప్పి ఉపాధ్యాయులు బోధన మంచిగా ఉంది కాబట్టి అందరూ కలిసికట్టుగా ఉండి ప్రచారం చేసి పిల్లల సంఖ్య పెంచాలని ఆయన ఆదేశించారు. ముఖ్యంగా ఊర్లలో తిరుగుతున్నటువంటి పిల్లలను చేర్పించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ యొక్క కార్యక్రమంలో రాష్ట్ర కోశాధికారి లక్ష్మారెడ్డి, జిల్లా అధ్యక్షుడు అశోక్, ప్రధాన కార్యదర్శి సాయిలు పాల్గొన్నారు.

# వానాకాలం సాగు చేసే పంటల కోసం తీసుకోవాలసిన జాగ్రత్తలు...



బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, మే, 26) రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం లో నైరుతీ రుతుపవనాలు అయత్తమవుతున్నందున రైతు సోదరులకు ఈ వానాకాలం లో పంటలు సాగు చేసేముందు ఈ క్రింది సూచనలు పాటించాలని మండల వ్యవసాయ అధికారి ప్రణిత పత్రికా ముఖంగా విజ్ఞప్తి చేశారు.ప్రత్తి పంటను సాగు చేసే రైతులు ఇప్పుడు నమోదైన వర్షపాతానికి తొందర పడి విత్తనాలు పెట్టకుండా కనీసం 60 సెంటి మీటర్ల వర్షపాతం నమోదు అయిన తర్వాత మాత్రమే విత్తనాలను విత్తాలి. తొలకరి వర్షాలకు భూమి లోని ఉష్ణోగ్రత పూర్తిగా తగ్గదు అందువల్ల పెట్టిన విత్తనాలు సరిగ్గా మొలకెత్తవు కావున రైతులు ఒక మోస్తరు వర్షపాతం కురిసిన తర్వాత మాత్రమే ప్రత్తి విత్తనాలు పెట్టాలి .ప్రత్తి లో అంతర పంటగా కందులు వంటివి సాగు చేయడం వల్ల మంచి లాభాలుంటాయి. ప్రత్తి పంటను బోదెల పద్ధతిలో నాటుకోవడం వల్ల మురుగు నీటిని సులభం గా బయటకి,వెళ్లగొట్టవచ్చు వరి కొయ్యకాల్లు కాల్చకూడదని, కాలిస్తే భూమిలో ఉండే సేంద్రియ కర్బనం నాశనమవుతుంది, రోటవేటర్ ద్వారా భూమిలో కలియధున్నితే భూసారం పెరుగుతుంది.రైతులకు ప్రత్తి విత్తనాల కొనుగోలు విషయం లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు.లూజుగా ఉన్న సంచులలో ఉన్న విత్తనాలను కొనుగోలు చేయరాదు.రైతులు విత్తనాలు కొనుగోలు చేసిన దుఖానంలో రశీదును తప్పనిసరిగా తీసుకోవాలి విత్తన ప్యాకెట్ ను, బిల్లుని, పంట కాలం పూర్తయ్యే వరకు భద్రంగా దాచుకోవాలి.నాణ్యమైన విత్తనం, లైసెన్స్ ఉన్న డీలర్ల దగ్గర మాత్రమే కొనుగోలు చేయాలి.హేచ్ టి/ బిటి -%×××%/ బిజీ -%×××% ప్రత్తి ని వాడొద్దు, ఇది నిషేధితమైనదని తెలియజేసారు.

# నివాళులర్పించిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు



మంగపేట,మే 26 (తెలంగాణ పత్రిక)మంగపేట మండలం బోర్ నర్సాపూర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు అయినా రావుల రమేష్ తల్లి రావుల సమ్మక్క ఇటీవలే మృతి చెందగా వారి స్వగృహంలో జరిగిన దశదినకర్మలకు హాజరై చిత్రపటానికి పూలువేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసిన బీఆర్ఎస్ పార్టీ ములుగు జిల్లా మాజీ గ్రంధాలయ చైర్మన్ పోరిక గోవిందా నాయక్,ములుగు జిల్లా నాయకులు కాకులమర్రి ప్రదీప్ రావు జిల్లా నాయకులు తాటి కృష్ణ,మండల ప్రధాన కార్యదర్శి గుండేటి రాజు యాదవ్, బోర్ నర్సాపూర్ గ్రామ కమిటీ అధ్యక్షులు రావుల రమణ, పార్టీ నాయకులు, వసంత రెడ్డి,కర్రీ శ్యాంబాబు, గాదె శ్రీనివాస్ చారి , పూజారి శ్రీనివాస్, దంతానపల్లి నరేందర్,మూగల రమేష్, యర్రంశెట్టి రామకృష్ణ, అల్లే జనార్దన్, జగన్నాథం, దుర్గం ఏకాంతం, యూత్ నాయకులు సుంకోజు ప్రశాంత్,,సోషల్ మీడియా ఇంచార్జ్ గుడివాడ శ్రీహరి, గ్రామ సోషల్ మీడియా వారియర్స్ మునిగల నరేష్, పూజారి సతీష్ తదితరులు పాలుగోన్నారు.

# గిరిజన సమస్యల పై కలెక్టర్‌కు వినతి పత్రం అందజేత

**- జిల్లా సేవాలాల్ సేన అధ్యక్షులు కోలా సీతారాం నాయక్.**



కోటగిరి తెలంగాణ పత్రిక మే 26 నిజామాబాద్ కలెక్టర్ కార్యాలయంలో గిరిజన సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షులు సీతారాం నాయక్ కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతుకు వినతి పత్రం అందజేశారు. ఈ వినతి పత్రం సందర్భంగా సీతారాం నాయక్ మాట్లాడుతూ..... తెలంగాణ రాష్ట్రంలో నూతనంగా ఏర్పడ్డ తాండ పంచాయతీలను,రెవెన్యూ పంచాయతీలుగా గుర్తించాలని, పంచాయతీ శాఖ పరమైన ఉద్యోగాలు గిరిజనులకే ఇవ్వాలని, పంచాయతీల సమగ్ర అభివృద్ధి ప్రమాణాలు మెరుగుపరచుటకు తాండ అభివృద్ధి కోసం ప్రత్యేక బోర్డును ఏర్పాటు చేయాలని, సంవత్సరానికి కోటి రూపాయలు ప్రతీ గిరిజన పంచాయతీ కేటాయించాలని, గిరిజన రైతులకు "రైతు భరోసా" ఎకరాకు పదివేల రూపాయల చొప్పున సంవత్సరానికి రెండు పర్యాయాలు వ్యవసాయ సీజన్లో సకాలంలో ఇవ్వాలని, నకిలీ విత్తనాలను అరికట్టి నాణ్యమైన విత్తనాలను, ఎరువులు సబ్సిడీపై సరఫరా చేసి గిరిజన రైతులకు ఆదుకోవాలన్నారు. వినతిపత్రంలో పై డిమాండ్లతో పాటు రాష్ట్ర ప్రభుత్వం గిరిజనులకు ఇచ్చిన ప్రతి హామీని వెంటనే అమలు చేయాలని కోరుతూ జిల్లా సేవలల్ సేన కమిటీ అధ్యక్షులు కోలా సీతారాం నాయక్ కలెక్టర్ కార్యాలయంలో ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. ఈ డిమాడ్ల పై వెంటనే స్పందించి రాష్ట్ర ప్రభుత్వానికి తెలియజేసి గిరిజన కుటుంబాలను ఆదుకోవాలని ఆయన నిజామాబాద్ కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతుకు కోరారు. ఆయన వెంట కోటగిరి మండల సేవాలాల్ సేన అధ్యక్షులు వడిత్య తారసింగ్ జిల్లా సేవాలాల్ సేన కమిటీ సభ్యులు తదితరులు ఉన్నారు.

# మైనర్లకు వాహనాలు ఇవ్వద్దు తల్లిదండ్రుల పై కఠిన చర్యలు

**- ఆసిఫాబాద్ ఏఎస్పీ చిత్తరంజన్**



కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక):మైనర్లకు వాహనాలు ఇవ్వద్దని, వానలు ఇచ్చి పిల్లలను ప్రోత్సహిస్తే తల్లిదండ్రులపై కఠిన చర్యలతో పాటు కేసులు నమోదు చేస్తామని ఎస్ పి చిత్తరంజన్ అన్నారు. మైనర్లు వాహనాలు నడపడం, వారిని ప్రోత్సహించే వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని ఆసిఫాబాద్ హెచ్చరించారు. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనం నడిపే వారిపై కూడా చర్యలు ఉంటాయన్నారు. మైనర్లు పోలీసులకు దొరికితే కేసులు నమోదు చేసి కోర్టు ముందు హాజరుపరుస్తామని పేర్కొన్నారు. వాహన యజమానులు, తల్లిదండ్రులపై కేసులు పెడతామని తెలిపారు...

# అంత్యక్రియలకు ఆర్థిక సహాయం అందజేత

**- తేల్ల రవికుమార్ యువసేన ఆధ్వర్యంలో...**



కోటగిరి తెలంగాణ పత్రిక మే 26.కోటగిరి మండల కేంద్రంలోని రచ్చగల్లిలో సోమవారం నీలి గంగాలక్ష్మి అనే మహిళ మృతి చెందడం జరిగింది. ఆమె అంత్యక్రియలకు తెల్ల రవికుమార్ యువసేన ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం అందజేశారు. అంత్యక్రియలకు యువసేన సభ్యులు వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి నగదును ఆమె కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో తెల్ల రవికుమార్ యోగేష్ నీలి కుల సంఘం ప్రతినిధులు అశోక్ సంతోష్ పోతయ్య శ్రీనివాస్ నీలి శివ నీలి సంజు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డుపై నిల్వ ఉన్న వర్షపు నీటిని తక్షణమే తొలగించాలి...

**- మొరం వేయాలని అధికారులకు ఆదేశాలు**
**- బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్**





తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ- మే 26 :-ఇచ్చోడ మండల కేంద్రంలో బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ ఆకస్మికంగా సోమవారం రోజునా పర్యటించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో గల ప్రధాన కూడళ్ళ వద్ద రోడ్డుపై నిల్వ ఉన్న వర్షపు నీటిని తక్షణమే తొలగించి తాత్కాలిక మొరం రోడ్డును సోమవారం పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. అలాగే పలు కాలనీలకు వెళ్లే దారుల వద్ద నిల్వ ఉన్న నీటిని పరిశీలించి ప్రజలకు అసౌకర్యంగా ఉన్న నీటిని తక్షణమే తొలగించాలని అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాధవ్ మాట్లాడుతూ ఎలాంటి సమస్యలు ఉన్నా తన దృష్టికి తీసుకు రావాలని సాధ్యమైనంత త్వరగా మీ ముందుకు చేరి సమస్యల పరిష్కారానికి దగ్గరుండి తీరుస్తానని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే ఆకస్మిక పర్యటన సమస్యల పరిష్కారాన్ని చూసిన స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. వీరి వెంట మండల కన్వీనర్ కృష్ణ రెడ్డి, మాజీ ఎంపీపీ ప్రీతం రెడ్డి, మాజీ సర్పంచుల సంఘం అధ్యక్షులు ముండే పాండురంగ్, మాజీ ఉప సర్పంచ్ శిరీష్ రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి, సాబీర్, రమేష్, మహేందర్ రెడ్డి, గణేష్ తదితరులు ఉన్నారు.

# వేశాలపల్లి, కాకతీయకాలనీలో జై బాపూ, జై భీమ్, జై సంవిధాన్ రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర

**- ముఖ్య అతిథిగా పాదయాత్రలో పాల్గొన్న ఎమ్మెల్యే జీఎస్సార్..**
**- రెండు కాలనీలల్లో భారత రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాలని ప్రతిజ్ఞ చేయించిన ఎమ్మెల్యే..**



జయ శంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి,మే,26(తెలంగాణ పత్రిక):భూపాలపల్లి మున్సిపాలిటీలోని 11, 15 వార్డులు వేశాలపల్లి, కాకతీయ కాలనీలల్లో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఇస్లావత్ దేవన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జై భీమ్, జై బాపూ, జై సంవిధాన్ రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్రలో ముఖ్య అతిథిగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బాపూ, అంబేద్కర్, రాజ్యాంగ పీఠిక చిత్రపటాలకు పూల మాల వేశారు. రెండు కాలనీలల్లో నాయకులతో రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాలని ఎమ్మెల్యే ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం యాత్రనుద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ... మన దేశ రాజ్యాంగం అమలులోకి వచ్చి 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా రాజ్యాంగ విలువలపై ప్రజల్లో అవగాహన పెంచడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. నేడు పేద, బలహీన వర్గాల ప్రజల ఆకాంక్షలు నెరవేరటం లేదని, ప్రధానికి పేద ప్రజల కంటే బడా బాబులు ముఖ్యమన్నారు. రాజ్యాంగం కేవలం ఒక పుస్తకం కాదని, అంబేద్కర్, గాంధీ, పూలే లాంటి గొప్ప వాళ్ళ ఆలోచనలతో కూడిన ఒక పవిత్ర గ్రంథమన్నారు. పార్లమెంట్ సాక్షిగా రాజ్యాంగాన్ని బీజేపీ పార్టీ అనగదొక్కాలని చూస్తుందన్నారు. అమిత్ షా అంబేద్కర్ ను పార్లమెంట్ సాక్షిగా అవమానించారన్నారు. అదేవిధంగా, పలువురు కాలనీవాసులు తమ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. వెంటనే ఆ సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్యే సంబంధిత శాఖల అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట పలువురు కాంగ్రెస్ పార్టీ పట్టణ నాయకులు, మాజీ కౌన్సిలర్లు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రైతులు అధైర్యపడవద్దు అండగా ఉంటాం

**-మాజీ మంత్రి జీవన్ రెడ్డి**



మే 26 (తెలంగాణ పత్రిక) రాయికల్ రూరల్అకాల వర్షంతో తడిసిన ధాన్యానికి ఏలాంటి ఆంక్షలు లేకుండా కొనుగోలు చేస్తామని రైతులు అధైర్య పడవద్దు అండగా ఉంటామని మాజీ మంత్రి జీవన్ రెడ్డి అన్నారు.సోమవారం రాయికల్ మండలంలోని బోర్నపల్లి గ్రామంలో అకాల వర్షంతో తడిసిన ధాన్యాన్ని రైతులతో కలిసి పరిశీలించారు. రైతులు ధాన్యం ఆరబెట్టగా తూకం వేయడానికి సిద్ధంగా ఉందని మళ్లీ వర్షం వచ్చే అవకాశం ఉండడంతో తూకం వేసి లారీలు తెప్పించి ధాన్యాన్ని మిల్లులకు తరలించాలని అధికారులను ఆదేశించారు.తమ రైతుల సమస్యను తెలుసుకొని అండగా ఉన్న జీవన్ రెడ్డికి రైతులు కృతజ్ఞతలు తెలిపారు.గతంలో కంటే ఈసారి వరి పంట అధికంగా వచ్చింది అందుకు అనుగుణంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాట్లు చేసిందన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక సన్న వరి సాగుకు ప్రభుత్వం 500 రూపాయలు బోనస్ అందించి ప్రోత్సహిస్తుందని తెలిపారు.కొనుగోలు కేంద్రాల వద్ద గాని రైస్ మిలర్ల దగ్గర కానీ ఎక్కడ సమస్య ఉన్న తన దృష్టికి తీసుకువస్తే సమస్యను పరిష్కరిస్తానని రైతులకు భరోసా ఇచ్చారు.కొనుగోలు కేంద్రాలలో దాన్యం తూకం వేసే వరకు వేచి ఉండి తూకాన్ని ప్రారంభించడంతో రైతులు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# భూ నిర్వాసితులకు చెక్కులు పంపిణీ

**- ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్,**

సత్తుపల్లి, మే 26 (తెలంగాణ పత్రిక)సింగరేణి ఎన్టీఆర్ కెనాల్ లో భూములు కోల్పోయిన సత్తుపల్లి మండలం రేజర్ల, కొత్తూరు గ్రామాలకు చెందిన సుమారు 25 మంది రైతులకు 25 లక్షలు రూపాయలు విలువ గల చెక్కుల ను సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సోమవారం సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ అందజేశారు, భూములు కోల్పోయిన రైతులు ఏడు సంవత్సరాలు గా గత ప్రభుత్వం చుట్టూ, అధికారులు చుట్టూ తిరిగిన వాళ్ళ ను పట్టించుకున్న నాధుడు లేడని, కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ రైతుల కష్టాలు తెలుసుకొని పెండింగ్ లో వున్న రైతుల చెక్కులు కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారా సోమవారం కొత్తూరు, రేజర్ల రైతులకు అందజేశారు, ఈ సందర్భంగా రైతులు ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ కి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ కి ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.

# యువతరం కమ్యూనిస్టు ఉద్యమంలోకి రావాలి

**-సిపిఐ(ఎం) రాష్ట్ర నాయకులు బిరెడ్డి సాంబశివ**




డోర్నకల్ మే 26(తెలంగాణ పత్రిక)నేడు దేశంలో పాలకులు మత ఛాందసవాదం రాజకీయాలు కొనసాగుతున్న సందర్భంలో ఈ సంకష్టమైన రాజకీయ పరిస్థితులను ఎదిరించటానికి యువతరం రాజకీయాల్లోకి రావాలని సిపిఐ (ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు బిరెడ్డి సాంబశివ అన్నారు. జిల్లా రాజకీయ తరగతుల్లో భాగంగా సోమవారం రెండో రోజు భారత కమ్యూనిస్టుఉద్యమ చరిత్ర , గత పోరాటాల అనుభవాలు అనే అంశంపై క్లాసు బోధించారు. జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ తో కలిసి ఈ సందర్భంగా సాంబశివ మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా వివిధ దేశాలు అభివృద్ధి కోసం పోటీ పడుతుండగా మనదేశంలో కులాలు, మతాలు ప్రాంతాల పేరుతో ప్రజలను విడదీసి పబ్బం గడుపుకుంటున్నారని పాలకుల విధానాలపై మండిపడ్డారు. దేశంలో నిరుద్యోగం విపరీతంగా పెరిగిపోయి యువత ఉగ్రవాదం వైపు అడుగులు వేస్తున్న పాలకులు పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. ఆకలి దరిద్రం పేదరికం అంటరానితనం అసమానతలుఎదుర్కొంటున్న యువత గత్యంతరం లేని పరిస్థితులలో చెడుదోవ పడుతున్నపరిస్థితులునెలకొంటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. దేశ సంపదనంతపెట్టుబడిదారులకు భూస్వాములకు దరతత్వం చేస్తున్న పాలకులు ప్రజల సమస్యలను పరిష్కరించలేక పోతున్నాయన వివరించారు. అంతేగాక తెలంగాణ రాష్ట్రంలో రాష్ట్ర ప్రభుత్వం కొంతమేరకు ఉద్యోగాలు భర్తీ చేసిన, బయ్యారం లాంటి ఉక్కు కర్మాగారాన్ని నిర్మించి ఈ ప్రాంత ప్రజలకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించవలసిన బాధ్యత వారిపై ఉందన్నారు. రానున్న కాలంలో కమ్యూనిస్టు ఉద్యమాలు పెద్ద ఎత్తున ఉద్ధృతం చేస్తామని ఈ సందర్భంగా ప్రభుత్వాలను హెచ్చరించారు.ఈ కార్యక్రమంకు ప్రిన్సిపాల్ గా అలవాల వీరయ్య వ్యవహరించగా, సిపిఐ (ఎం) జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు గుణగంటి రాజన్న, సూర్నపుసోమయ్య, కుంట ఉపేందర్, కందునూరి శ్రీనివాస్, జిల్లా కమిటీ నాయకురాలు కందనూరి కవిత, గార్ల మండల కార్యదర్శి అలువాల సత్యవతి, మరిపెడ మండల కార్యదర్శి ఉండగాని మధుసూదన్,బాణాలరాజన్న, దుండి వీరన్న,జిన్నాలచ్చయ్య, బోడపట్లరాజశేఖర్, కొండ ఉప్పలయ్య, కందాల రమేష్, తర్వాత దొంతు మమత, తదితరులు పాల్గొన్నారు.

# రైతన్నల బాధలు పట్టవా..? రైతన్న జీవితం విలువలేనిదా?





**- బీజేపీ జిల్లా అధ్యక్షులు దినేష్ పటేల్ కులాచారి**

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక ) మే 26:ఈ రోజు బీజేపీ జిల్లా అధ్యక్షులు దినేష్ పటేల్ కులాచారి రైతులు మరియు బీజేపీ నాయకుల తో కల్సి కలెక్టర్ ను కలసి వినతి పత్రం సమర్పించారు ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు దినేష్ పటేల్ కులాచారి మాట్లాడుతూ ఇందూరు జిల్లాలో 8,60,000 వేలు మాత్రమే వడ్లు కొనుగులు జరిగింది అన్నారు ఇంకా 3 లక్షల పై చిలుకు వడ్లు కొనుగులు చేయక రైతులు ఇబ్బంది పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు మే నెల లో అకాల వర్షనికి ఐకేపీ సెంటర్లో వడ్లు కొనుగులు చేయక వడ్లు మొల్కత్తి దెబ్బ తింటున్నాయి అని ఆవేదన వ్యక్తం చేశారు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలు తిరస్కరించడంపై రైతుల్లో తీవ్ర ఆందోళన నెలకొంది "రైతన్న పండించిన మొల్కత్తు వడ్లను తీసుకోకపోవడం వల్ల రైతులు ఆర్థికంగా తీవ్రంగా నష్టపోతున్నారు. ప్రభుత్వం చేతులెత్తేయడం మానుకుని, తక్షణమే వడ్లను కొనుగోలు చేయాలి. లేకపోతే ఉద్యమాన్ని ఉధృతం చేస్తాం" అని దినేష్ పటేల్ హెచ్చరించారు."వడ్లు పండింది, కానీ అమ్ముకునే ఆశ లేదు. దారి లేదన్న భావనలో ఉన్నాం. ప్రభుత్వానికి గిట్టుబాటు ధర లక్ష్యం కాదు, రైతన్న జీవితం విలువలేనిదా?" అని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమం లో కిసాన్ మోర్చా రాష్ట్ర నాయకులు నూతుల శ్రీనివాస్ రెడ్డి, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పోతంకర్ లక్ష్మి నారాయణ, ఉపాధ్యక్షులు నాగోల్ల లక్ష్మి నారాయణ, రూరల్ కన్వీనర్ పద్మారెడ్డి,కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి హరీష్ రెడ్డి,శంకర రెడ్డి, నాయిడి రాజన్న, జనార్దన్ రెడ్డి, బొబ్బిలి వేణుగోపాల్,గిరి,అమందు విజయ్ కృష్ణ,శివునూరి భాస్కర్,శ్రీధర్ గుప్తా,మఠం పవన్, ఆనంద్, తదితరులు పాల్గొన్నారు

# జీలుగు విత్తనాలతో భూమిలో సారం పెరిగి అధిక దిగుబడి వస్తుంది

**- మరిపెడ డివిజన్ ఆత్మ చైర్మన్ నల్లు సుధాకర్ రెడ్డి**



డోర్నకల్/కురవి మే 26(తెలంగాణ పత్రిక)వరి సాగు చేసే నేలలలో జీలుగు విత్తనాలు చల్లడం వల్ల భూమిలో సారం పెరిగి అధిక దిగుబడి రాబట్ట వచ్చునని మరిపెడ డివిజన్ ఆత్మ చైర్మన్ నల్లు సుధాకర్ రెడ్డి అన్నారు.కురవి మండల కేంద్రంలో ఆంధ్ర బ్యాంకు సొసైటీ, ఆగ్రోస్ సెంటర్ లలో రైతులకు జీలుగు విత్తనాల పంపిణీ కార్యక్రమాన్ని నల్లు సుధాకర్ రెడ్డి ప్రారంభించి మాట్లాడుతూ పచ్చి రొట్టె ను ప్రతి ఒక్క రైతు తన పొలంలో వరి సాగు కన్నా ముందు తప్పనిసరిగా వేసుకోవాలని సహజసిద్ధమైన నత్రజని స్థాపన జరిగి రైతుకు ఎంతో మేలు జరుగుతుందనిహాఅన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అంబటి వీరభద్రం గౌడ్, సొసైటీ డైరెక్టర్ సంజీవ, మండల వ్యవసాయ అధికారి నరసింహారావు ,జితేందర్ ,ఏ ఏ ఓ రాజేశ్వరి, చందూలాల్ ,కరణం రాజన్న తదితరులు పాల్గొన్నారు

# నీరు లేకున్న టమాటా పంటలు తీస్తాం...

**- బోథ్ నియోజకవర్గం ప్రాంతాలు..**
**- బేరాలాడకుండా కూరగాయలు తీసుకుంటే సంతోషిస్తాం..**



తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ- మే 26 :- ఆదిలాబాద్ జిల్లా లోని బోథ్ నియోజకవర్గం లోని పలు ప్రాంతంలో...నీరు లేకున్నా...టమాటా పంటను పండించ గలం...కానీ ఇతర ప్రాంతాల నుండి టమాటా ను ఇక్కడి ప్రాంతాలకు సరాపర చేయడం వల్ల...మన ప్రాంతంలోని టమాటా కు డిమాండ్ లేకుండా పోతుంది...టమాటా రైతు కష్టాలు వివరించలేనివి...అయితే...ముఖ్యంగా మన ప్రాంత వాసుల్లో మార్పు రావాలి...100 కేజీ టమాటా ఇతర ప్రాంతాల నుండి వచ్చినప్పుడు ఎగబడి కొనే ప్రజలు...20 ,15 రూపాయలు కిలో అంటే కూడా ఇంకా తగ్గించరా అని అడుగుతారట వ్యాపారులను... టమాటా పంటను ఇతర డిమాండ్ ఉన్న ప్రాంతాలకు ఎగుమతి చేస్తే...టమాటా రైతులకు న్యాయం జరుగుతుంది...టమాటా ను కేవలం వంటల్లో వినియోగిస్తున్నాం...దానితో ఇతర ఉత్పత్తులు చేయడానికి చిన్న చిన్న కుటీర పరిశ్రమలు ఏర్పాటైతే...ఫాస్ట్ ఫుడ్ లలో దొరికే సాస్ లాంటి ఉత్పత్తులు చేసి మార్కెట్ చేస్తే...మన జిల్లా టమాటా కు మంచి ప్రాధాన్యత లభిస్తుంది...పండించే రైతులకు ఆర్థిక న్యాయం తో పాటు....గౌరవం లభిస్తుంది...అయ్యా సంబంధిత అధికారులు ప్రజాప్రతినిధులు దయచేసి మా ప్రాంతంలో కుటీర పరిశ్రమలు ఏర్పాటు చేస్తే నేటి యువత కు చేతినిండా పనీ కల్పించిన వారైతారు... సారు....!!

# నిజామాబాద్ ప్రజావాణికి 106 ఫిర్యాదులు



**-సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశం**

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక ) మే 26: ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 106 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు, అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, జెడ్పీ సీఈఓ సాయాగౌడ్, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, డీపీఓ శ్రీనివాస్, ఏసీపీలు రాజావెంకట్ రెడ్డి, శ్రీనివాస్ లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, ఫిర్యాదులను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకలకు విస్తృత ఏర్పాట్లు

**- అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్**

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక ) మే 26: తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ అధికారులను ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం కాన్ఫరెన్స్ హాల్ లో సోమవారం అన్ని శాఖల అధికారులతో అదనపు కలెక్టర్ సమీక్ష జరిపారు. జూన్ 2న నిజామాబాద్ పోలీస్ పరేడ్ మైదానంలో జరిగే రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుక సందర్భంగా చేపట్టాల్సిన కార్యక్రమాల గురించి ఆయా శాఖల వారీగా అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా అట్టహాసంగా వేడుకలు జరిగేలా ఆయా శాఖలు సమన్వయంతో పని చేయాలని సూచించారు. వివిధ వర్గాల వారి కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు ప్రతిబింబించేలా సమగ్ర వివరాలతో జిల్లా ప్రగతి నివేదిక రూపొందించాలని ఆదేశించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న రాజీవ్ యువ వికాసం, కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, ఓవర్సీస్ స్కాలర్షిప్ స్కీం, మహాలక్ష్మి పథకం, ఇందిరమ్మ



ఇళ్ల నిర్మాణం, సన్న బియ్యం పంపిణీ, కొత్త రేషన్ కార్డుల జారీ, వ్యవసాయం, వైద్యారోగ్యం తదితర శకటాలను ప్రదర్శించాలని సూచించారు. అదేవిధంగా వ్యవసాయ, ఉద్యానవన, జిల్లా గ్రామీణాభివృద్ధి, పశు సంవర్ధక, విద్య, వైద్యం, స్త్రీ శిశు సంక్షేమం, ఫిషరీస్, ఇరిగేషన్ తదితర శాఖల పనితీరును చాటేలా స్టాల్స్ ఏర్పాటు చేయాలని సూచించారు. వేడుకల సందర్భంగా విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడకుండా చర్యలు తీసుకోవాలని ట్రాన్స్కో అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో డీఆర్డీఓ సాయాగౌడ్, నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్ర కుమార్, ఏసీపీలు రాజావెంకట్ రెడ్డి, శ్రీనివాస్, కలెక్టరేట్ ఏ.ఓ ప్రశాంత్, వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# బాలసదనం సమస్యలు పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటాం

**- జిల్లా కలెక్టర్ హనుమంతరావు**

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి మే 26 (తెలంగాణ పత్రిక)బాలసదనం సమస్యలు పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ హనుమంతరావు తెలిపారు.సోమవారం గ్రీవెన్స్ డే పురస్కరించుకొని కలెక్టర్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించి 40 విజ్ఞప్తులు ఫిర్యాదులు స్వీకరించారు.భువనగిరి జిల్లాకు చెందిన బాలల హక్కుల పరిరక్షణ వేదిక నాయకులు కొడారి వెంకటేష్ జిల్లా కలెక్టర్ కు దరఖాస్తు అందిస్తూ జిల్లాలో ఉన్న బాలసదనం మన సమస్యలతో అస్తవ్యస్తంగా ఉందని సమస్యను వెంటనే పరిష్కరించాలని విజ్ఞప్తిని అందించారు.బీబీనగర్ మండలం మహాదేవపూర్ కు చెందిన వేణుగోపాల స్వామి టెంపుల్ చైర్మన్ శివారెడ్డి దరఖాస్తు అందిస్తూ... ఈ ఆలయం అత్యంత పురాతనమైనదని భక్తుల రాకకు కెమికల్ కంపెనీ విడుదల చేసే నీరు, గాలి అసౌకర్యం కలిగిస్తున్నాయని తగు చర్యలు తీసుకోవాలని ఆలయ చైర్మన్ శివారెడ్డి తో పాటు ప్రభాకర్, స్వామి రెడ్డి, ఆంజనేయులు, పద్మా రెడ్డి, కరుణాకర్ రెడ్డి, అఖిల్, రాములు విజ్ఞాపన అందజేశారు.మోట కొండూరు మండలం సింగారం గ్రామానికి చెందిన పన్నాల అనూష దరఖాస్తు అందిస్తూ సర్వే నెంబర్లు 215/1, 215/5, 212/1, 214/1, 214/4 లలో 14 ఎకరాల భూమి ఉందని, సర్వే కొరకు చాలానా కూడా కట్టి నాలుగు సంవత్సరంల అయిందని ఆయన ఇప్పటివరకు సర్వే చేయడానికి రావడం లేదన్నారు.పోచంపల్లి మండలం జిబ్లగ్ పల్లి కి చెందిన సయ్యద్ సుల్తానా భర్త చాంద్ పాషా తన దరఖాస్తు అందిస్తూ ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయినా ముగ్గు పోయడానికి రాలేదని తమకు కారణాలు తెలియవని తగు చర్యలు తీసుకోవాల్సిందిగా విజ్ఞప్తి చేశారు.అదేవిధంగా భువనగిరి మున్సిపాలిటీ పరిధిలోని 18వ వార్డుకు చెందిన ఎడ్ల నరసమ్మ దరఖాస్తు అందిస్తూ తనకు అర్హత ఉన్న ఇందిరమ్మ ఇల్లు మంజూరు కాలేదన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ...... ప్రజావాణిలో స్వీకరించిన దరఖాస్తులను సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో సందర్శించి పర్యవేక్షించాలని,



వెంటనే సమాధానం ఇవ్వాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వీరారెడ్డి, జెడ్పీ సీఈవో శోభారాణి, డి ఆర్ డి ఓ నాగిరెడ్డి, జిల్లా పంచాయతీ అధికారిని సునంద, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# హిందూ సమాజం సంఘటితం కావాలి



**- అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్**

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక ) మే 26: శ్రీ ఉమా మహేశ్వర స్వామి ఆలయం 25 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా నిర్వహించిన సిల్వర్ జూబ్లీ వేడుకలకు ముఖ్యఅతిథిగా ఇందూర్ అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ హాజరు కావడం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు... మనవులు ప్రశాంత జీవితాన్ని గడపడానికి దైవ మార్గం ఒక్కటే సరైనది అన్నారు. హిందువులుగా ప్రతి ఒక్కరు ఐక్యతతో మన సంస్కృతి, సంప్రదాయాలను పాటిస్తూ భావి తరాలకు వాటిని అలవాటు చేయాలని సూచించారు.హిందూ దేవాలయలపై, జరుగుతున్నా దాడులను హిందువులంత ముక్తాకంఠంతో ఖండించాలని ఆలయాల పునః నిర్మానికి పాటుపడాలని విజ్ఞప్తి చేసారు.దేవాలయాల అభివృద్ధికి తను ఎల్లప్పుడూ అండగా ఉంటానని తెలియజేసారు.అనంతరం దేవాలయ ట్రస్ట్ సభ్యులను ఎమ్మెల్యే గారు సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి,వడ్డీ మోహన్ రెడ్డి,ధన్ పాల్ దత్తాత్రి మాస్టర్ శంకర్, లఖిషేట్టి శ్రీనివాస్,రామ్ స్వరూప్ దాలియా, కమల్ ఇనని తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రి ని సందర్శించిన ఎమ్మెల్యే రాగమయి దయానంద్

సత్తుపల్లి,మే26(తెలంగాణ పత్రిక) సత్తుపల్లి పట్టణంలో నూతన నిర్మాణం లో వున్న నర్సింగ్ కాలేజీ, అంబేద్కర్ భవనం, ప్రభుత్వ ఆసుపత్రి ని సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ సోమవారం సందర్శించి,పనులు పరిశీలించారు,అంబేద్కర్ భవనం నిర్మాణం జరుగుతుండగా భవన నిర్మాణ పనులు పరిశీలించి, సంబంధిత కాంట్రాక్టర్ లతో భవన నిర్మాణ పనులు గురించి అడిగి తెలుసుకున్నారు, సత్తుపల్లి ప్రభుత్వ ఆసుపత్రి లోని మాత శిశు వార్డ్ ను సందర్శించారు, ఆసుపత్రి లో డెలివరీ జరిగిన బాలింతలు, పుట్టిన పసిబిడ్డల ఆరోగ్యం స్వయంగా ఒక డాక్టర్ గా వారి ఆరోగ్యం పరిశీలించి పలు ఆరోగ్య సూచనలు చేశారు, సత్తుపల్లి ప్రభుత్వ ఆసుపత్రి సూపర్ డెంట్ ద్వారా ఆసుపత్రి లోని రోగుల వివరాలు తెలుసుకున్నారు. ఎప్పటికప్పుడు ప్రజలు ఆరోగ్య రీత్యా డాక్టర్స్ అందుబాటులో ఉండాలని ఆదేశించి ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది అప్రమత్తం గా ఉండాలి అని సూచించారు, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర మంత్రి బట్టి, తుమ్మల, పొంగులేటి, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనరసింహా ఆధ్వర్యంలో వైద్య, ఆరోగ్యం కోసం ఎన్నో సంక్షేమ పథకాలు కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తుందన్నారు. సత్తుపల్లి ప్రభుత్వ ఆసుపత్రి లో ఒక డాక్టర్ గా ఎమ్మెల్యే రాగమయి దయానంద్ స్వయంగా వైద్య పరీక్షలు అందించి, పసి బిడ్డలను ఎత్తుకొని లాలించిన అమ్మ లాంటి ఎమ్మెల్యే రాగమయి దయానంద్ ప్రేమ, ఆప్యాయత,బాధ్యత ప్రజలపై వారికున్న మమకారం ఎంతో గొప్పదని పాలిచ్చి పెంచిన తల్లులకు ప్రజాస్వామ్యాన్ని పాలించడం పెద్ద కష్టమేమీ కాదని అక్కడున్న ప్రజలంతా హర్షం వ్యక్తం చేశారు, గొప్ప గొప్ప వాళ్లకి పేద ప్రజలపై ఇంత మమకారం ఉంటుందని మాకు ఇప్పటివరకు తెలియదని అక్కడ కొంతమంది బాలింతలు ఆనందభాష్పాలతో ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ప్రేమ ఆప్యాయతలు పంచే మీరు మాకు ఎమ్మెల్యే గా రావడం మా అదృష్టం అని ఎమ్మెల్యే ముందు సంతోషం వ్యక్తం చేశారు,



# ఘనంగా జాతీయ పైలెట్ల( డ్రైవర్స్ దినోత్సవం ) దినోత్సవం



**- ముఖ్య అధితిగా పాల్గొన్న ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రోగ్రాం మేనేజర్ లక్ష్మణ్.**

ఏటూరునాగారం(ములుగు) మే26 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:ఈఎమ్ఆర్ 108 అంబులెన్స్ డ్రైవర్లదినోత్సవాన్నిపురస్కరించుకొని కావున ఈరోజు హనుమకొండ జిల్లా కలెక్టర్ కార్యాలయం నందు 108 102 1962 మరియు పార్థివ వాహనాలకార్యనిర్వహణాధికారి మరిజ లక్ష్మణ్ కేక్ కట్ చేయించి పైలెట్ లందరికీ శు భాకాంక్షలుతెలియజేయడం జరిగినది ఈ సందర్భంగా అతను మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాల నుండి 108 మరియు అన్ని ప్రాజెక్టులలో పనిచేస్తు సేవలందిస్తున్నఉద్యోగులందరూ చాలా బ్రహ్మాండంగా పనిచేస్తున్నారు అని చెప్పి కొన్ని ఆడినారు ఇంకా ఉద్యోగస్తులు అందరూ డ్యూటీలో ఉన్నప్పుడు చాలా అప్రమత్తంగా ఉండి క్షతగాత్రులకు మెరుగైన సేవలు అందించాలని మాట్లాడుతూ హనుమకొండ జిల్లాలోని అన్ని మండలాల ఉద్యోగులందరూ అప్రమత్తంగా ఉండి ప్రజలకు సేవలు అందించాలని చెప్పి మాట్లాడడం జరిగినది . ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు మేనేజర్ తో పాటు సిబ్బంది లకావత్ బాలాజీ నాయక్ దేవేందర్ రావు అశోక్ రెడ్డి అనిల్ కోటిలింగం రాజు యాదవ్ నరేష్ చైతన్య సాగర్ స్వాతి తదితరులు పాల్గొనడం జరిగినది.

# ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలి

**- జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులకు ఆదేశాలు**

నిర్మల్ జిల్లా:- ప్రతినిధి( సాయన్న )మే 26 తెలంగాణ పత్రికప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల దరఖాస్తులను కలెక్టర్ స్వయంగా స్వీకరించారు. రైతు రుణమాఫీ, భూ సమస్యలు, ఇందిరమ్మ ఇండ్లు, పింఛన్లు, వైద్యం, విద్య తదితర అంశాలపై ప్రజలు అర్జీలు సమర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజావాణిలో వచ్చిన ప్రతి దరఖాస్తును నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని ఆదేశించారు. పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులు, సీఎం ప్రజావాణి ఫిర్యాదులను క్షేత్రస్థాయిలో పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. పరిష్కారం వచ్చిన ప్రతి దరఖాస్తుపై వివరాలు రిమార్కుల విభాగంలో నమోదు చేసి, దరఖాస్తుదారులకు సమాచారం అందించాలన్నారు. అలాగే రాజీవ్ యువ వికాసం



పథకానికి సంబంధించిన దరఖాస్తులను త్వరగా పరిశీలించాలని సూచించారు. వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను తరచూ తనిఖీ చేయాలని, వర్షాల కారణంగా రైతులు నష్టపోకుండా చూసుకోవాలని ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం వేగంగా కొనసాగించాలని తెలిపారు. వర్షాకాలం నేపథ్యంలో సీజినల్ వ్యాధులపై వైద్య శాఖ



ప్రజలకు విస్తృత అవగాహనా కార్యక్రమాలు చేపట్టాలని ఆదేశించారు ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, ఆర్డీవో రత్నకళ్యాణి, ఇతర శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ళు గ్రామ కమిటీలు ఎంపిక చేసిన లీస్టు రీ సర్వే చేయాలి

**- ఎమ్ పీ డీ వో కార్యాలయం అధికారి ఎమ్ పీ వోకి వినతి పత్రం**

చర్ల మే 26(తెలంగాణ పత్రిక)చర్ల మండల కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయం వద్ద నిజమైన అర్హులకు మొదటి లిస్టులో ఇందిరమ్మ ఇళ్ళు మంజూరు చేయాలని బీఎస్పీ ఆధ్వర్యంలో ప్రజలు ధర్నా సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా బీఎస్పీ చర్ల మండల అధ్యక్షుడు కొండా చరణ్ మాట్లాడుతూ చర్ల మండలంలో గ్రామ కమిటీలు ఎంపిక చేసిన ఇందిరమ్మ లిస్టులో నిజమైన లబ్ధిదారులకు అన్యాయం జరిగుతుందని, 3వ విడతలో లిస్టులో చేర్చవలసిన పేర్లను రాజకీయ కుట్రలో భాగంగా మొదటి లీస్టులోనే చేరుస్తున్నారని విమర్శించారు. నిరుపేదలకు మొదటి దశలో ఇల్లు దక్కాలని ఒకపక్క ప్రభుత్వం చెబుతున్నా చర్ల మండలంలో మాత్రం ఆ ప్రభుత్వం యొక్క లక్ష్యానికి స్థానిక కాంగ్రెస్ నాయకులు తూట్లు పొడుస్తున్నారని అన్నారు. గ్రామ కమిటీలు ఎంపిక చేసిన లిస్టుని మండలంలోని ఉన్నత అధికారులు రీ సర్వే నిర్వహించాలని కోరారు. ప్రస్తుతం ఎంపిక చేసిన లిస్టులో అర్హత లేని వారిని గుర్తించి వారి పేర్లు రద్దుచేసి నిజమైన లబ్ధిదారులను ఆ లిస్టులో చేర్చాలని, తద్వారా నిరుపేదలకు న్యాయం చేయాలని కోరారు. తక్షణమే అధికారులు ప్రస్తుతం ఎంపిక చేసిన లిస్టులను పంచాయతీ బోర్డులో పెట్టాలని డిమాండ్ చేశారు. లేనియెడల నిజమైన అర్హులను గుర్తించి ఉద్యమిస్తామని అన్నారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయం అధికారికి ఎంపీవోకి వినతి పత్రం అందజేసారు. ఈ కార్యక్రమంలో పార్టీ చర్ల మండల ఉపాధ్యక్షులు సామల ప్రవీణ్, పార్టీచర్ల మండల ప్రధాన కార్యదర్శి చెన్నం మోహన్, పార్టీ మండల కార్యదర్శి కొండా కౌశిక్, పార్టీ కోశాధికారి పంబి కుమారి, మండలం పార్టీ ఈసీ నెంబర్ గుర్రాల విజయ్ కుమార్, పార్టీ మండల ఈసీ నెంబర్ ఏకుల వెంకటేశ్వర్లు పార్టీ కుదునూరు



సెక్టార్ అధ్యక్షులు పర్షిక త్రిమూర్తులు, గొంపల్లి సెక్టార్ కార్యదర్శి పున్నారావు, పార్టీ నాయకులు రాజు, శాంత, వీరేంద్ర, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# రైతులు అధైర్యపడద్దు.. అండగా ఉంటాం..!

- కాంగ్రెస్ ప్రభుత్వం.. రైతు ప్రభుత్వం
- గతం కంటే వరి అధిక దిగుబడి
- మాజీ మంత్రి జీవన్ రెడ్డి



రాయికల్ మే26(తెలంగాణ ప్రతిక):అకాల వర్షంతో తడిసిన ధాన్యానికి ఏలాంటి ఆంక్షలు లేకుండా కొనుగోలు చేస్తామని రైతులు అధైర్య పడవద్దు అండగా ఉంటామని మాజీ మంత్రి జీవన్ రెడ్డి అన్నారు. జగిత్యాల జిల్లా రాయికల్ మండలంలోని బోర్నపల్లి గ్రామంలో అకాల వర్షంతో తడిసిన ధాన్యాన్ని రైతులతో కలిసి పరిశీలించారు. రైతులు ధాన్యం ఆరబెట్టగా తూకం వేయడానికి సిద్ధంగా ఉందని మళ్లీ వర్షం వచ్చే అవకాశం ఉండడంతో తూకం వేసి లారీలు తెప్పించి ధాన్యాన్ని మిల్లర్లకు తరలించాలని అధికారులను ఆదేశించారు.తమ రైతుల సమస్యను తెలుసుకొని అండగా ఉన్న జీవన్ రెడ్డికి రైతులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా జీవన్ రెడ్డి మాట్లాడుతూ రైతులకు ఒక్క రూపాయి నష్టం జరగకుండా చూస్తామని,ధాన్యం తడిసి పోకుండా జాగ్రత్త పడాలని రైతులకు సూచించారు.గతం కంటే ఈసారి రైతులు వరి పంటను అధికంగా పండిస్తున్నారని అందుకు అనుగుణంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాట్లు చేసిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక సన్న వరి సాగుకు ప్రభుత్వం 500 రూపాయలు బోనస్ అందించి ప్రోత్సహిస్తుందని తెలిపారు.కొనుగోలు కేంద్రాల వద్ద గాని రైస్ మిలర్ల దగ్గర కానీ ఎక్కడ సమస్య ఉన్న తన దృష్టికి తీసుకువస్తే సమస్యను పరిష్కరిస్తానని రైతులకు భరోసా ఇచ్చారు.కొనుగోలు కేంద్రాల్లో దాన్యం తూకం వేసే వరకు వేచి ఉండి తూకాన్ని ప్రారంభించడంతో రైతులు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోపి రాజారెడ్డి,కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి గుర్రం మహేందర్ గౌడ్, కాంగ్రెస్ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు కొడిపెల్లి ఆంజనేయులు,యూత్ మండల అధ్యక్షులు ఏలేటి జలంధర్ రెడ్డి, మండ రమేష్ అత్తినేని గంగారెడ్డి, తలారి నాగమణి రాజేష్, కొయ్యేడి మహిపాల్ రెడ్డి,ఉప్పు లక్ష్మణ్,సత్యం,జలపతి రెడ్డి కొసరి మహేష్ ,మధు,పాదం రాజు,జలందర్, మహేష్,జలపతి ,నాగరాజు ,సాగర్,సంతోష్,రైతులు తదితరులు పాల్గొన్నారు.

# కరోనా పేరిట ప్రజలను భయాందోళనకు గురిచేయకండి

- ప్రజాసంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పేట భాస్కర్.



కోరుట్ల (తెలంగాణ పత్రిక)మే 26.ప్రపంచ వ్యాప్తంగా కరోనా పేరిట జరిగిన విధ్వాంసం మర్వక ముందే మళ్లీ మనల్ని భయాందోళనకు గురిచేసే గందరగోళం పునరావృతం అవుతుందని తెలంగాణ ప్రజాసంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పేట భాస్కర్ ఆరోపించారు.సోమవారం కోరుట్లలోని తన కార్యాలయంలో పేట భాస్కర్ మాట్లాడుతూ కేవలం భయాందోళన వల్లే చాలా మంది గతంలో మృతి చెందారని ఇకపై అలాంటి సమస్యలు రాకూడదని దానికి దేశ పౌరులుగా మనందరి బాధ్యతగా సోషల్ మీడియాలో ప్రచారం అవుతున్న పుకార్లు నిజమైన వాటిని పదేపదే పెట్టడం వల్ల తీవ్ర ప్రాణనష్టం జరుగుతుందని అది గతంలో మనందరం సవి చూశామని గుర్తు చేశారు. మున్సిపల్ కార్మికులు, వైద్యులు వారి సిబ్బంది, పోలీసులు, రెవెన్యూశాఖ మరియు పాత్రికేయులు ప్రజలను అప్రమత్తం చేయడంలో వారిని రక్షించడంలో కీలక పాత్ర పోషించారని భవిష్యత్తులో కూడా వారి సేవలు వుంటాయని అలాంటి అప్పుడు సోషల్ మీడియాలలో వ్యాపార దృక్పథంతో ప్రజలను భయాందోళనకు గురిచేసి లబ్ది పొందాలని చూడడం కొందరు మానుకోవాలని పేట భాస్కర్ సూచించారు

# పుష్కరాలకు వెళ్లే భక్తులకు పన్నెండు రోజులు అన్నదానం చేయడం అభినందనీయం

- ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



జయ శంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి,మే,26(తెలంగాణ పత్రిక):జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాళేశ్వరంలో జరుగుతున్న సరస్వతీ పుష్కరాలకు వెళ్లే భక్తులకు దాతల సహకారంతో కమలాపూర్ క్రాస్ రోడ్డు వద్ద వరుసగా పన్నెండు రోజుల పాటు ఉచిత అన్నదానం చేయడం అభినందనీయమని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. సోమవారం మధ్యాహ్నం కమలాపూర్ క్రాస్ రోడ్డు వద్ద ఏర్పాటు చేసిన ఉచిత అన్నదాన శిబిరం వద్ద ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మీడియాతో మాట్లాడారు. రెండు తెలుగు రాష్ట్రాల నుండి కాళేశ్వరం పుష్కరాలకు వచ్చి వెళ్లే భక్తులకు పన్నెండు రోజులు అన్నదానం చేయడం అభినందనీయమని, ఈ అన్నదాన కార్యక్రమం విజయవంతంగా నిర్వహించిన దాతలకు, సేవా కార్యక్రమాలు చేసిన ప్రతీ ఒక్కరికీ ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు. హైదరాబాద్ సోలీస్ ఐకేర్ వారికి ఇతర దాతలకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా, వచ్చే ఏడాది మేడారం మహా జాతర జరిగినన్ని రోజులు కూడా ఉచితంగా అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయబోతున్నట్లు ఎమ్మెల్యే ఈ సందర్భంగా అన్నారు.

# కోనాపూర్ లో అంబేద్కర్ విగ్రహా ప్రారంభోత్సవ సభను విజయవంతం చేయాలి...



కోటగిరి తెలంగాణ పత్రిక మే 26. బాన్సువాడలోని ఆర్ అండ్ బి అతిథి గృహంలో బాన్సువాడ డివిజన్ అంబేద్కర్ సంఘం నాయకులు పాత్రికేయుల సమావేశం నిర్వహించారు ఈ సమావేశంలో అంబేద్కర్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బంగారు మైసయ్య జిల్లా అంబేద్కర్ సంఘ ఉపాధ్యక్షులు గైని రవి అంబేద్కర్ సంఘం డివిజన్ ఉపాధ్యక్షులు మన్నె చిన్న సాయిలు మాట్లాడుతూ..... బాన్స్ వాడ మండలంలోని కోనాపూర్ గ్రామంలో నూతనంగా నిర్మించిన అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ బుధవారం రోజు ఉదయం 11 గంటలకు విగ్రహం ప్రారంభోత్సవం జరుపబడునని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర వ్యవసాయ సలహాదారు పోచారం శ్రీనివాస్ రెడ్డి ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాలరాజు ఉమ్మడి జిల్లాల డిసిసిబి మాజీ అధ్యక్షులు పోచారం భాస్కర్ రెడ్డి అంబేద్కర్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు విజయ్ కుమార్ కామారెడ్డి జిల్లా అధ్యక్షులు బొంత రాజ్ కుమార్ హాజరవుతున్న ఆయన పేర్కొన్నారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి బాన్సువాడ మండలం, డివిజన్లోని అంబేద్కర్ సంఘ సభ్యులు ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ అన్ని వర్గాల ప్రజలు హాజరై సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సాయిలు దుర్కి సురేష్ చిన్న సాయిలు బక్రీ సాయిలు అంబేద్కర్ సంఘ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# కోహిర్ మండల్ వివాహ వేడుకలో పాల్గొన్న జ్యోతి పండాల్



తెలంగాణ పత్రిక మే 26 కోహిర్ మండల్ లో గల పర్సేపల్లి గ్రామం లో ఎలీష మరియు సుష్మిత వివాహ వేడుకలో బీజేపీ సీనియర్ నాయకురాలు జ్యోతి పండాల్ మరియు పెన్ గన్ ఎడిటర్ రాయికోటి నర్సింలు పాల్గొని ఇరువురికి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.

# 15 మంది ఏఎస్ఐలును ఎస్ఐలుగా పదోన్నతి



సంగారెడ్డి మే 26 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి....... సంగారెడ్డి జిల్లాలో 15 మంది ఏఎస్ఐలకు ఎస్ఐలుగా పదోన్నతి కల్పిస్తూ మల్టీజోన్-ఐ జి సత్యనారాయణ ఉత్తర్వులు జారీ చేశారు. సంగారెడ్డి జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ పరతోష్ ను పదోన్నతి పొందిన ఎస్సైలు సోమవారం కలిశారు. ఎస్పీ మాట్లాడుతూ 35 సంవత్సరాలుగా పోలీసు శాఖలో విశేష సేవలు అందించినందుకు ఇలాంటి అవకతకు లేకుండా పోలీసులు శాఖకు సేవ చేసినందుకు పదోన్నతులు దక్కినట్టు తెలిపారు. మచ్చలేని పోలీస్ శాఖలో పనిచేసిన వారందరికీ పదోన్నతులు దక్కని ఆయన తెలపడం జరిగినది. ఇకనుంచి మరింత బాధ్యతతో పనిచేయాలని ఆయన సూచించారు. యేసయ్య పదోన్నతి రావడంతో బాధ్యత ఎక్కువైనందుకు క్రమశిక్షణతో పనిచేసి ఎస్సై అనిపించుకోవాలని ఆయన తెలిపారు. పోలీసు ఉద్యోగం అంటే సామాన్యంగా ప్రజలు అనుకుంటారు కానీ చాలా కష్టమైన ఉద్యోగం అని వారికి తెలిసింది కాబట్టి వారు ఇన్ని రోజులు కష్టపడి ఎస్సైలుగా ఏఎస్ఐలుగా ఎదిగి ఎస్ఐల పదవి సంపాదించుకోవడం మరింత బాధ్యత పెరగడంతో మరింత మనిషిగా పని చేయాలని ఎస్పీ వారికి అభినందించారు.

# రఘునాథ్‌ను అభినందించిన బిజెపి నేతలు





కల్లూరు మే 26 (తెలంగాణ పత్రిక): దేశవ్యాప్తంగా ఏప్రిల్ 5వ తారీఖున నిర్వహించిన ఆల్ ఇండియా సైనిక్ స్కూల్ ప్రవేశ పరీక్ష ఫలితాల్లో మున్సిపాలిటీ కేంద్రంలో అంబేద్కర్ నగర్ కి చెందిన చెవుల నరేష్, భూలక్ష్మి దంపతుల కుమారుడు చెవుల రఘునాథ్ ఆల్ ఇండియా సైనిక్ స్కూల్ ప్రవేశ పరీక్షలో సీట్ సాధించి విజయనగరం కోరుకొండ ఆల్ ఇండియా సైనిక్ స్కూల్ కు ఎంపిక అయిన విషయం తెలుసుకున్న బిజెపి నేతలు అంబేద్కర్ నగర్ లో వారి స్వగృహానికి వెళ్లి శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు.అనంతరం పార్లమెంటరీ జిల్లా కన్వీనర్ నంబూరి రామలింగేశ్వరరావు, రాష్ట్ర కౌన్సిల్ నెంబర్ ఈవి రమేష్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఉన్నతంగా చదివి మంచి ర్యాంకులతో ఉన్నతస్థాయి కి చేరుకోవాలని అన్నారు. ప్రపంచాన్ని పరిచయం చేసేది. లోకజ్ఞానం నేర్పేది. మన భవిష్యత్తును నిర్ణయించేది కేవలం విద్య మాత్రమేనని అన్నారు. ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ నిర్దిష్టమైన ప్రణాళికలతో ముందుకెళ్లాలని తెలిపారు. ప్రణాళిక బద్ధమైన విద్యతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలలో కీలక పదవులు సాధించాలని కోరుతున్నట్లు తెలిపారు. పిల్లల చదువులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకున్న చెవుల రఘునాథ్ కుటుంబ సభ్యులకు అభినందనలు తెలిపారు. అదేవిధంగా గాయత్రి కోచింగ్ సెంటర్ నిర్వాహకులు గునుకుల ఈశ్వర్ రావు కు ప్రత్యేక అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సత్తుపల్లి నియోజకవర్గ కన్వీనర్ భాస్కర్ల వీరంరాజు, కల్లూరు మండల అధ్యక్షులు గుమ్మా రామకృష్ణ, సాలి శివకృష్ణ, చల్లానాగులు, బొర్రా నరసింహారావు, పర్సా రాంబాబు, చాలా అప్పారావు, పానుగంటి కృష్ణయ్య, మండవ వెంకట రామిరెడ్డి, రంగు రవి, పెరిక కిరణ్, కురివెళ్ల కృష్ణమాచారి, వంగల శ్రీను, దొడ్డపునేని వెంకటేశ్వరరావు, పోటు వీరభద్రం, తుమ్మలపూడి పుల్లారావు, కోటా సుధాకర్, పసుపులేటి సుబ్బారావు, ఆనంగి నరసింహారావు ,రాయల రమేష్, జర్పుల నాగులు, మండల ప్రధాన కార్యదర్శి గుండపునేని అనిల్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# సదస్సును జయప్రదం చేయండి...



సత్తుపల్లి, మే 26 (తెలంగాణ పత్రిక)ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ఏలూరు జిల్లా నూజివీడు మండలంలోని బ్రహ్మంగారి గుడి ఆవరణంనందు విశ్వ హిందూ మహాసంఘ్ ఆధ్వర్యంలో జూన్ నెల 1వ తేదీన సదస్సు ఏర్పాటు చేయడం జరుగుతుందని రంగు మాధవ చారి, తుమ్మలపల్లి బ్రహ్మజీ, భట్ట సత్యనారాయణ లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విశ్వ హిందూ మహాసంఘ్ దక్షిణ భారత ఇంచార్జ్ మద్దిశెట్టి స్వామి, తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు పలగాని శ్రీనివాసరావు గౌడ్ హాజరు కానున్నారన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని విశ్వ హిందూ మహాసంఘ్ కార్యకర్తలు అందరూ కూడా సదస్సును విజయవంతం చేయాలని వారు కోరారు.

# అరుదుగా దొరికే రక్తాన్ని దానం చేసిన సేవ భారత్ సభ్యుడు



కథలాపూర్ తెలంగాణ పత్రిక మే 26కోరుట్ల పట్టణంలోని శ్రీ సాయి న్యూ లైఫ్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న బువ్వ గంగారం (ఐలపూర్ గ్రామం) అత్యవసర చికిత్స నిమిత్తం ఓ నెగటివ్ రక్తం అవసరమని పేషెంట్ కుటుంబ సభ్యులు డోనార్ కోసం వెతుకుతూ సేవ భారత్ వ్యవస్థాపకుడు అనిల్ రెడ్డి, ఉదయ్ కుమార్ సంప్రదించగా సిరికొండ గ్రామానికి చెందిన సేవ భారత్ సభ్యుడు కోడిపెల్లి అనిల్ రెడ్డి సమాచారం తెలుపగా అనిల్ రెడ్డి వెంటనే స్పందించి మెట్పల్లి పట్టణంలోని బ్లడ్ బ్యాంక్ కి వెళ్లి రక్తం ఇవ్వడం జరిగిందికథలపూర్ మండలంలోని సేవభారత్ అను స్వచ్ఛంద సంస్థను ఏర్పాటు చేసి అత్యవసర సమయంలో ఎవరికి రక్తం అవసరం అయిన ఒకరికి ఒకరు సమాచారం అందిస్తూ రక్తదానం చేస్తూ ఉంటారు. అత్యవసర సమయంలో అరుదుగా దొరికే ఓ నెగటివ్ రక్తాన్ని దానం చేసిన కోడిపెల్లి అనిల్ రెడ్డి బ్లడ్ బ్యాంక్ సిబ్బంది, సేవభారత్ స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకుడు అనిల్ రెడ్డి మరియు సభ్యులు, రక్తదాతల అనుసంధాన కర్త ఉదయ్ కుమార్, పేషెంట్ బంధువులు, స్నేహితులు అభినందించారు.

# ప్రభుత్వం అందిస్తున్న శిక్షణ కార్యక్రమాన్ని సర్వేయర్లు సద్వినియోగం చేసుకోవాలి...





- జిల్లా కలెక్టర్ హనుమంతరావు

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి మే 26 (తెలంగాణ పత్రిక) ప్రభుత్వం అందిస్తున్న శిక్షణ కార్యక్రమాన్ని సర్వేయర్లు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు.సోమవారం భువనగిరి పట్టణంలోని వెన్నెల కళాశాల లో సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మొదటి రోజు శిక్షణ కార్యక్రమానికి రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి తో కలిసి జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ..ఈ శిక్షణ కార్యక్రమానికి 198 మంది సర్వేయర్లు పాల్గొంటున్నారని,వీరిని మొత్తం 10బ్యాచ్ లుగా చేసి రెండు బ్యాచిలుగా థియరీ కి,8 బ్యాచిలు క్షేత్ర స్థాయి గా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. శిక్షణా కార్యక్రమం 50 రోజుల పని దినాలు జరుగుతాయన్నారు. శిక్షణలో భాగంగా సర్వేలో 35 సెక్షన్లు ఉంటాయని వాటికి సంబంధించినవి అన్ని చదివి తెలుసుకోవాల్సిన అవసరం ఉందన్నారు.అట్టి వాటికి సంబంధించిన వాల్యూం లను జాగ్రత్తగా చదవాలన్నారు. ముఖ్యంగా సర్వేలు ఫీల్డ్ ట్రాకింగ్ చాలా కీలక మైనదని , ఫీల్డ్ లో భాగంగా రకరకాల భూములను సర్వే చేయాల్సి ఉంటుందన్నారు.సర్వే అనేది జీవితంలో ఒక స్కిన్ లాంటిదని,భూమి సర్వే చేసేటప్పుడు రక రకాలుగా(వంకర టింకరగా) భూమి కొలత ఉంటుందని దానికి అనుగుణంగా రెక్టాంగిల్,స్క్వేర్ లేదా ట్రయాంగిల్ ఆకారాలను ఉపయోగిస్తూ భూమి సర్వేను సులభంగా చేయవచ్చున్నారు.అనంతరం సర్వేకు సంబంధించిన మెటీరియల్ ను శిక్షణ పొందుతున్న అభ్యర్థులకు జిల్లా కలెక్టర్ హనుమంతరావు అందజేశారు.శిక్షణ కార్యక్రమంలో సర్వే ల్యాండ్ రికార్డ్స్ ఏడి వేణుగోపాల్ రెడ్డి, సర్వేయర్లు పాల్గొన్నారు.

# ఎల్ఓసి మంజూరు చేపించిన ప్రభుత్వ విప్

వేములవాడ, మే,26, తెలంగాణ పత్రిక.వేములవాడ నియోజకవర్గ పరిధిలోని వేములవాడ అర్బన్ మండలం అనుపురం గ్రామానికి చెందిన పోరెడ్డి భాగ్యలక్ష్మి కు అనారోగ్య సమస్యల వలన అత్యవసర చికిత్స అవసరం ఉన్నదని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కి తెలియజేయగానే తక్షణమే స్పందించి నిమ్స్


CHIEF MINISTER'S OFFICE

ఆసుపత్రిలోని వైద్య సిబ్బందితో చర్చలు జరిపి ప్రత్యేకమైన చికిత్స అందించవలసిందిగా ఆదేశిస్తూ మరియు ప్రభుత్వం నుండి 2 లక్షల 50 వేలు ఆర్థిక సహాయంగా వెంటనే వైద్య ఖర్చులకు డబ్బులను మంజూరు చేపించారు.కాగ ఎల్ఓసి మంజూరు చేపించడం పట్ల బాధిత కుటుంబ సభ్యుల హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# కల్లూరు లో బడిబాట కార్యక్రమం...

పొతంగల్ తెలంగాణ పత్రిక మే 26. పోతంగల్ మండలంలోని కల్లూర్ గ్రామంలో ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు బడిబాట కార్యక్రమం నిర్వహించారు. వారు విద్యార్థిని విద్యార్థుల ఇంటికి తిరుగుతూ పాఠశాల పనితీరును ప్రగతిని వివరిస్తూ ప్రభుత్వ పాఠశాలలో మీ పిల్లలను చేర్పించాలని కోరారు. 5-14 సం:రాల. పిల్లలు ప్రభుత్వ పాఠశాలలో వారి పేర్లను నమోదు చేసుకోవాలని తల్లిదండ్రులను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్యామ్ ఉపాధ్యాయులు శరత్ ప్రైమరీ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మయూరి ఉపాధ్యాయుడు పుప్పల చంద్రశేఖర్ ఆజాద్ అంగన్వాడి టీచర్ తదితరులు పాల్గొన్నారు.



# దేశంలో కులగణన జరగాలని ఆలోచన రాహుల్ గాంధీ దే



- వేములవాడ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్.



వేములవాడ, మే,26, తెలంగాణ పత్రిక.దేశ వ్యాప్తంగా కులగణన చేపెట్టాలని రాహుల్ గాంధీ డిమాండ్ ను కేంద్ర ప్రభుత్వం జన గణన లో కుల గణన చేస్తామని ప్రకటించడంతో రాహుల్ గాంధీ కి అభినందనలు తెలుపుతూ నిర్వహించిన సమావేశంలో.న్యూ ఢిల్లీ ఇండియా ఇంటర్ నేషనల్ సెంటర్ అఖిల భారత కాంగ్రెస్ ఓబీసీ రౌండ్ టేబుల్ సమావేశంలో ఏఐసీసీ నాయకులు,పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, బీసీ మంత్రివర్యులు , బీసీ ఎంపీలు,ఎమ్మెల్యేలు ,ముఖ్య నేతలతో కలసి రాష్ట్ర ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు.

# భువనగిరి లో,ట్యాంక్ బండిపై బెల్లి లలితక్క విగ్రహం పెట్టాలి...





యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి మే 26 (తెలంగాణ పత్రిక) ప్రజాసంఘాల అద్వర్యం లో ఘనంగా తెలంగాణ మలిదశ ఉద్యమ గానకోకిల బెల్లి లలితక్క 26వ వర్ధంతి నిర్వహించారు.ఈ సందర్భంగా తెలంగాణ మలిదశ ఉద్యమం లో తన ఆట పాటలతో తెలంగాణ భావజాలన్నీ ఊరురా వ్యాప్తి చేసి ప్రజలని చైతన్య పరచి,తెలంగాణ కోసం తన జీవితాన్ని త్యాగం చేసి ప్రాణాలు అర్పించి లేడి గద్దర్ గా, తెలంగాణ గాన కోకిలగా మనందరి గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన మన బెల్లి లలితక్కని స్మరించుకున్నాము.ఆమె ఆట, పాట, పోరాటం, త్యాగం మనకు ఎప్పటికీ స్ఫూర్తినిస్తూనే రాష్ట్రంలో గుట్కా సారా నిషేధించాలని అప్పుడే ఆ ఆత్మ శాంతి చేకూర్చాలనీ ఉందని అలాగే భువనగిరి లో,ట్యాంక్ బండిపై విగ్రహం పెట్టాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.లలితక్క కుమారుడు సూర్య ప్రకాష్,పైళ్ల శేఖర్ రెడ్డి, క్యామ మల్లేష్, పోతం శెట్టి వెంకటేశ్వర్లు,బీరు మల్లయ్య,రాజారాం యాదవ్, కొనపురి కవిత,మేక లలిత,తంగలపల్లి రవి,బెల్లి చంద్రశేఖర్,ప్రమోద్,బట్టు రాంచంద్రయ్య,కిరణ్,వాసు కే యాదవ్, వెన్నెల,బత్తుల సిదేశ్వర్,బోనగిరి శ్రీనివాస్,పుట్ట వీరేష్, గుండెబోయిన సురేష్,నక్కల చిరంజీవి, మహేష్ యాదవ్ పవన్,అయోధ్య రచ్చ శ్రీను అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# జిన్నారం మండలంలో జీలుగుల పంపిణి

- జిన్నారం మండల కేంద్రంలో జీలుగులు పంపిణీ చేసిన ఆత్మ కమిటీ చైర్మన్ కొత్తపల్లి శ్రీనివాస్ రెడ్డి

పటాన్చెరు మే 26(తెలంగాణ పత్రిక)పటాన్చెరు నియోజకవర్గం జిన్నారం మండలం కేంద్రంలో వ్యవసాయ కార్యాలయంలో రైతులకు %బూా% రవీంద్రనాథ్ రెడ్డి తో కలిసి జీలుగులు పంపిణీ చేసిన ఆత్మ కమిటీ చైర్మన్ కొత్తపల్లి శ్రీనివాస్ రెడ్డి. జిన్నారం మాజీ ఎంపీపీ రవీందర్ గౌడ్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వడ్డే కృష్ణ వైస్ ఎంపీపీ గంగ రమేష్. ఆత్మ కమిటీ చైర్మన్ మాట్లాడుతూ రైతులకు పంట దిగుబడి ఎక్కువగా రావడానికి జీలుగులు రైతులకు మరింత దోహదపడతాయని మండల కేంద్రంలో వివిధ గ్రామాలలో ఉండే రైతులందరూ ఈ



జీలుగులు సద్వినియం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# ఖమ్మం రూరల్ సబ్ రిజిస్టార్ ఎసిబి ట్రాప్

(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా మే 26):ఓ వ్యక్తి వద్ద నుంచి లంచం తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్న ఏసీబీ అధికారులు సబ్ రిజిస్టర్ కార్యాలయంలో కొనసాగుతున్న సోదాలు ఖమ్మం రూరల్ సబ్ రిజిస్టార్ కార్యాలయం లో డాకుమెంట్స్ రైటర్ పుచ్చాకాయల వెంకటేశ్వర రావుద్వారా గిఫ్ట్ డీడ్ రిజిస్ట్రేషన్ కు రూ 30 వేలు లంచం స్వీకరిస్తూ ఏసీబీ కి పట్టు బడ్డ సబ్ రిజిస్టార్ అరుణ..,ఏసీబీ డి ఎస్పీ వై. రమేష్ ఆధ్వర్యంలో ఏసీబీ దాడిమొత్తం రూ 50 వేలు డిమాండ్ చేసి 30 వేల రూపాయలకు అంగీకారంసిబి ట్రాప్



# బహిరంగ సభను విజయవంతం చేయండి




- టి ఏ డి యు మండల కమిటీ ఆధ్వర్యంలో వాల్ పోస్టర్ ఆవిష్కరించిన టిఎడియు మండల అధ్యక్షులు బూర రామకృష్ణ గౌడ్

నర్సంపేట మే 26 (తెలంగాణ పత్రిక) హైదరాబాద్ లో జరిగే ఆటో ఆకలి కేకలు బహిరంగ సభను విజయవంతం చెయ్యాలి అని దుగ్గొండి మండలం గిర్నీబావి సెంటర్లో టిఎడియు మండల కమిటీ ఆధ్వర్యంలో వాల్ పోస్టర్ ఆవిష్కరించిన టిఎడియు మండల అధ్యక్షులు బూర రామకృష్ణ గౌడ్ తెలంగాణ రాష్ట్రంలో 2023 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తమ మేనిఫెస్టోలో పెట్టిన హామీలను నెరవేర్చకపోగా వారు తీసుకువచ్చిన మహాలక్ష్మి పథకం మహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం వల్ల ఇప్పటికే దాదాపు 100 మంది ఆటో డ్రైవర్లు ఆత్మహత్యలు చేసుకున్నారు అవి ఆత్మహత్యలు కాదు కాంగ్రెస్ పార్టీ చేసిన హత్యలుగా భావిస్తూ అదేవిధంగా ఆటో డ్రైవర్లు ఆర్థికంగా చాలా నష్టపోయి కుటుంబ పోషణ భారమైంది కావున ఆటో డ్రైవర్ల సమస్యలను పరిష్కరించుకోవడం కోసం తెలంగాణ రాష్ట్ర ఆటో డ్రైవర్స్ యూనియన్ల నాన్ పొలిటికల్ జేఏసీ ఆధ్వర్యంలో మే 27వ తేదీన ఆటో డ్రైవర్ల ఆకలి కేకలు మహాసభ నిర్వహించడం జరుగుతున్నది కావున ప్రతి ఒక్క డ్రైవర్ తమ తమ సమస్యలను పరిష్కరించుకొని తమ కుటుంబాన్ని పోషించుకోవడం కోసం ప్రభుత్వంపై పోరాటం చేయడానికి తమ విధిగా తప్పనిసరిగా వచ్చి ఆటో డ్రైవర్ల ఆకలి కేకలు మహాసభ ను విజయవంతం చేయాలని కోరుకుంటున్నాము.ఈ కార్యక్రమములో టిఎడియు మండల కార్యదర్శి దండు రాజు, మ్యాక అనిల్,బత్తుల బాబు, సాంబరాజు, చిరంజీవి, గోవింద్ రాజు, బి కూమర్, కె రాజు, దండు అఖిల్ తదితరులు పాలుగోన్నారు.

# ప్రభుత్వ బడులు- నాణ్యమైన విద్యకు నిలయాలు

సదాశివపేట, మే 26, (తెలంగాణ పత్రిక)-ఎన్.శంకర్,మండల విద్యాధికారి,సదాశివపేట మండలం. సోమవారం రోజు సదాశివపేట మండలంలోని ఆత్మకూరు గ్రామంలో ముందస్తు ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా పాఠశాలలో నూతన విద్యార్థులనమోదు కార్యక్రమం భాగంగా అంగన్వాడీ టీచర్స్, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సభ్యుల, తల్లిదండ్రుల మరియు ఉపాధ్యాయుల సమావేశం నిర్వహించడం జరిగిందని, తరువాత గ్రామంలో వీధి,వీధి తిరిగి నూతనంగా పాఠశాలకు వచ్చే విద్యార్థులను, ప్రభుత్వ బడిలో నాణ్యమైన విద్యను అందించడం జరుగుతుందని తల్లిదండ్రులకు సూచించడం జరిగిందని,ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రామ్కోటయ్య, తాజుద్దీన్,గోపాల్, నరేందర్ రాజ్, సిఆర్పి మల్లేశం, పిటిఐ శంకర్




మరియు గ్రామస్తులు పాల్గొన్నారని మండల విద్యాధికారి ఎన్.శంకర్ తెలిపారు.

# బుద్ధ విగ్రహం తొలగింపు విషయంపై జిల్లా ఇన్చార్జి
# మంత్రి సీతక్క వెంటనే స్పందించాలి

- అక్కడి ఆర్డీవో పై చర్యలు తీసుకోవాలి,
- దళిత సంఘాల డిమాండ్‌లి
- బొరిగామ్ దళితుల నిరహార్ దీక్షకు పూర్తి మద్ధతూ...


కొమరంభీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) నిర్మల్ జిల్లా ,ముధోల్ నియోజకవర్గం లోని రాళ్ల బోరి గాం గ్రామంలో ఈ నెల 12న బుద్ధ జయంతి సందర్భంగా ఏర్పాటుచేసిన భగవాన్ గౌతమ్ బుద్ధుని విగ్రహం తొలగింపు విషంపై జిల్లా ఇన్చార్జి మంత్రి సీతక్క వెంటనే స్పందించాలని ఆసిఫాబాద్ జిల్లాకు చెందిన పలు సంఘాలు దళిత సంఘాలు డిమాండ్ చేశాయి.సోమవారం నుండి అక్కడి దళితులు చేపట్టిన రిలే నిరాహారదీక్ష సందర్భంగా వాంకిడి మండల కేంద్రంలో నీ జేత్వాన్ బుద్ధ విహార్ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. విలేకరుల సమావేశంలో సిద్దార్థ యువజన సంఘం,సమతా సైనిక్ దళ్,అంబేద్కర్ యువజన సంఘం సంఘాల నాయకులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా భారతీయ బౌద్ధ మహాసభ జిల్లా అధ్యక్షులు అశోక్ మహుల్కర్ మాట్లాడుతూ రాళ్ల బొరిగాం గ్రామంలో అల్లర్లు చేలరేగడానికి అక్కడి ఆర్డీవో కారణమని దళిత సంఘాల విచారణలో తేలిందని,దళితులపై దాడి చేస్తున్న అగ్రవర్ణాల వారికి ఆర్డీవో నచ్చ చెప్పి పరిస్థితి సద్దు మనిగే విధంగా చూడ వలసిన అక్కడి ఆర్డీవో ఆ పని చేయడంలో విఫలం అయ్యాడని, దీంతో అగ్రవర్ణాల వాళ్ళు దాడి చేశారని అన్నారు.అనంతరం పలువురు మాటలాడుతూ ఈ విషయంలో నిర్మల్ జిల్లా కలెక్టర్ సైతం స్పందించక పోవడం విచార కరమని అన్నారు. బుద్ధ విగ్రహం ఏర్పాటు చేసిన స్థలం ప్రభుత్వ భూమి ఇందులో జోక్యం



చేసుకున్న అగ్రవర్ణ స్థానికులను ఆర్డీవో ఉసిగోలిపారని వారు ఆరోపించారు.ఇప్పటికే అక్కడ ఆంజనేయ స్వామి విగ్రహం ఉండగా,ఒక్కటే విగ్రహం తొలగించడ విచారకరమని అన్నారు.ఒక మారుమూల గ్రామం లో ఇంత తతంగం జరుగుతున్న ఉన్నత స్థాయి అధికారులు,గాని ప్రభుత్వం తరపున పాలకులు కూడా స్పందించడం లేదని , ఆ గ్రామ దళితులు నిరాహారదీక్ష కు పూనుకున్నారని,ఇప్పటికైనా ప్రభుత్వం తరపున జిల్లా ఇన్చార్జి మంత్రి సీతక్క వెంటనే స్పందించాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమం లో సమతా సైనిక్ దళ్ జిల్లా ఇన్చార్జి దుర్గం సందీప్,సిద్దార్థ యువజన సంఘం అధ్యక్షులు మహేష్,భారతీయ బౌద్ధ మహాసభ జిల్లా ఉపాధ్యక్షులు వినేష్ , ఆర్గనైజర్ విజయ్,అంబేద్కర్ సంఘం నాయకులు,ఆసిఫాబాద్ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ రోషన్ ఉప్రే,నాయకులు శ్యామ్ రావు లాహూ జి దుర్గే, దుర్గం చింటూ,దుర్గం డీలాజీ,దుర్గం పోచాలూ,అన్న రావు, బలవంత్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి





- కలెక్టర్ దివాకర టి.ఎస్. అధికారులకు సూచించారు.

ఏటూరునాగారం(ములుగు) మే26 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 40 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండివచ్చినఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు, అదనపు కలెక్టర్లు సి హెచ్ మహేందర్ జి, సంపత్ రావు లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, ఫిర్యాదులను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ రోజు ప్రజావాణి కార్యక్రమంలో 40 దరఖాస్తులు రాగా అత్యధికంగా భూ సమస్యలు 13, గృహ నిర్మాణ శాఖకు 15, పెన్షన్ 02, ఉపాధి కల్పనకు 01, ఇతర శాఖలకు సంబంధించినవి 09 దరఖాస్తుల స్వీకరించగా వాటిని వెంటనే సంబంధిత అధికారులకు బదిలీ చేసి పరిష్కరించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో వివిధ జిల్లా స్థాయి అధికారులు, కలెక్టరేట్ పరిపాలన అధికారి, పర్యవేక్షకులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలకు విస్తృత ఏర్పాట్లుచేయాలి

**- జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.**



ఏటూరునాగారం(ములుగు) మే26 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్థాపర్:తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అన్ని శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., అదనపు కలెక్టర్లు సి హెచ్ మహేందర్ జి, సంపత్ రావు లతో కలసి సమీక్ష సమావేశం నిర్వహించారు.జూన్ 2న కలెక్టరేట్ ఆవరణంలో జరిగే రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుక సందర్భంగా చేపట్టాల్సిన కార్యక్రమాల గురించి ఆయా శాఖల వారీగా అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా అట్టహాసంగా వేడుకలు జరిగేలా ఆయా శాఖలు సమన్వయంతో పని చేయాలని సూచించారు. వివిధ వర్గాల వారి కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు ప్రతిబింబించేలా సమగ్ర వివరాలతో జిల్లా ప్రగతి నివేదిక రూపొందించాలని ఆదేశించారు. వేడుకల సందర్భంగా విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడకుండా చర్యలు తీసుకోవాలని ట్రాన్స్కో అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నేడు పెద్దింటి కథల కార్యశాల..



సిరిసిల్ల టౌన్ మే 26(తెలంగాణ పత్రిక)ప్రముఖ సినీ రచయిత పెద్దింటి అశోక్ కుమార్ కథల కార్యశాలను 27వ తేదీ మంగళవారం రవీంద్ర భారతి మినీ హాల్లో నిర్వహిస్తున్నారు. తెలంగాణ ప్రభుత్వం సాహిత్య అకాడమీతో కలిసి యువ కథకుల కోసం ప్రతిష్టాత్మకంగా మంగళవారం ఉదయం 10 గంటల నుండి రవీంద్ర భారతి మినీ హాల్లో ఈ కార్యశాల ను నిర్వహిస్తున్నారు. "కథలు ఎలా రాయాలి" అనే అంశంపై యువ కథకులకు కథా రచయిత పెద్దింటి అశోక్ కుమార్ శిక్షణ ఇవ్వనున్నారు. కొత్తగా రాస్తున్న యువ రచయితల కోసమే ఈ కార్యశాల అని దీన్ని దీనిని సద్వినియోగం చేసుకోవాలని సాహిత్య అకాడమీ కార్యదర్శి డాక్టర్ నామోజు బాలా చారి వెల్లడించారు . ఈ కార్యక్రమానికి ప్రతిబిషన్ ఎక్సైజ్ పర్యాటక సాంస్కృతిక పురావస్తు శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ముఖ్య అతిథిగా ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్ విశిష్ట అతిథిగా హాజరు కానున్నట్లు తెలిపారు. పెద్దింటి అశోక్ కుమార్ ఇప్పటికే యూనివర్సిటీలు డిగ్రీ కళాశాలలో అనేక కథల కార్యశాలలు నిర్వహించారు. ఆయన రచించిన కథలు, నవలలు పలు యూనివర్సిటీల సిలబస్ లలో భాగంగా ఉన్నాయి. ప్రస్తుతం సినిమాలకు కథలు, పాటలు రాస్తున్నారు.

# ప్రజావాణి దరఖాస్తులకు అధిక ప్రాధాన్యత ఇచ్చి పరిష్కరించాలి

**- జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్**



మే 26 (తెలంగాణ పత్రిక) జగిత్యాల పట్టణం ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే దరఖాస్తులకు అధిక ప్రాధాన్యత ఇచ్చి క్షేత్ర స్థాయిలో పరిశీలించి వెంటవెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులను జిల్లా కలెక్టర్ స్వయంగా స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చి వస్తారని, అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. అర్జీలను ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కాగా ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 59 పిర్యాదులు, వినతులు వచ్చాయని, వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బి ఎస్ లత, కోరుట్ల ఆర్డీఓ జివాకర్ రెడ్డి వివిధ జిల్లా అధికారులు తహసీల్దర్లు,కలెక్టరేట్ పర్యవేక్షకులు,సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# సాయిరాం, మేడా మోహన్ రావు కుటుంబాలకు మాజీ ఎంపీ నామ పరామర్శ



(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా మే 26): ఖమ్మం కార్పొరేషన్ మామిళ్లగూడెం వెంకటేశ్వరనగర్ వాస్తవ్యులు, ఓ ప్రముఖ దిన పత్రిక లో టౌన్ రిపోర్టర్ గా పని చేస్తున్న సాయిరాం సతీమణి ఆదివారం రాత్రి అనారోగ్యం కారణంగా మృతి చెందారు. ఇట్టి విషయం తెలిసిన బీఆర్ఎస్ పార్టీ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు ఒక ప్రకటనలో సంతాపం తెలిపారు. సాయి సతీమణి మృతి పట్ల విచారం వ్యక్తం చేసిన నామ వారి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అలాగే భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, చంద్రుగొండ మండలం బిఆర్ఎస్ నాయకులు మేడ మోహన్ రావు మేనల్లుడు, గుర్రంగూడెం గ్రామ పంచాయతీ వాస్తవ్యులు గోదా చక్రధర్ భార్య ఊహ మృతి చెందిన విషయం తెలిసిన నామ, మోహన్ రావు తో ఫోన్లో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకొని పరామర్శించారు. ఊహ ఆత్మకి శాంతి కలగాలని కోరుతూ ఆమె మృతి పట్ల నామ సంతాపం తెలిపారు

# పెబ్బేరులో ఇంటర్ డిస్ట్రిక్ట్ క్రికెట్ టోర్నమెంట్

**- ముఖ్య అతిథులుగా పెబ్బేరు పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు**
**- వర్షం కారణంగా మ్యాచ్ రద్దయింది.**
**- ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ఇంటర్ డిస్ట్రిక్ట్ క్రికెట్ టోర్నమెంట్ ఇంచార్జ్ జంపల్లి శంకర్**



పెబ్బేరు పట్టణం మే 26 తెలంగాణ పత్రిక: వనపర్తి జిల్లా పెబ్బేరు మున్సిపాలిటీ కేంద్రంలో ఇంటర్ డిస్ట్రిక్ట్ క్రికెట్ టోర్నమెంట్'లో వనపర్తి జిల్లా వర్సెస్ గద్వాల జిల్లా హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో టోర్నమెంట్'ను సోమవారం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అక్కి శ్రీనివాస్ గౌడ్, యుగంధర్ రెడ్డి, ఫుట్బాల్ ప్రెసిడెంట్ కృష్ణ కుమార్ రెడ్డి, అప్సర్ దుర్గాప్రసాద్ టీచర్, రణధీర్ రెడ్డి, భాను ప్రకాష్, ముఖ్య అతిథులుగా విచ్చేసి వనపర్తి, గద్వాల్ క్రికెట్ క్రీడాకారులను పరిచయం చేసుకొని, అనంతరం నాయకులు మాట్లాడుతూ క్రికెట్ అంటే క్రమశిక్షణతో పట్టుదలతో ఆడి ప్రపంచ స్థాయిలో ఆడాలని వారికి సూచించారు. అనంతరం టాస్ వేసి మ్యాచ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వనపర్తి,గద్వాల, మహబూబ్నగర్ జిల్లాల కోచ్ లు,శంకర్, శ్రీను, ముక్తార్ అలీ, క్రికెట్ క్రీడాకారులు పాల్గొన్నారు. టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న వనపర్తి జిల్లా టీమ్, బ్యాటింగ్ చేసి 103 రన్స్, 7 వికెట్లు, 34 ఓవర్స్ అయిన తర్వాత వర్షం వచ్చి మ్యాచ్ ఆగింది, మ్యాచ్ రాదు అయినా కారణంగా వనపర్తికి ఒక్క పాయింట్ గద్వాల్ ఒక్క పాయింట్ డ్రా సందర్భంగా చెరో పాయింట్ ఇవ్వడం జరిగింది అన్ని ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ఇంటర్ డిస్ట్రిక్ట్ క్రికెట్ టోర్నమెంట్ ఇంచార్జ్ జంపల్లి శంకర్ తెలిపారు.

# ప్రజావాణి దరఖాస్తులను పరిశీలించి వెంటనే పరిష్కరించాలి

**- జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్**



మహబూబాబాద్ మే 26(తెలంగాణ పత్రిక)ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా వివిధ సమస్యల పరిష్కారం నిమిత్తం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో దరఖాస్తు చేసుకున్న దరఖాస్తులను పరిశీలించి తమ పరిధిలో ఉంటే వెంటనే పరిష్కరించాలని, లేనిపక్షంలో సంబంధిత విభాగాల వారితో సమన్వయ పరుస్తూ దరఖాస్తుదారులకు దిశ నిర్దేశం చేసి పరిష్కరించాలని అధికారులకు సూచించారు.ఈ విధంగా వివిధ శాఖల కు చెందిన ( 122 ) మొత్తం దరఖాస్తులు వచ్చాయని తెలిపారు.జిల్లాలో ధాన్యం కొనుగోళ్లు రవాణా తదితర అంశాలపై ప్రత్యేక అధికారులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని, ఇందిరమ్మ ఇండ్లు, రాజీవ్ యువ వికాసం పథకాలపై సమీక్ష నిర్వహించారు.ఈ ప్రజావాణి కార్యక్రమంలో డిఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన రాజు, డిసిఓ వెంకటేశ్వర్లు, సిపిఓ సుబ్బారావు, డిఏఓ విజయనిర్మల, హార్టికల్చర్ అధికారి మరియన్న, గ్రౌండ్ వాటర్ డిడి సురేష్, డివిహెచ్ఓ డాక్టర్ కిరణ్ కుమార్, వెల్ఫేర్ అధికారిని ధనమ్మ, మత్స్య శాఖాధికారి వీరన్న, మైనార్టీ వెల్ఫేర్ అధికారి శ్రీనివాస్, డిపిఓ హరిప్రసాద్,జిల్లా అధికారులు, వివిధ మండలాల డిప్యూటీ తహసీల్దార్లు,తదితరులు పాల్గొన్నారు.

# తూప్రాన్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం



మెదక్ జిల్లా చేగుంట మండలం మే 26 (తెలంగాణ పత్రిక)ముఖ్య అతిథిగా హాజరైన లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ లయన్ పల్లెర్ల రవీందర్ గుప్త,లయన్ బుడ్డ భాగ్యరాజ్, లయన్ డాక్టర్ అప్సర్తూప్రాన్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ను సోమవారం ఉదయం సుష్మా హాస్పిటల్ డాక్టర్ ప్రదీప్ సింహ నేతృత్వంలో విజయవంతం అయ్యింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ లయన్ పల్లెర్ల రవీందర్ గుప్త కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ ఆనంద్ బాబు మాట్లాడుతూ తక్కువ ఖర్చుతో అత్యంత నిష్ణాతులైన మల్టి సూపర్ స్పెషాలిటీ వైద్యులను ఆన్ లైన్ కన్సల్ట్ చేయించి ప్రామాణికమైన వైద్యం అందించే విధంగా వైద్య సేవలు అందిస్తామన్నారు. ఈ ఉచిత వైద్య శిబిరం ద్వారా రోగులకు అన్ని పరీక్షలు ఉచితంగా నిర్వహించి మరింత మెరుగైన చికిత్స కోసం రీ ఎక్స్పర్ట్ ఆన్ లైన్ కన్సల్ట్ చేయించి సంపూర్ణ ఆరోగ్యం కోసం తమ సంస్థ సేవలు అందిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో లయన్ డాక్టర్ ప్రదీప్ సింహ, లయన్ బుడ్డ భాగ్యరాజ్, లయన్ డాక్టర్ అప్సర్ భాయ్, లయన్ డాక్టర్ జానకిరామ్ సిఆర్, తోపాటు రీ ఎక్స్పర్ట్ సూపర్ స్పెషాలిటీ ఈ-క్లినిక్స్ హైదరాబాద్ వారి సౌజన్యంతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రీ ఎక్స్పర్ట్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ వైద్యులు డాక్టర్ పవన్ కుమార్, డాక్టర్ ఆనంద్ బాబు, విశ్వశాంతిరెడ్డి, హర్ష, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు



సంగారెడ్డి మే 26 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి..... సంగారెడ్డి పట్టణంలోని బివిఎం పాఠశాలలో చదివినటువంటి 2000-2001 వ సంవత్సరమునకు పదవ తరగతి బ్యాచ్ విద్యార్థుల సమావేశం సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ 25 సంవత్సరాల తర్వాత కలుసుకోవడం చాలా గొప్ప విషయమని అన్నారు. పాఠశాలలో చదివిన పాత మధుర జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు ఇలాంటి జ్ఞాపకాలు మళ్లీ ఎప్పుడు కలుస్తామని విషయం తెలుసుకొని అందరూ ఒకరిని ఒకరి ఆపేయాతో పలకరించుకొని అలమరించుకొని అలాగే మాట్లాడుకుంటూ ఘనంగా నిర్వహించుకున్నటువంటి వేడుక పూర్వ విద్యార్థుల సమ్మేళనం. ఇలాంటి అప్పుడు పూర్వ పాఠశాల ఉపాధ్యాయులైనటువంటి పాఠశాల సిబ్బందికి శాలువాలతో సత్కరించి వారిని నమస్కారాలతో స్వాగతం పలికి పూర్వ విద్యార్థుల పూర్వ ఉపాధ్యాయుల సన్మానంతో చేయడం జరిగినది. బివిఎం పాఠశాల చాలా సంవత్సరాల నుంచి సంగారెడ్డిలో నడుస్తున్న విషయం తెలిసినదే ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మరియు స్కూల్ పూర్వ విద్యార్థులు అందరూ పాల్గొన్నారు.

# భూ నిర్వాసితులకు చెక్కులు పంపిణీ

**- ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద,**



సత్తుపల్లి, మే 26 (తెలంగాణ పత్రిక)సింగరేణి ఎన్టీఆర్ కెనాల్ లో భూములు కోల్పోయిన సత్తుపల్లి మండలం రేజర్ల, కొత్తూరు గ్రామాలకు చెందిన సుమారు 25 మంది రైతులకు 25 లక్షలు రూపాయలు విలువ గల చెక్కుల ను సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సోమవారం సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ అందజేశారు, భూములు కోల్పోయిన రైతులు ఏడు సంవత్సరాలు గా గత ప్రభుత్వం చుట్టూ, అధికారులు చుట్టూ తిరిగిన వాళ్ళ ను పట్టించుకున్న నాధుడు లేడని, కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ రైతుల కష్టాలు తెలుసుకొని పెండింగ్ లో వున్న రైతుల చెక్కులు కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారా సోమవారం కొత్తూరు, రేజర్ల రైతులకు అందజేశారు, ఈ సందర్భంగా రైతులు ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ కి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ కి ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమం లో సీనియర్ నాయకులు సుబ్బారెడ్డి భీమిశెట్టి, నరేంద్ర రెడ్డి, మోహన్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

# తెలంగాణలో త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలు..?

## జూన్ మొదటి వారంలో కీలక ప్రకటన వెలువడే అవకాశం..!?

మొదటి పేజీ తరువాయి

**తెలంగాణ పత్రిక బ్యూరో:** గ్రామ పంచాయతీలు ప్రత్యేక అధికారుల పాలనలో నడుస్తున్న విషయం మనకు తెలిసిందే పంచాయతీల పాలకవర్గాల పదవీకాలం ముగిసి దాదాపు 15 నెలలు అవుతుంది. అయితే ఇప్పటి వరకు మళ్ళీ ఎన్నికలు నిర్వహించకుండా ప్రత్యేక అధికారుల పాలనలో కొనసాగుతుంది. సర్పంచ్ పదవీకాలం ముగిసిన తర్వాత ఎన్నికలు నిర్వహించాలి అని భావించినప్పటికీ కుల గణన, ఎస్సీ వర్గీకరణ, బీసీ రిజర్వేషన్ల వంటి అంశాల నేపథ్యంలో ఎన్నికలను వాయిదా వేసిట్లు కాంగ్రెస్ ప్రచారం చేసుకుంది. అలా రోజు రోజుకు ఈ ఎన్నికలు వాయిదా పడుతున్నాయి. దీంతో ఆశావహులు సర్పంచ్ ఎన్నికల కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. అయితే పంచాయతీ ఎన్నికలను జూన్ మొదటి వారంలో ఎన్నికల నిర్వహణకు సంబంధించి ప్రకటన కూడా వెలువడే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. పంచాయతీ ఎన్నికలపై జూన్ మొదటి వారంలో ప్రకటించే అవకాశం ఉందని అధికారులు తెలుపుతున్నారు. తెలంగాణలో స్థానిక సంస్థల పాలకవర్గాల పదవీ కాలం ముగిసిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే పంచాయతీ ఎన్నికల నిర్వహణపై ఓ కీలక ప్రకటన వెలువడే అవకాశం ఉంది. జూన్ 2న తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా లోకల్ బాడీ ఎలక్షన్లపై ప్రకటన వెలువడే అవాకశం ఉందని తెలుస్తోంది. అనంతరం జూన్ మొదటి వారంలో రాష్ట్ర ఎన్నికల సంఘం నుంచి అధికారిక ప్రకటన కూడా రావొచ్చని తెలుస్తోంది.

### సొంత పార్టీ ఎమ్మెల్యేల నుంచి ఒత్తిడి..!

ఇటీవలే రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్ సృజన,ఇతర ఉన్నతాధికారులతో తాజాగా సెక్రటేరియట్‌లో సీఎం రేవంత్‌రెడ్డి సమీక్ష నిర్వహించిన సంగతి తెలిసిందే. ఈ సమీక్షలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై సమీక్ష జరిగినట్లు తెలుస్తోంది. మరోవైపు పంచాయతీ ఎన్నికల నిర్వహణపై సొంత పార్టీ ఎమ్మెల్యేల నుంచి ఒత్తిడిపెరుగుతుంది. ఎన్నికల నిర్వహణకు అంతా సిద్ధం చేసి ఉంచాలని సంబంధిత అధికారులకు సీఎం రేవంత్ రెడ్డికి సూచించినట్లు తెలుస్తోంది. ఆలస్యం అయితే మరింత నష్టం జరుగుతుందని ఎమ్మెల్యేలు సీఎం రేవంత్ రెడ్డిపై ఒత్తిడి తెస్తున్నారు. రాష్ట్రం లో కాంగ్రెస్ ప్రభుత్వం కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, సన్నబియ్యం, రాజీవ్ యువ వికాసం లాంటి పథకాలను అత్యంత ప్రతిష్టాత్మ కంగా అమలు చేస్తోంది. ఈ పథకాల వల్ల ప్రజల్లో కూడా కాంగ్రెస్ పార్టీకి మంచి మైలేజ్ వస్తోందని కాంగ్రెస్ పార్టీలోని ఎమ్మెల్యేలు భావిస్తున్నారు. ఆ మైలేజ్ సర్పంచ్ ఎన్నికల్లో కలిసి వస్తాయని భావిస్తున్నారు. ఇక ఆలస్యం అయితే మరింత ఇబ్బందులు వచ్చే అవకాశం ఉందని కూడా కొందరు ఎమ్మెల్యేలు అభిప్రాయపడుతున్నారు. మరోవైపు కేంద్రం 15వఫైనాన్స్ నిధులు విడుదల చేయకపోవడంవల్ల గ్రామాల్లో అభివృద్ధి, మౌలిక వసతుల కల్పన నిలిచిపోయింది. ఇది ఇలాగే జరిగితే రాష్ట్రంలో




అభివృద్ధి నిలిచిపోవడంతో పాటు మరింత నష్టం జరిగే అవకాశం ఉంటుందని కొందరు నేతలు అభిప్రాయపడుతున్నారు

# తమిళ, కన్నడలో అవకాశాలు...

‘బేబీ’ చిత్రం కథానాయిక వైష్ణవి చైతన్య కెరీర్‌ను మలుపుతిప్పింది. ఈ సినిమాలో ఆమె అభినయానికి మంచి ప్రశంసలు దక్కాయి. ఉత్తమ నటిగా ఫిల్మ్‌ఫేర్ అవార్డు వరించింది. ప్రస్తుతం సినిమాల ఎంపికలో సెలెక్టివ్‌గా ఉంటూ కథాబలమున్న చిత్రాలనే అంగీకరిస్తున్నది వైష్ణవి చైతన్య. ప్రస్తుతం ఈ భామ తెలుగులో సిద్ధు జొన్నలగడ్డ సరసన ‘జాక్’ చిత్రంలో నటిస్తున్నది. మరికొన్ని పెద్ద చిత్రాలు చర్చల దశలో ఉన్నాయి. తాజా సమాచారం ప్రకారం ఈ సొగసరికి తమిళం, కన్నడ ఇండస్ట్రీల నుంచి కూడా భారీ ఆఫర్లొస్తున్నట్లు తెలిసింది. అక్కడ రెండు చిత్రాలకు ఆమె సైన్ చేశారని సమాచారం. ఈ ఏడాది తెలుగుతో పాటు తమిళ, కన్నడ భాషల్లో కూడా మంచి విజయాలను సొంతం చేసుకుంటానని ధీమా వ్యక్తం చేస్తున్నది వైష్ణవి చైతన్య. సోషల్‌మీడియాలో ఎప్పుడూ యాక్టివ్‌గా ఉంటూ అభిమానులతో తన సినిమాలకు సంబంధించిన విశేషాలను పంచుకుంటుంది వైష్ణవి చైతన్య. తాజాగా ఈ భామ ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేసిన ఫొటోలు అందరి దృష్టిని ఆకర్షిస్తున్నాయి. ఈ కొత్త ఏడాది నటిగా తనను మరో మెట్టెక్కిస్తుందనే నమ్మకంతో ఉంది వైష్ణవి చైతన్య.



# ప్రోటో కాల్ వివాదం...

## క్యాంపు కార్యాలయంలో సీఎం ఫోటో పెట్టేందుకు కాంగ్రెస్ నాయకుల యత్నం..

మొదటి పేజీ తరువాయి

**రాజన్న సిరిసిల్లబ్యూరో.మే 25 (తెలంగాణ పత్రిక):** రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రం లో ఒక్కసారిగా పరిస్థితి ఉద్రిక్తంగా మారిపోయింది. బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల శాసనసభ్యులు కల్వకుంట్ల తారక రామారావు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కనీసం ప్రోటోకాల్ పాటించడం లేదని ఆరోపిస్తూ క్యాంపు క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫోటో ఏర్పాటు చేసేందుకు కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రయత్నించారు. ఈ క్రమంలో భారీగా తరలివచ్చిన బిఆర్ఎస్ శ్రేణులుకు కాంగ్రెస్ నాయకులకు మధ్య తోపులాట జరగడంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. పోలీసు లాటి చార్జితో పరిస్థితి మరింత చేయి దాటిపోయి పరిస్థితి రావడంతో పలువురిని పోలీసులు అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ ఘటన రాజకీయంగా జిల్లాలో నే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. వివరాల్లోకి వెళితే...సోమవారం రోజున ఉదయం బిఆర్ఎస్ క్యాంపు కార్యాలయంలో సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటాన్ని ఉంచకపోవడంపై ఆగ్రహం



వ్యక్తం చేస్తూ కాంగ్రెస్ నాయకులు రేవంత్ రెడ్డి చిత్రపటాన్ని క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిందుకు భారీగా బయలుదేరి వచ్చారు. ముందస్తు సమాచారంతో పోలీసులు అడ్డుకోవడం జరిగింది. విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ నాయకులు పట్టణ అధ్యక్షులు జిందం చక్రపాణితో పాటు పలువురు నాయకులు భారీగా క్యాంపు కార్యాలయానికిచేరుకోవడంతో ఇరువర్గాల మధ్య పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. పరిస్థితి పోలీసుల లాఠీచార్జికి దారి తీసింది. ఘటనలో కాంగ్రెస్, బిఆర్ఎస్ఇరు వర్గాలకు చెందిన నాయకులు గాయపడ్డారు. పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. పలురు నాయకులు పోలీసులు అదుపులోకి తీసుకొని స్టేషన్‌కు తరలించారు. ప్రోటోకాల్ వివాదం జిల్లా కేంద్రం తో పాటు రాష్ట్రవ్యాప్తంగా దుమారం రేపింది.

# ఫైబర్ అధికంగా ఉండే ఆహార పదార్థాలివే..!

ఆహారంలో తగినంత ఫైబర్ తీసుకోవడం ద్వారా జీర్ణక్రియ సాఫీగా సాగడంతో పాటు మలబద్ధకం నివారించవచ్చు. ఫైబర్ అధికంగా ఉండే ఆహారం తీసుకోవడం గుండె ఆరోగ్యానికి కూడా మేలు చేస్తుంది. ఇక ఫైబర్ పుష్కలంగా ఉండే ఆహార పదార్థాల విషయానికి వస్తే ఓట్స్‌లో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఓట్స్‌లో ఉండే ఫైబర్ కొలెస్ట్రాల్ లెవెల్స్‌ను నియంత్రించడంతో పాటు బ్లడ్ షుగర్‌ను కంట్రోల్ చేస్తుంది. ఓట్స్ తరచూ తీసుకోవడం ద్వారా హృద్రోగ ముప్పును తగ్గించవచ్చు. ఫైబర్ అధికంగా ఉండే పప్పు ధాన్యాలు క్రమం తప్పకుండా తీసుకోవాలి. పప్పు ధాన్యాలు తింటే ప్రేవుల ఆరోగ్యం మెరుగుపడుతుంది. పప్పు ధాన్యాల్లో ఉండే ఫైబర్ మలబద్ధకాన్ని నివారించి, ఆరోగ్యకర జీర్ణవ్యవస్థకు ఊతమిస్తుంది. చియా గింజల్లో కూడా ఫైబర్ అధికంగా ఉండటంతో వీటిని తీసుకోవడం ద్వారా బ్లడ్ షుగర్ లెవెల్స్ తగ్గడంతో పాటు అధిక బరువు సమస్యను అధిగమించవచ్చు. వీటిలో ఉండే ఫైబర్ షుగర్, కొలెస్ట్రాల్ రక్తంలోకి వెళ్లే ప్రక్రియ నిదానమవుతుంది.



ఇది జీవక్రియల ఆరోగ్యాన్ని మెయింటైన్ చేయడంలో కీలకంగా పనిచేస్తుంది. ఇక ఫైబర్ అధికంగా ఉండే ఆహార పదార్థాలను పరిశీలిస్తే.. ఓట్స్ పప్పు ధాన్యాలు చియా సీడ్స్ అవకాడో బెర్రీస్- బ్రకోలిజి క్వినోవా- బాదం స్వీట్ పొటాటో యాపిల్

# ఈ డ్రింక్‌తో అసిడిటీకి చెక్!



మలబద్ధకం, అసిడిటీ, మూత్రనాళ ఇబ్బందులు, ఇమ్యూనిటీ ఇబ్బందులు వంటివి సహజంగా అన్ని వయసుల వారినీ వేధిస్తుంటాయి. మలబద్ధకం దీర్ఘకాలం కొనసాగితే కడుపుబ్బరం వంటి సమస్యలు తలెత్తి రోజువారీ పనుల్లో సమస్యలు ఎదురవుతుంటాయి. అసిడిటీ తరచూ గుండెలో మంట, అజీర్తి వంటి అనారోగ్యాలకూ దారితీస్తుంది. రోగనిరోధక వ్యవస్థ బలహీనమై పలు ఇన్ఫెక్షన్లు, అస్వస్ధతల బారినపడే ముప్పు అధికమవుతుంది. ఇక మందుల వాడకం, విస్తృత చికిత్సల జోలికి వెళ్లకుండానే మన వంటింటిలో లభ్యమయ్యే పదార్థాలతో సులభంగా అసిడిటీ బారినుంచి తప్పించుకోవచ్చని న్యూట్రిషనిస్ట్ పాలక్ నగ్పాల్ చెప్పుకొచ్చారు. రోజూ క్రమం తప్పకుండా సబ్జా గింజలు కలిపిన నీటిని తీసుకుంటే మెరుగైన ఫలితాలు లభిస్తాయని ఇన్‌స్టాగ్రాం రీల్స్‌లో పాలక్ చెప్పుకొచ్చారు. బరువు తగ్గేందుకు, మలబద్ధకం, కడుపుబ్బరంసమస్యలకు చెక్‌పెడుతూఇమ్యూనిటీ పెరిగేందుకు ఇది దోహదపడుతుందని ఆమె పేర్కొన్నారు. టేబుల్ స్పూన్ సబ్జా గింజలను లీటర్ నీటిలో వేసి అందులో కొద్దిగా నిమ్మరసం,తేనె కలిపి ఆరసాన్ని రోజూ తీసుకుంటే మెరుగైన ఆరోగ్యం సొంతమవుతుందని తెలిపారు.

# సీసీఎల్ ప్రోడక్ట్స్‌కు తగ్గిన లాభాలు..

ఇన్‌స్టెంట్ కాఫీ తయారీ సంస్థ అయిన సీసీఎల్ ప్రోడక్ట్స్ గత ఆర్థిక సంవత్సరం నాలుగో త్రైమాసికానికి కన్సాలిడేటెడ్ ఖాతాల ప్రకారం రూ.730కోట్ల ఆదాయాన్ని, రూ.65.22 కోట్ల నికరలాభాన్ని ఆర్జించింది. త్రైమాసిక ఈపీఎస్ రూ.4.90గా నమోదైంది.

అంతకు ముందు ఆర్థిక సంవత్సరం ఇదేకాలంలో ఆదాయం రూ.522 కోట్లు,నికరలాభం రూ.85.29 కోట్లుగానమోదయ్యాయి. దీంతో పోలిస్తే ప్రస్తుత నాలుగో త్రైమాసికంలో ఆదాయం పెరిగినప్పటికీ నికరలాభం తగ్గడం గమనార్హం. గత ఆర్థిక సంవత్సరం (2023-24) పూర్తి కాలానికి సీసీఎల్ ప్రోడక్ట్స్ ఆదాయంరూ.2,660 కోట్లు కాగా, దీనిపై రూ.250 కోట్ల నికరలాభం, రూ.18.80ఈపీఎస్ నమోదయ్యాయి.

అంతకుముందు ఆర్థిక సంవత్సరం ఇదేకాలంలో ఆదాయం రూ.2,074 కోట్లు, నికరలాభం రూ.283 కోట్లు, ఈపీఎస్ రూ.21.35గా ఉన్నాయి. గత ఆర్థిక సంవత్సరం నాలుగో త్రైమాసికంలో, పూర్తి ఆర్థిక సంవత్సరంలో ఆదాయం పెరిగినప్పటికీ, నికరలాభం



# అవమానాలే పెట్టుబడిగా..

కలలు కనడం చాలా సులభం. వాటిని నెరవేర్చుకోవడమే కష్టం. కానీ ఎంతోమంది తమ కలలని సాకారం చేసుకుంటారు. ప్రగతిబాటలో నడుస్తారు. అలాంటి వారిలో ఒకరే కేరళకి చెందిన మహ్మద్ యాసిన్. 29 ఏళ్ల ఈ యువకుడు ఇటీవల కేరళ జ్యుడిషియల్ సర్వీస్ ఎగ్జామ్‌లో రెండో ర్యాంకు సాధించాడు. మెజిస్ట్రేట్‌గా నియమితుడయ్యారు. ఈ లక్ష్యం సాధించడం వెనుక ఆయన ఎన్నో అవరోధాలు అధిగమించారు. అవమానాలు భరించారు. అతని గురించి చెప్పుకోవాలంటే ‘విలయూర్ పేపర్ బాయ్’గా అతని జీవితం మొదలైన దగ్గర నుండి తెలుసుకోవాలి. యాసిన్ తండ్రి యాసిన్‌కి మూడేళ్లప్పుడు కుటుంబం నుండి దూరంగా వెళ్లిపోయాడు. తమ్ముడిని, తనని ఆశా వర్కర్ అయిన తల్లే పెంచి, పోషించింది. ఒంటరి తల్లి పెంపకంలో సమాజం అతన్ని చిన్నచూపు చూసింది. ఎన్నో అవమానాలు ఎదుర్కొన్నాడు. తల్లి కష్టం చూడలేని యాసిన్ కుటుంబం కోసం ఏడేళ్ల నుండే పనులకు వెళ్లేవాడు. సౌకర్యాలు పొందడం, లగ్జరీగా ఉండడం చిన్నారి యాసిన్‌కి అస్సలు తెలియదు. పేపర్ బారుగా, పాలబ్బాయిగా, నిర్మాణరంగ కూలీగా, పెయింటర్‌గా, ఫుడ్ డెలివరీ బారుగా ఏ పని ఉంటే ఆపనికి వెళ్లడం అతని దినచర్యగా ఉండేది.‘అమ్మ మమ్మల్ని చాలా కష్టాలు పడి పెంచింది. కానీ అందరూ మమ్మల్ని చులకనగా చూసేవారు. సరిగ్గా పెరగడం లేదని అవమానించేవారు. మా ప్రతి కదలికను ఎగతాళి చేసేవారు. అవమానాలే నా పెట్టుబడి. పేదరికం కారణంగా స్కూల్లో కూడా అవమానాలు ఎదుర్కొన్నాను. సరిగ్గా చదవడం లేదని చాలాసార్లు తరగతి గది నుండి బయటికి పంపేశారు. నా వ్యక్తిగత పరిస్థితులు నా చుట్టూ ఎన్నో విషమపరిస్థితులను తీసుకొచ్చాయి’ అంటారు యాసిన్. ప్రతి కూలతలనే సానుకూలతలుగా మలచుకుని యాసిన్ విద్యాభ్యాసం పూర్తిచేశారు. 2019లో ఎర్నాకులం లా కాలేజీలో డిగ్రీలో చేరారు. ఇక్కడ కూడా యాసిన్‌ని అతని పేదరికం వెంటాడింది. కాలేజీ ఫీజుల కోసం ఫుడ్ డెలివరీ బారుగా మారారు. పగలు కాలేజీకి వెళ్లడం, రాత్రుళ్లు కొచీలో డెలిరీ బారుగా విధులు నిర్వహించే వారు. మొదట్లో సాధారణ విద్యార్థి గా ఉన్న యాసిన్ నెమ్మదిగా చదువుపై దృష్టిపెట్టారు. లా మొదటి సంవత్సరం కంటే రెండో ఏడాది నుండి మెరుగైన ప్రతిభతో రాణించారు. యూనివర్శిటీ టాపర్లలో ఒకరిగా నిలిచారు. ఎల్ఎల్‌బి పూర్తిచేసిన తరువాత 2023 నుండి లాయర్‌గా అద్భుత ప్రదర్శన కనబరిచారు. ‘అవుట్ స్టాండింగ్ లాయర్’ అవార్డు అందుకునేంతగా ఆయన పనితీరు ఉండేది.



‘నా ఉన్నత చదువంతా సెకండ్ హ్యాండ్ బుక్స్‌తోనే సాగింది. ఇతరులు వాడేసిన బట్టలనే కట్టుకునేవాడిని. మసీదు వాళ్లు దానం చేసిన బియ్యం, పప్పులతోనే మా రోజు గడిచేది. ఇలాంటి పరిస్థితుల్లో నాకు సాయంగా నిలబడిన ప్రతి ఒక్కరికీ నేను రుణపడి ఉంటాను. నాసీనియర్ అడ్వకేట్ సాహుల్ హమీద్ ఇచ్చిన ప్రోత్సాహం ఎప్పటికీ మర్చిపోను. ఆయన తన ఆఫీసులో నాకుచోటిచ్చారు. ఆ వెసులుబాటు నాకుఎన్నో మెట్లు పైకి ఎదగడానికి సాయం చేసింది’ అని తన ప్రయాణంలో చేయూతనిచ్చిన ప్రతిఒక్కరినీ యాసిన్ ఈ సందర్భంగా గుర్తుచేసుకున్నారు. లాయర్‌గా ప్రాక్టీస్ మొదలుపెట్టిన రెండో ఏడాదే మెజిస్ట్రేట్‌గా నియమితులవ్వడం సాధారణ విషయం కాదు. ఎంతో కఠోరదీక్ష కావాలి. ఈ కల చాలామందికి ఉంటుంది. కానీ యాసిన్ లాంటి వారు మాత్రమే దాన్ని చేరుకుంటారు. అయితే ఈ విజయం పట్ల యాసిన్ ఏమనుకుంటున్నారో ఆయన మాటల్లోనే తెలుసుకుందాం. ‘ఇక్కడితో నా గమ్యం పూర్తవ్వలేదు. జీవితం ఎన్నో సవాళ్లని మన ముందుంచుతుంది. అయితే నేను బలంగా ఒక్కటి నమ్ముతాను. నిన్నటి కంటే ఈరోజు చాలా బాగుంటుంది’ అంటున్న యాసిన్ ‘అణగారిన వర్గాల కోసం పనిచేస్తాన’ని ప్రతిజ్ఞ చేశారు. ‘ఎన్నో సవాళ్ల మధ్య జీవించిన నేను వారి బాగు కోసం నిరంతరం కష్టపడతాను’ అంటున్నారు.

Editor, Printer,Publisher and Owned by B.VENKATESHAM, Printed at RAMANI WEB OFFSET PRINTERS, H.No. 8-82/11/1,Auto Nagar, Village: Bommakal, Mdl and District: Karimnagar - 505001, Telangana State. Published at H No.9-10/7A, Krishna Nagar, Bommakal Vill, Mdl and Dist : Karimnagar - 505001,Telangana State. Editor : B.VENKATESHAM, Cell : 8341110 143

# వివిధ కళా ప్రదర్శనలతో ఆకట్టుకుంటున్న ఉపాధ్యాయుడు









**నంగునూరు, మే 26 (తెలంగాణ పత్రిక)**"కళ" కళ కోసం కాదు... సమాజం కోసం వినియోగిస్తే మేలు జరుగుతుంది. దీన్ని బలంగా నమ్మిన ఓ ఉపాధ్యాయుడు తను నేర్చుకున్న కళలను సమాజానికి పనికి వచ్చేవిధంగా ఉపయోగిస్తున్నారు. విద్యా బోధనలో భాగంగా జరిగే సమావేశాల్లో ఈ కళలను ప్రదర్శిస్తున్నారు. సమావేశాలకు హాజరయ్యే వారికి వినోదాన్ని అందిస్తూనే వారిని ఆలోచింపజేసే విధంగా ఈ ప్రదర్శనలు ఉంటున్నాయి. సిద్ధిపేట జిల్లా నంగునూరు మండలం మగ్దుంపూర్ గ్రామానికి చెందిన బండారు ప్రసాద రెడ్డి తన స్వగ్రామంలో ఎల్ఎఫ్ఎల్ ప్రధానోపాధ్యాయునిగా పనిచేస్తూ 58 సంత్సరాల వయసులో కూడా బుర్రకథలు, ఏకపాత్రాభినయం వంటివి ప్రదర్శిస్తూ పలువురి మన్ననలు పొందుతున్నారు.

**దగ్గరి నుంచి గమనించి**

మగ్దుంపూర్ మాజీ సర్పంచి బండారు ప్రతాపరెడ్డి, సుగుణవ్వ దంపతుల పెద్ద కుమారుడైన బండారు ప్రసాద రెడ్డి తన చిన్నతనంలో గ్రామంలో వేసే నాటకాలు, చిందు భాగవతాలు, బుర్ర కథలు, ఒగ్గు కథలు, ఏకపాత్రాభినయాలు, శారద కథలు, తుపాకి రాముడు, సాధనసూరులు వంటి కళా రూపాలను ప్రత్యక్షంగా చూస్తూ, వింటూ పెరిగారు. పటేల్, పట్వారీ వ్యవస్థ రద్దు కాక ముందు తన తండ్రి గ్రామ పట్వారీగా, వారి మేన మామ శేరి పాపిరెడ్డి పోలీస్ పటేల్ గా పని చేయడం, తర్వాతి కాలంలో తండ్రి సర్పంచుగా ఉండడంతో ఈ కళా రూపాలను దగ్గరగా వీక్షించే అవకాశం దొరికింది. గ్రామంలో ఈ కళలను ప్రదర్శించే వారు ముందుగా అనుమతి కోసం వీరి ఇంటికి వచ్చి ముందుగా ప్రదర్శించేవారు. ఈ ప్రదర్శనలు తిలకించి వాటిని అనుకరించే వారు.

**పెద్ద నాన్న తర్ఫీదుతో ..**

వీరి పెద్ద నాన్న బండారు నర్సారెడ్డి ఉపాధ్యాయునిగా పని చేస్తూ గ్రామంలో ఔత్సాహికులకు నాటకాలు, బుర్రకథలు, వీధి భాగవతాలు, ఏకపాత్రాభినయం, తుపాకి రాముడు(తెలంగాణలో లత్కోర్ సాబ్, బుడ్డర్ ఖాన్, పిట్టల దొర అని ఆయా ప్రాంతాల్లో పిలుస్తారు) అనే పగటి వేషాలను నేర్పించి ప్రదర్శింపజేసే వారు. అప్పట్లో నర్సారెడ్డి చుట్టూ పక్కల గ్రామాలకు చెందిన యువకులకు వీరబ్రహ్మేంద్ర స్వామి నాటకం నేర్పించి ప్రదర్శనలు ఇప్పించారు. సుమారు పదేళ్ల పాటు వీర బ్రహ్మేంద్ర స్వామి నాటక ప్రదర్శన ఇక్కడి గ్రామాల్లో భక్తి, ఆధ్యాత్మిక భావనను పెంపొందించింది. ప్రసాద రెడ్డికి కళల పట్ల ఉన్న ఆసక్తిని గమనించిన అతని పెద్ద నాన్న నర్సారెడ్డి బుర్రకథలు, ఏకపాత్ర అభినయాలు, నాటకాల్లో నటనపైనా, తుపాకి రాముడు(పగటి వేషం) ప్రదర్శనలో మెళకువలు నేర్పాడు. ఆయన ప్రోత్సాహంతో అనేక సార్లు ప్రదర్శనలు ఇచ్చారు. తుపాకీ రాముడు ప్రదర్శనలో వెంకట్రాముడు పాత్ర బాగా పేరు తెచ్చింది. పాలెపు లచ్చాగౌడ్, కథకుడుగా ప్రసాద్ రెడ్డి, పోతిరెడ్డి రాములు వంతకులుగా బుర్రకథలు చెప్పారు. బుర్ర కథలో బాలనాగమ్మ , గీతా సారాంశము ఎందరినో అలరించింది. ఇప్పటికీ ఈ బుర్రకథలను ప్రదర్శిస్తున్నారు. శ్రీకృష్ణ రాయబారం, సత్య హరిశ్చంద్ర నాటికలు ప్రదర్శించారు. శ్రీ కృష్ణ రాయబారం నాటికలో అశ్వద్ధామ పాత్ర పోషించి మెప్పించారు. దుర్యోధనుని ఏకపాత్రాభినయం అందరిని ఆకట్టుకున్నది. తెలంగాణ ఉద్యమంలో అనేక సార్లు ఏకపాత్రాభినయం ప్రదర్శించారు. సమైక్య రాష్ట్రంలో తెలంగాణ ప్రాంతానికి జరుగుతున్న అన్యాయాలను ఏకపాత్రాభినయాలు, బుర్రకథలు, పిట్టలదొర (తుపాకి రాముడు) వంటి వాటి ద్వారా ప్రజలకు అర్థమయ్యే విధంగా ప్రదర్శించారు. ఉపాధ్యాయు శిక్షణ కార్యక్రమంలో అనేక సార్లు బుర్ర కథల, ఏకపాత్రాభినయం, తుపాకి రాముడు వంటి ప్రదర్శనలు చేసి ఉపాధ్యాయులను మన్ననలు పొందుతున్నారు. ఇప్పటికీ అవకాశం దొరికిన ప్రతి వేదిక పైనా కనీసం ఒక పది నిముషాల పాటు ఏదో ఒక కళా రూపాన్ని ప్రదర్శిస్తుండడం విశేషం. పది నిమిషాలలో ఏదో ఒక సామాజిక అంశంపై ప్రజలను చైతన్య పరిచే విధంగా ఈ కళా ప్రదర్శన నిర్వహిస్తున్నారు. తరగతి గదిలోనూ ఈ కళా రూపాలను ప్రదర్శిస్తూ ఆకట్టుకునేలా విద్యాబోధన చేస్తున్నారు.

## యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో, వినూత్న వినతి పత్రం



**హుజురాబాద్ మే 26 (తెలంగాణ పత్రిక)**స్థానిక జమ్మికుంట పట్టణంలో గల పాత అంబేద్కర్ వద్ద కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి కరీంనగర్ పార్లమెంటు సభ్యులు బండి సంజయ్ చిత్రపటానికి వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి యూత్ కాంగ్రెస్ కరీంనగర్ జిల్లా సెక్రెటరీ సజ్జు, యూత్ కాంగ్రెస్ జమ్మికుంట మండల అధ్యక్షులు బుడిగె శ్రీకాంత్ లు మాట్లాడుతూబీ జమ్మికుంట ఆదర్శ రైల్వే స్టేషన్ లో కొత్తపల్లి నుండి జమ్మికుంటకు ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణాన్ని త్వరితగతిన నిర్మాణం ప్రారంభించాలని, మరియు కరీంనగర్ నుండి తిరుపతికి వారానికి ఒకసారి నడిచే ఎక్స్ ప్రెస్ రైలును రోజు నడిపించాలని అదేవిధంగా పలు సూపర్ ఫాస్ట్ ఎక్స్ ప్రెస్ లను దక్షిణ్ అప్ అండ్ డౌన్, దానాపూర్, నవజీవన్, గ్రాండ్ ట్రంక్ లాంటి ఇతర రైళ్లను జమ్మికుంట ఆదర్శ రైల్వే స్టేషన్లో ఆపవలసిన అవసరం ఎంతగానో ఉందని తెలియజేసారు. జమ్మికుంట హుజురాబాద్ నియోజకవర్గం ప్రజల అభివృద్ధి గానీ, ఈ ప్రాంతం అభివృద్ధి గానీ ఎంపీగా గెలిచినప్పటి నుండి నేడు కేంద్ర సహాయక మంత్రిగా ఉన్నప్పటికి కూడా హుజురాబాద్ నియోజకవర్గాన్ని గాలికి వదిలేసి, బర్రెకు సున్నమేసి ఇది ఆవు అనిపించేలా ప్రజలను మోసం చేస్తూ కాలయాపన చేస్తున్న కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు ఇకనైనా హుజరాబాద్ నియోజకవర్గాన్ని పట్టించుకోని కేంద్రం నుండి రావలసిన నిధులు అన్నిటిని తీసుకొచ్చి జమ్మికుంట మరియు హుజరాబాద్ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లాలని మరియు ఇల్లంతకుంట దేవస్థానం తెలంగాణ రాష్ట్రంలోనే అపర భద్రాద్రిగా పేరుగాంచినటువంటి రెండవ దేవస్థానం కరీంనగర్ పార్లమెంట్ సభ్యునిగా గెలిచినప్పటి నుండి నేటి వరకు కూడా ఈ దేవస్థానానికి నయా పైసా కూడా తీసుకురాని నేటి కేంద్ర సహాయక మంత్రి బండి సంజయ్ రామభక్తుడిని నేనని ఎప్పుడు చూసినా రామజపం చేస్తూనే ఉంటాడే తప్ప ప్రజల అభివృద్ధి గాని ప్రాంత అభివృద్ధి గాని తనకు అవసరం లేదనట్టుగా ప్రవర్తిస్తూ ఈ నియోజకవర్గాన్ని పట్టించుకోకపోవడాన్ని నిరసిస్తూ, ఇకనైనా ఈ నియోజకవర్గ ప్రజలను ఈ ప్రాంత అభివృద్ధిని దృష్టిలో ఉంచుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి దొడ్డె సంధ్య నవీన్, హుజరాబాద్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శులు రోమాల రాజ్ కుమార్, పాతకాల రమేష్, యూత్ కాంగ్రెస్ జమ్మికుంట మండల ఉపాధ్యక్షులు రాచపల్లి సాగర్, దేవునూరి వినయ్, ఆకినపల్లి శ్యామ్, ప్రధాన కార్యదర్శి బిజిగిరి శ్రీకాంత్, యూత్ నాయకులు పతకాల ప్రవీణ్, పచ్చిమట్ల భాను, ఏరెడ్డి సతీష్, రాగల్ల శివ, బండి పవన్, సాయి తదితరులు పాల్గొన్నారు.

## సంగారెడ్డి జిల్లాకు చెందిన 15 మంది ఏ.ఎస్ఐ లకు సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ గా పదోన్నతి కల్పించిన మల్టీ జోన్

**- ఐజి, వి.సత్యనారాయణ ఐపియస్**



**సంగారెడ్డి కాంసెన్సీ తెలంగాణ పత్రిక మే 26**పదోన్నతి పొందిన ఎస్ఐ లను అభినందించిన జిల్లా ఎస్పీ శ్రీ పరితోష్ పంకజ్ ఐపియస్ 1990లో పోలీసు కానిస్టేబుల్ గా నియామకమై గడిచిన 35 సంవత్సరాలుగా ఉమ్మడి మెదక్ జిల్లా పోలీసుశాఖలో విశిష్ట సేవలందించిన, ప్రస్తుత సంగారెడ్డి జిల్లాకు చెందిన 15-మంది ఏ.ఎస్ఐ లకు ఎస్ఐ లుగా పదోన్నతి కలిస్తూ గౌరవ మల్టీ జోన్-%××% ఐజి శ్రీ వి.సత్యనారాయణ ఐపియస్ ఉత్తర్వులు వెలువరిచారని జిల్లా ఎస్పీ శ్రీ పరితోష్ పంకజ్ ఐపియస్ తెలియజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. గత 35 సంవత్సరాలకు పైగా పోలీసు శాఖలో విధులు నిర్వహించి, సుధీర్ఘ సర్వీస్ లో ఎలాంటి రిమార్క్ లేకుండా సబ్-ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ గా పదోన్నతి పొందడం జరిగిందని, పదోన్నతి పొందిన అధికారులు కే.గంగయ్య, కే.సుధాకర్, శ్రీహరి, సంజీవ రెడ్డి, షాబుర్ రహేమాన్, యం.లక్ష్మీనారాయణ, దుర్గయ్య, జి. నారాయణ, వై.మల్లేశ్వర్, జి.బిక్షపతి. లను జిల్లా ఎస్పీ అభినందించి, ఎస్ఐ ర్యాంక్ చిహ్నంను అలకరించి శుభాకాంక్షలు తెలియజేశారు. పదోన్నతి ద్వారా స్థాయితో పాటు బాధ్యత మరింత పెరుగుతుందని, పెరిగిన బాధ్యతను క్రమశిక్షణతో నిర్వర్తిస్తూ.. ప్రజలలో పోలీస్ శాఖ పట్ల ఉన్న నమ్మకాన్ని, గౌరవాన్ని మరింతగా పెంచే విధంగా కృషి చేస్తూ.., సర్వీసులో మరిన్ని ఉత్తమ సేవలను అందించి రాష్ట్ర పోలీసు శాఖకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు. ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించి, రోజు వ్యాయామం చేస్తూ.., ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని, మానసికంగా, శారీరకంగా దృఢంగా ఉన్నప్పుడే ఎలాంటి విధులనైనా సమర్దవంతంగా నిర్వహించగలమని, కుటుంబ సభ్యులతో ఆనందంగా గడపగలం అన్నారు. మానసికంగా శారీరకంగా ఒత్తిడిని దూరం చేయడానికి శారీరక శ్రమ, యోగా అవసరమని ఎస్పీ అన్నారు.

## ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా ఫిర్యాదిదారుల నుండి ఫిర్యాదులను స్వీకరించిన

**జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఐపిఎస్**



**సంగారెడ్డి జిల్లా కాంసెన్సీ తెలంగాణ పత్రిక మే 26** సోమవారం నాడు సంగారెడ్డి జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించిన జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఐపిఎస్ . ఈ సందర్భంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారుల సమస్యలను ఓపిగకగా విని, వారి ఫిర్యాదులను స్వీకరించిన, వారి సమస్యల తక్షణ పరిష్కారం కోసం సంబంధిత సంభందిత యస్.హెచ్.ఓ. లకు ఫోన్ ద్వారా మాట్లాడి సమస్య స్థితిని అడిగి తెలుసుకున్నారు. చట్టప్రకారం కేసులను పరిష్కరించాల్సిందిగా యస్.హెచ్.ఓ. లకు సూచనలు చేయడం జరిగింది. జిల్లా ప్రజలు తమ సమస్యకు పరిష్కారం దొరకని సందర్భంలో నిర్భయంగా, మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా ఎలాంటి, పైరవీలకు తావు లేకుండా స్వచ్ఛందంగా జిల్లా పోలీసు కార్యాలయ సేవలను వినియోగించుకోవాలని, సమస్యలను చట్ట ప్రకారం పరిష్కరించుకునేందుకు పోలీసులు ప్రజలకు మరింత దగ్గరయ్యేలా ప్రజావాణి కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని, జిల్లా ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలసిందిగా ఎస్పీ సూచించారు.

## నిరుపేద లబ్ధిదారులకు ఐదు లక్షల 56 వేల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ చేసిన

**- నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి**





**వెల్దుర్తి, మే 26, (తెలంగాణ పత్రిక):**మెదక్ జిల్లా వెల్దుర్తి మండల కేంద్రంలో సోమవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేశారు. వెల్దుర్తి మండలం లోని 12 మంది లబ్ధిదారులు అనారోగ్య కారణాలతో ప్రైవేట్ ఆస్పత్రిలో వైద్యం చేసుకుని సీఎం రిలీఫ్ ఫండ్ కోసం దరఖాస్తు చేసుకున్నారు. వారికి నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి సహకారంతో ఐదు లక్షల 56వేల రూపాయల నిధులు మంజూరయ్యాయి. నేడు స్థానిక ఫంక్షన్ హాల్లో మండల పార్టీ అధ్యక్షులు మహేష్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం కార్పోరేట్ వైద్యం చేసుకున్న నిరుపేదలకు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఎన్నో నిధులు మంజూరు చేసిందని తెలిపారు. నిరుపేదలకు ఉచిత వైద్యం అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మహేష్ రెడ్డి, జిల్లా నాయకుడు హనుమన్న గారి నరేందర్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ సుధాకర్ గౌడ్, రాష్ట్ర ఫిషర్మెన్ కార్యదర్శి తలారి మల్లేశం, మాజీ అధ్యక్షుడు నరసింహారెడ్డి,మాజీ మండల కిషన్ మోర్చ అధ్యక్షుడు సుదర్శన్ కుక్కునూరు గ్రామం సన్ను వెంకటరెడ్డి ,జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు ముత్తబాయ్ వెల్దుర్తి టౌన్ అధ్యక్షుడు హౌస్ల మల్లేష్, సొసైటీ డైరెక్టర్ కృష్ణ గౌడ్,సీనియర్ నాయకుడు నంబూద్రి గుప్తా, శేఖర్ గౌడ్ ,జగ శంకరయ్య ,తదితరులు పాల్గొన్నారు

## మండల వ్యాప్తంగా ముగిసిన వడ్ల కొనుగోలు కేంద్రాలు



**నార్సింగి మే 26 తెలంగాణ పత్రిక** మెదక్ జిల్లా నార్సింగి మండల కేంద్రంలో తహశీల్దార్ కార్యాలయంలో విలేకరల సమావేశం సోమవారం నిర్వహించారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ మండల వ్యాప్తంగా వడ్ల కొనుగోలు కేంద్రాలలో వడ్ల వంద శాతం పూర్తి అయిందని తెలిపారు.మండల వ్యాప్తంగా మొత్తం పదకొండు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయగా,దాదాపు వారం క్రితం పది సెంటర్లలో కొనుగోలు పూర్తి అయ్యిందని అన్నారు.పీఏసీఎస్ ఆధ్వర్యంలోని కొనుగోలు కేంద్రంలో 150 సంచులు మిగిలిపోగా ఆదివారం రాత్రి వాటినీ కూడా రైస్ మిల్లుకు తరలించామని అన్నారు.మండల వ్యాప్తంగా వరి కొనుగోలు కేంద్రాలలో మొత్తం మీద 69,497.2 క్వింటాళ్ల వరి ధాన్యం సంచుల వారీగా 1,73,743 బస్తాలు కొనుగోలు చేశామని,సేకరించిన వడ్లను రైస్ మిల్లులకు తరలించామని తెలిపారు.

## పోడు రైతుల సాగుబడిని ఫారెస్ట్ అధికారులు అడ్డుకోవడం అన్యాయం

**- సిర్పూర్ శాసనసభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు**





**కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి( తెలంగాణ పత్రిక,)** పోడు రైతులు సాగుబడిని ఫారెస్ట్ అధికారులు అడ్డుకోవడం అన్యాయమని సిర్పూర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు అన్నారు. జిల్లాలోని పెంచికల్ పేట మండలంలో మండలంలోని జైహింద్ పూర్ శివారులో సోమవారం రోజు ఫారెస్ట్ అధికారులు పోడు భూములను దున్ని చెట్లు నాటే కార్యక్రమం మొదలు పెడుతున్నారనే విషయం తెలుసుకుని సిర్పూర్ శాసనసభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు ఆ ప్రాంతాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా వారు పోడు రైతులతో మాట్లాడుతూ కొత్తగా అటవీ భూమిని ఆక్రమించవద్దని హితవు పలికారు. అలాగే పోడు రైతులను ఇబ్బంది పెట్టి వారి జీవనోపాధికి అంతరాయం కలిగించవద్దని ఫారెస్ట్ అధికారులకు సూచించారు.రెండు రోజుల క్రితం అటవీ శాఖ మంత్రి శ్రీమతి కొండా సురేఖ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ఈ సంవత్సరం ఫారెస్ట్ ల్యాండ్ రిట్రీవల్ పేరిట పోడు భూముల్లో చెట్లు నాటేది లేదని ఫారెస్ట్ అధికారులకు మంత్రి స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారని, దానికి అనుగుణంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. పోడు రైతులు ఎవరూ అధైర్య పడద్దని వారికి అండగా నిలిచి వారి సాగుబడికి సహకరిస్తామని హామీ ఇచ్చారు.

## భీరన్న పండుగకు హాజరు అయిన హుస్నాబాద్ నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు



**భీమదేవరపల్లి మండల: ప్రతినిధి: మే 26: (తెలంగాణ పత్రిక)**భీమదేవరపల్లి మండలం రంగయ్యపల్లి గ్రామంలో గొల్ల, కురుమ కులస్తుల ఆరాధ్య దైవమైన శ్రీ బీరన్న పెద్ద పండుగ అంగ రంగ వైభవంగా ప్రారంభం అయినది. ఈ పండుగకు హుస్నాబాద్ నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు అలిగిరెడ్డి ప్రవీణ్ రెడ్డి విచ్చేసి భీరన్న దేవునికి ప్రత్యేకంగా పూజలు నిర్వహించి దర్శించుకోవటం జరిగినది.

రంగయ్యపల్లి గ్రామానికి విచ్చేసిన ప్రవీణ్ రెడ్డి గారిని రంగయ్యపల్లి గొల్ల కురుమస్థులు షాలువ కప్పి స్వాగతించటం జరిగింది. అలిగిరెడ్డి ప్రవీణ్ రెడ్డి మాట్లాడుతూ భీరన్న దేవుని ఆశీషులతో రైతులు అందరూ పాడి పంటలతో, ప్రజలందరూ సుఖ శాంతులతో ఆయురారోగ్యలతో, జీవించాలని కోరుకోవటం జరిగినది.

# దళితుడి పై దాడి చేసిన ట్రైని ఎస్.ఐ పై చర్యలు తీసుకోండి

## - కరీంనగర్ సీపీ, ఎసిపి లను ఆదేశించిన రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్

దుబ్బాక ప్రతినిధి, మే26 (తెలంగాణ పత్రిక): దళితుడైన బత్తుల మహేందర్ పై దాడి చేసిన సైదాపూర్ ట్రైని ఎస్.ఐ భార్గవ్ గౌడ్ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య సోమవారం కరీంనగర్ పోలీస్ కమిషనర్ ను, హుజురాబాద్ ఏసిపిని ఆదేశించారు. బాదితుడైన బత్తుల మహేందర్, దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ అధ్వర్యంలో సోమవారం రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ కార్యాలయంలో ఛైర్మెన్ కు వినతి పత్రం సమర్పించారు.

తనను అకారణంగా ట్రైనీ ఎస్.ఐ తీవ్రంగా చిత్రహింసలకు గురి చేశాడని, ఫోన్ కింద పడేసి పగలగొట్టాడని, పోలీస్ కొట్టిన దెబ్బలకు, చెవి కర్ణబేరి కి గాయాలయ్యాయని, ఆపరేషన్ చేసుకోవాలని బాధితుడు మహేందర్ ఛైర్మన్ కు తన గోడును విన్నవించాడు. విషయంపై స్పందించిన ఛైర్మన్ వెంటనే కరీంనగర్ పోలీస్ కమిషనర్ కు ఫోన్ చేసి ఫ్రెండ్లీ పోలీస్, పేరుతో అమాయకులైన దళితుడిపై, దాడి



చెయ్యడం అన్యాయమని,దాడి చేసిన ట్రైనీ ఎస్.ఐపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పులి కల్పన,మానవ హక్కుల వేదిక రాష్ట్ర నాయకులు రోహిత్, అంబేద్కర్ సంఘం నాయకులు వినోద్, ఎంఆర్పిఎస్ హుస్నాబాద్ మండల అధ్యక్షుడు కొల్గురి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# అధికారుల నిర్లక్ష్యం వల్లే చెరువు నీళ్ళు వృధా..!

## పంట కాలం ముగిసిన నీళ్లు వృధాగా కిందికి వదులుతున్న వైనం..! పచ్చిమట్ల రవీందర్ గౌడ్ బీఎస్పీ నియోజకవర్గ ఇన్చార్జ్





హుస్నాబాద్ ప్రతినిధి, మే 26 (తెలంగాణ పత్రిక) రైతుల పంట కాలం ముగిసిన హుస్నాబాద్ ఎల్లమ్మ చెరువు నుండి నీళ్లు వృధాగా కిందికి పోతున్నాయని బిఎస్పీ నియోజకవర్గ ఇన్చార్జి పచ్చిమట్ల రవీంద్ర గౌడ్ ఆరోపించారు .గత వారం రోజుల నుండి నుండి రైతులు ఇరిగేషన్ అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన వృధాగా పోతున్న నీరును పాత తూము వద్ద ఎటువంటి చర్యలు తీసుకోలేదని. గత సంవత్సరం కూడా ఇదే తరహా చేపల కాంట్రాక్టర్ నీటిని వదిలినప్పుడు హుస్నాబాద్ పట్టణంలో అన్ని పార్టీల నాయకులు రైతులు చెరువు నీళ్లు పోకుండా ఆపడం జరిగిందని, ఇప్పుడు కొంతమంది అధికారుల చేతివాటం వల్లే పంట కాలం ముగిసిన కూడా వారం రోజుల నుండి 24 గంటలు రైతుల పొలాలు నాన్చడం జరుగుతుందని ఇది పూర్తిగా అధికారుల నిర్లక్ష్యమేనని ఆయన అన్నారు. కొందరి వరి కోతలు ఇప్పటికీ కాలేదు. పశువులకు సంబంధించి గడ్డి ఇటు వర్షాలకు తోడు తూముల నుండి వచ్చే నీరు వల్ల మొత్తం మురిగిపోయిందని. పశువులకు ఇప్పుడు పశుగ్రాసం కావాలంటే 20 వేల నుండి 50 వేల వరకు ఖర్చు అవుతుందని రైతులు వాపోతున్నారు. వెంటనే ఇరిగేషన్ అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతులు ఆకుల శ్రీనివాస్, గీకురు తిరుపతి, గీకురు రవి, వల్లపు రాములు, గుర్రం మణిదీప్ తదితరులు పాల్గొన్నారు.

# పచ్చిరొట్ట విత్తనాలు సద్వినియోగం చేసుకోవాలి - ఏఓ హరిప్రసాద్

నార్సింగి మే 26 తెలంగాణ పత్రిక: మెదక్ జిల్లా నార్సింగి మండల వ్యాప్తంగా రైతులు పచ్చిరొట్ట విత్తనాలు సద్వినియోగం చేసుకోవాలని వ్యవసాయ శాఖ అధికారి హరి ప్రసాద్ అన్నారు.సోమవారం మండల కేంద్రంలోని ఆగ్రో రైతు సేవా కేంద్రంలో వచ్చిరొట్ట విత్తనాలను రైతులకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో మండలంలో ఆగ్రో రైతు సేవా కేంద్రాల్లో రాయితీపై విత్తనాలు అందించడం జరుగుతుందన్నారు.పంట మార్పిడి లో భాగంగా పచ్చిరొట్ట ఎరువులను పెంచడం సేంద్రియ వ్యవసాయ వ్యవస్థలో ఒక ముఖ్యమైన భాగం అని నేల సారాన్ని పెంపొందించ డంలో సహాయ పడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తీర్ణ అధికారి విజృంభణ,దివ్య రైతులు పాల్గొన్నారు.



# ప్రభుత్వం ఉచిత చేప పిల్లలను పంపిణీ చేయాలి

## జూన్ జూలై మాసంలోనే చెరువులలో చేప పిల్లలను వదలాలి

## ముదిరాజ్ మహాసభ హుస్నాబాద్ మండల అధ్యక్షులు పోన్నబోయిన శ్రీనివాస్



హుస్నాబాద్ ప్రతినిధి మే 26 (తెలంగాణ పత్రిక) ప్రభుత్వం ఉచిత చేప పిల్లలపంపిణీ కార్యక్రమాన్ని వెంటనే చేపట్టాలని సకాలంలో వాటిని చెరువులలో వదులుతే మంచి లాభాలు, దిగుబడి వస్తాయని హుస్నాబాద్ ముదిరాజ్ మహాసభ మండల అధ్యక్షులు పోన్నబోయిన శ్రీనివాస్ అన్నారు సోమవారం ఆయన ఒక పత్రిక ప్రకటన విడుదల చేశారు. మత్స్యకారుల లబ్ధికోసం 2016 లో అప్పటి ప్రభుత్వం 100% శాతం సబ్సిడీతో ఉచిత చేప పిల్లల పంపిణీకి శ్రీకారం చుట్టిందని అయినా ఏనాడు కూడా సకాలంలో చెరువులలోకి చేప పిల్లలను వదిలిన దాఖలాలు లేవని, కాంట్రాక్టర్ల వైఖరి,నిధుల కొరత,అధికారుల సమన్వయలేమితో ఆ పథకమే అభాసుపాలు అవుతుందని ఆరోపించారు. గత అనుభవాలను దృష్టిలో పెట్టుకొని ఈ ఏడాది ముందస్తుగా టెండర్లు పిలవాలని మే నెల మూడో వారం వచ్చిన ఇప్పటివ రకు ఆ దిశగా అడుగు వేయనట్టుగానే కనిపిస్తుందని, ఈ ఏడాది ముందస్తు వర్షాలు కురుస్తాయని వాతావ రణ శాఖ ప్రకటించినప్పటికి మత్స్యశాఖ ఇప్పటివరకు చేపపిల్లల పంపిణీకి ఎలాంటి కసరత్తు చేయలేదని ఆయన అన్నారు.ఇప్పటికే టెండర్ల ప్రక్రియ పూర్తి చేసి ఉంటే జూన్ మొదటి వారంలో ఖరారు చేసుకుని రెండో వారంలో చేప పిల్లలను పంపిణీ చేయడానికి వీలుంటుంది జూన్ నుండి ఆగస్టు మధ్యలో చేప పిల్లలను చెరువులో వదులుతేనే ఎదుగుదల బాగా ఉంటుందని అన్నారు.

# పూరి సురేష్ శెట్టిని పరామర్శించిన చిన్నారెడ్డి



వనపర్తి జిల్లా ప్రతినిధి మే 26 తెలంగాణ పత్రిక: శ్రీ వాసవి సేవా సమితి జాతీయ అధ్యక్షుడు డాక్టర్ పూరి సురేష్ శెట్టిని స్వగృహమునకు రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ చిన్నారెడ్డి వచ్చి పరామర్శి ంచితొందరగా కోలుకోవాలని పూరి సురేష్ శెట్టి అందరివాడని పార్టీలతో సంబంధం లేకుండా అన్ని పార్టీలు పూరి సురేష్ శెట్టికి సహకారం ఉ ంటుందని కరోనా టైంలో ఆయన చేసిన సేవలు మరువలేనివి అని అలాగే హాస్పిటల్ డిశ్చార్జ్ అయినటువంటి బిల్లులు పెట్టమని సీఎం రిలీఫ్ ఫండ్ కింద రిలీజ్ చేపిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కోట్ల రవి, కొండా కిరణ్, పిఏ భాస్కర్, కాంగ్రెస్ కార్యకర్తలు, పూరికిరణ్, ఇటిక్యాల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# పట్టా భూమిపై భూకబ్జా యత్నం?

## - పత్రిక రిపోర్టర్‌పై రైతు ఫిర్యాదు..



చిగురుమామిడి,మే26, (తెలంగాణ పత్రిక): మండలంలోని సుందరగిరి గ్రామానికి చెందిన రైతు శ్రీమూర్తి రాజు తనకు చట్టబద్ధంగా సంక్రమిం చిన భూమిని కాపాడుకునేం దుకు జిల్లా ఉన్నతా ధికారులను ఆశ్రయించా రు. ఆయన ఆరోపించిన మేరకు,అదే గ్రామానికి చెందిన వార్తా పత్రికకు చెందిన రిపోర్టర్ పత్తెం



రమేష్ తన భూమిపై కబ్జా ప్రయత్నాలు చేస్తున్నారని, పలుమార్లు బెదిరింపులకు పాల్పడ్డారని తెలిపారు. భూమిని వదిలిపెట్టాలని, వినకపోతే పోలీసు,రెవెన్యూ అధికారుల సహకా రంతో నా భూమి పట్టాలను రద్దు చేయిస్తానని అతడు బెదిరి స్తున్నాడి పేర్కొన్నా రు. నన్ను,నా కుటుంబాన్ని తీవ్ర పరిణామాలకు గురి చేస్తానని చెప్పి మానసికంగా వేధిస్తు న్నాడని శ్రీమూర్తి రాజు తన ఫిర్యా దులో పేర్కొన్నారు.ఈ ఘటనపై తగినద ర్యాప్తు జరిపి,తన భద్రతను,భూ హక్కులను కాపాడాలని ఆయన సోమవారం జిల్లా కలెక్టరేట్లో జరిగే ప్రజావాణిలో కలెక్టర్ కు, జిల్లా పోలీస్ కమిషనర్‌ను కోరారు.

# ఘనంగా డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల మాతృమూర్తి నారాయణమ్మ 4 వ వర్ధంతి

## పాల్గొన్న డిసిఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల

కొత్తగూడెం ఆర్ సి మే 26 (తెలంగాణ పత్రిక) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. డీసీఎంఎస్ మాజీ చైర్మన్ రాష్ట్ర మార్క్ ఫెడ్ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావులి మాతృమూర్తి కొత్వాల నారాయణమ్మ. 4 వ వర్ధంతిని కుటుంబ సభ్యులు ఘనంగా జరుపుకున్నారు.సోమవారం పాత పాల్వం చ లోని మాజీ కౌన్సిలర్,కొత్వాల సత్యనారాయణ, గృహంలో ఏర్పాటు చేసిన సంవత్సరీకం కార్యక్రమంలో కొత్వాల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నారాయణమ్మ కుమారులు కొత్వాల సత్యనారాయణ, కొత్వాల శ్రీనివాసరావు, కొత్వాల ఉమామహేశ్వర



రావు, అల్లుళ్లు దోర్నాల పాపారావు, పరిటాల విష్ణు మూర్తి, కుమార్తెలు, కోడళ్ళు, మనుమలు, మనమరాల్లు పాల్గొన్నారు.

# ఆటో యూనియన్ నూతన అధ్యక్ష ఎన్నిక



బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, మే, 26) రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం వెంకట్రావుపల్లి గ్రామం శ్రీ రేణుక మాత ఆటో యూనియన్ కొత్త బాడీ ఎన్నుకోవడం జరిగింది వెంకట్రావు పల్లి లోజనగం లక్ష్మణ్ ప్రెసిడెంట్, బిగుల పరుశురాం వైస్ ప్రెసిడెంట్, ముత్యం రాంబాబు క్యాషియర్, సావనపెల్లి నారాయణ ప్రధాన కార్యదర్శి,ఇల్లం దుల బాలయ్య ప్రధాన సలహాదారులు, కత్తెర పాక శంకరయ్య సలహాదారుడు,

ఇల్లందుల ప్రభాకర్ కార్యదర్శి, జంగిటి బాలయ్య కోశాధికారి, వర్కోలు మల్లేశం సోషల్ మీడియా కార్య నిర్వాహకులు,మరాఠి తిరుపతి సలహాదారులు, తిమ్మడోయ్ శ్రీనివాస్ సలహాదారులు,

మరాటి రాజయ్య కార్యవర్గ సభ్యులు, కొంద శ్రీనివాస్, నల్లాల రమేష్, కార్యవర్గ సభ్యులు, తాళ్లపల్లి రాజు, కార్యవర్గ సభ్యులు, ఎగుర్ల ఎల్లయ్య, కార్యవర్గ సభ్యులు, గా ఎన్నోకోవడం జరిగింది

# కల్తీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు



దుబ్బాక ప్రతినిధి, మే26 (తెలంగాణ పత్రిక): దుబ్బాక నియోజకవర్గం తొగుట మండల కేంద్రంలో సోమవారం మండల వ్యవసాయ అధికారి మోహన్,ఎస్ఐ రవికాంతరావుతో కలిసి రెండు సీడ్ విత్తన దుకాణాలను తనిఖీ చెయ్యడం జరిగింది. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ సీడ్ షాప్‌ల,యజమానులు ప్రభుత్వ అనుమతి పొందిననాణ్యమైన, విత్తనాలు,మాత్రమే అమ్మాలని రైతులకు విధిగా బిల్లులు ఇవ్వాలని యజమానులకు సూచించారు. నాణ్యత లేని విత్తనాలు, ఎవరైనా అమ్మినచో స్థానిక పోలీస్ లకు, వ్యవసాయ అధికారులకు సమాచారం ఇవ్వాలని కోరారు. ఎవరైనా డీలంలు ప్రభుత్వ నిబంధనలు అతిక్రమించిన వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతదని హెచ్చరించారు.

# బాధిత కుటుంబాలకు హరీశ్ పరామర్శ



నంగునూరు, మే 26 (తెలంగాణ పత్రిక): సిద్దిపేట జిల్లా నంగునూరు మండలంపాలమాకుల, బద్దిపడగ గ్రామాలలో చనిపోయిన కుటుంబాలను మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు సోమవారం పరామర్శించారు. పాలమాకుల గ్రామానికి చెందిన సంపంగి రాఘవేంద్ర ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. వారి కుటుంబాన్ని పరామర్శించి, (10) పది వేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు. బద్దిపడగ గ్రామానికి చెందిన మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ వెంకటేశ్ తమ్ముడు, విఆర్ఏ భాస్కర్ ఇటీవల గుండె నొప్పితో మృతి చెందారు. దీంతో వారి ఇంటికి వెళ్ళి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అదేగ్రామానికి చెందిన బిఆర్ ఎస్ పార్టీ నాయకుడు కనకయ్య భార్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. వారి కుటుంబాన్ని పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

# బీరన్న ఉత్సవాలలో పాల్గొన్న పాడి సాయినాథ్ రెడ్డి, పాడి కార్తీక్ రెడ్డి..

## శాలువా కప్పి,ఘన స్వాగతం పలికిన గొల్ల, కురుమలు..

వీణవంక ప్రతినిధి, మే26( తెలంగాణ పత్రిక). వీణవంక మండల కేంద్రంలో మే 21 నుండి అంగరంగ వైభవంగా జరుగుతున్న బీరన్న ఉత్సవాల్లో భాగంగా సోమవారం లగ్న బోనాలు ఘనంగా జరుగగా, బీరన్న గుడి స్థల దాత, విగ్రహ దాతలైన హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి తండ్రిగారైన పాడి సాయినాథ్ రెడ్డి, సహోదరుడు పాడి కార్తీక్ రెడ్డి బీరన్న ఆలయ ప్రాంగణానికి చేరుకొని, ప్రత్యేక పూజలు జరిపారు. అనంతరం మాట్లాడుతూ.. గొల్ల, కురుమ కులస్తులకు బీరన్న ఉత్సవాల శుభాకాంక్షలు తెలియజేశారు. గొల్ల,కురుమలకు బీరన్న ఆశీస్సులు కలగాలన్నారు. వీరితోపాటు గొల్ల, కురుమ కుల బంధువులు, కుల పెద్దలు, మాజీ సర్పంచ్, బిఆర్ఎస్ నాయకులు శాలువ కప్పి ఘనంగా సన్మానించారు.

# ఎల్లమ్మ గుడి షాపింగ్ కాంప్లెక్స్ షెటర్ల కోసం దాతల విరాళం

హుస్నాబాద్ ప్రతినిధి మే 26 (తెలంగాణ పత్రిక) సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణం లోని శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయంలో సిద్దిపేట జిల్లా దాతలచే నిర్మించబడుతున్న 6 గదుల షాపింగ్ కాంప్లెక్స్ షెటర్స్ కోసం హుస్నాబాద్ పట్టణానికి చెందిన మార్గం వెంకటయ్య కనకలక్ష్మి లక్ష రూపాయల విరాళం ప్రకటించారు. ఈ సందర్భంగా ఆలయ ఈవో పి. కిషన్ రావు కమిటీ దాతలు పచ్చిమట్ల శ్రీకాంత్ గౌడ్ లకు లక్ష రూపాయల విరాళం అందజేశారు. అనంతరం ఈవో కిషన్ రావు పచ్చిమట్ల శ్రీకాంత్ గౌడ్ మాట్లాడుతూ ఆలయ అభివృద్ధి కోసం దాతలు ముందుకు వచ్చి ఆలయ అభివృద్ధికి తోడ్పాటు కావాలని కోరారు.ఈ కార్యక్రమంలో దాతల కుటుంబ సభ్యులు సింధురూష, శ్రీనివాస్



రజిని హన్సిక నుదిష్ణ, రవీందర్ నవ్య గాయత్రి, అర్చకులు పరమేశ్వర్, బత్తిని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఆశయాలను కొనసాగించడమే మహనీయులకు సరైన నివాళి

## – బండ ప్రకాశ్,శాసనమండలి వైస్ చైర్మన్




నంగునూరు, మే 26 (తెలంగాణ పత్రిక): మహనీయుల విగ్రహాలు నిరంతరం మనకు స్ఫూర్తిని ఇస్తాయని రాష్ట్ర శాసనమండలి వైస్ చైర్మన్ బండ ప్రకాశ్ అన్నారు. సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం పాలమాకర గ్రామంలో సోమవారం మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావుతో కలిసి కొరివి కృష్ణ స్వామి ముదిరాజ్, పండుగ సాయన్న ముదిరాజ్ విగ్రహాల ఆవిష్కరణలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కృష్ణ స్వామి ముదిరాజ్, పండుగ సాయన్న ముదిరాజ్ ల ఆశయాల సాధన కోసం కృషి చేయడమే వారికి మన అందించే ఘనమైన నివాళి అని పేర్కొన్నారు. వారి స్ఫూర్తిని నిరంతరం నింపేందుకు విగ్రహాలను ఏర్పాటు చేయడం అభినందనీయం అన్నారు. హైదరాబాద్ నగర తొలి మేయర్ గా కొరికి కృష్ణస్వామి ముదిరాజ్ సమాజ అభివృద్ధికి పాటు పడ్డారని తెలిపారు. పండుగ సాయన్న తన ప్రాణాలను లెక్కచేయకుండా పేదల కోసం పోరాడారని తెలిపారు. చివరికి పేదల సంక్షేమం కోసమే పండుగ సాయన్న ప్రాణాలను వదలి ఎంతో మందికి ఆదర్శ ప్రాయుడయ్యారని నివాళులర్పించారు.

**ఎవరి కడుపు నింపేందుకు అందాల పోటీలు**
**-తన్నీరు హరీశ్ రావు మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే**

ఎవరి కడుపు నింపడానికి అందాల పోటీలు నిర్వహిస్తున్నారని మాజీమంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు అన్నారు. కమీషన్లతో జేబులు నింపుకోవడానికి, ఢిల్లీకి కప్పం కట్టడానికి రాష్ట్ర ప్రభుత్వం లక్ష కోట్ల టెండర్లను పిలుస్తున్నది తప్ప ప్రజల సంక్షేమ కోసం కాదని, రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమాన్ని విస్మరించి కాంగ్రెస్ నాయకుల జేబులు నింపుకోవడానికి మాత్రమే పని చేస్తోందని తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం పాలమాకుల గ్రామంలో శాసనమండలి వైస్ చైర్మన్ బండ ప్రకాష్ ముదిరాజ్ తో కలిసి కొరవి కృష్ణ స్వామి ముదిరాజ్, పండుగ సాయన్న ముదిరాజ్ విగ్రహాల ఆవిష్కరణలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు పాల్గొన్నారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ పండుగ సాయన్న, కొరవి కృష్ణ స్వామి విగ్రహాలు పాలమాకుల గ్రామంలో ఆవిష్కరించడం సంతోషంగా ఉందన్నారు. వారి ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలి అని సూచించారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో మిషన్ కాకతీయ ద్వారా ప్రాజెక్టులను చెరువులకు అనుసంధానం చేసి, కొత్త ప్రాజెక్టులు నిర్మించి చెరువులో నీళ్లు నింపి ముదిరాజులకు ఉపాధి కల్పించామని చెప్పారు. దీనివల్ల ముదిరాజుల ఉపాధి పెరిగిందన్నారు. కాలమైనా కాకపోయినా కాళేశ్వరం ప్రాజెక్టుతో చెరువులను నింపి నిండుకుండలా చేసామని తెలిపారు. దీనివల్ల గ్రామాల్లో ముదిరాజులకు ఉపాధి దొరికిందన్నారు. సమైక్య రాష్ట్రంలో చెరువులను పట్టించుకోలేదు. ప్రాజెక్టులను పట్టించుకోలేదు. మన నీళ్లను మనకు దక్కనీయలేదు అని తెలిపారు. కృష్ణా, గోదావరి నదుల్లో తెలంగాణ నీళ్ల వాటా దక్కాలని పెండింగ్ ప్రాజెక్టులను పూర్తిచేసి కాళేశ్వరం లాంటి పెద్ద ప్రాజెక్టులను పూర్తి చేసామన్నారు. ప్రస్తుతం ఏ గ్రామంలోకి వెళ్లినా చెరువులు ఎండి చాపలు చని పోతున్నాయని వాపోయారు. తెలంగాణలో బోర్లేసి నీళ్లు నింపమని అడిగిన రోజులు కాంగ్రెస్ ప్రభుత్వంలో పునరావృతం అయ్యాయని ఆరోపించారు. కేసీఆర్ ముఖ్యమంత్రి ఉన్నప్పుడు రూ.1,000 కోట్లు ఖర్చు చేసి ముదిరాజులకు బండ్లు, ఆటోలు, పడవలు, వలల కోసం ఆర్థిక సాయం అందించారని గుర్తు చేశారు. ప్రతి సంవత్సరం రూ.120 కోట్లు ఖర్చు చేసి ఉచితంగాచేప పిల్లలు, రొయ్యలు చెరువుల్లో, ప్రాజెక్టులలో పెంచినట్లు చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి సగం జిల్లాల్లోని చెరువుల్లో కూడా ఇప్పటి వరకు చాపలు పోయలేదన్నారు. పోయిన సంవత్సరం కూడా జిల్లాలో చేప పిల్లలను ప్రభుత్వం పోయ లేదు అని తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో వానాకాలం రాకముందే టెండర్లను పిలిచి సిద్ధపడే వాళ్ళమని, జూన్ నెల వచ్చినాఇప్పటికీ ప్రభుత్వం చేప పిల్లల టెండర్లు పిలవలేదని ఆరోపించారు.

దీన్ని బట్టి ముదిరాజుల పట్ల ప్రభుత్వం ఎంత నిర్లక్ష్యంగా ఉందో అర్థం అవుతున్నదన్నారు. కనీసం ఈ సంవత్సరం అయినా బడ్జెట్ కేటాయించి అన్ని చెరువుల్లో,కుంటల్లో చేప పిల్లలు వదలాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చేప పిల్లల్నిచెరువుల్లో వదలక పోతే ప్రభుత్వాన్ని వదిలి పెట్టేది లేదన్నారు. ముదిరాజులు, మత్స్యకారుల ఉపాధి దెబ్బ తీయకూడదని కోరారు. "జీలుగ విత్తనాలు కూడా ఇవ్వడంలో ప్రభుత్వం విఫలమైంది. విత్తనాలు, చేప పిల్లలు సరఫరా చేయడంలో ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని ఆరోపించారు. ఏవర్గానికి చెందిన ప్రజల కడుపు నింపడానికి అందాల పోటీలు నిర్వహిస్తున్నారో ముఖ్య మంత్రి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. హెచ్ ఎం డబ్ల్యు ఎస్ పరిధిలో రూ.పదివేల కోట్లతో, జీహెచ్ఎంసీ రూ.7,000 కోట్లతో, హెచ్ ఎండీ ఏ లో రూ.20 వేల కోట్లతో టెండర్లు పిలిచారు. ఫ్యూచర్ సిటీలో రేవంత్ రెడ్డి భూములు కొనుక్కుని ఆరు లైన్ల రోడ్డు వేసుకోవడానికి రూ.4,000 కోట్లు ఖర్చు చేస్తున్నారని వీటన్నిటికీ డబ్బులు ఉన్నప్పుడుమత్స్యకారులు, ఇతర కులవృత్తుల వారికి ఉపాధి కల్పించడానికి మాత్రం డబ్బులు ఎందుకు ఉండడం లేదని ప్రశ్నించారు. ప్రజలు గమనిస్తున్నారని తగిన సమయంలో బుద్ధి చెబుతారని పేర్కొన్నారు. సిద్దిపేట నియోజకవర్గంలో పెద్దమ్మ గుడి, ముదిరాజ్ కమ్యూనిటీ హాల్ లేని ఊరే లేదన్నారు. సిద్దిపేటలో రూ.10 కోట్లతో ముది రాజులకు ఏసీ వేడుక మందిరం నిర్మించామన్నారు.

# సీఐటీయూతోనే ఎంఆర్ఎఫ్ కార్మికుల జీవితాల్లో మార్పు

### మరో చరిత్రాత్మక వేతన ఒప్పందం సీఐటీయూ తోనే సాధ్యం

### హక్కుల రక్షణ,ఉద్యోగ భద్రత కోసం సీఐటీయూ చుక్కగుర్తుపై ఓటెయ్యండి
### సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు చుక్క రాములు
### ఎంఆర్ఎఫ్ పరిశ్రమ ముందు సీఐటీయూ ఎన్నికల గేట్ మీటింగ్ సభ




**సంగారెడ్డి కాంసెన్సీ తెలంగాణ పత్రిక మే26:** సీఐటీయూ తోనే ఎంఆర్ఎఫ్ పరిశ్రమ కార్మికుల జీవితాల్లో మార్పు వస్తుందని,మరో చరిత్రాత్మక వేతన ఒప్పందం కూడా సీఐటీయూ సాధిస్తుందనీ సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు చుక్క రాములు అన్నారు. మే 28న ఎంఆర్ఎఫ్ పరిశ్రమలో జరగనున్న యూనియన్ గుర్తింపు ఎన్నికల సందర్భంగా ఈరోజు పరిశ్రమ వద్ద గేట్ మీటింగ్ జరిగింది. ఈ సందర్భంగా చుక్క రాములు మాట్లాడుతూ కార్మికుల హక్కుల రక్షణ, ఉద్యోగ భద్రత కోసం సీఐటీయూ చుక్కగుర్తుపై ఓటెయ్యండని పిలుపునిచ్చారు. పరిశ్రమలో ఇప్పటి వరకు వివిధ జెండాలు, అనేక రకాల వ్యక్తులు గెలిచినా కార్మికుల జీవితాలు ఇప్పటికీ ఎందుకు ఇలా ఉన్నాయో పరిశీలించుకోవాలన్నారు. మన పక్కనే ఉన్న పరిశ్రమల్లో సిఐటియుతో అనేక సౌకర్యాలు కార్మికులకు కల్పించామన్నారు. పరిశ్రమలో ఇప్పటి వరకు వివిధ జెండాలు, అనేక రకాల వ్యక్తులు గెలిచినా కార్మికుల జీవితాలు ఇప్పటికీ ఎందుకు ఇలా ఉన్నాయో పరిశీలించుకోవాలన్నారు. మన పక్కనే ఉన్న పరిశ్రమల్లో సిఐటియుతో అనేక సౌకర్యాలు కార్మికులకు కల్పించామన్నారు. ఈ ఎన్నికలు కార్మికుల జీవితాలను మార్చే ఎన్నికలని ఆలోచించి ఓటేయాలని కోరారు. కార్మికుల ఓట్లతో గెలిచిన నాయకులు కార్మికుల పక్షాన నిలబడకుండా యాజమాన్యం పక్షాన చేరి కార్మికులను మోసం చేశారని అన్నారు. సిఐటియు వస్తేనే యాజమాన్యం మెడలు వంచి కార్మికుల హక్కులు సౌకర్యాలు సాధించబడతాయని తెలిపారు. రాష్ట్రంలో ఇప్పటికే అనేక పరిశ్రమలలో కార్మికులకు మంచి వేతన ఒప్పందాలు చేసిన చరిత్ర సిఐటియు సంఘాన్ని అన్నారు. ఇతర కార్మిక సంఘాలు చెప్పే మాటలు ఎంఆర్ఎఫ్ కార్మికులు ఈసారి నమ్మే పరిస్థితి లేరు అని ఆయన అన్నారు ఈనెల 28న జరిగే ఎన్నికల్లో చుక్క గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన కార్మికులకు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో %జxుఖ% జిల్లా అధ్యక్షులు బి మల్లేశం సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వి ప్రవీణ్ కుమార్ ఎంఆర్ఎఫ్ యూనియన్ నాయకులు నర్సింలు రాజు రమేష్ రెడ్డి, కృష్ణమూర్తి శ్రీనివాస్ శివకుమార్ బాగా రెడ్డి రేవనప్ప వెంకటేశం హాజీ పరశురాం మల్లేశం సిఐటి జిల్లా నాయకులు సాయిలు యాదగిరి మాణిక్యం జయరాజ్ తదితరులు పాల్గొన్నారు

# కార్మిక నాయకులను హౌస్ అరెస్టు చేయడం అన్యాయం

## – టిబిఎన్ ఆర్ కె ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గిన్నారపు మహేందర్

ధర్మసాగర్ మే 26 (తెలంగాణ పత్రిక):
కార్మిక సస్యలపై సోమవారం 26 వ తారీఖున ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కి వినతి పత్రం ఇవ్వడానికి వెళ్తున్న తెలంగాణ భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు ధరిపెల్లి చంద్రం ను పోలీస్ లు హౌస్ హారెస్ట్ చేశారని అన్ని జిల్లాలలో కార్మిక నాయకులను హారెస్ట్ చేసి పోలీస్ స్టేషన్లో పెట్టారని కార్మిక నాయకులను హౌస్ అరెస్టు చేయడం అన్యాయం అని బి ఎన్ ఆర్ కె ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రమశక్తి అవార్డు గ్రహీత గిన్నారపు మహేందర్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి పోలీసులతో కార్మిక నాయకులను అరెస్టు చేయించినప్పటికిని సుమారు 50 మంది కార్మికులతో కలిసి సీఎం ను కలవడానికి వెళ్ళామని విషయం తెలుసుకొని పోలీస్ లు అడ్డగించారని వినతి పత్రం ఇవ్వడానికి మేము వస్తే మమ్మల్ని అడ్డుకోవడం మా రాష్ట్ర అధ్యక్షులు దరిపెల్లి చంద్రంను జిల్లాలో మా కార్మికులను హౌస్ అరెస్టు అరెస్టు చేయడం ఎక్కడి న్యాయం అని అడ్డుకున్న పోలీసులతో విన్నవించగా దీంతో పోలీస్



వారు అనుమతించి వినతి పత్రం సీఎం పీఏ కు ఇవ్వడానికి అనుమతి ఇచ్చారని మూడు రోజులలో సిఎం ని కలవడానికి సమయం ఇస్తామన్నారనీ ఆయన తెలిపారు.కార్మికులంతా ఏకమై పోరాడాలని మన యొక్క వినతి పత్రంలోని సమస్యలను ముఖ్య మంత్రి పరిష్కరించేలా పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు కార్మికులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ గ్రంథాలయం సద్వినియోగం చేసుకోవాలి

## గ్రంథాలయాల్లో విస్తృత సేవలకు కృషి ౹జిల్లా కార్యదర్శి వెంకటయ్య

వనపర్తి జిల్లా పెబ్బేరు 26మే (తెలంగాణ పత్రిక) జిల్లాలోని గ్రంథాలయాల్లో విస్తృత సేవలకు ప్రభుత్వం కృషి చేస్తుందని వనపర్తి జిల్లా గ్రంథాలయ శాఖ కార్యదర్శి వెంకటయ్య అన్నారు. సోమవారం పెబ్బేరు మండల కేంద్ర గ్రంథాలయాన్ని ఆయన సందర్శించి రికార్డులను పరిశీలించారు. ప్రధానంగా పాఠకులకు బాత్రూం సౌకర్యాన్ని ఏర్పాటు చేస్తామని అన్నారు. అదేవిధంగా ఇంటర్నెట్,

వైఫై సేవలు అందిం చడానికి ప్రభుత్వం యోచిస్తుందని అన్నారు. పాఠకులు గ్రంథాలయాన్ని సద్వినియోగం చేసుకొవాలి కోరారు. ప్రభుత్వ ఉద్యోగాల కోసం నిరుద్యోగులు గ్రంథాలయాన్ని సద్వినియోగం చేసుకోవాలని, వారికి కావాల్సిన స్టడీ మెటీరియల్ అందించడానికి అవకాశం ఉందన్నారు. జిల్లాలని అన్ని గ్రంథాలయాలను పరిశీలిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక గ్రంథాలయ నిర్వాహకులు జ్యోతి, గాంధీ తదితరులు పాల్గొన్నారు.



# దేశానికి అన్నం పెట్టే రైతులకు పూర్వ విద్యార్థులు ఘన సత్కారమ్

## ఆదర్శంగా నిలిచిన మహర్షి విద్యా మందిర్ 1998 బ్యాచ్!

తెలంగాణ పత్రిక,వేములపల్లి మే 26:
వేములపల్లి మండలం సల్కనూర్ ఎక్స్ రోడ్ వద్ద ఒక వినూత్నమైన, హృద్యమైన సంఘటనకు వేదికైంది. మహర్షి విద్యా మందిర్. 1998 టెన్త్‌బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఏకతాటిపైకి వచ్చి, తమ విద్యార్థి దశకు తిరిగిపోయారు. కానీ ఈసారి గురువులకే కాదు, దేశానికి జీవనాధారం అయిన అన్నదాతలకు కూడా గౌరవం తెలిపే విధంగా ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేశారు. ఇప్పటివరకు పూర్వ విద్యార్థుల సమ్మేళనాల్లో సాధారణంగా ఉపాధ్యాయులను లేదా ఉన్నత పదవుల్లో ఉన్న పూర్వ విద్యార్థులను సత్కరించే పరిణామం ఉండేది.

కానీ ఈ బృందం, వ్యవసాయాన్ని అభ్యాసంగా తీసుకుని, గ్రామీణ భారత నిర్మాణానికి శ్రమిస్తున్న సహ పాఠశాల మిత్రులను సత్కరించి, గ్రామ సమాజంలో స్ఫూర్తిదాయక మార్గాన్ని చూపింది. ఈ కార్యక్రమంలో రైతులుగా మారిన పూర్వ విద్యార్థులను వారి గురువులతో కలిసి ఘనంగా సన్మానించడం జరిగింది. ఇది ప్రేక్షకుల్ని గాఢంగా ప్రభావితం చేసి, విద్యార్థులు ఎలా సామాజిక బాధ్యతను తీసుకోవాలో చూపించడంతో పాటు, రైతు పట్ల సమాజం ఎలా గౌరవం చూపించాలో తెలియజేసింది. ఈ సందర్భాన్ని స్మరించుకుంటూ, పూర్వ విద్యార్థులు తమ బాల్య స్మృతులను పంచుకున్నారు.



కార్యక్రమంలో పేరెల్లి నాగేష్, అనంతుల దిలీప్, గాజుల నాగరాజు, గుత్తా చరణ్ రెడ్డి, మద్దిరాల మహేశ్వర్ రెడ్డి, పేరెల్లి వినయ్, ముకిరాల శ్రీను,నర్సింగ్ సైదులు,గాజుల విజయ్, నిరంజన్ రెడ్డి, ముదిరెడ్డి రాము, చాడ నాగలక్ష్మి,రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, ధనలక్ష్మి, అనంతుల రజిత, తుపాకుల పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు. ఈ సమావేశం కేవలం పూర్వ విద్యార్థుల కలయిక మాత్రమే కాదు ౹ అది ఒక మార్గదర్శక సంఘటనగా నిలిచింది. రైతును గౌరవించాలనే సందేశాన్ని సమాజానికి పంపిన ఈ 1998 బ్యాచ్ పూర్వ విద్యార్థులపై అభినంద నలు తెలియజేస్తూ ప్రజలు ప్రశంసలు వెలువత్తారు.

# రైతులకు సరిపడా విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉంచాలి

### నకిలీ విత్తనాలు అమ్మే దుకాణాలపై చర్యలు తీసుకోవాలి.
### అయిలేని మల్లికార్జున్ రెడ్డి, బిఆర్ఎస్ నియోజకవర్గ అధికార ప్రతినిధి.
### బిఅర్ఎస్ ఆధ్వర్యంలో హుస్నాబాద్ వ్యవసాయ కార్యాలయంలో వినతిపత్రం అందవేత



హుస్నాబాద్ ప్రతినిధి మే 26 (తెలంగాణ పత్రిక) వ్యవసాయ అధికారులు రైతులకు ఎరువులు విత్తనాలు సరిపడే విధంగాఅందుబాటులో ఉంచాలని రైతులకు ఎరువులు విత్తనాల కొరత లేకుండా చూడాలని అదేవిధంగా నకిలీ విత్తనాలు అమ్మే వారి పై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ సోమవారం హుస్నాబాద్ వ్యవసాయ డివిజనల్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ టి రాజు కు బిఆర్ యస్ పార్టీ ఆధ్వర్యంలో వినతిపత్రం ఇవ్వడం జరిగిందని బిఆర్ఎస్ నియోజకవర్గ అధికార ప్రతినిధి ఐలేని మల్లికార్జున్ రెడ్డి పేర్కొన్నారు. వర్షాకాలం సీజన్ ప్రారంభం కానున్న దశలో రైతులకు సరిపడే ఎరువులు మరియు విత్తనాలు అందుబాటులో ఉంచాలని ప్రభుత్వాన్ని కోరుతున్నామని, ఇప్పటికే హుస్నాబాద్ ప్రాంతం లో అక్కడ అక్కడ ఈ మధ్య కురిసిన వర్షాలకు దుక్కులు దున్నకుని భూమినీ సాగు చేస్తున్నారని జూన్ మాసంలో ఎక్కువ వ్యవసాయ పనులు ప్రారంభం అయ్యే అవకాశాలు ఉన్నాయని వీటిని దృష్టిలో ఉంచుకొని వ్యవసాయ శాఖ అధికారులు సాగు పంట నివేదికలు తయారుచేసి హుస్నాబాద్ ప్రాంత రైతులకు ఎరువు, విత్తనాలు కొడత లేకుండా చూడాలని అదేవిధంగా హుస్నాబాద్ ప్రాంతం ఎటు చుసిన నాలుగు జిల్లాల సరి హద్దుల్లో ఉందని కాబట్టి నకిలీ విత్తనాల పై నిఘా పెంచి నకిలీ విత్తనాలు అమ్మే వారిపై చర్యలు తీసుకొని రైతు లు మోసపోకుండా చూడాలని కోరారు. అదేవిధంగా ఫర్టిలైజర్ షాప్‌ల దుకాణలలో ఎరువు, విత్తనాలు బ్లాక్ చేయకుండా స్టాక్‌ల పై ఇప్పటి కి అప్పుడు తనిఖీ చేయాలని, కోరారు. ఈ కార్యక్రమం లో బి ఆర్ యస్ పార్టీ అధికార ప్రతినిధి సుద్దల చంద్రయ్య, హుస్నాబాద్ పట్టణం బి ఆర్ యస్ యూత్ అధ్యక్షులు మేకల వికాస్ యాదవ్, మండల సీనియర్ నాయకులు పాకాల శ్యామ్ సుందర్ గౌడ్ పాల్గొన్నారు.

# వెరికోస్ వెయిన్స్ ఉచిత వైద్య శిబిరం



తెలంగాణ పత్రిక ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ /వైరా మే 26 వైరాలోని తల్లాడ రోడ్ లో ఉన్న సాకేత్ కృష్ణ హాస్పిటల్‌లో జూన్ 1న వెరికోస్ వెయిన్స్ ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఉబ్బిన నరాలతో బాధపడుతున్న వారు ఈ ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని సాకేత్ కృష్ణ హాస్పిటల్ డాక్టర్ సతీష్ కుమార్ తెలిపారు. జూన్ 1 ఆదివారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు ఈ ఉచిత వైద్య శిబిరం జరుగుతుందని ఆయన అన్నారు. ప్రజలు ఈ యొక్క ఉచిత వైద్య శిబిరా న్ని సద్దినం చేసుకోవాలి సూచించారు



# గ్రామస్తులు నాకు న్యాయం చేయండి
# తండ్రి ఫోటోతో నిరసన



పరకాల నియోజకవర్గం మే 26 (తెలంగాణపత్రిక) వరంగల్ జిల్లా గీసుకొండ మండలం ఎల్కుర్తి గ్రామం మిట్టపల్లి రాజేశ్వరి కి ముగ్గురు కుమారులు పెద్ద కుమారుడు కర్ణాకర్ రెండో కుమారుడు శ్రీనివాస్ మూడో కుమారుడు రాజు జన్మించారు . 17 సంవత్సరాల క్రితం మా నాన్న మిట్టపల్లి శ్రీనివాస్ అనారోగ్యంతో చనిపోవడం జరిగినది. మా నాన్న చనిపోయినందున తన కుమారుడైన మిట్టపల్లి అరవింద్ మా తల్లి స్వరూప మా నాన్న వాటకు రావాల్సిన ఆస్తి కోసం పెద్దమనుషుల సమక్షంలో మాట్లాడడం జరిగినది. అయినప్పటికీ మా పెద్దనాన్న మిట్టపల్లి కరుణాకర్ బాబాయ్ మిట్టపల్లి రాజు వీరు ఇద్దరు పెద్దమనుషుల తీర్మానాన్ని ధిక్కరించడం జరిగినది. పోలీస్ స్టేషన్ కూడా వెళ్లడం జరిగినది. అయినప్పటికీ అంగీకరించడం లేదు. నాకు వచ్చే వాట మా నానమ్మ పేరుపై ఉన్నది మా నానమ్మ రాజేశ్వరి మరణించినది. అమే పేరు మీద ఉన్న వాటను అడిగినందుకు నీకు వాట లేదని నన్ను మా అమ్మను దుర్భాషలాడుతూ కొట్టడం జరిగినది. కావున నాయందు దయ తలచి గ్రామస్తులు నాకు న్యాయం చేయాలని గ్రామపంచాయతీ ఆఫీస్ ముందు నిరసనకు దిగారు.

# ఓల్డ్ బోయినపల్లి 119 డివిజన్ సమస్యలపై జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్, డిప్యూటీ కమిషనర్ గంగాధర్ ప్రజావాణిలో ఫిర్యాదు

## బిజెపి నాయకుడు ఏనుగుల తిరుపతి



సికింద్రాబాద్/కంటోన్మెంట్ మే26 తెలంగాణ పత్రిక: కూకట్ పల్లి నియోజకవర్గం ఓల్డ్ బోయిన్ పల్లి 119 డివిజన్ లోని సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సోమవారం నాడు డివిజన్ బిజెపి సీనియర్ నాయకులు,కంటెస్టెడ్ కార్పొరేటర్ ఏనుగుల తిరుపతి ప్రజావాణి కార్యక్రమంలో కూకట్‌పల్లి జిహెచ్ఎంసి జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్,డిప్యూటీ కమిషనర్ గంగాధర్ కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఏనుగుల తిరుపతి మాట్లాడుతూ ఓల్డ్ బోయిన్ పల్లి 119 డివిజన్ లో టాక్స్ కలెక్టర్ సుదర్శన్ స్థానికులను ఇంటి పన్నుమదింపు ఇస్తామని ప్రజలను బలవంతం చేస్తున్నారు.అసలు పన్నుకు తక్కువ విలువను వసూలు చేసినందుకు రూ. 20వేల నుంచి 50 వేలు వరకు ప్రజల నుండి డబ్బు డిమాండ్ చేస్తూ వేధిస్తున్నాడు అని ఫిర్యాదు %శ్రీశీ% పేర్కొన్నట్టు తెలియజేశారు..అలాగే బోర్‌వెల్ నీళ్లలో డ్రైనేజీ లైను కలుస్తున్నాయని, తీసివేసిన చెత్తను వారాల తరబడి రోడ్లపైనే వదిలేయడం ప్రజల ఆరోగ్యానికి హాని కలిగిస్తోంది.వీధి దీపాలు సరిగా మరమ్మతులు పనిచేయడం లేదు,మ్యాన్ హెూల్స్ దయనీయ స్థితిలో ఉన్నాయన్నారు.ముఖ్యంగా సర్వే నెంబరు ఒకటి చిత్రిరిగడ్డ లోని పురావస్తు శాఖ భూముల్లో ఇప్పటికీ అనధికార నిర్మాణాలు యథేచ్ఛగా కొనసాగుతున్నాయని,అక్రమంగా ఉన్న నిషేధిత భూములకు అసెస్ మెంట్ నంబర్లను జిహెచ్ఎంసి అధికారులు కేటాయిస్తున్నారు అన్ని పేర్కొన్నారు.ఇంకా డివిజన్‌లోని ఓల్డ్ బోయిన్ పల్లిలోని హైటెన్షన్ రోడ్డు వద్ద చాలా పాత వాటర్ ట్యాంక్‌ను కూల్చివేయడం తోపాటు భూమిని ఆక్రమించిన భూకబ్జాదారులు,ఆ భూమిని అమ్మేందుకు ప్రయత్నిస్తున్నారు అన్ని ప్రజావాణిలో అధికారులకు బిజెపి నేత ఏనుగుల తిరుపతి ఫిర్యాదు చేసినట్లు తెలియజేశారు. ఓల్డ్ బోయిన్ పల్లి బస్టాప్ డంపింగ్ యార్డ్‌గా మారింది అన్ని అన్నారు.ఖాళీ స్థలంలో ప్రైవేట్ వాహనాలు పార్క్ చేస్తున్నారు. గత కొన్ని దశాబ్దాలుగా శిథిలావస్థలో ఉన్న బస్టాప్‌ను పునరుద్ధరించాలని, వెంటనే సమస్యను పరిష్కరించాలని బిజెపి నేత ఏనుగుల తిరుపతి అధికారులను కోరారు..

# రఘునాథపురం పి.ఎస్. బడిబాట కార్యక్రమం కరపత్ర ఆవిష్కరణ





యాదాద్రి భువనగిరి జిల్లాప్రతినిధి మే 26(తెలంగాణ పత్రిక) రాజాపేట మండలం రఘునాథపురం ప్రాథమిక పాఠశాలలో మండల విద్యాధికారి చందా రమేష్,పాఠశాల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు కే.మనోజ్ కుమార్,ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు సోమ సత్తిరెడ్డి,అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ కలకుంట్ల కవితలు సమక్షంలో బడిబాట కరపత్రాన్ని ఆవిష్కరించారు.అనంతరం బడిబాట కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి తిరిగి ప్రచారం చేస్తూ విద్యార్థుల నమోదు కోసం పర్యటిస్తున్న సమయంలో గ్రామస్తుల నుంచి విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి విశేషమైన స్పందన లభించింది.
ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులకు వారి పిల్లల బంగారు భవిష్యత్తుకు బాటలు వేసే విధంగా నాణ్యమైన విద్యను మన ప్రభుత్వ పాఠశాలలోనే అందించడానికి కృషి చేస్తామని విద్యార్థుల తల్లిదండ్రుల కు హామీ ఇచ్చారు.తల్లిదండ్రులు ప్రైవేట్ పాఠశాలల మోజులో పడి కష్టాన్ని, డబ్బును వృధా చేసుకోవద్దని వివరించారు.ఈ కార్యక్రమంలో రాజపేట ఎంఈఓచందా రమేష్, స్థానిక ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మనోజ్ కుమార్,ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సోమ సత్తిరెడ్డి, ఏఎపీసి చైర్పర్సన్ కలకుంట్ల కవిత ,ఉపాధ్యాయులు ఎలగందుల వెంకటేష్,జూకంటి కరుణాకర్,చిక్క ఉదయ్ కుమార్, చింతకింది శ్రీనివాస్,ఇండ్ల రామచందర్,అంగన్వాడి టీచర్లు రజిత, సుజాత ,మహాలక్ష్మి, జీవనజ్యోతి పాల్గొన్నారు.

# జిల్లాలో డ్రగ్స్... అంతం చెయ్యాలి..!

## అధికారులను ఆదేశించిన జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్



సిద్దిపేట జిల్లా ప్రతినిధి, మే 26 (తెలంగాణ పత్రిక): జిల్లాలో డ్రగ్స్ సరఫరా, వినియోగాన్ని అంతం చెయ్యాలని జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్ అధికారులను ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో రోడ్డు భద్రత కమిటీ, మత్తు పదార్థాల వినియోగ నివారణకు సంబంధించి అన్ని శాఖల అధికారుల తో సోమవారం సమీక్షా సమావేశం జిల్లా అదనపు కలెక్టర్(రెవెన్యూ) అబ్దుల్ హమీద్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో డ్రగ్స్ సరఫరా, వినియోగాన్ని అంతం చేయడానికి ఏక్కడి నుండి రవాణా అవుతుందో నిఘా పెట్టాలన్నారు. సోషల్ మీడియాలో డ్రగ్స్ పై అవగాహన కల్పించేందుకు వీడియోలు, పోటోలలతో ప్రచారం చెయ్యాలన్నారు. విద్యాసంస్థలలో డ్రగ్స్ వంటి మత్తుపదార్థాల వినియోగంపై అవగాహన, డ్రాపౌట్ విద్యార్థులు మరియు ఇతరులు కాని డ్రగ్స్ విక్రయిస్తున్నట్లు తెలిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులకు తెలిపారు. డ్రగ్స్ బారిన పడిన, పిల్లల ప్రవర్తనలో వ్యత్యాసం వచ్చిన వారిని జిల్లా అసుపత్రిలో డి-అడిక్షన్ సెంటర్ కి పంపించాలని సూచించారు.
రాజీవ్ రహదారుల వెంబడి అనధికారిక డివైడర్ కటింగ్స్ లను ముసి వెయ్యాలని అలాగే ఇతర గ్రామాల నుండి రహదారి కలిసే ప్రాంతంలో స్పీడ్ బ్రేకర్లు వెయ్యాలని, రోడ్ల పైన వరి ధాన్యం ఆరాపొయ్యడం వలన ప్రమాదాలు జరుగుతున్నాయని... సంబంధిత అధికారులు, పోలీస్ సిబ్బంది చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమం లో కలెక్టరేట్ ఏవో అబ్దుల్ రెహమాన్, జీజీహెచ్ సూపరిండెంట్ శాంతి, అర్ అండ్ బి డిఈ వెంకటేష్, నేషనల్ హైవే, ట్రాఫిక్, పోలీస్, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎరువుల దుకాణాలు తనిఖీ...



గుండాల, తెలంగాణ పత్రిక: రైతులకు నాణ్యత కలిగిన విత్తనాలను విక్రయించాలని ఆలేరు ఏడిఏ డి పద్మావతి అన్నారు. గుండాల మండల కేంద్రంలోని గ్రోమోర్, ఎరువులు విత్తనాల దుకాణాలను మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస్ తో కలిసి ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు నకిలీ విత్తనాలు కొనుగోలు చేసి మోసపోవద్దనిగుర్తింపు పొందిన దుకాణాల్లోనే విత్తనాలను కొనుగోలు చేసి పంట చివరి వరకుసంబంధిత రషీదును భద్రపరచుకోవాలని రైతులకు సూచించారు. అనంతరం స్టాక్‌రిజిస్టర్ లను పరిశీలించి యాజమానులకు పలు సలహాలు సూచనలు చేశారు.

# కరెంటు మంచినీటి సౌకర్యం కోసం సిపిఎం ధర్నా

## సిపియం జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్



కామారెడ్డి ,మే 26 ,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) కామారెడ్డి జిల్లాలోని బిక్నూరు మండలం జంగంపల్లి గ్రామంలో 2008లో గత కాంగ్రెస్ హాయంలో ఇచ్చిన ఇండ్ల స్థలాల్లో మూడు సంవత్సరాలుగా నివాసముంటున్న పేద ప్రజలకు కరెంటు మంచినీటి సౌకర్యం కల్పించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొత్త నరసింహులు ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా అనంతరం కలెక్టర్ గారికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది ఈ ధర్నాకు ముఖ్యఅతిథిగా హాజరైనటువంటి సిపిఎం జిల్లా కార్యదర్శి కే చంద్రశేఖర్ మాట్లాడుతూ కాంగ్రెస్ సహాయమును మహమ్మద్ షబ్బీర్ అలీ గారు మినిస్టర్ ఉన్నపుడు ఇచ్చినటువంటి ఇండ్ల పట్టాలు ఇళ్ల స్థలాలను అదే ప్రస్తుతం ప్రభుత్వ సలహాదారులు ఉన్నటువంటి మహమ్మద్ షబ్బీర్ అలీ గారి శిష్యులు కాంగ్రెస్ పార్టీ నాయకులు అధికారులతో పాటు పేద ప్రజలను అదిరింపులకు బెదిరింపులకు పాల్పడుతూ మంచినీళ్ల కరెంటు సౌకర్యాలు రాకుంటా అడ్డుకుంటున్నారని విమర్శించారు గ్రామంలో కొందరుపేద ప్రజలకు స్థలాలు దక్కకుండాఅడ్డుకుంటున్నారని ఇది మానుకోవాలని ఆయన హెచ్చరించారు ఈ రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానం అయినటువంటి హైకోర్టు ఉత్తర్వులను కూడా ఖాతరు చేయకుండా కిందిస్థాయి అధికారులను కాంగ్రెస్ పార్టీ నాయకులే చెప్పింది చేయాలని అదిరింపులకు బెదిరింపులకు పాల్పడుతున్నారని ఇప్పటికే కాంగ్రెస్ ఇచ్చినఆర్ గ్యారంటీలు అమలు కాకుండా కాంగ్రెస్ పార్టీ ప్రజల్లో పూర్తివ్యతిరేకతను పెంచుకుందని తమతీరును మార్చుకోకపోతే జంగం పల్లి భూపోరాట సభ్యులకు మద్దతుగా కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా జిల్లావ్యాప్తంగా ఉద్యమాలు నిర్మిస్తామని ఆయన హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొత్త నరసింహులు నాయకులు పేరం నర్సవ్వ లు పాల్గొన్నారు

# స్థానిక సంస్థల అదనపు కలెక్టర్‌గా నారాయణ అమిత్ బాధ్యతలు స్వీకరణ



తెలంగాణ పత్రిక,మిర్యాలగూడ మే 26: మిర్యాలగూడ సబ్ కలెక్టర్, ఐఏఎస్అధికారి నారాయణ అమిత్‌కు స్థానిక సంస్థల ఇన్చార్జ్ అదనపు కలెక్టర్‌గా బాధ్యతలను అప్పగిస్తూ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఉత్తర్వులు జారీ చేశారు. జిల్లా కలెక్టర్ ఉత్తర్వుల మేరకు సోమవారం అయన జిల్లా కలెక్టర్ కార్యాలయంలో స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ గా బాధ్యతలను స్వీకరించారు.
కాగా సెలవు నుండి తిరిగి వచ్చిన రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ సోమవారం రెవిన్యూ అదనపు కలెక్టర్ గా విధులలో చేరారు. ఇప్పటివరకు రెవెన్యూ అదనపు కలెక్టర్‌గా ఇన్చార్జిబాధ్యతలు నిర్వహిస్తున్న మిర్యాలగూడ సబ్ కలెక్టర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గా ఇన్చార్జి బాధ్యతలు నిర్వహిస్తున్న గృహ నిర్మాణ శాఖ పిడిరాజ్ కుమార్ లు ఇంచార్జి బాధ్యతల నుండి వైదొలగారు.స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన మిర్యాలగూ డ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ కు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి పుష్ప గుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

# లోకల్ బాడీ ఎలక్షన్ లో గెలుపే లక్ష్యంగా పని చేయాలి.

## బిఆర్ ఎస్ జిల్లా అధ్యక్షులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు



మల్లాపూర్ మే 26 2025 (తెలంగాణ పత్రిక) మల్లాపూర్ మండల కేంద్రంలోని కేఎంఆర్ గార్డెన్స్ లో ఏర్పాటు చేసిన మల్లాపూర్ మండల బీఆర్ఎస్ నాయకుల సమావేశంలో పాల్గొన్న జగిత్యాల జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షులు విద్యాసాగర్ రావు మాట్లాడుతూ రానున్న రోజుల్లో బీఆర్ఎస్ పార్టీ అద్భుతమైన విజయాన్ని సాధిస్తుందని ఈ నేపథ్యంలో అందరూ కలిసికట్టుగా పనిచేయాలని.. లోకల్ బాడీ ఎలక్షన్ లో గెలుపే లక్ష్యంగా పని చేయాలని..18నెలల కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకత ప్రజల లోఉందని.. కాంగ్రెస్ ఇచ్చిన హామీలలో ఏ ఒక్కటి కూడా సరిగ్గా నెరవేర్చలేకపోయారని అబద్ధపు ప్రచారాలు చెప్పి గద్దెనిక్కారని విమర్శించారు.. ఈ కార్యక్రమంలో మల్లాపూర్ మండల బీఆర్ఎస్ అధ్యక్షులుతోట శ్రీనివాస్,మాజీ జెడ్పిటిసి సంధిరెడ్డి శ్రీనివాస్,మాజీ ఎంపీపీ కాటిపల్లి సరోజన ఆదిరెడ్డి,మాజీ వైస్ ఎంపీపీ గౌరు నాగేష్,దేవ మల్లయ్య మల్లాపూర్‌మండల మాజీ సర్పంచులు, ఉప సర్పంచులు, మాజీ ఎంపీటీసీ లు, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు..

# వెంకటాద్రి చెరువు పునర్నిర్మాణం కోసం
# కలెక్టర్‌కు వినతి పత్రం అందజేత

## గ్రామ పురోహితులు రాచర్ల పార్థసారథి శర్మ ( రాజు పంతులు )



గంభీరావుపేట తెలంగాణ పత్రిక మే 25 రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోని వెంకటాద్రి చెరువు సంబంధించిన, విషయంపై గ్రామ పురోహితులు రాచర్ల పార్థసారథి శర్మ సోమవారం రోజున ప్రజావాణిలో కలెక్టర్ కు వినతి పత్రం అందించారు అనంతరం రాజు పంతులు మాట్లాడుతూ వెంకటాద్రి చెరువు పూర్వ వైభవం కోసం ఎన్నో సంవత్సరాలుగా గ్రామ ప్రజలు కోరుకుంటున్నారని అందుకు కలెక్టర్ ప్రత్యేక చరవతీసుకురావాల్సిందిగా కోరారు,మండలంలోని అతి పురాతనమైన700సంవత్సరాలుగా ఉన్నటువంటి శ్రీ సీతారాముల స్వామి దేవస్థానం అభిషేకం కొరకు వెంకటాద్రి చెరువు భక్తులు నిర్మించుకున్నారు, కానీ ఇప్పుడు దానికి సంబంధించిన మురికి కాలువ చెరువులోకి ప్రవేశిస్తుందని, దాన్ని దృష్టిలో పెట్టుకొని మురికి నీటిని రాకుండా చూడాలని ఉద్దేశంతోనే ప్రజావాణిలో ఫిర్యాదు చేయడం జరిగిందని తెలిపారు

# సమీకృత మార్కెట్‌ను ఉపయోగంలో తీసుకోవాలి

## వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

వనపర్తి జిల్లా ప్రతినిధి మే 26 తెలంగాణ పత్రిక: వనపర్తి పట్టణంలో ఆదునాతన పద్ధతిలో నూతనంగా నిర్మించిన సమీకృత మార్కెట్ ను ఉపయోగంలో తీసుకోవచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. సాయంత్రం కలెక్టర్ తన ఛాంబర్లు వనపర్తి జిల్లా మార్కెటింగ్ అధికారి స్వరణ్ సింగ్ మున్సిపల్ కమిషనర్లతో బేటి అయ్యారు. వనపర్తి పట్టణంలో అన్ని సదుపాయాలతో ఆధునతనంగా సమీకృత మార్కెట్ నిర్మించడం జరుగుతుంది ఇందులో గ్రౌండ్ ఫ్లోర్ లో 32 కమర్షియల్ షాపులు. ఒక బ్యాంక్ ఒక సూపర్ మార్కెట్ పెట్టుకోవడానికి అవకాశం కలదు మొదటి అంతస్తులో 49 కమర్షియల్ షాపులు ఒక బ్యాంకెట్ హాల్ పెట్టుకోవడానికి నిర్మాణం జరిగింది వీటి తో పాటు విద్యుత్. తాగునీరు. మరుగుదొడ్లు.ఒంటి అన్ని సదుపాయాలతో దాదాపు 80మంది కూరగాయల వ్యాపారులు అమ్ముకోవడానికి6 ప్లాట్ ఫారం లు ఏర్పాటు చేయడం జరిగింది.చికెన్. మటన్ అమ్ముకునే వారి షాపులు 13షాపులు ఏర్పాటు చేయడం జరిగింది. కూరగాయల అమ్ముకునే వ్యాపారస్తులకు ప్లాట్ ఫారంలు ఉచితంగా ఇవ్వడంతో పాటు విద్యుత్ సౌకర్యం తాగునీరు కల్పించడం జరుగుతుంది చిత్రంలో వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి. వనపర్తి జిల్లా మార్కెటింగ్ అధికారిస్వరణ్ సింగ్.వనపర్తి మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు. మీడియా పౌరా సమాచార అధికారి సీతారాం నాయక్.వనపర్తి జిల్లా కలెక్టర్ సీసీ కిరణ్ కుమార్ రెడ్డి.లీడ్ బ్యాంక్ మేనేజర్ శివ కుమార్, డిప్యూటీ ఎల్ డి.ఎం.సాయి.తదితరులు పాల్గొన్నారు.



# ప్రజావాణికి 69 దరఖాస్తులు

## ప్రజావాణిలో స్వీకరించిన దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు సంగారెడ్డి కాంసెన్సీ, తెలంగాణ పత్రిక మే 26: ప్రజా సమస్యలకు సంబంధించిన దరఖాస్తులను సత్వరమే పరిశీలించి పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయం సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్లు , చంద్రశేఖర్, మధురి లతో కలిసి జిల్లా కలెక్టర్ దరఖాస్తులను స్వీకరించారు. అర్జీదారుల దరఖాస్తుల లోపేర్కొన్న సమస్యల పై క్షుణ్ణంగా పరిశీలించి, వెంటనే పరిష్కరించుటకు తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు.



## తల్లాడలో ప్రజావాణి

తల్లాడ, (తెలంగాణ పత్రిక )మే26 తల్లాడ ఎం.ఆర్.ఓ ఆఫీస్లో ప్రజావాణి కార్యక్రమం జరిగింది ఇందులో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. ఇరిగేషన్ మరియు రెవెన్యూ ,మిషన్ భగీరథ ,విద్యుత్,అగ్రికల్చర్, పోలీస్ మరియు తదితర శాఖ అధికారులు పాల్గొన్నారు ఇందులో భాగంగా ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తులను సంబంధిత సిబ్బంది తీసుకోవడం జరిగింది. ప్రజల నుంచి వచ్చిన సమస్యలను తక్షణమే పరిష్కరించాలని మండల రెవెన్యూ ఆఫీసర్ సంబంధిత అధికారులతో మాట్లాడడం జరిగింది

## టాటా ఏసీ ఢీకొని మహిళ మృతి



తెలంగాణ పత్రిక: ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్/ వైరా మే 26 వైరా మున్సిపాలిటీ పరిధిలోని ద్వారకా నగర్ కి చెందిన పదిమల లక్ష్మి( 54) అనే మహిళ కూరగాయలు తీసుకొని తిరిగి ఇంటికి వెళుతుండగా. ఖమ్మం నుంచి తల్లాడ వైపు వస్తున్న టాటా ఎసి ప్రభుత్వ పాఠశాల సమీపంలో ఢీకొనడంతో నాగమణి అక్కడికక్కడే మృతి చెందింది. పదిమాల లక్ష్మి కుమారుడు. నాగర్జున ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టం కితరలించారు

# రావిచెట్టుఅశ్వద్ధవృక్ష మహిమ -కవి ఉమాశేషారావు

కామారెడ్డి, మే 26,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) దేవతా వృక్షాల్లో రావి అశ్వ త్థంఒకటి.ఆశ్వత్థం సాక్షాత్తు విష్ణుమూర్తి స్వరూపం. అందు వల్లనే 'అశ్వత్థ నారాయణు డు' అనే పేరు కూడా ఆయన కు ఉంది. సింధులోయ నాగరి కతకు చెందిన ప్రజలు అశ్వత్థ వృక్షాన్ని పూజిస్తున్న దృశ్యం బయటపడింది. దేవదానవ యుద్ధంలో దేవతలు ఓడిపో యిన ఒక సందర్భంలో విష్ణు వు అశ్వత్థ వృక్షంగా మారా డనిపురాణాలుచెబుతున్నాయి.ఆయన ఆ చెట్టు రూపం దాల్చినందున దానికి పవిత్రత వచ్చిందని చెబుతారు. కృష్ణ నిర్యాణం కూడా ఈ చెట్టు కిం దే జరిగిందని కొందరు చెబు తారు.స్త్రీలు సంతానం కోసం ఈ చెట్టు మొదలుకు గాని దా ని కొమ్మలకు గాని ఎర్రవస్త్రం గాని, ఎర్ర దారం గాని కట్టే ఆచారం ఉంది.ఏ చెట్టును నరకడమైనా పాపమే కాగా అశ్వత్థ వృక్షాన్ని నరకడం మహాపాపమని ఒక పురాణ వచనం. బుద్ధునికి ఈ చెట్టు కిందే జ్ఞానోదయం అయిందని చెబుతారు. అందువల్ల వారు దానిని బోధి వృక్షమని, జ్ఞాన వృక్షమని వ్యవహరిస్తారు. రావి సమిధలతో హెూమంచేస్తే సంతాన దోషాలు తొలగిపోతా యి. రావి చెక్కకాషాయాన్ని తేనెలో కలిపి తీసుకుంటే వాత రక్తదోషాలుతగ్గు తాయి. నోటిపూత పోవును. రావి చెక్కకషా యాన్నిరోజు తీసుకుంటే ఆహా రం త్వరగా జీర్ణం అవుతుంది.

కాలేయ సమస్యలు ఉండవు. వివిధ కఫ దోషాలనురూపుమా పును.అశ్వత్థ వృక్షంలో సర్వదే వతలూ ఉంటారు. దాని మహా త్మ్యంగురించిబ్రహ్మాండపురాణము లో నారదుడు వివరిం చెను. అశ్వత్థమే నారాయణ స్వరూపము.ఆ వృక్షం యొక్క మూలము బ్రహ్మ, దాని మధ్య భాగమే విష్ణువు, దాని చివ రి భాగము శివుడు. కనుక దానిని పూజిస్తే త్రిమూర్తులను పూజించి నట్లే.ఈ త్రిమూర్తులు దక్షిణ, పశ్చిమ, ఉత్తర దిక్కు లలోని కొమ్మలలో ఉంటారు. తూర్పు దిక్కునగల కొమ్మలలో ఇంద్రాదిదేవతలు, సప్తసము ద్రాలు, అన్ని పుణ్యనదులు ఉంటాయి. దాని వేర్లలో మహ ర్షులు, గోబ్రాహ్మలు, నాలుగు వేదాలు ఉంటాయి. అశ్వత్థ వృక్షాన్ని ఆశ్రయించి అష్టవసు వులు, ఏకాదశ రుద్రులు, ద్వాదశాధిపతులు, దిక్పాల కులుఎల్లప్పుడుఉంటారు.అశ్వత్థ వృక్షం మూలములో 'అ' కారము, మానులో 'ఉ ' కార ము, అది ఇచ్చే పళ్ళలో 'మ' కరము, వెరసి ఆ వృక్షమంతా ప్రణవస్వరూపమే. అశ్వత్థ వృక్షంసాక్షాత్తుకల్పవృక్షము.

ప్రదక్షణ మరియు పూజించు విధానము.ముందుగా అశ్వ త్థ వృక్షాన్ని దర్శించి దానిని చేతితోతాకి ఈ క్రింది అశ్వ త్థ వృక్ష స్తోత్రమును పఠిం చాలి.అశ్వత్థవృక్షస్తోత్రం.మూ లతో బ్రహ్మరూపాయమధ్య తో విష్ణురూపిణే అగ్రత శ్శివ రూపాయవృక్షరాజయతే నమఃఅశ్వత్థ వృక్ష ప్రదక్షిణ చైత్ర, ఆషాడ, పుష్య మాసా లలో చేయరాదు. గురు, శు క్రమౌఢ్యాలలో చేయరాదు. కృష్ణపక్షం లో అశ్వత్థ వృక్ష ప్రదక్షిణ ప్రారంభించరాదు. ఆది,సోమ,శుక్రవారాలలో, గ్రహణ మరియు సంక్రమణ సమయాల్లో, నిషిద్ధసమయా ల్లో, రాత్రి భోజనముచేసి యీా వృక్షాన్ని సేవించరాదు. మౌనంగా లేదా గురునా మములేదావిష్ణుసహస్రనామమును చదువుతూ నెమ్మ దిగా ప్రదక్షణలు చేయాలి. ప్రతి ప్రదక్షణానికి ముందు అలాగే చివర అశ్వత్థ వృక్షానికినమస్కరించాలి.అశ్వత్థ వృక్ష పూజా ఫలము అశ్వత్థ వృక్షానికి రెండు లక్షల ప్రదక్ష ణాలు చేస్తే సర్వపాపాలూ నశించి నాలుగుపురుషార్థాలు సిద్ధిస్తాయి. బిడ్డలు కలగాలన్న సంకల్పముతో



ప్రదక్షణలు చేస్తే తప్పకకలుగుతారు.శనివారంనాడు అశ్వత్థ వృక్షాన్ని చేతి తోతాకి మహామృత్యుంజయ మంత్రమును జపిస్తే మృత్యు భయం పోతుంది. అలాగే శనివారంనాడు అశ్వత్థ వృక్షాన్ని చేతితోతాకి ఈ క్రింది శనైశ్చర స్తోత్రమును పఠించిన శనిదోషంతొలగిపోతుంది.అశ్వత్థ వృక్షం క్రింద చెప్పవలసిన శనైశ్చర స్తోత్రం: కోణస్థః పిం గళోబభ్రుఃకృష్ణోరౌద్రాంతకోయమఃశౌరీ శ్శనైశ్చరో మందః పిప్పిల దేవ సంస్తుతఃగురు వారం, అమావాస్య కలసి వచ్చిన రోజున అశ్వత్థ వృక్షం క్రింద వేదవిప్రునికి భోజనము పెడితే కోటిమంది బ్రాహ్మణు లకు సమారాధన చేసిన ఫలితముంటుంది.గురువారం, అమావాస్య కలసి వచ్చిన రోజున అశ్వత్థ వృక్షనీడలో స్నాన మాచరించిన మహాపా పములు తొలగును.అశ్వత్థ వృక్షం క్రింద చదివిన గాయత్రి మంత్రజపం నాలుగువేదాలు చదివిన ఫలితాన్ని ఇస్తుంది. అశ్వత్థ వృక్షాన్ని స్థాపిస్తే నలభై రెండు తరాలు వారికి స్వర్గం లభిస్తుంది.

# ప్రజావాణి అర్జీలు పెండింగ్లో పెట్టవద్దు:: కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

### మొత్తం 182 దరఖాస్తుల రాక
### - పోత్గల్ వాసి
### వైద్యానికి రూ. రెండు లక్షల
### సీఎంఆర్ఎఫ్ సాయం అందించిన కలెక్టర్

సిరిసిల్ల, మే26(తెలంగాణ పత్రిక) ప్రజావాణిలో వచ్చే అర్జీలు పెండింగ్లో పెట్టవద్దని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో ప్రజల నుంచి కలెక్టర్ దరఖాస్తులు స్వీకరించి, వాటి పరిష్కారానికి ఆదేశాలు జారీ చేశారు.మొత్తం 182 దరఖాస్తులు వచ్చాయి.రెవెన్యూ శాఖకు 75, హౌసింగ్ శాఖకు 36, ఎస్డీసీకి 12, డీఆర్డీఓ, సిరిసిల్ల మున్సిపల్ కమిషనర్కు తొమ్మిది చొప్పున, ఎస్పీ కార్యాలయానికి 6, జిల్లా ఉపాధి కల్పన అధికారి, నీటి పారుదల శాఖ కు 5 చొప్పున, జిల్లా సంక్షేమ అధికారికి 4, వ్యవసాయ శాఖ, జిల్లా విద్యాశాఖ అధికారి, ఏడీ టెక్స్టైల్స్, సబ్ రిజిస్టర్, ఏడీ ఎస్ఎల్ఏ కు రెండు



చొప్పున తదితర శాఖలకు దరఖాస్తులు వచ్చాయి.

వైద్యానికి రూ. రెండు లక్షల ఆర్థిక సహాయం అందించిన కలెక్టర్ ముస్తాబాద్ మండలం పోత్గల్ గ్రామానికి చెందిన బొల్లె శ్రీనివాస్ పక్షవాతంతో ఇబ్బంది పడుతున్నాడు. సాయం అందించాలని శ్రీనివాస్ భార్య శంకరవ్వ కలెక్టర్ కు విన్నవించారు. దీంతో కలెక్టర్ సందీప్ కుమార్ ఝా స్పందించి, శ్రీనివాస్ వైద్యానికి రూ. రెండు లక్షల చెక్కును అందజేశారు. వైద్యానికి సహాయం అందించిన కలెక్టర్ కు బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రజాస్వామ్యంలో ఇది దారుణం

**ఇది కాంగ్రెస్ ప్రభుత్వం దౌర్జన్యానికి నిదర్శనం.**
**తగిన మూల్యం .కాంగ్రెస్ పార్టీ తప్పకుండా చెల్లించాలి,,**
**ఈ కుట్ర రాజకీయాలకు రాజ్యాంగం తాళాలు వేసేది కాదు.**
**మాజీ మంత్రి. వనమా వెంకటేశ్వరరావు ఫైర్**

కొత్తగూడెం ఆర్ సి మే 26 (తెలంగాణ పత్రిక) కొత్తగూడెం:- సిరిసిల్లలో బీఆర్ఎస్ పార్టీకి చెందిన ఎమ్మెల్యే కేటీఆర్ క్యాంప్ కార్యాలయంలో, కాంగ్రెస్ నాయకులు రేవంత్ రెడ్డి ఫోటో పెట్టాలంటూ వచ్చి దాడికి తెగబడ్డ ఘటనను తీవ్రంగా ఖండిస్తున్నాం.

ఈ దుశ్చర్యను అడ్డుకునేందుకు వెళ్లిన బీఆర్ఎస్ నాయకులపై పోలీసుల లాఠీ ఛార్జ్ దారుణమైన చర్య. ఇది పోలీసులు నియంత్రణ కోల్పోయిన సంకేతం మాత్రమే కాదు... ప్రజాస్వామ్య పరిరక్షణకు



ముప్పు తెస్తోంది. పోలీసు అన్నలారా..మీరు తెలంగాణ మట్టిలో పుట్టినవారు. మీ కుటుంబాల కష్టాలు, బాధలు మీరు మరిచి పోవద్దు. అధికారుల ఆదేశాల పేరిట సత్యం పక్కకు నెట్టి, అన్యాయానికి బానిసలవుతున్నదే బాధాకరం. కేటీఆర్ క్యాంప్ కార్యాలయంలో ఎవరి ఫోటో పెడతామన్నది వ్యక్తిగత, రాజకీయ నిర్ణయం. ప్రజాస్వామ్యంలో ఇది హక్కు. దానిపై అడ్డంగా దాడులు చేయడం, పోలీసులే తిట్లు మాట్లాడడం, నాయకులను బూతులు తిట్టిస్తూ చితకబాదడం ా సభ్యసమాజం తలదించుకునే పని.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించిన డిప్యూటీ తహాశీల్దార్ రాజేశ్వరి



వెల్దుర్తి, మే 26, (తెలంగాణ పత్రిక): రైతులు పండించిన ధాన్యం ప్రభుత్వం పూర్తిగా కొనుగోలు చేస్తుందని, రైతులు ఆందోళన చెందవద్దని వెల్దుర్తి డిప్యూటీ తహశీల్దార్ రాజేశ్వరి సూచించారు. మండల పరిధిలోని పలు గ్రామాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను సోమవారం సందర్శించారు. ఇప్పటివరకు 10 ధాన్యం కొనుగోలు కేంద్రాలు మూసివేసామని, మరో 12 ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో దాన్యం కొనుగోలు చేస్తున్నామన్నారు. రైతులు పండించిన ధాన్యం పూర్తిగా కొనుగోలు చేస్తామని వర్షాలకు తడిసిపోకుండా రైతులు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ నర్సింగ్ యాదవ్ మరియు రైతులు పాల్గొన్నారు

# తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ

### భద్రాద్రి జోన్ లోని వరంగల్ హనుమకొండ మహబూబాబాద్ జిల్లాలలోని సాంఘిక సంక్షేమ గురుకులాల్లో తాత్కాలిక అద్యాపకుల ఉపాధ్యాయుల భర్తీకి ప్రకటన:

ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో మే 26 (తెలంగాణపత్రిక) భద్రాద్రి జోన్ లో గల వరంగల్ హనుమకొండ మహబూబాబాద్ జిల్లాలలోని 19 తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలు జూనియర్ కళాశాలలలో (బాలురు బాలికలు) ఆంగ్ల మాధ్యమంలో బోధన చేయడం కొరకు తాత్కాలిక పద్ధతిన బోధన సిబ్బంది, లైబ్రేరియన్లు, ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్లు హెల్త్ సూపర్వైజర్లు ఎంపిక కొరకై అర్హత కలిగిన అభ్యర్థుల నుండి దరఖాస్తులు కోరబడుతున్నవి. ఈ నెల 29 లోపు దరఖాస్తులను సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల / కళాశాల గర్ల్స్ ధర్మసాగర్, హంటర్ రోడ్డు హనుమకొండ జిల్లా లో, సమర్పించగలరని భద్రాద్రి జోన్, జోనల్ అధికారి కె. స్వరూపరాణి ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్హతలు జూనియర్ లెక్చరర్ పిజిటి పోస్టులకు యుజిసి గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం నుండి కనీసం 50% మార్కులతో సంబంధిత సబ్జెక్టులో పి.జి. డిగ్రీ తో పాటు బి.ఇడి అర్హత టిజిటి పోస్టుకు యు జి సి గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం నుండి డిగ్రీ కనీసం 50% మార్కులతో పాటు, బి.ఇడి అర్హత కలిగి ఉండాలి. రెసిడెన్షియల్ విద్యా బోధన పట్ల అవగాహన మరియు ఆసక్తి గల అభ్యర్థులు ఈ నెల 29 లోపు దరఖాస్తులను సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల / కళాశాల గర్ల్స్ ధర్మసాగర్, హంటర్ రోడ్డు,హనుమకొండ జిల్లా లో,తమ తమ పూర్తి బయోడేటా తో పాటు, ధృవ పత్రాల జిరాక్స్ కాపీల సెట్టును జత పరచి దరఖాస్తులను సమర్పించగలరు. పాఠ్యాంశ బోధన డెమోలు 31-5-2025 న సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల / కళాశాల బాయ్స్ వర్ధన్నపేట మడికొండ, హనుమకొండ జిల్లా నందు నిర్వహించబడతాయి. డెమో కొరకు అటెండ్ అయ్యే అభ్యర్థులు.. తమ విద్యార్హతలను తెలిపే ఒరిజినల్ సర్టిఫికెట్లు ఒక సెట్ జిరాక్స్ కాపీలను తీసుకొని సకాలంలో ఉదయం 9 గంటలకల్లా హాజరు కావలసి ఉంటుంది.ముఖ్య గమనిక బాలికల విద్యాలయాలలో పనిచేయడానికి స్త్రీ అభ్యర్థులు మాత్రమే అర్హులు.జోనల్ అధికారి,

# ఏడుగురు పేకాట రాయుళ్ల అరెస్ట్

### రూ 28,140/- నగదు, ఐదు మొబైల్ ఫోన్స్ స్వాధీనం
### ఆదిలాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు. రూరల్ సీఐ కె ఫణిదర్

తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ-మే 26: ఆదిలాబాద్ జిల్లాలో ఆసాంఘిక కార్యకలాపాలను పూర్తిగా రూపుమాపలనే జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ ఆదేశాల వరకు సోమవారం రోజు రూరల్ సీఐ, సిసిఎస్ బృందం కలిసి ఆదిలాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో బెల్లూరి గ్రామం శివారులో పేకాట ఆడుతున్నారనే విశ్వసనీయ సమాచారం మేరకు దాడి చేయడం. సంఘటన స్థలంలో ఏడుగురు పట్టబడ్డారని వారి వద్ద నుండి ఐదు మొబైల్ ఫోన్స్ రూ 28,140/- నగదును స్వాధీనం చేసుకుని ఆదిలాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు చేయడం జరిగింది రూరల్ సీఐ కే ఫణిధర్ తెలియజేశారు. పట్టబడ్డ నిందితుల పేర్లు 1. ఉ. నాగేశ్ 2. జె. శ్రీను 3. ఎన్. రాకేష్ 4. జె. రవితేజ 5. ఎస్.కే. రిజ్వాన్ 6. ఎస్. ప్రసాంత్ 7.టి. రవీందర్



ఈ ఆపరేషన్ నందు రూరల్ పోలీస్ సిబ్బంది మరియు సిసిఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

# పాత కక్షలతో తల్లి కొడుకులపై కర్రలతో దాడి



వెల్దుర్తి, మే 26, (తెలంగాణ పత్రిక): పాత కక్షలు నేపథ్యంలో తల్లి కొడుకు పై కర్రలతో దాడి చేయగా ఇద్దరికీ తీవ్ర గాయాలైన ఘటన వెల్దుర్తి మండలంలో చోటుచేసుకుంది. పోలీసుల వివరాలు.. ఆరెగూడెం గ్రామం చెందిన హనుమాద్రి నరేష్ గౌడ్, వాళ్ల తల్లి లక్ష్మిలను మేడికొండ సాయిలు, బీరయ్య తో పాటు పలువురు పాత కక్షలు మనసులో పెట్టుకొని కర్రలతో దాడి చేసినట్టు బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు వెల్దుర్తి ఎస్సై రాజు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

### క్రికెట్ పోటీలను ప్రారంభించిన సిని నిర్మాత గద్ద కుమారస్వామి

# గెలిస్తే గర్వం...ఓడితే నిరాశ చెందొద్దు

భీమదేవరపల్లి మండల ప్రతినిధి మే 26:(తెలంగాణ పత్రిక) క్రికెట్ పోటీలను ప్రారంభించిన సినీ నిర్మాత గద్ద కుమారస్వామి భీమదేవరపల్లి మండలం కొప్పూర్ హనుమాన్ ఆలయం దగ్గర యువకులు నిర్వహించిన సినీ నిర్మాత గద్ద కుమారస్వామి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన క్రికెట్ టోర్నమెంట్ ను సోమవారం ప్రారంభించారు. క్రీడాకారులకు టీషర్టు పంపించేశారు.ఈ సందర్భంగా క్రీడాకారులను పరిచయం చేసుకొని టాస్ వేసి క్రీడాకారులతో కలిసి బ్యాట్ బాల్ చేతపట్టి తన క్రీడా స్ఫూర్తిని చాటారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతఆయ గెలుపోటములను పక్కనపెట్టి యువకులు క్రీడల్లో రాణించాలని గెలిస్తే గర్వం,ఓడితే నిరాశ పడకూడదు అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు కొత్తకొండ నాగరాజు, టి ఎమ్మార్పీఎస్ హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షులు అంబాల చక్రపాణి,బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు రచ్చ సంపత్,కొమ్ముల రవీందర్,మండ కిరణ్ రాజు, తదితరులు పాల్గొన్నారు.




# మౌలిక వసతులతో పక్కా ఇళ్ల స్థలాలను అందజేయాలి

## - ఆర్డిఓ ఎమ్మార్వో లకు వినతి పత్రం అందజేత



కోదాడ : మే 26 ( తెలంగాణ పత్రిక ) కోదాడ మండలం కాపుగల్లు గ్రామంలో పేద ప్రజలకు పక్కా ఇళ్ల స్థలాలను అందజేయాలని వెలది పద్మావతి, బోస్ లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ సోమవారం కోదాడ పట్టణంలోనిఆర్డీఓ, ఎమ్మార్వో కార్యాలయాల వద్ద ఆర్డిఓ సూర్యనారాయణ, తహసిల్దార్ వాజిద్ అలీ అధికారులకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. గత ప్రభుత్వం హయాంలో కాపుగల్లు గ్రామస్తులకి ఇళ్ల పట్టాలు ఇవ్వడం జరిగిందని ఆ స్థలములోనే చాలామంది గుడిసెలు వేసుకొని నివసిస్తున్నారు. వారికి మౌలిక వసతులు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారంటూ వారికి సదుపాయాలు అందించేలా చూడాలని అధికారులను కోరారు. గుడిసె వాసుల కోసం అనేక పోరాటాలు చేశామన్నారు. తమపై పెట్టిన కేసులకు హైకోర్టులో కూడా గెలిచామన్నారు. అధికారులు ప్రభుత్వం స్పందించి పేద ప్రజలకు పక్కా ఇళ్ల స్థలాలు కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇండ్ల లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.

# స్టేషన్ కు వచ్చిన ఫిర్యాదులపై క్షుణ్ణంగా పరిశీలించి బాధితులకు నమ్మకం కలిగేలా విధులు నిర్వహించాలి

## - గ్రీవెన్స్ డే లో ఫిర్యాదులను పరిశీలించిన జిల్లా ఎస్పీశరత్ చంద్ర పవార్



తెలంగాణ పత్రిక,నల్లగొండ మే 26: ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డేలో బాగంగా జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన దాదాపు 45 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి తమ సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి పూర్తి వివరాలు సమర్పించాలని ఆదేశించారు.. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు.బాధితుల సమస్యలు తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకొవాలని,పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి చట్ట పరంగా బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని, ఫిర్యాదుదారునికి భరోసా,నమ్మకం కలిగించాలని అన్నారు. ఎవరైనా చట్టవ్యతిరకమైన చర్యలు చేస్తూ శాంతి భద్రతలకు భంగం కలిగించే వారి పట్ల కటినంగా వ్యవహరించాలని అన్నారు.

# అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొని కారు బోల్తా



తెలంగాణ పత్రిక: ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్/ వైరా మే 26: డివందర్ ఢీకొని పల్టి పల్టీ కొట్టిన కారు ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న ఇద్దరు వ్యక్తులకు గాయాలయ్యాయి ఏపీలోని కాకినాడ జిల్లా పెద్దాపురం మండలం ఆర్బి కొత్తూరు గ్రామానికి చెందిన మన్యంక సత్యనారాయణ దేవప్రసాద్ లు కారులో హైదరాబాద్ వెళ్తుండగా వైరా పాత బస్టాండ్ సెంటర్లో కారు అదుపుతప్పి డివైదర్ను ఢీ కొట్టి పల్టీ కొట్టింది ఈ ప్రమాదంలో కార్ల ప్రయాణిస్తున్న ఇద్దరు వ్యక్తులకు గాయాలయ్యాయి ప్రమాద సంఘటనపై పోలీసులకు సమాచారం అందించడంతో సంఘటన స్థలాన్ని పోలీసులు పరిశీలించి గాయపడ్డ వారిని అంబులెన్స్ లో ఆస్పత్రికి తరలించారు దీంతో తృటి లో పెను ప్రమాదం తప్పిందని ఊపిరి పీల్చుకున్నారు

# తూకం వేసిన ధాన్యాన్ని వెంటనే రైస్ మిల్లులకు తరలించాలి

## - కామారెడ్డి జిల్లా అదనపు రెవెన్యూ కలెక్టర్ విక్టర్



కామారెడ్డి,మే 26,(తెలంగాణ పత్రికజిల్లా ప్రతినిధి)కొనుగోలు కేంద్రాలకువచ్చిన వరిధాన్యంను త్వరగా తూకంవేసి రైస్ మిల్లులకు తరలించాలనీ కామారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ (రెవిన్యూ) వి.విక్టర్ అన్నారు. సోమవారం సదాశివ నగర్ మండలం అడ్లూర్ ఎల్లారెడ్డి గ్రామంలోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,కొనుగోలు కేంద్రాల్లోనీ వరి పంటను వీలయినంతతొందరగా తూకంవేసి ట్యాబ్ ఎంట్రీ చేసి రైస్ మిల్లులకు తరలించాలనిఅన్నారు. అకాల వర్షాల వలన ధాన్యం తడిసి పోతున్నద ని,రైతులకు టార్పాలిన్ లను అందించాలని కేంద్రం ఇంచార్జీల ను ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహకార అధికారి రామ్ మోహన్, రైతులు, కేంద్రం ఇంచార్జీ లు పాల్గొన్నారు.

# 150 మంది లైసెన్స్డ్ సర్వేయర్ల కు సర్వే సామాగ్రిని పంపిణీ: జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



తెలంగాణ పత్రిక,నల్లగొండ మే 26: భూముల సర్వేలో సర్వేయర్ల పాత్ర ముఖ్యమైనదని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు.సోమవారం ఉదయాదిత్య భవన్ లో నిర్వహించిన లైసెన్స్ సర్వేయర్ల ధ్రువపత్రాల పరిశీలన ,సామగ్రి పంపిణీ కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ నెల 26 నుండి సుమారు 50 పనిదినాలు లైసెన్స్ సర్వేయర్లకు ఇచ్చే శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు. వివిధ సందర్భాలలో నిర్వహించే సర్వే సమయంలో సర్వేయర్ల పాత్ర మరువలేనిదని అన్నారు. భూములకు సంబంధించి సర్వేయర్లు వివిధ రకాల సర్వే నిర్వహించాల్సి ఉంటుందని, ప్రభుత్వ భూముల సర్వే, అసైన్డ్ భూముల సర్వే, ప్రాజెక్టుల సందర్భంగా భూసేకరణకు సంబంధించి నిర్వహించే సర్వే ,ఎఫ్ లైన్ సర్వే వంటి సర్వేల సమయంలో సర్వేయర్లు ముఖ్యపాత్ర పోషించాల్సి ఉంటుందని అన్నారు .ప్రత్యేకించి రెవెన్యూ కు సంబంధించి గ్రామాలు,మండలాల అంతర్గత సరిహద్దుల నిర్ణయం లో, అలాగే అంతర్గత సరిహద్దుల వివాదాల పరిష్కారానికి నిర్వహించే సర్వే విషయంలో సర్వేయర్లది కీలక పాత్ర అని అన్నారు. అందువలన సర్వేయర్లు శిక్షణకు హాజరై జాగ్రత్తగా అన్ని అంశాలను క్షుణ్ణంగా విని అర్థం చేసుకొని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సందర్బంగా జిల్లా కలెక్టర్ 150 మంది లైసెన్స్ సర్వేయర్ల కు సర్వే సామాగ్రిని పంపిణీ చేశారు. కాగా జిల్లాలో లైసెన్స్ సర్వేయర్ల కై మీ-సేవ ద్వారా 819 మంది దరఖాస్తు చేసుకోగా, మొదటి విడతన సోమవారం 409 మంది ధ్రువపత్రాలు పరిశీలించడం జరిగింది. 2 వ విడత ఆగస్టులో మరో 410 మందికి శిక్షణ ఇవ్వడం జరుగుతుంది. లైసెన్స్ సర్వేయర్లకు మహాత్మా గాంధీ యూనివర్సిటీ లో శిక్షణ ఇవ్వనున్నారు.ఈ కార్యక్రమానికి సర్వే ల్యాండ్ రికార్డ్స్ ఇంచార్జ్ ఏ డి సుజాత,డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వేయర్స్ రమణయ్య,సూపరింటిండెంట్ రాధాకృష్ణ, తదితరులు హాజరయ్యారు.

# ఇక అందరికి బయోమెట్రిక్...

హైదరాబాద్,:ప్రభుత్వ కార్యాలయాలలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఇక క్రమశిక్షణ పద్ధతులు అమలుచేయనున్నారా? సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా ఫోకస్ పెట్టారా? అవును నిజమే రాష్ట్రవ్యాప్తంగా ఇకపై అన్ని గవర్నమెంట్ ఆఫీసుల్లో బయోమెట్రిక్ హాజరును అమలుచేయాలని సీఎం రేవంత్ రెడ్డి భావిస్తున్నారని సమాచారం. సచివాలయం సిబ్బంది ప్రతిరోజూ కార్యాలయం లోపలకి, బయటకు వెళ్లేటప్పుడు బయోమెట్రిక్ పంచ్ తప్పనిసరిగా చేయాలనే యోచనలో రేవంత్ సర్కార్ ఉన్నట్లు ప్రభుత్వ వర్గాలలో చర్చ జరుగుతోంది. అయితే ఈ పంచింగ్ సిస్టమ్ సీఎం కూ వర్తిస్తుందని సీఎం టూ అటెండర్ వరకూ తప్పనిసరిగా బయోమెట్రిక్ థంబ్ నైల్ ఉండబోతోందని సమాచారం.ఉద్యోగుల్లో క్రమశిక్షణ, జవాబుదారీతనం పెంచేందుకు బయోమెట్రిక్ హాజరును తప్పనిసరి చేయాలని సీఎం యోచిస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. ప్రభుత్వ ఉద్యోగులపై వచ్చిన విమర్శలను సీఎం సీరియస్‌గా తీసుకున్న సంగతి తెలిసిందే. దీంతో ముందుగా సచివాలయంలో బయోమెట్రిక్ హాజరు అమలు చేయాలని సీఎస్ శాంతికుమారికి సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలు ఇచ్చే అవకాశం ఉన్నట్లు తెలిసింది. ప్రతి ఒక్కరికీ బయోమెట్రిక్ హాజరు తప్పనిసరి చేయాలని యోచిస్తున్నామన్నారు. ఫలితంగా మంత్రులు, ఐఏఎస్‌లు, సచివాలయ ఉద్యోగులకు కూడా పంచ్‌లుచేయాల్సి ఉంటుందని సీఎం తన సన్నిహితులతో అన్నట్లు సమాచారం. సీఎం, సీఎస్, మంత్రులందరూ బయోమెట్రిక్ హాజరును పాటిస్తున్నందున కిందిస్థాయి ఉద్యోగుల విమర్శలకు ఆస్కారం ఉండదనిసీఎంభావిస్తున్నట్లు సమాచారం. ప్రభుత్వ కార్యాలయాల్లో బయోమెట్రిక్ హాజరును తప్పనిసరి చేయాలని సీఎం కోరుతున్న సంగతి తెలిసిందే. కార్యాలయానికి వచ్చినప్పుడు, ఇంటికి వెళ్లేటప్పుడు కూడా పంచ్‌లు వేస్తే ప్రభుత్వ ఉద్యోగులపై ప్రజల్లో ఉన్న ప్రతికూల అభిప్రాయం తొలగిపోతుందని సీఎం అభిప్రాయపడినట్లు సమాచారం.

# తిరుమలగిరి తహశీల్దార్ గా ఎం.బిక్షపతి



**సికింద్రాబాద్/కంటోన్మెంట్ మే 26 తెలంగాణ పత్రిక:** హైదరాబాద్ రెవెన్యూ డివిజన్ లో కంటోన్మెంట్ నియోజకవర్గం తిరుమలగిరి మండల తహశీల్దార్ గా ఎం.బిక్షపతి నీ నియమిస్తూ హైదరాబాద్ కలెక్టర్ అనుదీప్ దరిశెట్టి శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. బిక్షపతి గతంలో సంగారెడ్డి జిల్లా జన్నారం మండలం తహసీల్దారుగా పనిచేసి అక్కడి నుంచి తిరుమలగిరి మండలం తహసీల్దారుగా శనివారం పదవి బాధ్యతలు చేపట్టారు.

# విద్యుదాఘాతంతో గురుకుల పాఠశాల అటెండర్ మృతి

**కామారెడ్డి,మే 26 ,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)** వాటర్ ట్యాంక్? శుభ్రం చేస్తూ విద్యుత్?షాక్?తో ఓ అంటెడర్? మృతి చెందాడు. ఈ ఘటన కామారెడ్డి జిల్లా భిక్కనూరు సోషల్? వెల్ఫేర్? గురుకుల పాఠశాల చోటుచేసుకుంది.స్థానికుల కథనం ప్రకారం.. భిక్కనూరు సాంఘిక సంక్షేమ పాఠశాల వసతి గృహంలో అటెండర్ దోమకొండ లింగం(38), ఆరోజ్ కుమార్ అవుట్?సోర్సింగ్? (%వాబ్ంశీబతీఎఱఅస్త్ర%) ప్రాతిపదికన పనిచేస్తున్నారు. సోమవారం ఇద్దరు పాఠశాలలో వాటర్ ట్యాంక్ శుభ్రం చేస్తుండగా ట్యాంక్ పైన ఉన్న విద్యుత్ వైర్లు తగిలి లింగం మృతి చెందాడు. ఆరోజ్ కుమార్?కు గాయాలయ్యాయి. అతడిని చికిత్స నిమిత్తం జిల్లా ఆస్పత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు

# శ్రీ మారుతి నగర్‌లో బ్యాడ్మింటన్ టోర్నీకి హుషారైన చిన్నారులు

## విజేతలకు మాజీ కార్పొరేటర్ అర్జున్ చేతుల మీదుగా బహుమతులు

## క్రీడా అభివృద్ధికి ప్రతి కాలనీలో కోచింగ్ శిబిరాలు అవసరం - సూర్ణగంటి అర్జున్

## పిల్లల్లో క్రీడా స్ఫూర్తి పెంచడమే మా లక్ష్యం - కాలనీ అధ్యక్షుడు నరేష్



తెలంగాణ పత్రిక/మే 26బడంగ్‌పేట్ మున్సిపాలిటీ 28వ డివిజన్‌లోని శ్రీమారుతి నగర్ కాలనీలో వెంకట్ బ్యాడ్మింటన్ అకాడమీలో నిర్వహించిన సమ్మర్ కోచింగ్ ఇంటర్నల్ టోర్నమెంట్ శనివారం ఉదయంతో ఘనంగా ముగిసింది. ఈ టోర్నమెంట్‌లో 8 నుంచి 12 సంవత్సరాల వయస్సు గల బాలబాలికలు పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు.విజేతలకు బహుమతులు అందజేసే కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ కార్పొరేటర్ సూర్ణగంటి అర్జున్, కాలనీ అధ్యక్షుడు కర్ణకోట నరేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన మాజీ కార్పొరేటర్ అర్జున్ మాట్లాడుతూ, "చిన్నతనం నుంచే క్రీడల్లో పాల్గొనడం వలన పిల్లల్లో ఆత్మవిశ్వాసం పెరుగుతుంది. భవిష్యత్‌లో రాష్ట్రం తరఫున ప్రాతినిధ్యం వహించే క్రీడాకారులు ఇక్కడినుంచే ఎదగాలి. ప్రతి కాలనీలో ఇలాంటి శిక్షణా శిబిరాలు కొనసాగాలి" అని ఆకాంక్షించారు.కాలనీ అధ్యక్షుడు కర్ణకోట నరేష్ మాట్లాడుతూ, "శ్రీ మారుతి నగర్ నుంచి చిన్నారులు క్రీడా రంగంలో ముందుకు రావడం గర్వంగా ఉంది. ఇటువంటి కార్యక్రమాలకు కాలనీ సంఘం తరఫున ఎల్లప్పుడూ సహకారం అందిస్తాం" అని పేర్కొన్నారు. ఈ టోర్నీలో పి. ప్రసన్న, ఎన్. మేఘన విజేతలుగా నిలిచి బహుమతులు అందుకున్నారు. ఈ టోర్నమెంట్‌కు నీలం వెంకట్ మల్లా నేతృత్వంలోని కోచ్‌ల బృందం శిక్షణ అందించింది. కార్యక్రమంలో నీలం స్వరూప్, నీలం నిశాంత్ శివ, కిట్టు, మకట్ లాల్ తదితరులు పాల్గొన్నారు. చివరిగా, ఆటలు ఆరోగ్యానికి మేలు చేస్తాయని, పిల్లల్లో క్రమశిక్షణ, పోటీ భావం, సహనంతో కూడిన వ్యక్తిత్వ వికాసానికి దోహదపడతాయని అతిథులు అభిప్రాయపడ్డారు.

# ప్రజావాణి ఆర్జీలను పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలి: కామారెడ్డి జిల్లా కలెక్టర్



కామారెడ్డి, మే 26 ,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి): ప్రజావాణి లో వచ్చిన అర్జీలను సంబంధిత అధికారులు పరిశీలించి తదుపరి చర్యలు తీసుకోవాలని కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. భూముల సమస్యలు, రెండుపడక గదుల ఇళ్లు మంజూరు, రైతు భరోసా, ఫించన్లు మంజూరు తదితర అంశాలపై అర్జీలు అందాయి. ఈ రోజు ప్రజావాణి లో (86) అర్జీలు పలు శాఖలకు చెందినవి అందాయని తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజావాణి లో వచ్చిన అర్జీలను పరిశీలించి ఆయా శాఖల అధికారులు సాధ్యా సాధ్యాల మేరకు సత్వర చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అదేవిధంగా పెండింగులో ఉన్న 409 అర్జీలపై సంబంధిత శాఖల అధికారులు చర్యలు చేపడుతూ దరఖాస్తు దారునికి రాత పూర్వకంగా సమాచారం అందించాలని తెలిపారు. రాజీవ్ యువ వికాసం నకు సంబంధించిన దరఖాస్తులు ఆయా బ్యాంకుల నుండి వెరిఫికేషన్ చేయించాలని, సంబంధిత ఎంపీడీఓ లు మానిటరింగ్ చేయాలని తెలిపారు. జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు మార్క్ అవుట్ త్వరగా ఇవ్వాలని, ఇళ్ల నిర్మాణాలను త్వరగా పూర్తి చేసే విధంగా లబ్ధిదారులను ప్రోత్సహించాలని తెలిపారు.
ప్రతీ నియోజక వర్గంలో లక్ష్యానికి అనుగుణంగా ఇండ్ల మంజూరు చేపట్టాలని అన్నారు. భూ గర్భ జలాల పెంపునకు ప్రతీ గ్రామంలో ఇంకుడు గుంతలు, ఫామ్ పాండ్స్ లను ఉపాధి హామీ పథకం క్రింద చేపట్టాలని తెలిపారు. ఈ ప్రజావాణిలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.విక్టర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ చందర్ ,పలు శాఖల అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

# ఎస్సైని కలిసిన సిపిఐ నాయకులు



తెలంగాణ పత్రిక ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్/ వైరా మే 26
నూతన ఎస్ఐగా పదవి బాధ్యతలు చేపట్టిన ఎస్సై పి రామారావు ను సోమవారం సిపిఐ మండల కార్యదర్శి యామాల గోపాలరావు.సిపిఐ నాయకులు ఆధ్వర్యంలో పోలీస్ స్టేషన్ లో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి, ఈ సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి యామల గోపాలరావు మాట్లాడుతూ. పట్టణంలో శాంతిభద్రతల కోసం కార్యకర్తలు సదా సిద్ధంగా ఉంటామని ఆయన అన్నారు.
ఎస్సై పి రామారావు మాట్లాడుతూ. శాంతి భద్రత విషయంలో ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆయన కోరారు. సన్మానించిన వారిలో పట్టణ కార్యదర్శి మిట్టుపల్లి రాఘవరావు ,గారాపాటి అశోక్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన - రాణా ప్రతాప్ రెడ్డి



నల్లబెల్లి మే 26 (తెలంగాణపత్రిక) నల్లబెల్లి మండలం రంగాపురం గ్రామానికి చెందిన బీజేపీ పార్టీ కార్యకర్త మంచలా సోహన్-భవాని వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన బిజెపి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి ఈ కార్యక్రమంలో నల్లబెల్లి బీజేపీ మండల అధ్యక్షులు తడుక వినయ్ ,మండల పార్టీ ఉపాధ్యక్షులు బత్తిని కుమారస్వామి గౌడ్ ,
కోశాధికారి మురికి మనోహర్ ,ముచ్చింపుల బూత్ అధ్యక్షులు ఊటుకూరి చిరంజీవి గౌడ్ ,రంగాపురం బూత్ అధ్యక్షులు బల్ల రాజు ,సీనియర్ నాయకులు వల్లే పార్వతలు ,జక్కి సుమన్ ,తిమ్మాపురం శివ తదితరులు పాల్గొన్నారు.

# వృద్ధిచెందిన భూగర్భ జలాలు తీరుతున్న వన్య ప్రాణుల దాహార్తి



కమ్మర్‌పల్లి, : మండలంలోని కోనాపూర్ శివారులో నిర్మించిన రాళ్లవాగు స్థానిక రైతుల ధీమాను పెంచుతున్నది. ప్రాజెక్టు నిర్మాణంతో వానకాలంతోపాటు యాసంగిలోనూ సాగునీటికి ఢోకా లేకుండా పోయింది. నిజామాబాద్, జగిత్యాల జిల్లాల సరిహద్దుల్లో నిర్మించిన రాళ్లవాగు ప్రాజెక్టు.. వానకాలంలో రెండు జిల్లాలకూ సాగునీరు అందిస్తుండగా, యాసంగిలో కోనాపూర్‌లో ఉన్న 200 ఎకరాలకు నీటి చింత లేకుండా చేస్తున్నది. ప్రాజెక్టు కారణంగా ఎండాకాలంలో వరిపంటలకు నీరు అందుతుండడంతోపాటు భూగర్భ జలాలు సైతం వృద్ధి చెందుతున్నాయి. దీంతో పరిసర ప్రాంతాల్లో బోరుబావుల కింద పంటలు సాగుచేస్తున్న రైతులకు సైతం సాగునీటి ఇబ్బందులు దూరమయ్యాయి. రాళ్లవాగు చుట్టూ దట్టమైన అడవి, కొండలు, గుట్టలు ఉన్నాయి. ఇక్కడ నిత్యం వన్య ప్రాణులు సంచరిస్తాయి. ప్రాజెక్టు కారణంగా మండుటెండల్లోనూ వన్య ప్రాణుల దాహార్తి తీరుతున్నది. వానకాలంలో రాళ్లవాగు ప్రాజెక్టు ఉధృతంగా ప్రవహిస్తుంది. భారీ వర్షాలు కురిస్తే పొంగి పొర్లుతుంది. ఎగువన కిలోమీటర్ల దూరం నుంచి చిన్నచిన్న వాగులు, వంకలు, ఒర్రెలు కలిసి గట్టు పొడిచిన వాగును కలుపుకొని కోనాపూర్ శివారు గుండా ప్రవహించే రాళ్ల వాగుపై ప్రాజెక్టును నిర్మించారు. అప్పటి నుంచి వానాకాలంలో నిజామాబాద్, జగిత్యాల జిల్లాల్లో సాగుచేసే 3500 ఎకరాలకు సాగు నీటిని అందించే కీలక ప్రాజెక్టుగా మారింది. లో కోనాపూర్ గ్రామంలో పంటలు సాగుచేసే రైతులకు వరంగా మారింది. సాగునీరు పుష్కలంగా అందుబాటులో ఉండడంతో స్థానిక రైతులు అధికంగా వరి సాగుపై దృష్టిపెట్టారు. కోనాపూర్ పరిధిలో ప్రస్తుత యాసంగిలో 200 ఎకరాలకు పైగా వరి సాగవుతున్నది.
బోరు బావుల కింద సాగవుతున్న పంటలకూ ప్రాజెక్టు కారణంగా సాగునీరు అందుబాటులోకి వచ్చింది. రాళ్లవాగు ప్రాజెక్టు సమీపంలోని నిజామాబాద్-జగిత్యాల సరిహద్దు ప్రాంతాల్లో దట్టమైన అడవులు ఉన్నాయి. ప్రాజెక్టు పరిసర ప్రాంతాలు వన్యప్రాణులకు నెలవు. .జింకలు, దుప్పులు, నెమళ్లు, అడవి పందులు తదితర వన్య ప్రాణుల సంచారం అధికంగా ఉంటుంది. చిరుతలు కనిపించిన సందర్భాలూ ఉన్నాయి. ప్రాజెక్టు నిర్మాణానికి ముందు ఎండకాలంలో తాగునీరులేక వన్యప్రాణులు దప్పిక తీర్చుకునేందుకు గ్రామ శివారు, రోడ్లపైకి వచ్చేవి. ఈ క్రమంలో వేటగాళ్ల ఉచ్చులకు చిక్కి మృత్యువాత పడేవి. ప్రాజెక్టు నిర్మాణం తర్వాత చాలా దూరం వరకు బ్యాక్ వాటర్ అందుబాటులోకి వచ్చింది. అప్పటి నుంచి వన్యప్రాణులు అడవులను విడిచి బయటికి రావడంలేదు. వన్య ప్రాణుల వేట కూడా తగ్గుముఖం పట్టింది.

# లైసెన్స్డ్ సర్వేయర్ల శిక్షణను ప్రారంభించిన

## - కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు సద్వినియోగం చేసుకోవాలని హితవు



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక ) మే 26:** భూభారతి చట్టం అమలులో భాగంగా ఎంపిక చేసిన లైసెన్స్డ్ సర్వేయర్లకు సోమవారం నుండి శిక్షణ తరగతులు ప్రారంభం అయ్యాయి. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు ఈ శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన భూభారతి చట్టం అమలులో లైసెన్స్డ్ సర్వేయర్లు క్రియాశీలక పాత్ర పోషించాల్సి ఉంటుందని అన్నారు. సర్వేయర్ల కొరతను అధిగమించేందుకు వీలుగా ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా ఐదు వేల మంది లైసెన్స్డ్ సర్వేయర్లను ఎంపిక చేసి, వారికి శిక్షణ అందించి అర్హత సాధించిన వారికి లైసెన్సులను జారీ చేయనుందని తెలిపారు. ఇందులో భాగంగా జిల్లాలో దరఖాస్తు చేసుకున్న వారిలో అర్హత కలిగిన 300 మందిని శిక్షణ కోసం ఎంపిక చేశామని అన్నారు. 50 రోజుల పాటు వీరికి భూముల సర్వేలో నిష్ణాతులు, అనుభవజ్ఞులైన వారిచే శిక్షణ ఇచ్చేలా ఏర్పాట్లు చేశామని వివరించారు. భూభారతి చట్టంలో పొందుపర్చిన 5, 7, 8 సెక్షన్ ల ప్రకారం భూముల క్రయవిక్రయాలు, సక్సేషన్ వంటి వాటికి సంబంధించి క్షేత్రస్థాయిలో భూముల సర్వే జరిపి మ్యాప్ లను రూపొందించాల్సి ఉంటుందన్నారు. భవిష్యత్తులో ఎలాంటి వివాదాలకు ఆస్కారం ఉండకూడదనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం వ్యవసాయ భూములకు కూడా సర్వే మ్యాప్ లను జతచేయాలని భూభారతి చట్టంలో పొందుపర్చిందని స్పష్టం చేశారు. ఈ మేరకు లైసెన్స్డ్ సర్వేయర్లు సర్వే జరిపి భూముల హద్దులు, సమగ్ర వివరాలతో సర్వే మ్యాప్ లను సమర్పిస్తే, వాటిని ప్రభుత్వ సర్వేయర్లు పరిశీలించి ఆమోదించిన మీదట పట్టా పాస్ బుక్ కు జతచేయడం జరుగుతుందని తెలిపారు. పట్టా పాస్ బుక్కులు కలిగిన రైతులు ఎవరైనా సరే సర్వే మ్యాప్ కోసం దరఖాస్తు చేసుకుని, లైసెన్స్డ్ సర్వేయర్లచే సర్వే చేయించుకోవచ్చని సూచించారు. అదేవిధంగా ప్రభుత్వం ప్రతి భూమి పార్సిల్ కు ఆధార్ తరహాలో భూధార్ నెంబర్ ను కేటాయించనుందని, దీని కోసం కూడా లైసెన్స్డ్ సర్వేయర్ల సేవలు అవసరం అవుతాయని అన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని శిక్షణ సందర్భంగా నేర్పించే అంశాలను చక్కగా ఆకళింపు చేసుకోవాలని, శిక్షణ కార్యక్రమాన్ని పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ హితవు పలికారు. లైసెన్స్ సర్వేయర్లకు గెట్టు, భూమి హద్దులు, రెవెన్యూ చట్టాలు, హక్కులు తదితర అంశాలపై థియరీ క్లాసులతో పాటు క్షేత్రస్థాయిలో చెయిన్ సర్వే, మ్యాప్ రీడింగ్ వంటి వాటి గురించి శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. భూ సంబంధిత సమస్యలలో అత్యధికంగా సర్వేతో ముడిపడిన అంశాలే ఎక్కువగా ఉన్నందున లైసెన్స్డ్ సర్వేయర్లు



చక్కగా సేవలందిస్తే, అనేక భూ సమస్యల దరఖాస్తులు పరిష్కారం అవుతాయని, తద్వారా భూ వివాదాలకు తావు లేకుండా చేయాలనే ప్రభుత్వ సంకల్పం నెరవేరుతుందని అన్నారు. ఎలాంటి సందేహాలు ఉన్నా, ఏమాత్రం సంశయానికి లోను కాకుండా వాటిని నివృత్తి చేసుకోవాలని సూచించారు. 50 రోజుల పని దినాలలో కొనసాగే శిక్షణ కార్యక్రమాన్ని సంబంధిత అధికారులతో పాటు తాను కూడా ఎప్పటికప్పుడు నిశితంగా పర్యవేక్షిస్తానని అన్నారు. భూభారతి చట్టం గురించి అవగాహన ఏర్పర్చుకుని, భూముల సర్వే విధానాన్ని సమగ్రంగా నేర్చుకుంటే లైసెన్స్డ్ సర్వేయర్ గా చక్కటి ఆదాయ వనరులను పొందవచ్చని సూచించారు. శిక్షణ పూర్తి చేసుకున్న వారికి జూలై 28, 29 తేదీలలో రాష్ట్ర ప్రభుత్వం పరీక్షను నిర్వహిస్తుందని, ఈ పరీక్షలో ఉత్తీర్ణులు అయిన లైసెన్స్డ్ సర్వేయర్లుగా ప్రభుత్వం గుర్తింపు పత్రాలను జారీ చేస్తుందని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏ.డీ అశోక్, ఇన్స్పెక్టర్ కిషన్, సర్వేయర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ను కలిసిన రషీద్ గూడ గ్రామస్తులు



**శంషాబాద్ ప్రతినిధి మే 26 తెలంగాణ పత్రిక**..రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలంలోని రషీద్ గూడ, పోసెట్టిగూడ గ్రామాలలో గత ఐదు సంవత్సరాల నీటి బిల్లును 15 వేల నుండి 20 వేల వరకు బిల్లు విధించడంతో కట్టలేని పరిస్థితుల్లో గ్రామస్తులు ఉన్నారని సోమవారం నాడు రాజేంద్రనగర్ శాసనసభ సభ్యులు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ కు రషీద్గూడా గ్రామ మాజీ సర్పంచ్ రవి, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం డైరెక్టర్ దవణాకర్ గౌడ్ లేఖ ను అందజేశారు. 2019 నుండి 2025 వరకు బకాయిలు చెల్లించాలని మున్సిపల్ అధికారులు మీటర్ల ను ప్రతి ఇంటికి బిగించారు. 15 వేల నుండి 20వేల వరకు బిల్లులు రావడంతో ఒక్కసారిగా గ్రామస్తులు అందరూ ఉక్కిరిబిక్కిరి అయ్యారు. 2024నుండి 2025 సంవత్సరం కు గాను నీటి బిల్లును చెల్లిస్తామని మిగతా నాలుగు సంవత్సరాల బకాయిలను మాఫీ చేయాలని గ్రామస్తులు ఎమ్మెల్యేను కోరగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ సానుకూలంగా స్పందించినట్లు గ్రామస్తులు తెలిపారు.

# ప్రజావాణి ఫిర్యాదులను వేగవంతంగా పరిష్కరించాలి






తెలంగాణ పత్రిక,నల్లగొండ మే 26:ప్రజావాణి ఫిర్యాదులను సకాలంలో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను ఆదేశించారు.ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం ఆమె కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు.ఈ సందర్భంగా వివిధ అంశాలపై జిల్లా అధికారులతో నిర్వహించిన సమ్మిళిత సమావేశంలో ఇందిరమ్మ ఇండ్లు, దర్తి ఆబా యోజన, జూన్ 2 న నిర్వహించనున్న రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు, పౌరసరఫరాలు తదితర అంశాలపై సమీక్షించారు.ముఖ్యంగా వచ్చే వానకాలం రైతులను ప్రత్యామ్నాయ పంటలతోపాటు, అంతర పంటలవైపు ప్రోత్సహించాలని, ఆ విధంగా ప్రణాళిక రూపొందించాల్సిందిగా వ్యవసాయ శాఖ జిల్లా అధికారిని ఆదేశించారు. జూన్ 2న నిర్వహించే రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల సందర్భంగా ముఖ్యఅతిథి సందేశానికి ఆయా శాఖల అధికారులు వెంటనే వారి శాఖలకు సంబంధించిన నోట్స్ ను చేయాలని ముఖ్య ప్రణాళిక అధికారికి పంపించాలని ఆదేశించారు .వేడుకల సందర్భంగా అవసరమైన ఇతర అన్ని ఏర్పాట్లను చూడాలని, ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. ధర్తీ ఆభా యోజన కింద కింద పెండింగ్లో ఉన్న ప్రతిపాదనలు సమర్పించాలని, ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి దరఖాస్తుల పరిశీలన జాబితాను అప్డేట్ చేయాలని చెప్పారు.కాగా ఈ సోమవారం 84 మంది ఫిర్యాదుదారులు వారి ఫిర్యాదులను సమర్పించగా, ఎప్పటిలాగే వ్యక్తిగత అంశాలు, ఉ ద్యోగ ఉపాధి అంశాలకు సంబంధించి ఎక్కువ ఫిర్యాదులు వచ్చాయి.రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, ఇన్చార్జి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, ఇన్చార్జి డిఆర్ఓ వై. అశోక్ రెడ్డి ,డిఆర్డిఏ పిడి శేఖర్ రెడ్డి, గృహ నిర్మాణ శాఖ పిడి రాజ్ కుమార్ ,ఇతర అధికారులు ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు.

# శ్రీ చైతన్య విద్యాసంస్థల యాజమాన్యానికి కొమ్ముకాస్తున్న జిల్లా విద్యాశాఖ అధికారులు...

## శ్రీ చైతన్య స్కూల్ ముందట ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ధర్నా...




**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక ) మే 26** అఖిల భారత విద్యార్థి సమైక్య ఏఐఎస్ఎఫ్ నిజామాబాద్ జిల్లా సమితి ఆధ్వర్యంలో సోమవారం నిజామాబాద్ నగరంలోని కంటేశ్వర్ బైపాస్ రోడ్ లో గల నేషనల్ మార్ట్ వెనుకాల శ్రీ చైతన్య సిబిఎస్సి పేరుతో విద్యాశాఖ నుండి ఎటువంటి అనుమతి లేకుండా బిల్డింగ్ పూర్తి కాకముందే అడ్మిషన్లు నిర్వహిస్తున్నారని,శ్రీ చైతన్య స్కూల్ బిల్డింగ్ ముందు ధర్నా నిర్వహించారు. అనంతరం ప్రజావాణిలో జిల్లా అదనపు కలెక్టర్ కి ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ నిజామాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి రఘురాం మాట్లాడుతూ.. నిజామాబాద్ నగరంలోని శ్రీ చైతన్య విద్యాసంస్థకు విద్యాశాఖ నుండి ఎటువంటి అనుమతి లేకుండా బిల్డింగ్ పూర్తి కాకముందే సిబిఎస్సి పేరుతోటి అడ్మిషన్లు నిర్వహిస్తూ విద్యార్థులు తల్లిదండ్రులు మోసం చేస్తూ లక్ష రూపాయల నుండి 1,50,000 వరకు ఫీజు వసూలు చేయడం జరుగుతుందన్నారు. దాంతోపాటు 2025-26 సంవత్సరానికి సంబంధించి విద్యాశాఖ నుండి అనుమతి లేకపోయినా బ్రోచర్లు ప్రింట్ చేసి మరి 300 అడ్మిషన్లు నిర్వహించడం జరిగింది. విద్యాశాఖ అధికారులు శ్రీ చైతన్య విద్యా సంస్థ చర్యలు తీసుకోకుండా యజమాన్యానికి కొమ్ము కాస్తున్నారని,విద్యాశాఖ అధికారుల నిర్లక్ష్యం పట్ల ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘంగా తీవ్రంగా ఖండిస్తున్నాము,వెంటనే విద్యాశాఖ అధికారులు స్పందించి శ్రీ చైతన్య విద్యాసంస్థల యజమాన్యం పైన క్రిమినల్ కేసు నమోదు చేసి ఆ బిల్డింగ్ సీజ్ చేయాలని డిమాండ్ చేస్తున్నాం.ఇప్పటికైనా విద్యాశాఖ అధికారులు స్పందించకపోతే మాత్రం ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో గతంలో మాదిరిగా జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయం ముట్టడిస్తామని హెచ్చరిస్తున్నాం.ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షురాలు అంజలి, జిల్లా నాయకులు కుషాల్, కార్తీక్,నవీన్ కృష్ణ,ప్రదీప్, టోకు,మైపాల్,లక్ష్మణ్, రమేష్ తదితరులు పాల్గొనడం జరిగింది.

# ఉద్యోగాల పేరుతో నకిలీ నియమక పత్రాలు ఇచ్చి మోసం చేసిన వ్యక్తి అరెస్టు



**ఉమ్మడి వరంగల్ జిల్లా మే 26 (తెలంగాణపత్రిక)**ఉద్యోగాల పేరుతో డబ్బులు వసూలు చేసి నకిలీ నియామక పత్రాలు ఇచ్చి మోసం చేసిన మంద కళ్యాణ్ ను సోమవారం సుబేదారి పోలీసులు అరెస్ట్ చేశారు. నిందితుడు 2019 నుండి 2024 మధ్యకాలంలో వివిధ ప్రభుత్వ శాఖల్లో ఉద్యోగాలు ఇప్పిస్తానని చెప్పి నిరుద్యోగుల నుంచి డబ్బులు వసూలు చేశాడు. 2024లో కూడా ఈ మోసం కొనసాగించి, నిరుద్యోగుల నమ్మకాన్ని దుర్వినియోగం చేశాడు. తాను కేంద్ర ప్రభుత్వంలో ముఖ్య పోస్టులో ఉన్నట్టు చెప్పి నకిలీ అపాయింట్మెంట్ లెట్టర్లు ఇచ్చేవాడిగా పోలీసులు గుర్తించారు.అతను ఇప్పటి వరకు సుమారు 40 మంది నిరుద్యోగులను మోసం చేసి రూ. 16,14,000 వసూలు చేశాడని పోలీసులు తెలిపారు. బాధితుల ఫిర్యాదుతో కేసు నమోదు చేసిన పోలీసులు విచారణ అనంతరం మంద కళ్యాణ్ ను అరెస్ట్ చేశారు. అరెస్టు చేసిన వ్యక్తి వివరాలు.. మంద కళ్యాణ్ కూరపాటి భవ్య కిరణ్, తదితరులు ఉన్నారు. నిందితుడి వద్ద నుంచి 39 సర్వీస్ బుక్స్, 23 నకిలీ అపాయింట్మెంట్ లెట్టర్లు, 1 హొండా ప్యాషన్ బైకు, 1 %ఱ%10 కార్, 1 కలర్ టీవీ, 1 సామ్సంగ్ సెల్ఫోన్ ను పోలీస్ లు స్వాధీనం చేసుకున్నారు.


# నేడు లోకేశ్వరానికి రానున్న మంత్రి సీతక్క...

## - సభా ప్రాంగణాన్ని పరిశీలించిన ఏఎస్పీ అవినాష్ కుమార



నిర్మల్ జిల్లా లోకేశ్వరం మే 27 (తెలంగాణ పత్రిక): మండల కేంద్రమైన లోకేశ్వరంలో మంగళవారం జరగనున్న కొమరం భీం విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి పంచాయతీరాజ్ శాఖ మంత్రి దనసరి సీతక్క హాజరుకానున్నడంతో సభా ప్రాంగణాన్ని బైంసా ఏఎస్పి అవినాష్ కుమార్ సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా ఇన్చార్జి మంత్రి సీతక్క రానున్న నేపథ్యంలో సభాస్థలి వద్ద ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేయాలని స్థానిక ఎస్సై అశోక్ కు సూచించారు. ఇందులో ఏఎస్ఐ దిగంబర్,మండల నాయక్పోడ్ సంఘ అధ్యక్షుడు నాయకులు రాజేశ్వర్, నాయకులు గంజాల గంగాధర్, వెంకటేశ్వర్లు, గంగాధర్ తదితరులు ఉన్నారు.

# రాజీవ్ యువ వికాసం దరఖాస్తుదారు అభ్యర్థుల ముఖాముఖిఎంపీడీవో .ఈ. స్వరూప



**కొడిమ్యాల, మే 26.తెలంగాణ పత్రిక.** కొడిమ్యాల మండల రేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో. ఈ.స్వరూప పర్యవేక్షణలో రాజీవ్ యువ వికాసం పథకం పై దరఖాస్తుదారుల ఇంటర్వ్యూ లబ్ధిదారులు ఎంపిక ప్రక్రియ మే 23 2025 నుండి మే 25 2025 తేదీలలో నిర్వహించగా ఎస్సి 558, ఎస్టీ 61, బిసి 1024, మైనారిటీ 72, క్రిస్టియన్ 4, ఇబిసి 53 మొత్తం1772 మంది అభ్యర్థులు హాజరు అయ్యారని ఎంపిడిఓ స్వరూప తెలిపారు. మాట్లాడుతూ స్వయం ఉపాధి వ్యక్తిగత రుణాల కోసం యువతీ యువకులు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకున్న వారి సంబంధించిన చంద్రబాబు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండలం వివిధ గ్రామాల దరఖాస్తులు పరిశీలించాము అన్నారు.ఇట్టి ముఖా ముఖి ( ఇంటర్వ్యూ)లో మండల ఎంపిడిఓ స్వరూప, మండల ప్రత్యేక అధికారి, యూనియన్ బ్యాంకు, స్టేట్ బ్యాంక్ అఫ్ ఇండియా, ఇండియన్ బ్యాంకు మేనేజర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

# చిన్ననాటి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం





**కొడిమ్యాల, మే 26.తెలంగాణ పత్రిక.**కొడిమ్యాల మండల కేంద్రంలోని 1997- 98 సంవత్సర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, బాలురు, బాలికలు విద్యా భారతి, గీతా విద్యాలయం పాఠశాలల బాల్య తరగతి స్నేహితుల పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం రోజున జస్టిన్ కుమారయ్యా కళ్యాణ మండపంలో ఘనంగా జరుపుకున్నారు.ముందుగా చదువు చెప్పిన విద్యాబుద్ధులు నేర్పిన గురువులందరికి స్వాగతం పలుకుతూ స్థానిక బస్టాండ్ ఆవరణ నుండి ర్యాలీగా త్రివిధ దళాల అమరులకు నివాళిగా త్రివర్ణ పతాకాలతో అంగడి బజార్ వరకు చేరుకొని పూలతో, కొవ్వొత్తులతో నివాళు లర్పించి అనంతరం ర్యాలీగా వెళ్ళి జస్టిస్ కుమార్ ఫంక్షన్ హాల్ లోకి చేరుకున్నారు. ముందుగా గురువులను వేదికపైకి పూలతో ఆహ్వానించి సత్కరించారు.చిన్ననాటి ఆటపాటలు చిన్ననాటి పలకరింపులు జ్ఞాపకాలు గుర్తు చేసుకుని ఆనందించారు.ఒకే వేదికపై విద్యార్థులు,గురువులు ఐక్యతగా ఉండడం ఆనందింప చేసిందని అన్నారు.

# నూతన ఎస్ఐ ని మర్యాదపూర్వకంగా కలిసిన బిజెపి నాయకులు



**బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, మే 26)**రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండల పోలీస్ స్టేషన్ కి నూతనంగా వచ్చిన ఎస్ ఐ రాజ్ కుమార్, ని శాల్వతో సన్మానించిన బిజెపి మండల అధ్యక్షులు ఏడపెల్లి పర్శరాములు, బిజెపి మాజీ మండల అధ్యక్షులు గుడి రవీందర్ రెడ్డి,బిజెపి కరీంనగర్ జిల్లా కౌన్సిల్ మెంబర్ ఉదారి నర్సింహా చారీ, బిజెపి నాయకులు జువ్వెంతుల శ్రీనివాస్ రెడ్డి, గంగిపెల్లి స్వామికుమార్,సూదుల సాయి కుమార్, సవనపెల్లి అనిల్, తదితరులు మార్యద పూర్వకంగా కలువడం జరిగింది

# జిల్లాలో 22,47, 800 మొక్కలు నాటాలి

**- ప్రొఫెసర్ జయశంకర్ బడి బాట - ఇందిరా సౌర గిరి జలవికాసం కార్యక్రమం సమీక్షించిన కలెక్టర్**

**సిద్దిపేట జిల్లా ప్రతినిధి , మే 26 (తెలంగాణ పత్రిక):**వన మహోత్సవం కార్యక్రమం ద్వారా ఈ యేడాది జిల్లాలో 22,47, 800 మొక్కలు నాటుటకు లక్ష్యంగా పెట్టుకున్నామని... అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి ఆదేశించారు. సోమవారం కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో అటవీశాఖ ఆధ్వర్యంలో సంబంధిత శాఖలతో 2025 సంవత్సరం వనమహోత్సవ కార్యక్రమం నిర్వహణపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ శాఖల వారీగా మొక్కలు నాటి సంరక్షించేందుకు లక్ష్యాలను నిర్ణయించడం జరిగిందని... నిర్దేశిత లక్ష్యాల మేరకు ఆయా శాఖల ద్వారా ప్రజలను, ప్రజాప్రతినిధులను, విద్యార్థులను, స్వచ్ఛంద సంస్థలను, భాగస్వామ్యం చేస్తూ మొక్కలను నాటి సంరక్షించే బాధ్యతలను సంపూర్ణంగా తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా మెదక్ ఎలుకతుర్తి జాతీయ రహదారికి ఇరువైపులా మరియు జనగామ నుండి దుద్దెడ వరకు జాతీయ రహదారికి ఇరువైపులా మొక్కలు నాటేందుకు చాలా అవకాశం ఉన్నందున ప్రజలకు ఉపయోగపడే మరియు పండ్లు చల్లని నీడనిచ్చే ఏపుగా పెరిగే మర్రి, రావి, చింత, వేప, మహాగని, ఇప్ప తదితర మొక్కలతో పాటు పండ్ల మొక్కలను నాటాలన్నారు. అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలలు, గురుకుల విద్యాలయాలు, వసతి గృహాలలో కరివేపా, మునగా ఉసిరి, చింత మొక్కలను నాటాలని అన్నారు. వీటితోపాటు జిల్లా వ్యాప్తంగా అవకాశం ఉన్న ఇంటి ఆవరణలు తదితర అన్ని ప్రాంతాల్లో విరివిగా మొక్కలను నాటేందుకు సిద్ధం చేయాలని అన్నారు. అవసరమైన చోట నరేగా ద్వారా మొక్కలు నాటుటకు గుంతలు తీయాలని సూచించారు.

ప్రొఫెసర్ జయశంకర్ బడి బాట కార్యక్రమం...

బడి ఈడు పిల్లలందరిని బడిలో చేర్పించేలా ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని జూన్ 6వ తేదీ నుండి 19వ తేదీ వరకు పగడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అధికారులు ఆదేశించారు. బడి ఈడు పిల్లలందరూ తప్పకుండా బడికి వెళ్లి చదువుకోవాలనేదే ప్రభుత్వ లక్ష్యమని దానికి అనుగుణంగా విద్యాశాఖ మరియు సంబంధిత శాఖలు ప్రణాళిక బద్దంగా బడిబాట కార్యక్రమాన్ని చేపట్టాలని అన్నారు. ముందుగా గత సంవత్సరం విద్యార్థులు అసలు చేరని పాఠశాలలను, మూతబడిన ప్రభుత్వ పాఠశాలలు మరియు అత్యధికంగా ప్రవేట్ స్కూల్ కు వెళ్తున్న విద్యార్థులు ఉన్న ప్రాంతాలలో విద్యాశాఖ అధికారులు ముందస్తుగా మండల స్థాయిలో ప్రధానోపాధ్యాయులు, ఇతర విద్యా, పంచాయతీ మరియు సంబంధిత శాఖల అధికారులతో సమావేశం నిర్వహించి కారణాలు కనుక్కొని గ్రామాలలో తల్లిదండ్రులతో సమావేశాలు నిర్వహించి వారు ప్రభుత్వం బడులకు విద్యార్థులను పంపించేందుకు వారికి ఉన్న డిమాండ్లను తెలుసుకొని వాటిని పరిష్కరించేందుకు ప్రణాళికలు సిద్ధం చేసి అందజేయాలని అన్నారు. మౌలిక వసతులు అవసరం ఉన్న పాఠశాలల వివరాలను ఎస్టిమేట్ చేసి అందచేయాలని అన్నారు. బడిబాట కార్యక్రమం సందర్భంగా ఇంటింటికి తిరిగి ప్రభుత్వ పాఠశాలలలో చదవడం వల్ల పొందే ప్రయోజనాలను తల్లిదండ్రులకు వివరించి విద్యార్థుల ఎన్రోల్మెంటును చేయించాలని అన్నారు.

– ఇందిరా సౌర గిరి జలవికాసం కార్యక్రమం...

ఇందిరా సౌరగిరి జల వికాసం కార్యక్రమంలో ద్వారా ఆర్ఓఎఫ్ఆర్ కలిగిన గిరిజన లబ్ధిదారుల భూముల అభివృద్ధి, సౌర విద్యుత్ ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ఇందిరా సౌరగిరి జల వికాసం కార్యక్రమంలో ఆర్ఓఎఫ్ఆర్ పట్టాలు పొందిన గిరిజన రైతుల పంట భూములను అభివృద్ధి చేసుకోవడం మరియు సౌర విద్యుత్ ఏర్పాటు చేసుకోవడం కోసం ప్రభుత్వం ఒక యూనిట్ కు 6 లక్షల రూపాయల చొప్పున చేయూతను అందిస్తుందని అన్నారు. రెండున్నర ఎకరాలను ఒక యూనిట్ గా తీసుకోవడం జరుగుతుందని అన్నారు. జిల్లాలో కేవలం దౌలతాబాద్ మండలంలో మాత్రమే 41 మంది గిరిజన రైతులు 46 ఎకరాల ఆర్ఓఎఫ్ఆర్ పట్టాలను కలిగి ఉన్నారని జిల్లాలో 37 ఇందిరా సౌరగిరి జల వికాసం యూనిట్లు మంజూరయ్యాయని



వెంటనే గిరిజన సంక్షేమం, రెడ్కో, హార్టికల్చర్, అగ్రికల్చర్, గ్రామీణ అభివృద్ధి మరియు గ్రౌండ్ వాటర్ శాఖల అధికారులు లబ్ధిదారుల భూములను పరిశీలించి పంట భూములను పంటలను పండించేందుకు అభివృద్ధి చేయడం, బోరు బావులు వేయడం లేదా బోరు బావులు వేయడానికి అనుకూలించకపోతే ఓపెన్ బావులను తవ్వడం మరియు సౌర విద్యుత్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అటవీ శాఖ అధికారి ఎం.జోజి, డిఆర్డిఓ జయదేవ్ ఆర్య, డిపిఓ దేవకీదేవి, డీఈఓ శ్రీనివాస్ రెడ్డి, డిటిడిఓ అఖిలేష్ రెడ్డి, ఎక్సైజ్ సూపరింటెండెంట్ శ్రీనివాసమూర్తి, వ్యవసాయ, హార్టికల్చర్, రెడ్కో, గ్రౌండ్ వాటర్, వివిధ సంక్షేమ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## లైసెన్స్ సర్వేయర్లు శిక్షణలో ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా నేర్చుకోవాలి

**- కామారెడ్డి జిల్లా కలెక్టర్**





**కామారెడ్డి ,మే 26,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)** లైసెన్సు సర్వేయర్స్ శిక్షణలో ప్రతీ అంశాన్ని క్షుణ్ణంగా నేర్చుకోవాలని, శిక్షణ అనంతరం ప్రభుత్వ పరంగా విధులు నిర్వహించవలసి ఉంటుందని కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. స్థానిక ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో రెండు నెలల పాటు శిక్షణ కార్యక్రమాన్ని సోమవారం కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, లైసెన్సు సర్వేయర్లకు రెండు నెలల పాటు ప్రభుత్వ పరంగా నిర్వహిస్తున్న శిక్షణలో ప్రతీ అంశాన్ని శిక్షకుల నుండి తెలుసుకోవాలని, శిక్షణ తరువాత ప్రభుత్వ పరంగా విధులు బాధ్యతతో నిర్వహించవలసి ఉంటుందని తెలిపారు. మొదటి విడతలో 131 మందికి శిక్షణ ఇస్తున్నామని, ప్రతీ రోజు ఉదయం పూట తరగతి గదిలో థియరీ, మధ్యాహ్నం పూట ప్రాక్టికల్ నేర్చుకోవలసి ఉంటుందని తెలిపారు. భూ భారతి కార్యక్రమంలో దరఖాస్తు చేసుకున్న పట్టాదారుని యొక్క భూములకు సంబంధించిన కొలతలు, మ్యాప్ లు ప్రభుత్వ పరంగా తీసుకోవలసి ఉంటుందని తెలిపారు. శిక్షణ అనంతరం పరీక్షను నిర్వహిస్తారని తెలిపారు. శిక్షకులు అన్ని అంశాలను బోధించాలని తెలిపారు. అంతకు ముందు అదనపు కలెక్టర్ (రెవిన్యూ) వి.విక్టర్ మాట్లాడుతూ, నిజాం కాలంలో భూముల కొలతలు కోలవడం జరిగాయని, మళ్ళీ 1989–90 సంవత్సరంలో భూముల హక్కులను అప్ డేట్ చేయడం జరిగిందన్నారు. నిరుద్యోగులకు ఉపాధి కల్పించడానికి ప్రభుత్వం లైసెన్స్ సర్వేయర్ లను ఏర్పాటు చేస్తున్నదని తెలిపారు. శిక్షణ పొందిన తర్వాత ప్రభుత్వ పరంగా బాధ్యతతో విధులు నిర్వర్తించవలసి ఉంటుందని తెలిపారు. దీని వలన రైతులకు మేలు జరుగుతుందని వివరించారు. అనంతరం శిక్షణ మెటీరియల్ శిక్షణ సర్వేయర్ లకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో భూ కొలతల సహాయ సంచాలకులు శ్రీనివాస్, డిప్యూటీ సర్వేయర్స్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**కోడిమ్యాల మే 26. తెలంగాణ పత్రిక.** మేల మండల కేంద్రంలో 1990బి91 సంవత్సరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బాల్య తరగతి స్నేహితుల పూర్వ విద్యార్థుల ఆత్మ సమ్మేళనం ఆదివారం రోజున కొడిమ్యాల మండలం నాచుపల్లి గ్రామంలోని బృందావనం రిసార్ట్స్ లో ఘనంగా జరుపుకున్నారు ముందుగా చదువు చెప్పిన విద్యాబుద్ధులు నేర్పిన గురువులందరికీ పూలతో స్వాగతం పలుకుతూ ఆహ్వానించి శాలువాలతో గురువులను సత్కరించారు విద్యార్థులు చిన్ననాటి ఆటపాటలు చిన్ననాటి పలకరింపులు గుర్తు చేసుకుంటూ ఆనందించారు. ఒకే వేదికపై విద్యార్థులు చదువు నేర్పిన గురువులు ఐక్యత ఉండడం ఆనందింప చేసిందని అన్నారు. ఫ్రేమ్ బాగుంటే లైటింగ్ బాగొస్తది తీసేవాడికి మనమీద ప్రేమ కూడా ఉంటేఫోటో కూడా బాగొస్తది.హృదయపూర్వక అభినందనలు...ఎంత ఆనందంఎంత అనుభూతిఎంత అనుభవంఅపూర్వ సమ్మేళనంతో మనం కలుసుకున్న ఈ క్షణం....బాల్యం నడిచి వచ్చినట్టుంది...పసితనం కౌగిలించుకున్నట్టుంది...ఆ మధుర జ్ఞాపకాల వనం మరలా ఏకమైన



ఈ క్షణం నిజంగా గుండె బరువెక్కిన ఆనంద అంబరమే...మనసు కళ్ళు తడిచిన ఆనంద భాష్ప వర్ష భావంతోప్రతి స్నేహితుడికి...ప్రతి స్నేహితురాలికి...ప్రతి ఉపాధ్యాయుడికి...ప్రతి అనుభవానికి హృదయపూర్వక అభినందనలు....తెలుపుకుంటున్నా నా హృదయంతో....మీ కొమురయ్య...గ్రామం చెప్యాల

## నిజామాబాద్ ప్రైవేట్ ఆస్పత్రిలలో ఆకస్మిక తనిఖీలు

**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక ) మే 26**నిజామాబాదు నగరంలోని పలు ప్రైవేటు ఆస్పత్రులను అధికారుల బృందం సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.వైద్యశాఖల అధికారులతో కూడిన బృందం ఫ్రూడెం హాస్పిటల్, మేడికవర్ ఆస్పత్రులను పరిశీలించింది.హాస్పిటల్ల అనుమతి పత్రాలు, పార్కింగ్,స్టాఫ్ తదితర అంశాలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు.ప్రధానంగా అగ్నిమాపక నిబంధనలకు అనుగుణంగా భవన నిర్మాణం,అనుమతులు, అలాగే రోగులకు సరిపడా సిబ్బంది,వారి అర్హత, మందుల తేదీలను తనిఖీ చేశారు.పూర్తి నివేదికను ఉన్నతాధికారులకు అందజేస్తామని పేర్కొన్నారు. తనిఖీల్లో పోలీసు శాఖ నుంచి నగర సీఐ శ్రీనివాస్



రాజు అగ్నిమాపక శాఖ అధికారులు పరమేశ్వర్, వైద్య శాఖ అధికారిణి అంజన తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ విద్యను అందరూ సద్వినియోగం చేసుకోవాలి

**- ఇన్చార్జి ప్రధాన ఉపాధ్యాయులు బాకీ చంద్ర భాను**

చేర్యాల ప్రతినిధి,మే 26 (తెలంగాణ పత్రిక)మద్దూరు మండలంలోని రేబర్తి ఉన్నత పాఠశాలలో తల్లిదండ్రుల ఉపాధ్యాయుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఇట్టి సమావేశంలో ఇన్చార్జి ప్రధాన ఉపాధ్యాయులు భాకి చంద్ర భాను మాట్లాడుతూ ప్రభుత్వం కల్పిస్తున్న సర్కార్ బడులలోని సకల సౌకర్యాలను ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని అదేవిధంగా ప్రభుత్వ బడులను బలోపేతం చేయాలని ఇట్టి సాధనలో తల్లిదండ్రుల యొక్క సహకారము చాలా అవసరమని తెలియజేశారు ప్రభుత్వ పాఠశాలలో అన్ని సౌకర్యాలను ప్రభుత్వం కల్పిస్తున్నందున విద్యార్థులను ప్రైవేట్ పాఠశాల పంపకుండా ప్రభుత్వ పాఠశాలలకు పంపి నాణ్యమైన విద్యను అందించే విధంగా తల్లిదండ్రులు చూడాలని తెలియజేశారు .ఇట్టి సందర్భంగా ప్రాథమిక పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు జయశ్రీ గారు మాట్లాడుతూ విద్యార్థులకు ఆటపాటలతో ప్రభుత్వ పాఠశాలలో విద్యను అందిస్తున్నామని తెలియజేశారు . ఎస్సీ బీసీ కాలనీ పాఠశాల



ప్రధాన ఉపాధ్యాయురాలు ఫర్జానా మేడం మాట్లాడుతూ విద్య చాలా విలువైనదని విద్య ద్వారా విజ్ఞానం పెరుగుతుందని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో ఉపాధ్యాయులు సంపత్ కుమార్, చంద్రా రెడ్డి, మల్లేశం, నర్సింలు,శ్రీనివాస్ రెడ్డి, రఫ్ఫుత్ ఉమర్,అమ్మ ఆదర్శ కమిటీ చైర్ పర్సన్లు నిర్మల మరియు అంగన్ వాడి టీచర్లు తల్లి తండ్రులు మొదలగు వారు పాల్గొన్నారు.


## నిజామాబాదు సాయి నగర్ లో చైన్ స్నాచింగ్...

**నిజామాబాదు జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక ) మే 26** నిజామాబాద్ నగరంలోని సాయి నగర్ లో సోమవారం తెల్లవారు జామున చైన్ స్నాచింగ్ జరిగింది.అదే ప్రాంతానికి చెందిన గాలేగాం మాదవి రోజు లాగే సోమవారం తెల్లవారు జామున అయిదింటికి భర్త రాధాకృష్ణ తో కలసి వాకింగ్ కోసం వెళ్ళింది విశ్వ వికాస్ స్కూల్ వద్ద ఇద్దురు యువకులు నెంబర్ ప్లేట్ లేని బైక్ మీద వేగంగా వచ్చి మాదవి మెడలో నుంచి పుస్తెల తాడు ను లాగారు కానీ సగభాగంమే తెగింది, మిగితా సగం ఆమె మెడలోని ఉండిపోయింది.దీనితో ఆమె గట్టిగా కేకలు వేయడంతో వారు బైకు మీద పారిపోయారు. స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వడంతో వారు హుటాహుటిన వచ్చారు.



చైన్ స్నాచర్ల కోసం గాలించారు,బాధితురాలి పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలకు పటిష్ట ఏర్పాట్లు: జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద




**వరంగల్ జిల్లా మే 26 తెలంగాణపత్రిక** తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలకు పటిష్ట ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అన్ని శాఖల అధికారులతో జరిగిన సమావేశంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద జూన్ 2న జరిగే రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల సందర్భంగా చేపట్టాల్సిన కార్యక్రమాల గురించి ఆయా శాఖల వారీగా అధికారులకు దిశానిర్దేశం చేశారు.ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా అత్యంత వైభవంగా వేడుకలు జరిగేలా ఆయా శాఖలు సమన్వయంతో పని చేయాలని సూచించారు. సాంస్కృతిక కార్యక్రమాలు, స్టాల్స్ ఏర్పాటు, ఇందిరమ్మ ఇల్లు , ట్రాన్స్పోర్ట్ , ఆర్ అండ్ బి, ఫారెస్ట్,తదితర శాఖలు శకటాలు తయారుహౌ చేయవలసిందిగా సూచించారు.వివిధ వర్గాల వారి కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు ప్రతిబింబించేలా సమగ్ర వివరాలతో జిల్లా ప్రగతి నివేదిక రూపొందించాలని ఆదేశించారు.

వేడుకల సందర్భంగా విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడకుండా చర్యలు తీసుకోవాలని ట్రాన్స్కో అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో ఆదనపు కలెక్టర్ సంధ్యారాణి, డి ఎఫ్ ఓ అనుజ్ అగర్వాల్ వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## నిబంధనలు ఉల్లంఘించిన వ్యాపారులకు జైలు శిక్ష

**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక ) మే 26**నిజామాబాద్ నగరంలోని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో మధ్య రాత్రి వ్యాపార సమయం దాటిన తర్వాత కూడా తమ వ్యాపార కార్యకలాపాలు కొనసాగించిన ఇద్దరికి జైలు శిక్ష విధించినట్లు వన్ టౌన్ ఎస్ఎచ్ రఘుపతి తెలిపారు.పోలీసుల కథనం ప్రకారం.. నగరంలోని వీక్లీ బజార్ లోని రెయిన్ బో బార్ యజమాని చింతకాయల రాజేందర్,బోదన్ రోడ్డులోని వైష్ణవి టిఫిన్ సెంటర్ యజమాని గుండె రాజు రాత్రి సమయంలో నిర్ణీత సమయం తర్వాత కూడా తమ వ్యాపారాలు కొనసాగించారు.దీంతో వీరిని అరెస్ట్ చేసి స్పెషల్ సెకండ్ క్లాస్ జడ్జీ ముందు హాజరు పరిచారు.జడ్జీ వీరికి ఒక రోజుల జైలు శిక్ష విధించారు.కోర్టు ఉత్తర్వుల నిమిత్తం వీరిని జైలుకు తరలించారు.




## టీవీఎస్? ఎక్సెల్?ను ఢీకొన్న బైక్?మహిళ మృతి

**కామారెడ్డి, మే 26,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)** టీవీఎస్? ఎక్సెల్?ను బైక్? ఢీకొన్న ఘటనలో ఓ మహిళ మృతి చెందిం నఘటన కామారెడ్డి జిల్లా మాచారెడ్డి మండలం చిన్న లచ్చాపేట గ్రామ స్టేజీ వద్ద సోమవారం చోటు చేసుకుంది.స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. చిన్న లచ్చాపేట గ్రామానికి చెందిన బూస నారాయణ తన కూతురు సులోచన, మనవళ్లు అన్వేష్, మహేష్?లతో కలిసి మాచారెడ్డి నుంచి టీవీఎస్? ఎక్సెల్?పై లచ్చాపేట్?కు వెళ్తున్నారు.బస్టాండు వద్దకు రాగానే ఎదురుగా వస్తున్న బైక్? ఎక్సల్ వాహనాన్ని బలంగా ఢీకొంది. ఈ ఘటనలో ఎక్సల్?పై వెళ్తున్న నలుగురికి తీవ్ర గాయాలయ్యాయి. వారిని వెంటనే జిల్లా ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ సులోచన(26) మృతి చెందింది. ఇద్దరు చిన్నారులకు, మృతురాలి తండ్రికి చికిత్స కొనసాగుతోంది. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.